
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

19-10-60 * వెల. 25 నయాపైసలు * * *





'యా తా ము'

—చిత్రకారుడు : కొట్టి ధర్మారావు (విజయనగరం)

154.61

ఈ పత్రిక వెదజల్లే సెంటు మా కునేగా పరిమళమే!

రు 1-50 మాత్రమే!

సుగంధ సౌరభంతో మనోహరమైన
పరిమళాన్ని మీరు ఎప్పుడూ అనుభవించాలంటే

"కునేగా - మరికొళుందు"
సెంటునే వాడితీరాలి!!

లక్షలాది ప్రజలను మనోరంజకమైన సుగంధ పరిమళంతో ఆనందింప చేసిన ఈ సెంటు మిమ్మల్నీ ఆనందపరుస్తుంది!

రు. 1-50 మనియార్డరుద్వారా మాకు పంపిస్తే ఈ క్రింది జాబితాలోని మీరు కోరిన యే రకాల శాంపిల్ సెంటు సీసాలైనా మీకు రిజిస్టర్డు పోస్టులో పంపిస్తాం.

* మరికొళుందు	* రోజా	* కూవ్యర	* నార్‌సిస్
* మల్లిక	* సంపంగి	* కస్	* కల్యాణ్
* ఈస్టర్న్ డ్రీమ్	* మనోరంజితం	* మీనా	* మహూ
* కదంబం	* కస్తూరిమల్లి	* మగిళ	* మస్క్
* కునేగా అత్తర్	* మొగిలి	* తెల్మియా	* స్వీట్ సెంటు

కునేగా 'మరికొళుంద' ఔన్సు	1 కి	రు. 10-00	పోస్టేజి	రు. 1-00
,, ,,	½	,, 5-25	,,	,,
మిగిలిన అన్ని రకాలూ ఔన్సు	1 కి	9-00	,,	,,
,, ,,	½	,, 4-75	,,	,,

మీకు కావలసిన సెంట్లకు పంపే ఆర్డరుతోపాటు, వాటికయ్యే
ఖరీదును పూర్తిగా మాకు మనియార్డరు ద్వారా పంపాలి.
7% సేల్సుటాక్సు అదనంగా పంపాలి.

కునేగా

53, లాటిన్ బ్రిడ్జి రోడ్ : : అడయార్ : : మద్రాసు-20.

ఉత్తరాలు

తెలుగు వెలుగులు

ఈసారి తెలుగువెలుగుల రచన క్రొంపంథాలో మనోహరమ్యంగా నడిచింది. రని లక్ష్మీపతిగారు 'మహాలక్ష్మీవిలాసమయం' అన్నమాటతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. నిజంగా లక్ష్మీపతిగారు ఆశీర్వాద నిఘంటువు. రచయితకు నా హృదయపూర్వక అభివందనములు.

ద్విభాష్యం రాజేశ్వరరావు (యలమంచి

* * *

పండిత గోపాలాచార్యులుగారి ఆశీర్వాద పురస్కరణ 'వారసత్వం పుచ్చుకొన్న' ఆచంట లక్ష్మీపతి గారినిగురించి 5-10 వారపత్రికలో చదివి సంతసించినాం. కొంచెం ఆలస్యముగానయినా 'ఆశీర్వాద నిఘంటువు' గూర్చి వ్రాసినందుకు ధన్యవాదములు.

మీరు "తెలుగువెలుగులు" శీర్షిక ద్వారా మనమహామహులను యీతరం వారికి పరిచయం చేయుట ముదావహము.

పరాశరం గోపాలకృష్ణమూర్తి (సిద్దిపేట)

* * *

పుస్తకం అంతా వుంటే బాగుండును!

మీ వారపత్రికలో ప్రచురించు చున్న ఉపాకన్య సీరియల్ చాలా బాగుంది. పుస్తకమంతా అదే కథ ఉంటే చాలా బాగుంటుంది అని అనిపిస్తుంది. వచ్చేవారం కథ అయిపోయింది అనకుండా ఇంకా కొన్ని వారాలు వరుసగా ప్రచురింపమని కోరుతున్నాను.

జె. వి. వాత్సల్య (చిత్తూరు)

* * *

ఉపాకన్యకథ రాబిన్ గురితప్పని బాణంలా రివ్వుమంటూ హేమంత మధురతుషారంలా వుషారుగా సాగుతోంది.

వాశిరెడ్డి కురంగేశ్వర్ (పెదపాలెం)

* * *

"ఉపాకన్య"ను పెద్దలకూ పిన్నలకూ నచ్చే పరిహద్దులో నుండి చూశాను. మొత్తం మీద బాగా నేడుంది. పెద్దలకు బాగా నచ్చుతుంది. రచయిత అభినందనీయులు. కాని, పిల్లలకు నచ్చుతుంది అనుకోవటం పొరపాటు. మా చెల్లి కథ చదివి "ఏంటన్నయ్యా! కథ చదవటానికి బాగుంది! కాని అర్థం కావటం లేదు. చదివి కథ చెప్పు" అంది.

లింగనపల్లి బలరాం (గున్నతోట)

* * *

"బాలసాహితి"లో బాలురకు "ఉపాకన్య" కథ వేశారు. పిల్లలకే కాక పెద్దలకూ ఎంతో ఉల్లాసాన్నిస్తుంది. ఎంతో బాగుంది. కవిగారికి నా ధన్యవాదములు.

టి. పారిజాత (

కార్టూనులు

మీరు వారం వారం పత్రికలో ప్రకటించుచున్న కార్టూన్‌లు చాలా బాగుంటున్నాయి. ప్రత్యేకంగా మొదటి పేజీలో ప్రచురించే కార్టూన్‌లు నన్ను బాగా ఆకర్షించాయి. మీరు 5-10-60 తేదీ వెలువడిన వారపత్రికలో వేసిన "అల పాంచాలిని దల పించు లతాంగికి..." చాలా బాగుంది.

మద్దూరి వెంకట్రామయ్య (మంచిర్యాల)

*　*　*

ఈ వారం "ఊమెన్"గారి కార్టూన్‌లు అమోఘంగా ఉన్నవి. "కలవారల మధ్య సాధ్వి కట కట పడియెన్" కార్టూన్ బాగుంది. కార్టూన్‌లు పత్రికకు ప్రత్యేకాకర్షణ అనడానికి సందేహము లేదు. ఊమెన్ గార్కి ధన్యవాదములు.

యస్. కోటిరెడ్డి (రెడ్డిపాలెం)

*　*　*

కథకాని కథ

5-10-60 వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో శ్రీ ఎమ్. ఎ. పద్మనాభంగారు వ్రాసిన "దాసోహం" అనే కథకాని కథ చాలా బాగున్నది. వారికి నా ధన్యవాదాలు. నా యొక్క మనస్సునందు వీరికే మొదటి బహుమతి రావాలని నేను అనుకున్నాను. ఇది నిజముగా జరిగినదని నా నమ్మకము.

పాలెపు శ్యామసుందరరావు (చీరాల)

*　*　*

ది 5-10-60 ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురించిన "కథకాని కథ" శీర్షికలో "ఓటె...కొయ్య" కథ వ్రాసిన టి. రామబ్రహ్మంగార్కి, ప్రచురించిన మీకును నా ధన్యవాదములు.

జి. యల్. నరశింహాచార్యులు (బెల్లంకొండ)

*　*　*

బాగుంటున్నాయి!

మీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక చాల బాగుంటోంది. కథలు, కార్టూనులు, కథకాని కథలు చాల బాగుంటున్నాయి. ముఖ్యంగా పొట్టికథలు నన్ను కడుపుబ్బ నవ్విస్తున్నాయి. మీ పత్రికకు నా ధన్యవాదములు.


దురిశేటి రంగనాయకి (కాకినాడ)

*　*　"

సమస్యలు కావాలి!

మీ సచిత్ర, విచిత్ర వారపత్రిక చాలా హంగులు కలిగి బాగుంటుంది. ప్రతి వారం మీపత్రం చూడందే మాచిత్తం ఊరుకోంటములేదు. మీరు ప్రకటించే చదరంగంలో కొంచెం సమస్యల రంగంకూడా ప్రవేశింప చేయుదురని ఆశిస్తున్నాను.

వంకాయలరాధ (విజయవాడ-1)



ఉత్తరాలు

'వసుంధర'

ఆంధ్రసచిత్రవారపత్రికలోని 'వసుంధర' కథచాలబాగుంది. పాత్రపోషణ చాలబాగుంది. అంటే-అంటనట్లు సమర్థనీయముగా చిత్రించే ముఖ్యప్రాణి పాత్ర, వసుంధర పాత్ర చదవరులకు, చాల ఆనందం కలుగచేయుచున్న దంటే అతిశయోక్తిగాదు. రచయిత్రి ఎమ్. మురళీధర్ గారు వ్రాసిన "ఆత్మహత్య" అనే కథ ఆధునిక యుగంలో గల ప్రేమపైత్యం వున్న అనేక పైత్యులకు శాంతి లేకుండ పైత్యం పోగొట్టినట్లుగా ఈ కథను చాలా విపులముగా వ్రాసినందుకు ఈ పత్రిక ద్వారా వారికి నా కృతజ్ఞత తెలుపుతున్నాను.

బి. సింగరస్వామి (డోర్నకల్)

* * *

5.10-60 తేదీ పత్రికలో సి. వి. విజయలక్ష్మిగారు వ్రాసిన ఎవరు దుబారామనిషి అనే వ్యాసము చాలా బాగున్నది. పత్రికకు పెట్టిన 0-4-0 విలువ ఆ కథకే సరిపోయినది.

జి. లీలారాజ్యం (విజయవాడ)

* * *

(మీ) మా వారపత్రిక 5-10-60 సంచికలో "మీరు చెప్పండి ఎవరు దుబారా" అన్న వ్యాసము యెందుకొరకు వ్రాశారో అర్థము కావటములేదు.

సి హెచ్. పాండురంగారావు
(నరసారావు పేట)

* * *

బెన్ - హర్

పత్రిక రాగానే నేను మొదట చదివేదేదో మీకు తెలుసా? బెన్-హర్ మొదట. చదివితేగాని మరి యింట్లో యెవరితోనూ మాట్లాడను. బెన్-హర్ పూర్తి అయినతరువాత నుడికట్టులో కుస్తీ పడతా. అది (సాధ్యమైనంతవరకు) పూర్తిచేసి న్యూఢిల్లీ లేఖ చదువుతాను. మీపత్రిక నా హృదయాలను దొంగిలించినందుకు శిక్షే మిటి విధించమన్నారు?

వి. వి. సూర్యనారాయణ (విజయనగరం)

* * *

బెన్-హర్ సీరియల్ ప్రచురించుచున్నప్పటినుండీ, పత్రిక అందిన మరుక్షణం ముందు 'బెన్-హర్' చదవటము నాకు అలవాటు. ఈవారం (5-10-60) పత్రికలో ప్రచురితమైన సీరియల్...షేక్ ఇల్డరీమ్, మెస్సాలాతో పందెం ఒప్పందంనుండి, రథ

ములపోటీలవరకు కూడ కథ పోటీలయందలి జవనాశ్వముల వేగాన్ని మించి, పఠించు వారలను సైతము పౌరుషోద్వేగములను కలిగించింది. కథ చదువుతున్నంతసేపు 'బెన్-హర్' సినిమా చూస్తున్నట్లే వుంది. ఈవారం కథకు కళ్ళెము వేసినతీరు... నడుస్తున్న చలనచిత్రము తెగిపోయి ఆగినట్లుంది. ఇటువంటి సస్పెన్సులో కథను ఆపి-'ఇంకా వుంది'-అని వ్రాయటం అన్యాయమంటాను. మరి మీరేమయినా అనుకోండి. కథకు తగిన చిత్రములను సైతం అందిస్తున్న మా పత్రిక అసమానమైనదని గర్వంగా చాటగలను.

బి. రామచంద్రరావు (వెంకటగిరి)

* " *

మారిన మారాజు

వారపత్రికలో ప్రచురించబడిన కథానిక "మారినమారాజు" చాల బాగున్నది. వాస్తవిక జీవితములో యువతీ యువకుల విచిత్రాభిప్రాయములను, వాటిని సరియైన పంథాలో ఉంచకపోవటము వలన కలుగుఫలితములను చక్కగా చిత్రించారు రచయిత భారత స్త్రీ, గృహిణిగా ఆమె అతిథులకు చేసెడి మర్యాద, చూపెడి ఆప్యాయత, వీటికి మించిన సభ్యత, అడుగడుక్కి సంసార జీవితములో వాని మాధుర్యము, వివాహము యొక్క విశిష్టత, పవిత్రత, మున్నగునవి ఈ కథలో చక్కని శైలిలో రచించిరి. రచయితకు, మీకు నా ధన్యవాదములు.

ఏ. దుర్గాప్రసాదరావు (నరసాపురం)

* * *

రాశి ఫలాలు నిజం!

ఈ మధ్య మూడు వారములనుండి శ్రీ దైవజ్ఞ పోతూరి శ్రీరామమూర్తిగారు వ్రాస్తున్న రాశిఫలాలు నాకు నూటికి, ఎనభై వంతులు ఫలిస్తున్నందుకు, ఆయనకు నా అభివందనములు.

పి. వి. చలపతిరావు (భిలై)

* * *

హరివంశము

హారీత శివశర్మగారి హరివంశము పాఠకలోకాని కెంతో ఆనందం చేకూరుస్తున్నది.

ప్రతివారం మీ పత్రికకోసం వీక్షించి వీక్షించి తీరా వచ్చినతరువాత చదివితే తృప్తినివ్వటము లేదు. కారణం ఒకటి రెండు పేజీలతోనే మరల వీక్షించండి అని చెప్పటయే. కనుక నిడివి కొంత హెచ్చించగలరు.

ఎస్. పద్మనాభరావు (దుర్గాపూర్)

* * *

మీరే చెప్పండి-ఎవరు దుబారా?

5-10-60 న వెలువడిన ఆంధ్రపత్రిక వీక్లీలో శ్రీమతి సి. వి. విజయలక్ష్మిగారు వ్రాసిన "ఎవరు దుబారా మనిషి" అనే వ్యాసం చదివాను. వ్యాసంలో చెప్పుకోతగ్గ విశేషమేమీ కన్పించలేదు. కాని "ఆడిటర్లను పెట్టి తనిఖీ చేయించవచ్చు, ఆపై ఒక పరిశీలక సంఘం నియమించాలి" అని వ్రాశారు. ఆ ప్రకారమే తనిఖీ చేయించినా, పరిశీలక సంఘాన్ని నియమించినా ఆడవారే ఎక్కువ దుబారా మనుషులని స్పష్టముగా, తేలగలదు. కావున ఆంధ్ర సచిత్ర వారపత్రికలోనే ఒక కూపను "ఎవరు దుబారా మనుష్యులు" అని ప్రకటించి ప్రజలనుండి వారి ఉద్దేశ్యములను ప్రోగుచేసి ఆంధ్ర సచిత్ర వారపత్రికయే ఒక పరిశీలక సంఘమును నియమించి ఈవిషయము తేల్చవలసిన అగత్యం ఎంతైనా ఉంది కావున పై విషయముగా కూపను ప్రకటించి పాఠకలోకమునకు అందజేయకోరుచున్నాము.

ఎమ్. శ్రీనివాసాచార్యులు (మొవ్వ)

సోదరి విజయలక్ష్మిగారు వ్రాసిన "ఎవరు దుబారామనిషి" అను వ్యాసం చదివాను. వ్యాసంలో వాస్తవికత అంతగా కనుపించ లేదు నాకు... కేవలం మగవాళ్ళను దృష్టిలో పెట్టుకుని వ్రాసినట్లున్నారు. ఇందుకు రచయిత్రి పలికిన చివరివాక్యాలే, నిదర్శనాలు. ఆడవాళ్ళలో మాత్రం దుబారా మనుషులు లేరాయేం? అన్నప్రశ్న మిగిలి పోతుంది మనలో ఈవ్యాసం చదివాక. ఇది తప్పిస్తే ఇదిఒక చక్కనివ్యాస మనక తప్పదు. రచయిత్రిగారికి పత్రికద్వారా నా అభివందనాలు.

ఇ. ఆర్. దినమణి (కదిరి)

*   *   *

5-10-60 పత్రికలో సి. విజయలక్ష్మి గారు వ్రాసిన ఎవరు దుబారా అనే వ్యాసం చాలాబాగుంది. తప్పులెంచువారు తమతప్పెరుగ రన్నట్లుగా మగవాళ్ళు తమనుబారాఖర్చులు తెల్సుకోకుండా ఆడవాళ్లు దుబార చేస్తున్నారనికోప్పడుతుంటారు. విజయలక్ష్మి గారు యికముందు ఇలాంటి మంచివ్యాసాలు వ్రాస్తారని ఆశిస్తున్నా(ము)ను. రచయిత్రికి మీ పత్రికద్వారా మా హృదయపూర్వక అభివందనములు అందచేయ వలెను.

అమృతవల్లి కె. (జమ్‌షెడ్‌పూర్)

వీమండోయ్ సి. వి. విజయలక్ష్మిగారు! 5-10-60 వారపత్రికలో వ్రాసిన మీవ్యాసం బలేగా ఉన్నది. ఇంతకీ ఎవరుదుబారా అంటారు? మగవారివి కనబడని దుబారా

ఉత్తరాలు

మనవి కనబడేదుబారా అని నేనంటాను. మరి మీరేమంటారు? మీరు వ్రాసిన వ్యాసములోని సంగతులు నూటికి నూరు పాళ్లు నిజం.

కుమారి సీతాదేవి (ఏలూరు)

*   *   *

5-10-60 తేది ఆంధ్ర సచిత్ర వార పత్రికలో సి. వి. విజయలక్ష్మిగారు తమ "ఎవరు దుబారా?" ద్వారా ఈ రోజుల్లో సామాన్యంగా ప్రతిఇంట్లో జరుగుచున్న విషయాన్ని ఉన్నదున్నట్టు బహు చక్కగా ~. తీకరించారు.

హనుమంతరావు (సిద్ధిపేట)

*   *   *

5-10-60 పత్రికలో సి. వి. విజయలక్ష్మి గారు వ్రాసిన 'ఎవరు దుబారా' నాకేమి నచ్చలేదు. వారు ఎంత 'పొదుపుద్యమం' చేసినా "భర్త"నలా 'నడిపీధి' కెక్కించి పదిమందిలో నగుబాట్లు చేయటం పాడియేనా? పనికిమాలిన 'మగరాయుళ్లు' సంపాదిస్తుంటే-ఆఫీసునుండి అయ్యగారు రాగానే యిలా వేధించుకు తినటం భారత నారీమణి 'పతివ్రతా ధర్మమా?' ఎలాగో సర్దుకు పోవాలిగానీ...ఆ! అయినా (ద్వేషం గాదనుకోండి) వారి జాతిమీద, ఓ, గిరీశం లెక్చరు ఇవ్వాలనిఉంది; అందుకు సమాధానం?

జి. ఆర్. ఆర్. (కొత్తపల్లి)

గళ్ళనుడికట్టు-21

ఆధారాల పోటీ ఫలితం

శ్రీమతి కె. కృష్ణవేణి (మదనపల్లి) పంపిన ఆధారాలు ఉత్తమమైనవిగా నిరయించి ఆమెకు బహుమతిగా రు 5 లు పంపుతున్నాము.

శ్రీమతి కృష్ణవేణి పంపిన ఆధారాలు ఇవి:

26 అడ్డం: 'కొరవిని తరచి చూస్తే నవగ్రహాలలో మొదటి గ్రహం కనిపిస్తుంది' (మేము ఇచ్చినది-కవి చూడ గలిగినవి చూడలేనివాడు). జవాబు-రవి.

6 నిలువు: 'అత్రి పడటంలో సిగ్గు కూడా ఉంది' (మేము ఇచ్చినది-సిగ్గు). జవాబు-త్రప.

—సంపాదకుడు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 58

19-10-60
బుధవారం

శార్వరి ఆశ్వ॥ బ॥ చతుర్దశి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సరం చందా 13-0-0


★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,
మదరాసు-1.

విషయానుక్రమణిక

ఇది దీపావళి ప్రత్యేక సంచిక కావడంచేత "వెలుగునీడలు" శీర్షిక క్రింద వ్యాసం ప్రచురించడం లేదు. — సంపాదకుడు.

ముఖచిత్రం కథ:



ఈ బొమ్మలో అమ్మడు కొత్త పెళ్ళికూతురు. పెళ్ళిచూపులలోను, ఆతరవాత పెళ్ళిలోనూ చూసినా, గోపాలరెడ్డిని తనివితీరా చూడడం ఇంకా తెమలలేదు. ఆఅబ్బాయికి అమ్మాయి అందాన్ని ఆస్వాదించడం ఇంకా గట్టిగా అరంభమే కాలేదు. మెరుపు తీగని ఎన్నిమాట్లు చూస్తే దాని పూర్తిరూపం తెలుస్తుంది? అసలు ఇపుడు కనబడినట్టు ఇంకో క్షణానికి కనబడదాయె.

తను చూస్తున్నపుడు అతను తనను చూస్తాడని అమ్మడు భయం. అతనికీ అదే. అయితే పండగ మూన్నాళ్ళూ ఇలా భయపడుతూ కూర్చుంటే, పుణ్యకాలం కాస్తా దాటిపోతుంది. మళ్ళీ సంక్రాంతిదాకా విరహగీతాలు పాడాలి...

అమ్మ, లేక అత్తగారు పిండివంటల పనితో గుండె పిండి అయిపోతున్నట్లుంది; నాన్న, మావగారు బజారువేపు వెళ్ళినట్లుంది; చెల్లాయీ, తమ్ముడూ, మరదలూ బావమరది ఎక్కడో ఆడుకుంటున్నారు. అందువల్ల ఇంతకన్న మంచివేళ ఇదేనిక్క అని అమ్మాయికి అబ్బాయి మనసు, అబ్బాయికి అమ్మాయి మనసూ హెచ్చరిక చెప్పాయి. అతను గదిలోంచి సావిట్లోకి, ఆమె సావిడిలోంచి గదిలోకీ తొంగి చూడబోతున్నారు. సందు మలుపులోనే స్వప్నఫలం ఉంది. అందుకోడానికి భయమే అడ్డు. భయాన్ని పోగొట్టేది కూడా భయమే - వజ్రం వజ్రేణ భిద్యతే అన్నట్టు.

అందుచేతనే తమ్ముడూ, చెల్లాయి బావమరదీ, మరదలూ కలిసి రివాజుప్రకారం అందుకు సదుపాయం చేస్తున్నారు. భయం సహప్రముఖాలలో కాస్త చిన్నసైజుదైవ రుడుపువాళ్ళ ఉపాయం. మహదానందపు సరిహద్దుమీద నిలబడి ఆవరణలోకి అడుగిడడానికి భయపడుతున్న ఆ యిద్దరూ ఒక్కసారిగా అఘాటుగా ఆ స్వర్గసీమలోకి భయపడి పోయేలా హడలగొడుతూ టపాకాయలు పేల్తాయి ఇంకో క్షణంలో.

అయితే ఆ క్షణార్ధంలో కాకపోయినా దాని ఉత్తరార్ధంలోనైనా వాళ్ళిద్దరూ ఒకరి నొకరు తనివితీరా చూసుకోగలరా? పిల్లలు గోలచేస్తారని, తరవాత పెద్దవాళ్లు అదోలా నవ్వుతారని మళ్ళీ భయంవేస్తుంది. ఇద్దరూ వెనక్కి పారిపోతారు - సిగ్గుతో, భయంతో. కాని [illegible]

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ, వనితాలోకం వ్యాసరచన పోటీ ఫలితాలు

ఈ ఏడాది ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ఆకర్షణలుగా కథల పోటీ, వనితాలోకం వ్యాసరచన పోటీ నిర్వహించాము. దీపావళి కథల పోటీకి సుమారు ఒక వేయి కథలు, వనితాలోకం వ్యాసరచన పోటీకి సుమారు 500 వ్యాసాలు వచ్చినవి.

మొత్తంమీద పోటీకి వచ్చిన కథల స్థాయి హర్షించదగినదిగా, ఉత్సాహ జనకంగా ఉన్నది. అయితే వనితాలోకం వ్యాసరచన పోటీకి వచ్చిన వ్యాసాలు మాత్రం అంత సంతృప్తికరంగా లేవు.

దీపావళి కథల పోటీలో శ్రీ ఎమ్. అంజిరెడ్డి (విశాఖపట్టణం) రచించిన కథ "ప్రేమకు కత్తిపోట్లు" కు మొదటి బహుమతి రు 75 లు; శ్రీ భమిడిపాటి రామగోపాలం (గుంటూరు) రచించిన కథ "వెన్నెలనీడ" కు రెండవ బహుమతి రు 50 లు ఇవ్వడానికి నిశ్చయించాము. అదనంగా శ్రీ వై. సుబ్రహ్మణ్యం ('స్వర్ణ'—హైదరాబాదు) రచించిన "చలమయ్య సంసారం" కథకు 'కన్సొలేషన్' బహుమతి రు 30 లు ఇవ్వడానికి కూడా నిశ్చయించాము.

వనితాలోకం వ్యాసరచన పోటీలో శ్రీమతి సి. అన్నపూర్ణ (రాజమండ్రి) కు మొదటి బహుమతి రు 60 లు; శ్రీమతి ఐ. హేమలత (అనంతపురం) కు రెండవ బహుమతి రు 40 లు ఇవ్వడానికి నిశ్చయించాము. శ్రీమతి సి హెచ్. సీత (కొత్తపేట) కు కన్సొలేషన్ బహుమతి రు 20 లు ఇవ్వడానికి కూడా నిశ్చయించాము.

దీపావళి ప్రత్యేక సంచిక వెలువడే తేదిని బహుమతులు పంపుతున్నాము.

ఆ యా పోటీలలో బహుమతులు పొందినవారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

పోటీలలో పాల్గొని మా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగడానికి తోడ్పడిన వారందరికి ధన్యవాదాలు సమర్పిస్తున్నాము. ఈలాంటి సహకారం మాకు ఎల్లప్పుడూ లభించగలదని ఆశిస్తున్నాము.

—సంపాదకుడు.

కొత్త శీర్షిక

'మనమూ, మన దేహస్థితి'

ఆరోగ్యం కాపాడుకొనడానికి, వ్యాధుల నిరోధానికి, ఏమైనా వ్యాధులకు లోనయినప్పుడు వైద్యునివద్దకు వెళ్ళడానికి ముందు పడవలసిన జాగ్రత్తకు విధిగా తెలుసుకొనవలసినది ఎంతైనా ఉన్నది. పాఠకులు కూడా ఈ విషయమై పదే పదే వ్రాస్తూఉన్నారు. వినోదంతోపాటు విజ్ఞానం కూడా అందజేయడం ఆంధ్ర సచిత్ర వారపత్రిక ధ్యేయం.

కనుక ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకు ఒక నూతన ఆకర్షణగా, 'మనమూ, మన దేహస్థితి' అన్న కొత్త శీర్షిక ప్రవేశపెట్టాలని నిశ్చయించాము.


ఈ శీర్షికను డాక్టర్ గాలి బాలసుందరరావు నిర్వహించగలరు.

'మనమూ, మన దేహస్థితి' అన్న ఈ కొత్త శీర్షిక క్రింద తొలి వ్యాసం వచ్చే సంచిక—అక్టోబరు 26, 1960 వ తేది సంచిక—లో ప్రచురించగలమని తెలియజేయడానికి ఆనందిస్తున్నాము.

—సంపాదకుడు.

రాష్ట్రంలో రాజకీయ దీపావళి




త్వరలో వస్తుంది!
ప్రతి మానవ హృదయాన్ని కలచి కరగింపజేసే కరుణరసాత్మక చిత్రం
ప్రగతి ఆర్ట్సు ప్రొడక్షన్స్ సమర్పించు
మాబాబు
తారాగణం. నాగేశ్వరరావు. సావిత్రి. రేలంగి. గుమ్మడి
రమణారెడ్డి. కుటుంబరావు. కన్నాంబ.. M.N.రాజం
యం.సరోజ.. హనీ ఇరాని (వండర్ చైల్డ్)
దర్శకుడు..తాతినేని ప్రకాశరావు
నిర్మాత..డి.వి.యస్.రాజు
రచన.. సీముద్రాల (జూ)
సంగీతం. టి.చలపతి రావు
కెమెరా. కమల్ ఘోష్.
కళ.. కళాధర్.......
స్టూడియో విజయ వాహిని
FLOODLIGHT
డిస్ట్రిబ్యూటర్స్... ఆంధ్ర..వాణీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్... నైజాం శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్... సీడెడ్..విజయ పిక్చర్స్...


ఇవేం బాత్తేవుగానీ – ఆపిల్లకట్టుకున్న లాంటి చీరుంటే చూపించబ్బాయ్
అమ్మాయ్ – నువ్వు మాటాడుతూంటే నా టపాకాయల చప్పుడు వినిపించటంలే – మాటాడ్డం కాసేపు మానెయవే –
తెల్లారిందో పెత్తనాలకి? ఆగండి – ఏమిటో ఆ ఉపద్రవం – ఊరి మీదికి రాక్షసు డొచ్చిపడ్డట్టు – ఆగండి – నేనూ వస్తా –
శంకర్

మొదటి బహుమతి వ్యాసం



స్త్రీలకు యోగ్యమైన విద్య ఎలాటిది?



“స్త్రీలు విద్య నభ్యసించాలా? అక్కర్లేదా?” అనే ప్రశ్న నేటికాలంలో ఉదయించదు. ఈ ప్రశ్న అంతరించి అప్పుడే అనేక దశాబ్దాలు దాటింది. స్త్రీలు కూడా విద్య నభ్యసించాలని నేడు అందరూ అంగీకరించారు. ఆడవాళ్ళకు చదువెందుకు? వాళ్ళేమైనా ఊళ్ళేలాలా? ఉద్యోగాలు చేయాలా అని ఇప్పుడెవరూ అనలేరని నా విశ్వాసం. విద్య మానవుడికి మూడవ నేత్రం వంటిది. మానవులందరికీ ఈ విజ్ఞాన నేత్రం ఉండవలసిందే. ఆడవాళ్లు కూడా మానవులే కనుక వారికి కూడా ఈ విజ్ఞాన నేత్రం కావాలి. ఇది సర్వజనామోదకరమైన విషయం అయితే ఇప్పుడు మనం సమాధానం చెప్పవలసిన ప్రశ్న-పై ప్రశ్నకంటె జటిలమైనది- మరొకటుంది. స్త్రీలు విద్యనభ్యసించాలి. సరే!...అయితే వారు అభ్యసించదగిన విద్య ఎటువంటిదై ఉండాలి? అనేదే ఈ నూతన సమస్య.

స్త్రీ అభ్యసించ దగిన విద్య ఆమె జీవితాశయాలపై ఆధారపడి ఉంటుంది. ఏ ఆశయాలను స్త్రీ తన జీవితానికి లక్ష్యప్రాయంగా రూపొందించుకొంటుందో, ఆ ఆశయ సాధనకు ఉపకరించేదిగా ఉండాలి ఆమె అభ్యసించే విద్య. స్త్రీ ఆశయా-

రచన : సి. అన్నపూర్ణ



లను నిర్వచించడం కూడా చాలా కష్టమే! వివిధ మనస్తత్వాలకు చెందిన స్త్రీలు వివిధమైన ఆశయాలను రూపొందించుకొంటారు. విద్యనభ్యసించి ఆదర్శగృహ జీవితాన్ని గడపదలచుకొన్న స్త్రీ ఆశయాలు వేరు. వివాహం లేకుండా పూర్తిగా జీవితాన్ని సంఘసేవకోసం వినియోగించాలనుకొనే స్త్రీ ఆశయాలు వేరు, అలాగే తన జీవితాన్ని కళారాధనకు అంకితం చేయాలనుకొన్న స్త్రీయొక్క ఆదర్శాలు వేరు. మనం పై ప్రశ్నకు జవాబు చెప్పే ముందు వీరిలో ఎవరిని మనస్సులో పెట్టుకొని చెప్పాలో ముందు నిర్ణయించుకోవాలి. స్త్రీలలో నూటికి తొంభైతొమ్మిదిపాళ్లు, విద్యాభ్యాసమైన తరువాత గృహస్థ జీవనంలో అడుగుపెడతారు కనుక మనం అటువంటివారి ప్రధానాశయాలను మనస్సులో ఉంచుకొని, సమస్యను పరిష్కరించవచ్చును.

ఈ రకపు స్త్రీలలో చాలమందికి అసలు ఏ ఆశయాలూ ఉండవు. అయితే జీవితం అర్థరహితంగా, పేలవంగా ఉండకుండా ఉండాలి అంటే కొన్ని ఆదర్శాలను రూపొందించుకోవాలి. అట్టి జీవితమే ఇతరులకు కూడా ఆదర్శప్రాయమౌతుంది.

అటువంటి ఆదర్శాలేమిటో-అనగా ఏ ఆశయాలను జీవిత పరమార్థంగా రూపొందించుకొని, తత్సాధన కొరకు స్త్రీ తన జీవితాన్నంకితం చేస్తుందో, ఏ ఆశయాలు మహిళాజీవితాన్ని మహోదాత్తంగా చేయగలవో అట్టి ఆశయాలను మనం నిర్వచించుకోవాలి. అనేక మందికి అనేక విధాలుగా ఈ ఆశయాలు గోచరించవచ్చు. నా (అల్ప)బుద్ధికి స్ఫురించిన వాటిని నేను సూచిస్తాను. ఇవి నాలుగు.

ప్రధానమైనది మనోవికాసం; మిగతా మూడు ఆశయాలు దీనిపైనే ఆధారపడి ఉంటాయి. రెండవది పవిత్రమైన, ఆదర్శప్రాయమైన గృహస్థాశ్రమ జీవనం; మూడవది సంఘసేవ. తరువాతిది, భవిష్యత్తును ఉజ్జ్వలంగా నిర్మించకలగడం. నా ఉద్దేశ్యంలో ఈ ప్రధానమైన నాలుగు స్త్రీజాతి యొక్క ఆశయాలను సాధించడానికి ఉపకరించే విద్య మనకు కావాలి. వీటిని కొద్దిగా విపులీకరిస్తాను.

“మనోవికాసం” ... మనోవికాసం లేని మానవుని జీవితం, క్రోధం, అసూయ, పరనింద, ఆత్మస్తుతి, దుఃఖం మొదలైన పెనుశిలల అడుగున పడి అణగి మణగి నిరర్థకమై పోతుంది. మనోవికాసానికి ముఖ్యం మూడు గుణాలు. ఒకటి ఇతరులను అర్థం చేసుకోవడం, రెండవది చిన్న విషయాలపై తాపత్రయపడి సంకుచితదృష్టితో జీవితయాత్రను అగమ్యగోచరంగా చేసుకొనకుండా, విశాల దృష్టి కలిగిఉండడం. మూడవది ఇతరులను ప్రేమించడం – మనను ఏవిధంగా మనం చూసుకొంటామో అదేవిధంగా ఇతరులను కూడా చూడగలిగే మహోత్తమ గుణాన్ని పెంపొందించుకోవడం. ఈ త్రిగుణసమ్మిశ్రితమైన మనోవికాసాన్ని మనం పెంపొందించుకొనకలుగుతే మన జీవితం స్వర్గతుల్యమౌతుంది. చూడండి ఏదో చిన్న విషయంపై మనం ఎన్ని తుపానులను లేపి జీవితాన్ని వ్యర్థం చేసుకొంటామో. ప్రక్కింటావిడ కుళ్లునీళ్ళను తన గుమ్మంముందు గుమ్మరిస్తుంది. లేకపోతే వాళ్ళబ్బాయి మన అబ్బాయిని ఆటలో క్రింద పడేస్తాడు, మన పువ్వులను దొంగతనంగా కోసేస్తాడు. లేకపోతే మన ఇంటి యజమానురాలు మనంతగా కరెంటువాడేవాళ్లు ఇంకెక్కడా లేరని, ఈ “దీపాల ఖర్చు” పెట్టుకోలేక తాను ఇదైపోతున్నానని రిమార్కు చేస్తుంది. ఈవిడ దూబరా మనిషి...లేకపోతే ఈవిడంతటి పిసినికొట్టును చూసెరగను అని మరొకళ్ళు వాపోతారు. ఈ చిన్న విషయాలతో వాగ్యుద్ధాలు – ప్రతీకారవాంఛ – మనోవ్యధ – ఈర్ష్యాద్వేషాలు – వీటితో మన ‘మానవత’ను భస్మం చేస్తే ఎలాగ? ఈ చిన్న విషయాలపై మనోవ్యధ చెందకుండా హిమవన్నగగాంభీర్యంతో చిఱునవ్వు నవ్వి తన ఆశయసాధనకు కడంగే స్త్రీ జీవితం ధన్యమైనది. ప్రభాతకాంతుల్లో మెరిసే నిర్మల నవ వికసితపద్మంలా ఆమె మనస్సు ఆనందోత్సాహాలతో పెంపొందుతుంది. ఇట్టి మనోవికాసాన్ని కలిగించ కలిగిన విద్య కావాలి మనకు. తత్వశాస్త్రం, చరిత్ర సాహిత్యం—ఈ ఆశయసాధనకు ఉపకరించ గలవు. తత్వం మనోవికాసాన్ని కలిగిస్తుంది. చరిత్ర సంకుచితదృష్టివలన గతంలో మానవుల పొరపాట్లను తెలిపి, హెచ్చరిస్తుంది. సాహిత్యం మనస్సుకు ఉదాత్తతను సౌకుమార్యాన్ని కలిగిస్తుంది.

రెండవది—ఆదర్శప్రాయమయిన గృహస్థాశ్రమ జీవనం. ఈ లక్ష్యానికి మనకు రెండు గుణాలు ముఖ్యం. ఒకటి సంతృప్తి; రెండవది మనవారిని అర్థం చేసుకొని, సహనబుద్ధితో మెలగకలగడం. ఈ రెండుగుణాలు లేక ఎంతమంది తమ గృహాలను రణరంగాలుగా, మనోవ్యథలకు ఆలవాలంగా చేసుకొని చివరకు “గృహచ్ఛిద్రం” వలన ఆఖరకు ఆత్మహత్యకు కూడా పాల్పడలేదు? మనకు సాధారణముగా లోపించేది సంతృప్తి.

> డాక్టరు (రోగితో)—ఇప్పటికి మీకు ఎనభై లక్షలు ఎక్కించాను, పెన్సిలిన్.
>
> రోగి—అయితే నేను ఇంకో రెండు రోజులలో కోటికి పడగ ఎత్తుతానన్నమాట!
>
> —బొడ్డు కృష్ణారావు (పిప్పర)

మనకు వివాహం కానప్పుడు ఎన్నో ఆశాసౌధాలను నిర్మించుకొంటాం. భర్త ఒక కేంద్రమంత్రి కావాలి. అఖండమైన విద్యావంతుడై ఉండాలి. సరసుడు కావాలి. మన్మథుడైఉండాలి. మనమాటను జవదాటనివాడై ఉండాలి. ఎక్స్ట్రా...అయితే మనం వాంఛించడంలో తప్పులేదు. కాని, వాస్తవిక పరిస్థితులను, గుర్తించి సంతృప్తిపడడం మంచిది. అందం, అధికారం, ధనం, శీలం, విద్య, కలిగిన భర్త ఎంతమందికి లభిస్తాడు? అందువలన సంతృప్తి అనేది వాస్తవిక జీవితానికి సంబంధించిన గుణరాజము. అసంతృప్తితో దుఃఖం, అసూయ బయలుదేరుతాయి. మనకు సంపూర్ణమైన జీవితానికి కావలసినది ఆత్మవైభవం-సంపద కాదు. తన పాతివ్రత్య మహిమచే అఖండ మహేంద్రభోగాలను సృష్టించకలిగి-ఆశ్రమంలో-భర్తసేవలో-నిరాడంబర జీవితంలోనే స్వర్గసుఖాలను అనుభవించే మన పూర్వీకులను స్మరించుకొనడం ఇక్కడ అవసరం. తరువాత ఒకనొకరు అర్థంచేసుకోవడం ముఖ్యం. మరి అభిప్రాయాలు భర్తకు సరిపడకపోవచ్చు. అతని అభిప్రాయాలు మనకు కంటకప్రాయమవవచ్చును. పరస్పరం అర్థంచేసుకొని ఉదాత్తమైన సహజీవనం చేయడంలోనే దాంపత్య జీవిత సౌందర్యం ఇమిడి ఉంది. ఈ గుణాలను ప్రసాదించకల విద్య కావాలి మనకు. కొంతవరకు మత విజ్ఞానం, సాంఘిక శాస్త్రం, ఈ రంగంలో ఉపకరించకలవు.

మూడవది సంఘసేవ. మనకు శక్తివంచన లేకుండా ఇతరులకు ఉపకారం చేయకలగడంలో ఒక విధమైన ఆనందానుభూతిని పొందుతాము. సంఘసేవ అనగా మహిళాసంఘాలు, పాట్ ఫాగాలు, ఉపన్యాసాలు, సోషల్ సర్వీస్ లీగులు, వాటికి ప్రధాన మంత్రులచేత ప్రారంభోత్సవాలు – కాదు. సంఘసేవ నిష్కామమైనదిగా ఉండాలి. మన రాబడిలో కొంత దానధర్మాలకు – మనకున్న విజ్ఞానంలో విజ్ఞానాసక్తి కలవారికి వినియోగించడం, అంధకారంలో నిరాశా వేదనలో కొట్టుమిట్టాడుతూన్న వారిని, సంఘం నిరాదరించి, అవమానించి, ఆశ కవకాశం లేకుండా చేసిన దీనులను దరిచేర్చి, వారికి ఆశ కల్పించి, వారిని ప్రేమించి, వారికి ఆత్మధైర్యమును కలిగించి నూతన జీవితపథాన్ని చూపడంలోనే మన సంఘసేవ తెలుస్తుంది అయితే ఈ విధమైన సేవకు ప్రతిఫలం – మనకు కీర్తి, అధికారాదులు కాదు – మనం ఉద్ధరించినవారు మనపై కనబరచే దివ్యప్రేమ – కృతజ్ఞతాను...జీవిత సమరంలో పతితులైన స్త్రీ పురుషులను మనం నిత్యం చూస్తుంటాము. అటువంటి వారిని ఆత్మబంధువులుగా ఆదరించి, క్రొత్త వెలుగును ప్రసాదించగలిగిన మహోత్తమ గుణాన్ని మనకు ప్రసాదించగలిగిన విద్యే నిజమైన విద్య. మిగిలినది అవిద్య...ఇట్టి విద్యకు మన విద్యావిధానంలో ఇప్పటివరకు ఎక్కడా స్థానం కల్పించినట్లు కనబడదు.

నాలుగవది భవిష్యత్తును ఉజ్జ్వలంగా నిర్మించకలగడం. స్త్రీ జాతియొక్క భవిష్యత్తును ఎలా నిర్మిస్తుంది? తన పిల్లలను సరియైన మార్గంలో పెంచడంవలన. ఒక్క మహారాష్ట్ర వనిత—అంతగా చదువుకొన్నది కూడా కాదు-ఆమె తన పుత్రునికి ఇచ్చిన శిక్షణ ఫలితమే, ఆసేతుహిమాచలపర్యంతం అజేయమానంగా, దేశాన్ని శృంఖలాబద్ధం చేసిన మొఘల్ సామ్రాజ్యాధిపతి ఔరంగజేబును పరాజితుణ్ణి చేసి ధర్మసంస్థాపనమొనరించినది! మన పిల్లలకు ఉజ్జ్వల భవిష్యత్తును కలిగిస్తే జాతికి భవిష్యత్తుంది. వారిని శౌర్యశూరులను చేసి జాతీయ బాధ్యతను భుజస్కంధాలపై భరించేవారినిగా

చేయడం మనయొక్క విధి. ఈ ఆశయసాధన దృష్ట్యా నేటి విద్య నిరర్థకమైనదే.

ఇటువంటి విద్యకావాలి స్త్రీలకు. నేటి మన విద్యావిధానం ఇట్టివిద్యను ఎంతవరకు స్త్రీలకు అందచేయ కలుగుతోంది...స్త్రీలకు ప్రత్యేక విద్యావిధానంలేదు...వారి ఆశయాలు మగవారిఆశయాలకుభిన్నమైనవని మన విద్యా మంత్రులకు తట్టకపోవడం చాలా విచారకరమైన విషయం. ఆడపిల్లలు ఇంకా ఇంకా కాలేజీలలో చేరాలి....స్కాలర్‌షిప్పులు-

స్త్రీలకు యోగ్యమైన విద్య ఏలాటిది?

గ్రాంట్లు-ఇస్తాం అంటారు మంత్రులు... ఎందుకు ఈ కాలేజీలలో గొర్రెల మందల వలె చొరబడడం...? వాస్తవికతకు దూరమైన ఈ విద్య ఎందుకు; ఇది మన ఆడవాళ్ళ ఆశయసాధనకు ఏ విధంగా ఉపకరిస్తుంది? మనోవికాసాన్ని పెంపొందిస్తుందా? గృహస్థాశ్రమ సౌఖ్యాన్ని కలిగిస్తుందా? సంఘ సేవా తత్పరతను ఇనుమడింపచేస్తుందా? మన పిల్లలను భవిష్యత్తులో ఆదర్శపౌరులనుగా చేయడం నేర్పుతుందా?...ఆంగ్లేయుల పాలనలో "క్లర్కు" ఉద్యోగాలకు మనకు నేర్పిన విద్యే నేడు మనకు శరణ్యమైంది. ఈ వ్యాసాన్ని కొంతమంది అధికారంలో ఉన్న స్త్రీలు చదవవచ్చు. వారైనా స్త్రీలకు ప్రత్యేక విద్యావిధానాన్ని నెలకొల్పడానికి కృషి చేస్తారని నమ్ముతాను. ★



రెండవ బహుమతి వ్యాసం

స్త్రీలకు యోగ్యమైన విద్య ఎలాంటిది?

"రూప యవ్వన సంపన్నా, విశుద్ధ కులసంభవాః
విద్యాహీనా న శోభంతే నిర్గంధా కింశుకా ఇవ."

అని పెద్దలేనాడో శెలవిచ్చారు. కాని యిది పురుషునికిమాత్రమే అన్వయిస్తుం దని యెవరూ అనలేదు. క్రిమికీటకాదులకన్న చతుష్పాదులున్నూ, చతుష్పాదుల కన్న మానవజన్మ అత్యుత్తమమయినది. ఈ మానవజీవితంలో ప్రకృతిసిద్ధమైన రెండు విభిన్న పాత్రలను భగవంతు డేర్పరిచాడు. అవే సుఖ-దుఃఖాల్లా, వెలుగు-నీడల్లా ఒకరొకరి నాశ్రయించి, ఒకరివల్ల వకరు పరిపూర్ణ మవుతున్న స్త్రీ పురుష పాత్రలు. ఇద్దరికీ ఆలోచనాశక్తిని ప్రసాదించిన ఈశ్వరుడు పురుషుణ్ణిమాత్రమే బుద్ధి నుపయోగించమనలేదు. సక్రమంగా యిద్దర్నీ సద్వినియోగపరచమన్నాడు.

మానవుని మొట్టమొదటి పాఠశాల పవిత్రమైన తల్లి వడి. అక్కడే మానవుని భవిష్యజ్జీవితపు సుదృఢపునాది యేర్పడుతుంది. ఆ పునాది సక్రమంగా పడటం

రచన: ఐ. హేమలత



వక్రంగా పడటం ఆ తల్లిపై ఆధారపడివుంది. కనుక తల్లి బాధ్యత తండ్రికన్నా వెయ్యిరెట్లెక్కువ. అలాంటప్పుడు ఏ తల్లిఅయినా తనబిడ్డ భవిష్యత్తును ఉజ్వలమయంగా చేయగలిగింది, అంటే తప్పకుండా ఆ తల్లి సుశిక్షితురాలై వుండాలి. ఇందుకు నిదర్శనంగా శివాజీతల్లి జిజియాబాయి, మహాత్ముని మాత పుతలీబాయిలు చాలు. ఆ మహాతల్లులు యే డిగ్రీలు లేకపోయినా సంపూర్ణవిజ్ఞానవిశారదలు. అంటే తమదేశం, తమజాతి, తమ సంస్కృతి అంటే నరనరానా గౌరవభావాన్ని జీర్ణించుకున్న సాధ్వీమణులు. ఇదంతా ఈ వ్యాసంలో అనవసరంగా ఉండవచ్చు. కాని నేను మనస్త్రీలకు యోగ్యమైనవిద్య ఎలాంటిది? అని ప్రశ్నవేసుకుంటే ముందుతరాల ముదితలను తలచుకోకుండా ఉండలేము.



ఆకాలం వేరు. ఈకాలం వేరు. కాలంతోపాటు మనమూ మారుతున్నాము. ఒకనాడు మనవారు "ఆడపిల్లకు చదువు లెందుకు, వూళ్ళేలాలా ఉద్యోగాలు చెయ్యాలా?" అనేవారు. ఇప్పుడూ లేకపోలేదు. అయినా అదృష్టి కొంతవరకూ మారింది. అయినా ప్రతివారూ "చదువూ" అనగానే ఉద్యోగంకోసం అనుకోవడం పరిపాటయింది. ఏదైనా పరీక్షకు చదువుతున్నామూ అంటే ఉద్యోగం చేస్తావా!" అనే ప్రశ్న ఎదురవుతూంది. ఈ దృక్పథం మనవారిలో ఏనాడు పోతుందో తెలియటం లేదు. విద్య అనేది మానవుణ్ణి వెలుగుబాటలోనికి నడిపించగల సాధనం.

స్త్రీలకు యోగ్యమైన విద్య ఏలాటిది?

'ప్రతిబాలికా యీనాడు చదువుకోవాలని ఉత్సాహం చూపుతూంది. ఇదియెంతో సంతోషించదగ్గ విషయం. కాని ఈ విద్య ఎలాంటిదై ఉండాలి? కేవలం ఆర్థిక విషయాల్లో ఆదుకునేందుకు పనికివస్తే చాలా! లేక ఆ స్తోమతతోపాటు యెంత పెద్ద సంసారాన్నైనా వడిదుడుకులు లేకుండా నడపగలిగే శక్తినిచ్చే విద్య కావాలా? అనేది ప్రశ్న.

నేటి యువతులు చాలామటుకు డిగ్రీ పొంది పురుషులతో సమానంగా ఉద్యోగం చెయ్యాలనీ, స్వతంత్రంగా జీవించాలనీ ఉబలాటపడ్తున్నారు. వివాహం తమ స్వాతంత్ర్యానికి భంగకరం అవుతుందంటున్నారు. "స్వతంత్రత" అంటే వీరి దృక్పథంలో అర్థమేమిటో అర్థం కాకుండా వుంది. ఉద్యోగం చేస్తూ వంటరిగానో లేక ఒంటరి తల్లీ, లేక తండ్రితోగాని ఉంటూ ఏ బాధ్యతలూ లేకుండా జీవితం గడపడమా! అలాంటి జీవితాన్ని వాళ్లు ఎన్నాళ్లు గడపగలుగుతారు? తనబాధ్యతపై ఒక కుటుంబం సక్రమంగా జరుగుతూంటే, గురుతరమైన బాధ్యతల్ని తన కప్పగించి భర్త ఉద్యోగ బాధ్యతలన్ని మాత్రం నిర్వహిస్తూ వుంటే ఆనందించని ఇల్లాలు కూడా ఉంటుందా? అలా బాధ్యతాయుతంగా యింటిని నడపగలగడానికి డిగ్రీలు వుండి తీరాలా! లేక అవసరమైనప్పుడు ఆర్థిక విషయాల్లో కూడా ఆదుకునేందుకు స్కూల్ ఫైనల్ వరకూ చదువుకుని కుట్లూ అల్లికలూ కమ్మని వంటలూ చేయగలిగి భర్త ఆదర్శాలనూ అభిరుచులనూ అర్థంచేసుకోగలిగి సంసారనౌకను నడపగలిగితే చాలదా? అలా అని డిగ్రీలు దండుగని ఎవరూ అనరు. స్తోమతువున్న ప్రతివారూ అవకాశాన్ని జారవిడుచుకోకుండా డిగ్రీలేకాక ఇంకా ఎక్కువ విద్యను కూడా పొందాలి. కాని ఆ డిగ్రీలతోపాటు గృహపరిపాలనానిపుణతలో కూడా డిగ్రీ పొందటం ముఖ్యమని యువతులు మర్చిపోకూడదు.

గార్హస్థ్య జీవితంలో అడుగు పెడ్తానే చదువుకూ జీవితానికీ లంగరందకుండా పోతూందంటున్నారు. ఇక్కడ ఒక్క విషయం గమనించాలి. ఈనాడు బాల్య వివాహాలు లేవు. 16,18 సంవత్సరాలు ఇంకా 20 సం|| దాటాక కూడా వివాహాలు అవుతున్నాయి. అలాంటప్పుడు డిగ్రీ పొందాలనుకున్నా, మరేకోర్సు చదవాలనుకున్నా ఈ వయస్సు సరిపోతున్నది కదా! ఇప్పుడు ఈ వయస్సులో ఎంతో మంది గ్రాడ్యుయేట్స్ అవుతున్నారు. అలా అయితే వివాహం అయ్యాక చదువుసమస్యే ఉండదు.

ఇక చదివిన చదువు జీవితంలో సార్థకమవ్వాలంటే ఉద్యోగ మొక్కటేనా దారి? నిత్యజీవితంలో విద్యావతి అయిన యిల్లాలి పనుల్లో విద్యలేని యిల్లాలి పనుల్లో యెంతో తేడా ఉంటుందనడం నిర్వివాదాంశం. అయితే నేను చదువుకున్నదాన్ని కదా అని ఆఫీసునుండి భర్త రాంగానే ఉదయం న్యూస్ పేపర్లో తాను చదివిన రష్యన్ స్పూట్నిక్ గురించీ, అమెరికన్ రాకెట్ గురించీ మాట్లాడితే అభర్త పరిస్థితి వర్ణనాతీతం అవుతుంది. అదే రుచికరమైన భోజనం పెట్టి తమ సంసారవిషయాలు మాట్లాడితే ఆనందించకుండా వుంటాడా!

సమయోచితంగా మాట్లాడగలిగిన నేర్పూ ఓర్పూ ఉంటేనే ఈ బెడదలు తప్పుతాయి. పై జెప్పిన నేర్పూ ఓర్పూ, సమయోచిత సంభాషణాజ్ఞానం ఇవన్నీ యువతికి అత్యుత్తమాభరణాలు. ఈ అమూల్యాభరణాలు విద్యవల్లనే లభిస్తాయి. కాని ఆ విద్య కళాశాలవిద్యే అయివుండాలనే నియమం ఏమీలేదు. ప్రతి కన్యా వివాహమయ్యేవరకూ ఏదో వక విద్య నభ్యసించడం మంచిది. అంతేకాకుండా సంగీతం, కుట్లు, చిత్రకళ మొదలైన కళలు స్త్రీలోని సుకుమారత్వాన్ని ప్రస్ఫుటమునరుస్తాయి. విద్యతోపాటుగా లలితకళలలో కూడా స్త్రీకి కొంతైనా ప్రవేశం ఉంటే హృదయ సౌకుమార్యంకూడా కలిగి నారిత్వాన్ని ప్రతిఫలింపజేయగలుగుతారు. అందుకు డిగ్రీలు కాదు ముఖ్యం. సహృదయత...... వినయం, అణకువ. ఇవే స్త్రీకి పెట్టని ఆభరణాలు. కాదంటారా!

★

'కన్సొలేషన్' బహుమతి పొందిన వ్యాసం

స్త్రీలకు యోగ్యమైన విద్య ఏలాంటిది?

"ఎందుకొచ్చిన చదువు. ఆ దిక్కుమాలిన చదువు లేకపోతే, బతుకింతకన్న బాగా తెల్లారేది"-అన్నాడు మోహన్ కోపంగా.

"మీరిలాగ పొద్దస్తమానూ సాధించడానికి సదుపాయం ఉంటుందనే చదివినట్టున్నాను" అంది సుశీల కళ్ళు ఒత్తుకుంటూ.

* * *

"అమ్మా నాకీ పాఠం అర్థంకావడంలేదు. కొంచెం చెప్పూ"..."సరే! నా కసలే టైమ్ అయిపోయి ఖంగారు పడ్తుంటే.....మీ టీచర్ని అడుగు, నాకు తీరికలేదు" అంది కూతురుతో ఓ పంతులమ్మ...

* * *

"చూడు. అబ్బా ఇల్లంతా చీదరగా ఉంది. ఎక్కడ తుక్కు అక్కడే! ఎక్కడి గుడ్డలక్కడే. పిల్లల్ని కొంచెం శుభ్రంగా ఉంచితే ఏం? చీమిడిముక్కులు, చింపిరి తలలు వాళ్ళూను. ఎల్లాఉన్నారో చూడు"...

"అదేపని. నిన్న వెళ్ళాల్సిన క్యాంపు. ఇవాళైనా వెళ్ళకపోతే బి.డి.ఓ.కు కోపం వస్తుంది" అంది భర్తమాటలు ఏమీ తనకు కానట్టుగా ఒక సంఘసేవిక. నేలవిడిచి సాము అంటే బహుశః ఇదికాదుకదా! అని నిట్టూర్చాడు భర్త.

* * *

"నీదే తప్పమ్మా! కొన్నాళ్ళు చిన్న పిల్లవన్నావు. తర్వాత 'కాలేజీకి వెళ్తుంది. దాన్ని చదువుకోనివ్వండ'న్నావు. ఇంటిపని జోలికి రానిచ్చావుకాదు. ఇల్లేలా నడపాలో, కూరెలా కొనాలో, అప్పెలా అడగాలో, తీర్చాలో చేతకాదు నాకు. ఎవరుతిట్టే ఏడవాలో, ఎవరుతిట్తే ఎదిరించాలో తెలీదు. అంతా నాదేతప్పు. ఆయన్నని లాభంలేదు," అంది పుట్టింటికొచ్చినశారద బండిదిగుతూనే.

* * *

చదువుకున్న ఆడపిల్లల చాలామంది జీవితాల్లో కనబడుతున్న చదువు ప్రయోజనానికీ, దాని పర్యవసానానికీ, మొగుడు, అత్తగారు ఇరుగు పొరుగులు మొదలుగాగల వారందరిలో, ఆ పిల్ల చేతగానితనం కలిగించే అసంతృప్తికి, ఇవి కొన్ని నిదర్శనాలు. ఇవి, నూటికి తొంభై ఇళ్లల్లో తటస్థపడ్తూనే ఉన్నాయి. చదువుల తీరులు, తెన్నులూ ఇలా ఉంటే, ఈ పరిస్థితులు మున్ముందు కూడా ఇలాగే ఉంటాయి. చదువుల తీరనేగాదు, వాటిగురించి మనకు ఉండే అపోహలు, దురభిప్రాయాలూ మారనంత కాలమూ ఇంతే. ఈ చదువులు ఇలా ఉండడానికీ, ఈ అభిప్రాయాలు ఇలా ఏర్పడడానికీ కారణాలు వెతికితే సవాలక్ష దొరుకుతాయి రెండువందల సంవత్సరాల చరిత్రలో వీటికి వేళ్ళుపారాయి. పాడుపడ్డ చెరువులో నాచులాగ, తామరలాగ, దురభిప్రాయాలు దట్టంగా అల్లుకుపోయాయి. మనదేశం ఒక రకమైన నాగరికతనుంచి, మరొక రకంలోకి మారుతూ ఉండగా, జీవన విధానాలు, ఒక తరహానుండి, ఇంకో పద్ధతికి మారుతూఉండగా, ఇవన్నీ బయలుదేరాయి ఈ మార్పులోనే మన చదువుల పద్ధతులూ మారాయి.

సిహెచ్. సీత

బ్రిటిష్ వర్తకులు ఈ దేశం వచ్చి ఆక్రమించుకొని, వాళ్ళ అవసరాలనుబట్టి గుమాస్తా చదువులు ఏర్పాటుచేశారు. కోమటి గుమాస్తాల దేశంగా ఇండియాను తయారు చెయ్యడానికి శాయశక్తులా ప్రయత్నం చేశారు. చాలావరకు సాధించారు. వ్యవసాయక వ్యవస్థ సమిష్టి కుటుంబాలను ఆశ్రయించుకొని వర్ధిల్లే దేశంలో, వర్ణాశ్రమ ధర్మాలు ఏర్పడి సాగిన దేశంలో, విద్యావికాసం సహజంగా సాగితే దాని లక్షణాలు, పద్ధతులూ ఇంకోరకంగా ఉండేవి. అవి మారకూడదని నేను అనటంలేదు, ఎవరు వద్దన్నా, మార్పు తప్పదు. కానీ, ఆ మార్పు అనేది, దేశం స్థితిగతులలోంచి, సహజమైన పద్ధతిలో జరిగి ఉండవలసినది. అందుకు బదులు, ఎవరో సీమదొరలు వచ్చి, వాళ్ళకి కావల్సిన పద్ధతిలో దీన్ని మళ్ళించి తప్పుదారి పట్టించారు అక్కడితో వ్యవసాయిక దేశంలో, పారిశ్రామికశకం రావడానికి, ఆటంకం ఏర్పడి ఆలస్యం జరిగింది. ఇప్పుడు స్వతంత్రం వచ్చాక ఆ ఘట్టం హఠాత్తుగా ఆరంభమై మహావేగంతో పరిగెడ్తోంది. ఈ క్షణంవరకు, అందర్నీ జోకొడ్తున్న గుమాస్తా చదువులు ఎంత అపకారం చేశాయో ఇప్పుడు వెల్లడి అయింది. సృజనశక్తిని, గొప్ప పరిశ్రమలు, వ్యాపారాలు, పెట్టి, జీవించాలనే ఆశను, జీవించగలమనే ధైర్యాన్ని ఈ చదువులు చంపేశాయి. "ఆ స్కూలుఫైనల్ అయిపోతే, సర్కారులోనో, బ్యాంకులోనో వంద రూపాయల నౌఖరీ అవుతుంది" అన్నదే జీవితానికి ఉత్తమ లక్ష్యం అయి కూర్చుంది.

ఇటువంటి పరిస్థితులలో, స్త్రీలూ, స్వాతంత్ర్యం, విద్య అంటూ ఉద్యమం బయలుదేరింది. ఆడపిల్లలకు కూడా, ఈ గుమాస్తా చదువే ప్రాప్తించింది. అవును. మగవాళ్ళకే గత్యంతరం లేకపోయినప్పుడు ఆడవాళ్ళ సంగతి ఎవరు చూడగలరు?

డాక్టరీ, ప్లీడరీ, ఇంజనీరింగువంటి కొన్ని వృత్తి విద్యలు మినహా మిగతావి, కొరగాని విద్యలయిపోయాయి. బియ్యేలు కోమటి గుమాస్తాలుగా కుదిరి షేక్స్పియర్ ను మర్చిపోయారు. జామెట్రీ, ట్రిగ్నామెట్రీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ పీడకలలుగా మిగిలాయి. ఆడపిల్లలకు అంతకన్నానూ! చివరకు మిగిలిందేమిటి? అసంతృప్తి. పరిస్థితులు అర్థం చేసుకోలేనివారు, అర్థం చేసుకోదల్చుకోనివారు, అర్థం చేసుకోకపోయినా ఇబ్బంది లేనివారు మినహా, మిగత అందరికీ నేటి చదువులు పనికిరావన్న భావం కల్గుతోంది.

ఈ చదువుని స్వాతంత్ర్యంతో ముడిపెట్టారు. వాటిచుట్టూ ఎన్నో దురభిప్రాయాలను అల్లేశారు, చదువంటే కొన్ని పరీక్షలు అనుకోవడం, అమ్మ నాయనమ్మ, వదిన, పిన్నమ్మ, అమ్మమ్మ మొదలైన వాళ్లకన్న గొప్పది కావడం, వంట చెయ్యడం, చింతపండు, బియ్యం ధరలు, చైత్రం, వైశాఖంలాంటి తెలుగు పేర్లు తెలుసుకోకుండా ఉండడం పరీక్షలకోసం చదవడం, పరీక్షలవరకే చదవడం, సాధ్యమైనంతవరకు పరీక్షలకు సంబంధించిందే చదవడం, చదువుతున్నది ఎందుకో ఆలోచించుకోనకపోడం, పాసయ్యాక అది మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుంది అని ఊహించకపోవడం, ఎలాగైనా వినియోగపర్చుకోవాలన్న ఉద్దేశం లేకపోవడం, చాలామంది విషయాలలో చదువంటే ఇదే, ఏదో డాక్టరీ, ప్లీడరీలాంటివి చదివేవారు తప్ప. అందువల్ల నూటికి తొంభై మందికి చదువంటే, ఏవో కొన్ని సూత్రాలు తారీకులు, కథలూ నాటకాలూ "నేర్చుకోవడం" తేలుమంత్రం, తేలుకుమంత్రం నేర్చుకున్నట్లు కంఠతాపట్టడం. అంతేకాని "తెలుసుకోవడం" ఉండదు. నేర్చుకున్నది బలవంతాన ముక్కున పెట్టుకొని పరీక్షల్లో

స్త్రీలకు యోగ్యమైన విద్య ఏలాంటిది?

రాసి చక్కగా రావడం. తెలుసుకున్నదైతే వంట వస్తుంది. కానీ చాలామంది నేర్చుకునేది కొంత చదువు; వంటబ్బేది—విద్య వల్ల వినయం, పాత్రత కాక అహం, అపోహలూను. ఇక మిగిలేది నిస్పృహ. చదివినంత కాలం చాలామంది పాయసంలో గరిటలా తిరుగుతూ ఉంటారు. పాయసంలో గరిట హైరాణగా ఎంత తిరిగినా దానికి పాయసం రుచి, అంశలు, స్వారస్యం బొత్తిగా వంట పట్టవుగదా!

ఈనాటి మన సామాజిక వ్యవస్థ, అది మారుతున్న తీరు, మన అవసరాలు చూడగా ఆడదానికి ఈనాటి చదువు వంటపట్టకపోవడం సహజమనీ, ఒక విధంగా అగుదని కూడా అనిపిస్తోంది. నిజమే, ఇద్దగు పిల్లలతల్లి అయాక కూడా "నువ్వు ఉప్పు, చింతపండుతోపాటు రోజూ ఓదస్తా లిట్మస్ పాపర్లు ప్రట్టా. యాసిడ్‌లో ఎక్స్‌పరిమెంట్లు చేస్తూ ఉంటాను అని చదువు సార్థకపరుచుకోడాని కని పేచీ పెడితే ఇంక చెప్పక్కర్లేదు.

అయినా స్త్రీ స్వాతంత్ర్యం గురించి కొందరికున్న ఊహలువింటే భయం వేస్తుంది. ఇప్పుడు పైన వేళాకోళంగా అన్నమాటనే వీళ్ళు అమలు పెట్తారా! అని భయం వేస్తోంది.

"ఏదో తెలిసో, తెలీకో చదువుకున్నాం. ఆరు-మూడయేది, మూడు ఆరయేది, ఆ చదువుని వాడితీరాలి" అన్న పంతంకొద్దీ ఓఘాయిత్యం చేసేట్టున్నారు. ఉన్నదాన్ని ఉపయోగ పర్చుకోడం మంచిదే కానీ అనప కాయ ఇచ్చాం కదా అని వేదం ప్రకారం ఐదుగురికి క్షవరం చేయించబోయి ఐదో మనిషి దొరక్క తనే కూర్చున్న ఇల్లాలి సామెతలా ఉండకూడదు.

నేటి చదువులు ఆడదానికి సాంసారిక జీవితంలో అట్టే పనికి రావడంలేదు. కాబట్టి, పోనీ ఇహనించేనా పనికొచ్చే చదువేమిటో తెలుసుకుందామని ఆలోచించి మన పిల్లలకైనా అవి అబ్బేటట్టు చూడడం అవసరం.

అంతే తప్ప, ఇప్పుడు మనకి కావాలను కుంటున్న స్వతంత్రంకోసం పోరాడి, మన పిల్లలికి అపోహలనే వారసత్వంగా వదిలి పెట్టడం న్యాయం కాదు.

అసలు స్వతంత్రం అంటే ఏమిటి అని, అడిగితే,—ముఖ్యంగా అది పోతోందనో, లేదనో వాపోయేవారిని — వాళ్లు చెప్పేదాట్టే ఉండదు. స్పష్టమైన ఊహలున్నట్టు కనబడవు. స్వతంత్రంద్వారా వాళ్ళు సాధించదల్చుకున్న దేమిటో కూడా చెప్పలేరు. "క్లబ్బులు," "కల్చరల్ యాక్టివిటీస్" అని ఇంగ్లీషులో సణగడం తప్ప స్వతంత్రం ద్వారా కోరే హక్కుల ప్రక్కనే వెలుగు పక్కన నీడలాగ బాధ్యత లుంటాయని వీరు గుర్తించరు.

చదువువల్ల రావల్సిన సంస్కారం బదులు సంకుచిత భావాలు, విశాలదృష్టి బదులు స్వార్థంతో నిండిన ఆలోచనలు సంప్రాప్తించాయి. మనకి తెలిసింది, తెలుసుకోవల్సిందాంట్లో నూరోవంతన్న జ్ఞానానికి బదులు, మనకు తెలియనిది లేదనే అహం, మిగిలిన వారంతా అజ్ఞానులనే అజ్ఞానం, వారి మాటల్లో, చేతల్లో ప్రస్ఫుటమౌతోంది. ప్రకృతిసిద్ధంగా స్త్రీకి నిర్ణీతమైన ధర్మాలూ విధులూ, బాధ్యతలూ ఏవో ఆలోచించకుండా ఇది మొగాళ్ల ప్రపంచం అయిపోయిందనీ వాళ్లతో పోట్లాడాలనీ ఆవేశం బయల్దేరింది. ప్రపంచం అందరిదీని... కానీ పెత్తనం కొన్ని విషయాలలో మగవాడిదే. అదికాదని ఎంత వాదించినా, ఎన్ని తీర్మానాలు చేసినా, ఉపన్యాసాలు ఇచ్చినా నిష్ఫలం. మగవాడే చేయగలిగినవి, ఆడది చేయలేనివి ఎన్నో ఉన్నాయి. ఒకామె ఇంజనీరు కావచ్చు, మరొకావిడ పైలెట్ కావచ్చు: కానీ అందరూ కాగలరా? అవకాశాలుంటే చాలామంది కాగలరేమో, కానీ ఎంతమంది ఇష్టపడ్తారు? ఉపన్యాసాలిచ్చేవాళ్ళైనా చాలామంది వసకాడ్తారు. ఓ అయ్యని కట్టుకుని నిశ్చింతగా నీడపట్టున ఉండాలని నలుగురు పిల్లల్ని కని, సాకి భావిభారతపౌరులని చెయ్యాలనే ఆశిస్తారు. స్త్రీస్థానం ఇంట్లోనే. అంతకన్న క్షేమమైన ఆశ్రయం లేదు. స్త్రీకి భర్త, అతని అండనుండడంకన్న గొప్పదిలేదు. ఉండబోదు. ఉందనుకోడం ఆత్మవంచన.

అందువల్ల "స్త్రీవిద్య" అనేది, సాంసారిక జీవనం లక్ష్యంగా, జీవితంలో తాను సుఖపడి, ఎదటివారిని సుఖపెట్టడం గమ్యంగా రూపొందాలి. డాక్టరీ, ప్లీడరీ అంటే ఆసక్తి ఉన్నవారికి ఎప్పుడూ ఆ అవకాశాలు ఉంటూనే ఉంటాయి. ఇది ఇండియాకేనా అంతే; అమెరికాకేనా అంతే. అక్కడ ఇంతకన్న పైస్థాయిలో ఉపన్యాసాలిచ్చి సాములు చెయబోయి స్థిమితపడి ఆడదాని స్థానం "ఇదివరకునించీ ఉన్నదే" అన్న నిర్ణయానికి వచ్చేశారు.

అయితే నాటికీ, నేటికీ ఓ తేడా ఉంది. పూర్వం పద్ధతులు, స్థితిగతులు వేరు. ఇది పారిశ్రామిక యుగం. అణుశక్తియుగం. ఈ నాగరీకత వేరు. పూర్వపు నాగరికతకు పూర్వపు విద్యలు సరిపోయాయి. జీవనం ఇప్పటంత క్లిష్టంగా ఉండేదికాదు.

రెండు శతాబ్దాలు బానిసత్వంలో నిద్రపోయి, హటాత్తుగా పారిశ్రామికయుగంలో కాలుపెట్టి పరిగెత్తున్నాం. ఇప్పటి అవసరాలనుబట్టి విద్య కావాలి. అది ఎలాంటి విద్య అన్నది ఇంకా ఆలోచించుకోలేదు. మగవాళ్ళకే గుమాస్తా చదువులైనాయి. ఎవరి మట్టుకువారు వంద రూపాయలు తెచ్చుకుందామనే ఆరాటం నిరుద్యోగ సమస్యను తెచ్చిపెట్టింది. ఇందులో ఆడవాళ్లు పోటీ కూడా కొంత కారణమని మన మంత్రులు సెలవిస్తున్నారు.

అందువల్ల ఆడపిల్లలకు ఉచితమైన విద్య ఏమిటి? అసలు విద్య ప్రయోజనానికే సరియైన నిర్వచనం తెల్సుకోవాలి మనం. విద్య, కేవలం నెలకింత సంపాదించిపెట్టే ట్రిక్కు కాదు. తేలుమంత్రం అంతకన్న కాదు. విద్య, లోకకళ్యాణానికి, సర్వజన సౌఖ్యానికి, ప్రతి ఒక్కర్ని తయారుచేసే శిక్షణ ఇచ్చేశక్తి. తోటివాళ్లని, సాటివాళ్లని అర్థం చేసుకోడం నేర్పే మిత్రుడు. సహనాన్ని, నిగ్రహాన్ని అలవర్చేగురువు. పిల్లల్ని సరియైన దారిలోపెట్టి, పెంచి పెద్దచేసే మార్గం చూపే మార్గదర్శి. ఉన్నదాంతో తృప్తిగల్గడం తెలిపే శ్రేయోభిలాషి. ఆరోగ్య వర్ధక ఔషధం. అహంకారపు, అజ్ఞానపు చీకట్లో పడుగులెత్తి బోర్లా పడకుండా కాపాడే వెలుగు. దాని ఫలితం పరీక్షలు 35 మార్కు లిచ్చిన మర్నాడు కనబడదు. అలా కనబడ్డది ఫలితమూ కాదు.

ఆధునిక జీవనవ్యవస్థలో మగవాడు సవ్యంగా పనిచేసి సుఖపడి, పిల్లల్ని బాగు చెయ్యాలీ అంటే ఆడదానికి ఈ లక్షణాలు, ఈ ప్రయోజనాలూ గల విద్య ఉండాలి. దాని ప్రయోజనాలు ఇవేనని ఆడదానికి

ఉపాధ్యాయుడు—నీ పేరేమిటిరా?

కొత్త విద్యార్థి — ఇంగ్లీషులోనా లేక తెలుగులోనా సార్?

ఉపా—పేరు ఎక్కడ అయినా ఇంగ్లీషులోను తెలుగులోను వేరుగా ఉంటుందిరా, వెర్రివాడా?

కొ. వి.—అవును సార్. నాపేరు ఇంగ్లీషులో అయితే ఫామిలీరావు: తెలుగులో కుటుంబరావును.

డి. కె. రావు (మద్రాసు)

బాగుగా బోధపడాలి. విద్య ఒక జీవనవిధానం అని తెలియాలి. ఏదో "జీవితంలో ఉపయోగపడే, కొన్ని విషయాలు తెలుసుకుంటున్నామన్న" భావన కలగాలి. తెలుసుకున్న వాటిద్వారా తెలియనివీ, తెలుసుకోవల్సినవి, తెలుసుకోవాలనే ఆసక్తి కల్గాలి. స్వతంత్రం అంటే, గోడు మీద కళ్ళు మూసుకు నడవడం కాదనీ, తనకుమల్లే నే ఎదటివారు సమాన స్వాతంత్ర్యం గలవారేనని గుర్తించాలి. ఇతరులకోసం స్వార్థత్యాగం అలవర్చుకోడం, వ్యక్తి స్వాతంత్ర్యానికి హద్దులు కాపాడుకోడం, సభ్యత, నమ్రత, ఓర్పు, సహనం, వినయం ఇవన్నీ, నిప్పుకు నీరుపోసినట్లు, విద్యావతులకు వన్నె తెచ్చిపెట్టేవిగా పరిగణించి ఆడపిల్లలకు విద్యావిధానం రూపొందించాలి. సంసారంలో పొదుపు ఎలా చెయ్యాలి, అవసరమైతే, తనబాధ్యత నిర్వర్తించుకుంటూ తీరిక సమయాలలో చేసుకోగల్గే వృత్తి విద్యలు కొన్ని తెలిసి ఉండాలి. ముఖ్యంగా కావాలి అనుకున్ననాడు, వాటిని నేర్చుకోవాలన్న ఊహ ఉండేందుకు తగ్గ శిక్షణ అవసరం. అది ఉంటే విద్య క్షణంలో వస్తుంది. అలాగే అంతస్థులు, ఐశ్వర్యం, పరువు, మర్యాద, ప్రతిష్ఠ, సెక్సు, మంచి చెడ్డల గురించి సదభిప్రాయాలు కల్గాలి.

వివిధ సమస్యలను, మనుష్యులను, మాటల తీరులనూ అర్థం చేసుకోడానికి బహుళంగా ఉత్తమ గ్రంథాలు చదివించాలి. ఏమి చదివితే ఏ ఏ సంగతులు తెలుస్తాయో తెలుసుకోగలశక్తి కల్గించాలి. వివిధ మనస్తత్వాలమధ్య, ఆత్మగౌరవం కాపాడుకుంటూ, ఎదటివారిని నొప్పించకుండా కుటుంబంలో తన బాధ్యతలు గుర్తెరిగి సక్రమంగా నిర్వహించడం, దాంపత్యజీవితంలో సంసారం ధైర్యంగా, నేర్పుగా, చక్కదిద్దుకోడం, భార్యగా, ఇంటికోడలిగా, తల్లిగా, ఆదర్శగృహిణిగా తయారుచెయ్యడం, వంట, వార్పూ, శుచి, శుభ్రత, ఆదరణ, ఓర్పు, సహనం, మంచి మర్యాద అలవర్చడం తల్లియొక్క బాధ్యతలు. కానీ, కాలేజీల్లో డబ్బు ఖర్చుపెట్టి నేర్చుకోడం శోచనీయం అని ఒకానొక ఉపన్యాసంలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ అన్నారు. నిజం. ఏ ఆడపిల్లైనా ఎబ్బెట్టుగా ప్రవర్తిస్తే "ఏతల్లి పెంపకం" అనే అలవాటు ఉంది. కానీ ఈ యుగధర్మం కాబోలు, "ఏ స్కూల్లో చదివావు?" అనే ప్రశ్న వస్తోంది. ఈ నాడు ఆడపిల్ల వయస్సుకు తగ్గ వస్త్రధారణ, అలంకరణ విధానాలుకూడా స్కూళ్ళలో చెప్పడం, చూస్తుంటే తలితండ్రుల బాధ్యత, స్కూలు టీచర్ల బుజాలమీదకి ఒరిగిందని అనుకోవల్సి వస్తోంది. బాధ్యత ఎవరిమీద ఉన్నా స్త్రీని తీర్చి దిద్దగల విద్య అవసరం; అందులో ముఖ్యంగా మనదేశానికి. ఇది ఈనాటి తరగతుల్లో రాదు. అందువల్ల, ఇందుకోసం స్త్రీలకు వేరే విశ్వ విద్యాలయాలు నెలకొల్పాలి. నాలాటి చిన్నవారి ఊహకు అందదుకాని, పెద్దలసంఘం ఏర్పర్చి స్త్రీ విద్యాప్రణాళిక నెలకొల్పాలి. ఆడపిల్లలందరికి ఆప్రకారం విద్యలు చెప్పించాలి. అటుగాక మగవాళ్ళ చదువులు, టెక్నికల్ విద్యలు మొదలైనవాటి పట్ల అభిమానం శ్రద్ధ ఉన్నవారికి ఇప్పుడున్నవి ఎలాగా ఉంటాయి. స్త్రీలకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసి, ఉచిత విద్యా విధానం ఏర్పర్చిననాడు, ప్రభుత్వం తలపెట్టిన స్త్రీ అభ్యుదయంపట్ల నేటి ఆక్షేపణలకు కొంత దూరం కాగలదు. ★

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఉగాది నవల పోటీ

1961 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఉగాది ప్రత్యేక సంచికలో ఆకర్షణగా నవల పోటీ నిర్వహించడానికి నిశ్చయించాము. రచయితల సహకారం అర్థిస్తున్నాము.

ఈ పోటీని తెలుగు వారికి సంబంధించిన సాంఘిక నవలలకు మాత్రమే పరిమితం చేయడానికి నిశ్చయించాము. ఇతివృత్తం ఫలానా విధమైనదిగా ఉండాలనే నిబంధన మేమీ లేదు.

అయితే పోటీలో పాల్గొనేవారు ఈ దిగువ పేర్కొన్న అంశాలను గమనించవలసి ఉన్నది:

పోటీలో పాల్గొనడానికి ప్రవేశ రుసుము ఏమీ లేదు. ఎవరు అయినా పాల్గొనవచ్చు. నవల వ్రాత ప్రతి ఫుల్‌స్కేప్ సైజు 150—200 కాగితాలకు పరిమితమై ఉండాలి. కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయవలసి ఉంటుంది. వాటిని పంపేటప్పుడు 'ఉగాది నవల పోటీకి' అని కవరుమీద స్పష్టంగా వ్రాయవలసి ఉన్నది. బహుమతి పొందని నవలలను త్రిప్పి పంపగోరువారు వాటితో తగు మాత్రం పోస్టేజి పంపవలసి ఉంటుంది. బహుమతి పొందకపోయినా యోగ్యమైనవాటిని తరువాత ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించగలము. 1961 జనవరి 31 వ తేది తరువాత చేరే నవలలను పరిశీలించడం జరుగదు.

బహుమతి పొందిన నవలను ఉగాది ప్రత్యేక సంచిక నుండి వరుసగా ప్రచురించగలము.

ఉత్తమమైన నవలకు

బహుమతి రు 250 లు

నవలలు మాకుచేరవలసిన ఆఖరి తేదీ 1961 జనవరి 31.

—సంపాదకుడు.



వనితాలోకం

బంగారుపంట 'గోరింట'

గోరంటాకు రసానఁ బాణితలముల్ గోళుల్ పదాబ్జంబులుఀ
సారాశోక కిసాల రోచి రుదయస్థానములై రక్తిమల్
వాలం, గాఁటుక చీఁకటిం గనుల క్రేవం జేర మోహాంబు శో
భారాజ్యంబును నేలు రాణియయి దైవాఱుం గురంగాక్షియుఀ॥

అని మధురంగా గానంచేశాడు, మన 'కవి కోకిల.' అందమూ చందమే కాదు, గోరింట పెట్టుకోవటం ఐదువతనానికి లక్షణం. అందులోనూ 'ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకుంటే ఐదువతనం ఎక్కువ.' గోళ్ళకు శోభతెచ్చేది గనక నే దీన్ని 'నఖరంజిక' అన్నారు. దీనికే మరోక పేరు కురంటక.

హిందీలో దీన్ని 'మేంధీ' అంటారు. ఇంగ్లీషులో 'హెన్నా' (Henna-Lawsonia alba) అంటారు. అరబంలో దీని పేరు 'మరుదాణి.' గోరింటాకు ఆకుపచ్చగా వున్నా నూరిపెటుకుంటే ఎర్రరంగు ఇస్తుంది కాబట్టి 'మరుతోన్రణి' అని కూడా వాడతారు. దీనినే మరోకలాగా - ఈ మొక్క 'మరుదా' దేశంలో పుట్టింది కాబట్టి 'మరుదాణి' అయిందని కూడా అంటారు. ఆషాఢమాసంలో తెలుగువారిలాగా ఆడిమాసంలో అరవవారు గోరింటాకుకోసం ఉబలాటపడతారు.

తెలుగులో - గోరు + అంటు + ఆకు - గోరంటాకు అయి, వాడుకలోకి వచ్చేసరికి గోరింటాకయింది. ఇది గోళ్ళకు అలంకారం మాత్రమే కాదు. పుప్పిగోళ్ళకూ, చర్మవ్యాధులకూ కూడా చాలామంచిది. ఇప్పుడంటే రంగు రంగులలో రకరకాలలో గోళ్ళరంగు (nail-l olish) లు వచ్చాయిగానీ, పూర్వకాలంలో ఎక్కడున్నాయివన్నీ? అనాది నుంచీ అలంకారాలలో గోరింటాకు పెట్టుకోవటం ఒక ఆచారంగా వస్తూవుంది. గౌరి నోములు, అట్లతద్ది, ఉండ్రాళ్ళ తద్ది-ఈ పండగలకీ పబ్బాలకీ మన ఆడవాళ్ళూ, పిల్లలూ తప్పనిసరిగా గోరింటాకు పెట్టుకుంటారు. అందులోనూ ఆషాఢంలో గోరింటాకు పెట్టుకోకపోతే అది ఒక పెద్ద లోపమే.

ఆషాఢమాసంలో కోడళ్ళు అత్తారిళ్ళకు వెళతారు. కోడళ్ళతోబాటు గోరింటాకుకీ భయమే!—అందుకనే ఆషాఢంలో పెట్టుకుంటే గోరింటాకు భయభక్తులతో బాగా పండుతుంది. పుష్యమాసంలో—అంటే—కోడళ్ళు పుట్టిళ్ళకు వెళతారు. అప్పుడు గోరింటాకు బాగా పండదుట.

ముద్దా చిట్టీ

గోరింటాకు పెట్టుకోవటంలోనూ విధానాలున్నాయి-అరచేతిలో బంతిఆకు వేసిగానీ, మైనపు చుక్కలు పెట్టుకునిగానీ దానిమీద పెట్టుకోవటం. ఇంకా-తులసికోట, మిఠాయి పొట్లం, చందమామ-చుక్కలు, గదులపెట్టె, ఉంగరాలూ - ఇలా ఎన్నెన్నో. గోళ్ళకి పెట్టుకుంటే ఎర్రగా, నిగనిగలాడుతూ ఎంతోకాలం వుంటుంది. గోళ్ళకి రంగులు వేసుకుంటే, మర్నాటికే రంగు పోయినట్లు కనబడుతుంది. కానీ గోరింటాకు పెట్టుకుంటే నెల్లాళ్ళదాకా వుంటుంది. అయితే పేడ తగిలితే ఆ ఎర్రరంగు చప్పున పోతుంది.

గోరింటాకు పెట్టుకోవటం పూర్తయ్యాక 'దొంగాడూ - కత్తిపీటా' అని రెండు చుక్కలు చేతిమండకి ముందూ వెనకా పెట్టి—

"దొంగాడా, దొంగాడా
పండితే పండేవు కానీ
పండకపోతే నీముక్కూ చెవులూ
తెగ్గోస్తా"

అని భయపెడతారు. దీనికి హడలిపోయి బాగా పండుతుందని కాబోలు!—

పాదాలకి పారాణి అలంకరించుకున్నట్టే, గోరింటాకుకూడా పెట్టుకుంటారు. అటువంటి అలంకారపు కాళ్లు నడుస్తూవుంటే చప్పున దృష్టిని ఆకర్షిస్తాయి. అరికాళ్ళ మంటలకూ, తిమ్మిర్లకూ కూడా గోరింట వైద్యరీత్యా మంచిదంటారు.

గోరింటాకు ఎక్కడైనా పండుతుంది కాని, 'నుదుట నూరు పెలిచ్చినా పండదు.' అదేం చిత్రమో!—

గోరింటాకుకీ, సూర్యుడికీ సంబంధముంది. ఎలాగంటే—సూర్యుడికీ గోరింటాకంటే ఇష్టమే. ఎవరేనా గోరింటాకు పెట్టుకుని కనిపిస్తే, వాళ్ళచేతులు పండకుండా నాకేస్తాడట!—సూర్యుడు నాకేస్తే గోరింటాకు బాగా పండదు. అందుకనే సూర్యుడి కంట పడకుండా ఎడపొద్దువేళ రుబ్బివుంచుకుని, రాత్రి భోజనాలయి పనీ పాటూ ముగిశాక పెట్టుకుంటారు. ఇందులో రెండు అంతర్యాలున్నాయి: పనులన్నీ ముగిశాక అయితే గోరింటాకు పెట్టుకున్నప్పుడు చేతులూ కాళ్ళూ కదపనక్కర లేదు. కుదురుగా ఒకచోట వుండవచ్చు. పెట్టుకున్న గోరింటాకు కదిలిపోదు. బాగా పండుతుంది. మరోక ఉద్దేశం ఏమిటంటే-చల్లబడ్డాక పెట్టుకుంటే గోరింటాకులో వుండే తడి అంతా మన చేతుల్నీ కాళ్లనీ ఇంకుతుంది. కనక, చక్కగా పండుతుంది.

ఇంకా బాగా పండటానికని గోరింటాకులో కాచు, పోకచెక్కలు, చింతపండు, దొరికితే కాకిబొడ్డూ వేసి రుబ్బుతారు. గోరింటాకు పెట్టుకుని పడుకుంటాం కదా, తెల్లారి చూస్తే—పక్కబట్టలు కూడా ఎంచక్కా ఎర్రగా పండివుంటాయి. కనక, కాస్సేపు నిద్ర ఆపెట్టుకుని గోరింటాకు పండనిచ్చి



మరీ పడుకుంటే మంచిది. కానీ, గోరింటాకు పెట్టుకున్నాక సుమారు నాలుగు గంటల సేపైనా వుంచుకోవాలి. అప్పుడే ఎర్రగా లక్కలా పండుతుంది.

పండటం అంటే జ్ఞాపకం వచ్చింది. తెల్ల గడ్డాలకు రంగువేసుకుందుకు ముసల్మానులు గోరింటాకు వాడతారుట! ముందుగా గోరింటాకుతో గడ్డాలను ఎర్రగా మారుస్తారు. ఎర్రగా మారిన గడ్డాలను నీలిమందులో ముంచుతారు. అంతే. తెల్లగా పండిపోయిన గడ్డాలు నల్లగా మారిపోతాయి. చూశారా తమాషా?—

గోరింట పువ్వు మంచి సువాసనగా వుంటుంది. దక్షిణాదిని దీన్ని కదంబంలో వేసి కడతారు. ఈ పువ్వులో నిద్రపట్టించే గుణం వుంది. నిద్రపట్టక బాధపడే వాళ్లు పక్కలో గోరింటపువ్వులు పరుచుకుని గానీ, లేదా మూటగట్టి తలకింద పెట్టుకుని గాని పడుకుంటే హాయిగా నిద్ర పడుతుంది.

గోరింట పువ్వులాగానే గోరింటాకులో కూడా వైద్యలక్షణాలు చాలా వున్నాయి. దీనితో తలనూనె కాచుకోవచ్చు. ఇది రెండు రోజుల పని.

ముందు రోజునే గోరింటాకూ, గోరింట పువ్వో దొరికినంత సమకూర్చుకోవాలి. దాన్ని రుబ్బి, మెత్తగా నలిగాక నీళ్లు కొద్ది కొద్దిగా చేర్చాలి. ఇలా తయారుచేసిన రసం నూనెకు రెండింతలుండాలి.

ఈ తైలం చేయటానికి కొబ్బరినూనె గానీ, మంచినూనెగానీ పనికి వస్తుంది. రసమూ, నూనే, కచ్చూరాలూ మొదలైన సుగంధద్రవ్యాలూ కలిపి ఆ వేళల్లా బాగా ఊరనివ్వాలి.

మర్నాడు పొద్దున్నే దీన్ని పొయ్యి కెక్కించి 'కమలాగ్ని' మీద వండాలి. ఈ తైలంలో మందార పువ్వులు కూడా వేసుకుంటే మంచిది తైలం మరుగుతూ వున్నంత సేపూ శబ్దం వస్తుంది. శబ్దం అణిగి, తెల్ల పొంగు వచ్చేదాకా పొయ్యిమీదే వుంచాలి.

తరవాత కిందికి దించి, చల్లారనిచ్చి వడపొయ్యాలి. ఇందులో పచ్చకర్పూరం పొడి చేసి కలిపితే చల్లదనం ఇస్తుంది. ఈ తైలం ఎలాంటి తలనొప్పులకైనా మంచిది. వెంట్రుకల్ని నల్లబరిచి కుదుళ్లను గట్టిబరుస్తుంది. కళ్ళకి కూడా చలవ.

గోరింటగింజలనుంచి అద్దకం రంగులు తయారుచేస్తారు. ఈ గింజలు భూతవైద్యాని క్కూడా ఉపయోగిస్తారు. నోటిపూతలకూ, కాలిన పుళ్ళకూ కురుపులకూ కూడా గోరింటాకు పెట్టింది పేరు.

గోరింటాకు పుట్టుకను గురించి కథ ఒకటుంది:

గొబ్బి అనే అమ్మాయి వుంది. ఆ అమ్మాయికి తల్లీ తండ్రీ వున్నారు. వాళ్లు వుండేది ఒక అడవిలో. కొంతకాలానికి ఆ అడవిలో వాళ్ళకి ఆహారం దొరక్క చాలా కష్టపడవలసివచ్చింది. బాధలు పడలేక గొబ్బి తల్లిదండ్రులు వేరే ఎక్కడికైనా పోదాం అనుకున్నారు. కానీ, గొబ్బి రానంది. "తోవలో పులులూ, సింహాలూ, దెయ్యాలూ, భూతాలూ వుంటాయి నేను రాను, ఇక్కడే వుంటా"నంది. వాళ్లమ్మ ధైర్యం చెప్పింది. కాని గొబ్బి వినలేదు. ఎంత బతిమలాడినా గొబ్బి రానంది. వాళ్లమ్మ విసిగిపోయి, "నువ్వు రాకపోతే మానెయ్, మేం మాత్రం పోతున్నాం. నువ్విలా భయపడుతూవుంటే ఎప్పుడో ఒకప్పుడు ఏ రాక్షసుడో వచ్చి తీసుకుపోతాడులే"అంది. అయినాసరే గొబ్బి రానంది. గొబ్బివాళ్లమ్మా నాన్నా వెళ్ళిపోయారు.

గొబ్బి ఒక్కత్తే తలుపులు వేసుకుని ఇంట్లోనే వుంది. వాళ్లమ్మమాత్రం రోజూ బువ్వ తీసుకువచ్చి, తినిపించి వెళ్ళిపోయేది.

ఆ వేళ సంక్రాంతి. గొబ్బి వాళ్లమ్మ అన్నట్టుగానే ఒక రాక్షసుడు వచ్చాడు. వచ్చి గొబ్బివాళ్లమ్మలాగానే పిలిచాడు. కానీ గొబ్బి, ఆ గొంతుక అమ్మది కాదని గ్రహించింది. గ్రహించి, "ఫో ఫో నువ్వు మా అమ్మవు కాదులే, మా అమ్మ చెప్పిన రాక్షసుడివి. ఫో ఫో తలుపుతియ్యను ఫో" అంది.

రాక్షసుడు పోయి, నాగలికర్రు ఒకటి కొలిమిలో ఎర్రగా కాల్చి మింగేశాడు. గొంతు కమ్మగా తయారయింది. ఇప్పుడు మళ్లీ వెళ్లి గొబ్బిని పిలిచాడు. ఈసారి గొబ్బి నిజంగా వాళ్లమ్మే అనుకుని తలుపు తీసింది. వెంటనే గొబ్బిని అమాంతంగా పట్టుకుని పెద్ద గోతాంలో వేసి తీసుకుపోయాడు.

అలా పోగాపోగా ఒక గ్రామం దగ్గరికి వచ్చేసరికి రాక్షసుడికి దాహం వేసింది. అక్కడ కొందరు పిల్లలు ఆడుకుంటూ కనబడ్డారు. వాళ్లకి ఆ గోతం అప్పజెప్పి, రాక్షసుడు కల్లుపాక దగ్గరికి పోయాడు.

ఈలోగా పిల్లలు గోతాంలో ఏముందో చూదామని దానికి చిన్న కన్నం చేశారు. అందులో గొబ్బి కనబడింది. పిల్లలు "ఎవరమ్మాయివి చెల్లాయీ ?—" అని అడిగారు. గొబ్బి చెప్పింది. గొబ్బి వాళ్లమ్మా నాన్నా ఆ ఊళ్లోనే వున్నారు. పిల్లలు వెంటనే పోయి వాళ్లని తీసుకువచ్చారు.

గొబ్బివాళ్లమ్మ గొబ్బిని చేరదీసుకుంది. రాక్షసుడు వచ్చేలోగా గోతాంలో ఒక పిల్లిని, తేళ్లనీ, పాముల్నీ, ఒక పాతకుంపటినీ పడేసి మళ్లీ ఎప్పటిలాగా మూటకట్టి పెట్టేశారు. రాక్షసుడు ఆ మూట తీసుకు పోయాడు.

ఇంటికి వెళ్లి రాక్షసుడు భార్యని నిప్పు చెయ్యమన్నాడు. పెద్ద గంగాళంలో నీళ్లు కాచమన్నాడు. నీళ్లు కాగాక, భార్యని అవతలికి పొమ్మని తలుపు వేసేసుకున్నాడు. అప్పుడు పళ్లు పటపట కొరుకుతూ గోతాం విప్పాడు. ఇంకేముంది!— అందులోనుంచి కుంపటి దొర్లివచ్చింది. కుంపటిమీద కాలుపడి

వనితా వాణి



నాటి అత్తలూ....

దసరా సంచికలో పి. సుచరిత గారు వ్రాసిన "నాటి అత్తలు నేటి కోడళ్లు" వ్యాసం నాకెంత మాత్రము నచ్చలేదు. దేశము మీద ఎంతమంది అత్తలూ కోడళ్లు సుఖంగా లేరు? కొందరు అత్తగార్లు కొడుకూ కోడలూ ఆనందంగా ఉంటటం సహించలేరు అని వ్రాశారు. అది నమ్మలేకుండా వున్నాను.

బంగారు పంట 'గోరింట'

వాసు జారిపడ్డాను. తేళ్ళూ, పాములూ వచ్చి పీకాయి. పిల్లి రక్కింది.

రాక్షసుడు బాధకు తట్టుకోలేక భార్యని పిలిచాడు. కాని ఎవరూ వినిపించుకోలేదు. ఇంక వేరే దారిలేక ఇంటి పైకప్పులోనుంచి బయటపడ్డాడు.

గోళ్లతో వళ్లంతా గీరుకుంటూ అక్కణ్ణించి పోయిపోయి, ఒక పసువుల పాక దగ్గర ఆగాడు. అక్కడ ఒక పేడకుప్ప వుంటే, అందులో దూరి మరి కనబడలేదు. అదేచోట చిన్నచిన్న ఆకులతో ఒక మొక్క మొలిచింది. రాక్షసుడు గీరుకోవటంవల్ల వచ్చిన రక్తం దాని ఆకులలో వుంది. అదే మన గోళ్లని ఎర్రగా పండేలా చేస్తుంది. ఆ మొక్క గోరింట. గొబ్బి జ్ఞాపకార్థం ఇప్పటికీ గోరింటాకు పెట్టుకుంటారు.

నోట్లో తమలపాకయినా, చేతిని గోరింటాకయినా బాగా పండిందంటే, వాళ్లకి మొగుడిమీద ప్రేమ ఎక్కువంటూ ఆడపిల్లలు సరాగాలాడుకుంటారు. కనక భర్తని గట్టిగా ప్రేమించాలంటే, ముందుగా గోరింటాకు పెట్టుకుని బాగా పండేలా చూసుకోవాలి.

★

(...లు వస్తే కోడళ్లతో బాధపడుతున్న) అత్తలూ వున్నారేమో మనకేం తెలుసు. ఏదైనా అత్త-కోడళ్ళ మీద వ్యాసాలు ఈమధ్య చాలా కనపడుతున్నాయి. ఇవి అర్థంలేని మనస్పర్థలకు దారి తీస్తాయేమో నని అనుమానించటం తప్ప లేదనుకుంటాను. ఇకనించైనా ఇటువంటి వ్యాసాలు ప్రచురించటం మానేస్తేనే మంచిదని నా వుద్దేశ్యము.

రమాకృష్ణ (బొంబాయి)

* * *

నాకెప్పుడూ పత్రిక చదివే అలవాటు లేదు. ఆరోజు పత్రిక తీసుకొచ్చారు. ఏమీ తోచక పత్రిక పేజీలు తిరగవేస్తూంటే "నాటి అత్తలూ-నేటి కోడళ్ళూ" అనే వ్యాసం కన్పించింది చదివాను. చాలా బాగుంది. రచయిత్రికి నా ధన్యవాదాలు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక ద్వారా తెలియజేస్తున్నాను. సుచరితగారి వ్యాసం చదివిన తరువాత యింత మంచివ్యాసములు గల ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదువకుండా వుండగలనా అనిపిస్తున్నది. నేను కూడా ప్రతివారం పత్రిక చదువుతూ వుంటే, మా యింట్లో పత్రిక చదవని వారే లేరు.

రావిపూడి మహాలక్ష్మి (కొండపాటూరు)

* * *

పి. సుచరిత వ్రాసిన 'నాటి అత్తలు నేటి కోడళ్లు' అనే వ్యాసము వ్యాసంగం లేక అత్తగార్లందరిని చాపచుట్టినట్లుచుట్టి దులిపి దూషించినట్లుంది. అందులో అంతా అబద్ధము కాదు గాని, రచయిత్రిగారు యీ కాలపు కోడళ్ళు అత్తలపై చూపే సాధింపు వేధింపులను చూడలేదో మరి మరచి పోయారో. ఏమైన ఈ విషయములో అత్తలదే పైచేయి అది అందరు ఒప్పుకోక తప్పదు. పి. సుచరిత గారికి నా అభివందనములు.

కుమారి ఇ. రుక్మిణి (కర్నూలు)

* * *

"అందం అంటే"

28-9-'60 వ తేదినాటి సంచికలోని కె. సత్యవతి గారు వ్రాసిన 'అందం అంటే' అను వ్యాసం చాల బాగుంది. 'శారీరక సౌందర్యంకంటె మేధా సౌందర్యంకంటె హృదయసౌందర్యమే ఉత్కృష్టమైనది', అనుట ఏమాత్రము సత్యదూరము కాదు. పై మెరుగులను చూచి మోసపోయేవారు ఈ వ్యాసము చదివినతరువాతనైనను 'బాహ్య రామణీయకత పరువము జారినంతనే వడబారెడి తంగేడు పూలవలె క్షణికమైనది' అని తెలుసుకొందురు గాక. ఇటువంటి రమ్యమైన వ్యాసమును పాఠకులకు అందించినందుకు కె. సత్యవతి గారికి నా ధన్యవాదములు.

రెహానా రెహమాన్ (నల్లగొండ)

* * *

డియర్ సరళ గారూ మీ ఫోటో ఒకటి పత్రికలో వేస్తే సరళ గారిని చూచినట్లు ఉంటుంది.

వనితావాణి సోదరీమణులు వ్రాసే వ్యాసాలతోపాటు వారి యొక్క ఫోటోలను పత్రికలో వేస్తే వనితాలోకం ఇంకా అందంగా ఉంటుంది.

తంగిరాల రాజ్యలక్ష్మి (బాపట్ల)

* * *

సోదరీమణులకు విజ్ఞప్తి

సోదరీమణులకు, ఎవరికైనా "టొమాటో ఊరగాయ" పెట్టుట తెలిస్తే, వనితావాణి ద్వారా, దయతో తెల్పెదరని ఆశించుచున్నాను.

21-9-'60 తేదీనాటిపత్రిక పాకశాలలో, శ్రీమతి నండూరి రాజ్యలక్ష్మిగారు వ్రాసిన విధముగా "రవ్వబూరెలు" దశమికి చేసితిమి. చాలా బాగా కుదిరి, రుచిగా వున్నవి మావారు, తిని మళ్ళీ చేయమని గోల పెడుతున్నారు.

భానూహరనాథ్ (రూర్కెలా-2)

ప్రేమకు కత్తిపోట్లు

నిశాదేవి నీలిఛాయలు లోకాన్ని ముంచెత్తడానికి యెదురుచూస్తున్నాయి. సంపూర్ణ శోభగొన్న సంధ్యాదేవి సర్వజగత్తును ఆవరించి చల్లని సమీరస్పర్శలో పులకరించిపోతూంది. గ్రామపు పడమటి దెసన దూరముగ విశాలోన్నతమైవున్న మేడతిప్ప గంభీరముగ ఉంది. దాని కొకప్రక్కన చెఱువు నీటితో నిండుగా ఉంది. గాలిసోకున నీటిమీద లేస్తున్న అలలు మిలమిలలాడుతూ పోయి గట్టుకు తగులుతున్నాయి. వాటిమీద నీటి కాతులు తేలిపోతున్నాయి. నీటి దరిని తెల్లనికొంగలు ఒంటికాలి జపముచేస్తున్నాయి. చల్లనిగాలులు ఒడుపులాడుపులుగ వీస్తున్నాయి.

వెంద్రుకలు తెల్లబారిన అరవయ్యో పడి ప్రయాణికుడు చెఱువుగట్టుమీద నడుస్తున్నాడు. చేతికర్రను మధ్యమధ్య నేలకానిస్తున్నాడు. అతని ముఖములోని ముడుతలు జీవితానుభవానికి చిహ్నాలుగ వున్నాయి. తెల్లని తలగుడ్డ అతని హోదాకు నిదర్శనముగ వుంది. చెఱువుగట్టుమీద నడుచుకొంటూ వెళ్లి రైలుకట్టను చేరి పట్టాల మధ్య నిలబడ్డాడు. లైనుమీదుగ దృష్టిసారించాడు. సమానాంతరములుగ వున్న ఇనుపపట్టాలు జీవితగమనాన్ని వివరిస్తూ—అదృష్ట దురదృష్టాలు, సుఖదుఃఖాలు, మంచిచెడ్డలు—ఇలాంటివంతా సమానాంతరములని నిరూపిస్తూ కనిపించాయి. గంభీరనిలయమైన అతని ముఖములో చిఱునవ్వు లీలగ గోచరించి మాయమయింది. తలెత్తి పైకి చూచాడు. ఆకాశము నీలివర్ణాన్ని పొంది ఎక్కడో ఎత్తుగ బోర్లించినట్లు కనిపించింది. గాలిలో మందయానము చేస్తున్న పక్షులు అతనిహృదయాన్నొకక్షణకాలము ద్వేషపూరితము

అంజిరెడ్డి



చేశాయి. అక్కడనుండి నేరుగా మేడిపిప్ప మీదకు నడిచాడు. ఒకసారి నలుదిక్కులు పరిశీలించాడు. గ్రామము, చెఱువు, పంట పొలాలు—వీటికి గల సంబంధబాంధవ్యాలు పరిపూర్ణమై తోచాయి. విశాలమైన నల్లబండమీద కెళ్ళి కూర్చున్నాడు. సంధ్యాదేవిని కిరణహస్తాల్లో యిముడ్చుకొని పడమటి కొండలమాటు కెళ్తున్న అరుణ రవిబింబాన్ని చూస్తుండిపోయాడు. అనుకోకుండ అతని నయనాలు జలపూరితము లయినాయి. కొన్ని సంవత్సరాలు వెనక్కెళ్ళింది అతని దృష్టి.

మొదటి బహుమతి పొందిన కథ.

ప్రేమించాడు. ప్రేమ చూరగొన్నాడు. అన్యాయం చేయాలని ఊహామాత్రంగా అయినా కోరుకొనలేదు. అయినా ఆమె మరణానికి కారణమైనాడు. కన్నకొడుకూ తనకు కాకుండా పోయినాడు. నిష్కృతి లేదా? ఎప్పటికి అయినా ఉన్నది అని చాటుతుంది ఈగాథ.

సరిగ్గా అదేసమయాన అక్కడికి కోసు దూరాన యిసుకదిబ్బమీద నిర్మితమైన మట్టికొట్టము ముంగిట యిసుకలో కూర్చున్న యువకుడు చలనరహితముగ ఉన్నాడు. అతని శరీరము చలనరహితము. మరి హృదయమూ? అది ఆచుట్టుప్రక్కలనున్న తోటి చెట్లమీది యెండుటాకుల గలగలశబ్దాలను పోలివుంది. అతని దినచర్య అర్థరహితము—దృష్టిశూన్యము హృదయము వేదనాపూరితము. అతని ముఖకవళికలు అతని వయోగము కాలకు పొత్తులేదని తెలుపుతున్నాయి. అతని కనురెప్పలు బాధగా మూతలుపడ్డాయి. కొద్దిక్షణాలలో 'గంగా!' అంటూ త్రుళ్ళిపడి, లేచి నిలబడ్డాడు. ఎదురుగా నేల వాసనపడుతున్న గజ్జికుక్క కనిపించింది. 'నీకు పట్టిన గజ్జి బాహిరము. నాకు పట్టినగజ్జి అంతరము' అంటూ వెళ్ళి తోటిచెట్టు మొదట కూర్చున్నాడు. ఎదురుగవున్న నీటిపడియలో తేలుతున్న చిన్నిపుల్ల మెల్లగామునిగిపోతూ కనిపించింది. అతని కండ్లు చెమ్మగిల్లాయి. ముఖము వంచి యిసుకను చూస్తుండిపోయాడు. ఆలోచనలు వెనుకకు పోయాయి.

* * *

సంక్రాంతి సరిగ్గా వారముంది. పండుగ నెల పవిత్రత గ్రామీణులలో తొణికిసలాడుతున్నది. ఏ యింట చూచినా పండుగ అప్పుడే వచ్చేసినట్లుంది. ప్రతి యింటిగోడలూ పచ్చని పూతలతో నును పెక్కుతున్నాయి. నలువురొకచోట చేరితే చాలు, పండుగ పరాచికాలు మొదలవుతున్నాయి. గ్రామ గ్రంథాలయమునుండి బయటికివచ్చిన కృష్ణారెడ్డి యింటింటా వెలుగుతున్న పండుగకళను చూస్తూ యిల్లుచేరాడు.

కృష్ణారెడ్డికి అన్నములో మారు వడ్డిస్తున్న లక్ష్మి 'అన్నా! మన దిబ్బకయ్యల్లో యీపాలు తొలిపంటగా ఎర్రబక్క వరి కోస్తున్నారు. నాన్నకు అన్నము పంపాల్సివుంది. సేద్యగాళ్ళంతా పొలముమీదే వున్నారు' అన్నది.

'అయితే నేను పట్టుకెళ్తాను.'

'నీవా!!'

'ఏం?'

'ఎవరన్నా చూస్తే నవ్వుతారు, పెద్దరెడ్డిగారి బియ్యే అబ్బాయి పొలానికి అన్నము పట్టుకుపోతున్నాడని.'

'ఓస్! అంతేగదా. అన్నము పెట్టు లక్ష్మీ! పట్టుకెళ్తాను' అంటూ చెయ్యి కడుక్కొని లేచాడు. అన్నము పెట్టె టిఫిన్ కారియరు అందించింది లక్ష్మి.

* * *

దిబ్బ పొలపుమట్టుకొట్టము గుంజకు కట్టిన లేగదూడ 'అంబా' అని అరిచేసరికి నిదురపోతున్న కృష్ణారెడ్డి ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. దూరంగా చెఱువుగట్టుమీద నడుస్తున్న పశువులమందలు తెల్లగా కనిపించాయి. సంధ్యాసమయమనుకొంటూ లేచి కడవలోని నీటితో ముఖంకడుగుకొని కొట్టము



వెలుపలకొచ్చి నిలబడ్డాడు. ప్రక్కనే ఉన్న సజ్జ చేను నిండుగా పెరిగి కంకిపట్టిఉంది. చేనుమధ్య మంచెమీద నిలబడినపడుచు వడిసెల త్రిప్పుతూ కేకలేసిపిట్టలు తోలుతూంది. పిట్టలుకిలకిలమంటూ గాలిలోనికి

గుతున్నాయి. అల్లంత దూరాన కయ్యల్లో వరి కోస్తున్న కూలీలు జానపద గేయాన్ని ఆలాపిస్తున్నారు. పసిడికాంతు లీనుతున్న వరిపంట గాలి తాలున వంగి ఊగుతూ లయ వేస్తూవుంది.

కాయకష్టము చేసి పండించినోడా!
కోయ్యిరా నీపంట పట్టుదలతోడా ||కాయ||
పదును పెట్టావు పచ్చభూమికి నీవు!
పట్టుచి తనుకొంటు పట్టువీడవు నీవు ||కాయ||
తొలివానజల్లుతో చెఱువు నిండాగానె
నారుపోసినోడ దున్ని నాపూభూమి ||కాయ||
పదునుచేసిన కయ్యలో చెంగల్తు రేశావు
మలివాన జల్లుతో నాటు రేశావురా ||కాయ||
కదలివచ్చిన జల్లునా కలుపు తీశావురా!
తిరిగిచూచేసరికి పొటపీడిన పంటరా ||కాయ||
కోతయిన పెంబటే ఓదపడ్డాదిరా!
ఓదపంటను నీవు పిడివాటు పడతావు ||కాయ||
వాటుపట్టిన పంట కుప్పగా యేస్తావు
కుప్ప నూర్పిడిలోన యెంకితో వుంటావు ||కాయ||

ఎంకితో నీవుండ, నీతోడ యెంకుండ
మనకాపు మనసంత మమతతో నిండురా ||కాయ||

భావపూరితమైన పాటను వింటున్న కృష్ణారెడ్డి కొష్టము తాటాకు 'టప్' మనేసరికి తిరిగి చూశాడు. చిన్నరాయొకటి తాటాకులో కూరుకుపోయి ఉంది. మంచెమీద ఒయ్యారంగా నిలబడి వడిసెల పరిచేను కొంటున్న పడుచును చూశాడు. చేనిలోనికి దిగి పజ్జపైరుమధ్య కలిసిపోయాడు. పిట్టకూత వినిపించింది. పడుచు తిరిగి చూసింది. పిట్టొకటి వాలటము కనిపించింది. తులిపిగా పెదాలు బిగించి వడిసెల సరిచేసి విసురుగా త్రిప్పి విసిరింది. జుయ్యిమంటూ వెళ్లిన రాయి వాలివాలకముందే 'అమ్మా!' అన్న మాట మెల్లగా వినిపించింది. ఆశ్చర్యపోయిన పడుచు జింకపిల్లలా అక్కడకు పరిగెత్తి నిలబడి పోయింది. చేతితో కణత నొక్కిపట్టుకొని నిలబడివున్న కృష్ణారెడ్డి కనిపించాడు. తత్తరపోయి, భయముతో వణకిపోతూ నిలబడింది. పెదాలు కదులుతాయేకాని మాట పెగిలిరాలేదు. అది గమనించిన కృష్ణారెడ్డి 'ఏమీ లేదు. నీవు విసిరిన రాయిచ్చి తగిలింది' అంటూ చిఱునవ్వు నవ్వాడు.

'మిమ్మల్ని...చూ...చూడలేదు...చిన చినరెడ్డిగారూ!...ఇటు ప్రక్క...పిట్టొకటే...వాలింది...కోపంగా పలుకురాయివిసిరాను' అంటూ నమలసాగింది.

చిన్నగా నవ్వుతూ 'పెద్ద దెబ్బేమీ తగలేదు' అంటూ చెయ్యితీశాడు. కణత చిట్లివుంది. రక్తము కొంచెము కారుతూంది.

'అయ్యో! చర్మము చిట్లింది. పలుకురాయి తగిలితే, పెద్దదెబ్బేమీ లేదంటా వేమిటి? నెత్తురుకూడ వస్తూంది. ఉండు. ఇప్పుడే వస్తాను' అంటూ పజ్జకర్రలను విరగ

ప్రేమకు కత్తిపోట్లు

త్రొక్కుకుంటూ పరిగెత్తింది. రెండు నిముషాల్లోనే అక్కడ వాలి 'కూర్చోండి' అంటూ చేతిలోని పచ్చితాటాకు బూజును గాయానికి కంటించసాగింది. బాహుమూలాలను మధ్య దిగువన కొంచెమే అలసటచే వూగిపోతూ ఉబికి ముందుకు వచ్చి ఉన్న చనుగట్టుమీంచి అతనిదృష్టి చుబుకానికొక ప్రక్కనున్న చిన్ని నల్లని పుట్టుమచ్చమీదకు పోయి నిలబడింది. అలల పరిధులతో నిండిన అతని మెదడు దేనికొఅకో వెదుకసాగింది. జ్ఞాపకశక్తి మేలుకొంది. 'అవును, ఆ పిల్లో అన్నది మనసు. బాల్యస్మృతులు మెలివడసాగాయి.

అప్పుడు తనకు పదమూడేండ్లు. ఆ రోజు తను యింట్లోంచి బయటకొచ్చేసరికి తొమ్మి

ఉపాధ్యాయుడు గుణింతాలు చెబుతూ ఒకరు గంటకు ఒక మైలు నడిచితే రెండు గంటలకు రెండుమైళ్ళు నడవగలరంటూ ఒక ఉదాహరణం ఇచ్చారు. ఆలాంటి లెక్కలమీద సందేహాలు ఏమైనాఉంటే అడగమని పిల్లలతో చెప్పారు ఆయన.

ఒక విద్యార్థి లేచి ఇలా అన్నాడు:

"ఒక కన్నుతో చూస్తే ఒక కుర్చీ కనిపిస్తుంది. మరి, రెండు కళ్ళతో చూస్తే ఎన్ని కనుపిస్తాయండి?"

—వంకాయల విశ్వనాథం
(విశాఖపట్టణం—1)

దేండ్లపిల్ల కేకలుపెడుతూ పరుగెత్తివచ్చి తనను ఢీకొని క్రిందపడింది. 'ఏడుస్తూ పోట్టేలు తరుముతుంది' అంటూ అప్పుడే అక్కడికి వచ్చిన పోతరించివున్న పోట్టేలును చూపింది. దాన్ని చూసేసరికి భయమేసి, ఆ పిల్ల చేయి పట్టుకొని లోనికి పరిగెత్తాడు తను. అది చూచిన అమ్మ తనమీద కోపపడుతూ 'గంగా! యింటికి పో! వీడు మరీ అల్లరి వెధవయిపోతున్నాడు' అంటూ దాని చేయి విడిపించింది. ఇంట్లోకివచ్చిన పొట్టేలును చూచి అమ్మకూడ బిత్తరపోయి సేద్యగాణ్ణి కేకేసింది. వాడు పరుగెత్తుకొంటూ వచ్చి దాన్ని తరుముకుపోయాడు. తామిద్దరూ నవ్వేశారు. అమ్మకూడ నవ్వింది. ఒకరోజు తనయింటి కమతపు తలమనిషి పెదగముడుతో వచ్చింది గంగ. అప్పుడు తెలిసింది గంగ పెద్దగముడు కూతురని. తర్వాత కొన్ని నెలలకు తనయింటిదగ్గర యింటిపసులో అమ్మకు సాయపడటానికై ఏర్పాటయింది గంగ. తనూ, గంగా, లక్ష్మి కలిసి ఆడుకునే వాళ్లు. ఒక్కొక్కసారి చిలిపిగా యేమేమో అల్లరిపనులు చేసి దాన్ని యేడిపించేవాడు తను. ఆఖరుకు కొట్టటముగూడ సంభవించేది. తన అల్లరికి సన్నగా మూలుగుతూ తనముఖంలోకి చూస్తూ నిలబడేది. అలాంటప్పుడు అది తనకు చాల అందముగ కనిపించేది. అది చూడటానికే తను దాన్ని యేడిపించేవాడు. తను అలాగే చూస్తుంటే తటాలున ముక్కుపట్టుకు లాగి లోపలకు వుడాయించి అమ్మదగ్గర నిలబడి చిలిపిగా చూచేది తనవేపు. 'తల్లి లేని పిల్లను యిలా యేడిపిస్తావేమిట్రా?' అంటూ అను తనను కోపపడేది. తర్వాత రెండేండ్లకు పెదగముడు దిన్నెపాళెం పొలిమేరలో గామికొన్నాడు. తలమనిషి పనికి, స్వంతసేద్యము చేసుకోటానికి వసతిగా వున్నందున దిన్నపాళెం చేరాడు కూతుళ్లదరిత్సు. గంగ తన యింటినుండి పోయేటప్పటికి యౌవనములో అడుగుపెడుతుంది. అప్పుడు దానికి పదమూడేండ్లు. కొంతకాలం తర్వాత తన తల్లికూడ మరణించింది. నాలుగేండ్ల తర్వాత గంగ మరలా తటస్థించింది. ఇలా అనుకొంటూ గంగముఖంలోకి చూశాడు. దేన్నిగురించో దీర్ఘముగ ఆలోచిస్తుంది.

'గంగా!' అన్నాడు అనురాగముతో. గంగ ఉలికిపడి చూచింది. తనమీద పూర్తిగ వాలిపోయి, తనవశానికి తల ఆన్చి కూర్చొని ఉన్నాడు. తాను అతని తల నిమురుతూ వుంది. ఒకసారి యిద్దరూ పులకరింతలతో చలించారు. ఇద్దరకూ సిగ్గువేసింది. గంగ అతనిని తటాలున రెండు చేతులతో నెట్టివేసి పక్కజరిగి కూర్చుంది. తలవంచుకుని పచ్చికలోకి చూడసాగింది. పాదముల అంచులు నన్నని పసుట్లవారి కాయకష్టానికి నిదర్శనములుగ ఉన్నాయి. కాళ్ళకు వేసికొన్న సన్నని కడియాలు, గొలుసులు; చిలుకపచ్చ నేతచీర, సన్నని పూలద్దబడిన పలుచని రవిక; చేతులకున్న మట్టిగాజులు; మెడలోని బంగారు గొలుసు; చెవులకున్న కమ్మలు; ముక్కుకొక ప్రక్కనున్న పుడక; నుదుటనున్న కుంకుమబొట్టు—గంగ అలంకరణం పల్లెటూరి నిరాడంబరనాగరికతను చాటుతుంది. చీర చెంగులు కొంచెము పక్కజరిగి వున్నందున కనిపిస్తున్న కాళ్ళు పసిడి

కొంతు లీనుతున్నాయి — చేతులు సౌమ్యమైన వంపు దిరిగి ప్రత్యేకాకర్షణకు నిలయమై వున్నాయి — ఒరిగి కూర్చొన్న తీరులోని లోటుపాట్లను కప్పిపుచ్చుతూ ఒయ్యారాన్ని ఒలకరిస్తున్నది సన్నని నడుము — పరిపూర్ణ యౌవనమని నిరూపిస్తూ పట్టివున్న రవికతో పోటీ పడుతూ ఉబికి నిండుగావున్న చనుదోయి కంఠసీమ కొంత లీనుతూంది — కోలముఖమున వంపు తిరిగిన కనుబొమలు, మిలమిల మెరిసే నయనాలు, నాజూకైన నాసిక, రహస్యాలు చెబుతామంటున్న పెదాలజంట, చుంబించ బుద్ధిగొలిపే చుబుకము — అన్నీ అందానికి ఆటపట్టులుగా వున్నాయి. సౌందర్యరాశి గంగను యోగాదిగా చూస్తూ ముందుకువంగి 'గంగా! చాల పెద్దదానివై పోయావు' అన్నాడు మురిసిపోతూ. జడకొస నల్లివున్న రంగు పేలికను సరిచేస్తున్న గంగ తలెత్తి చూచి చిఱునవ్వు నవ్వింది.

'గంగా! నిన్ను పూర్తిగ మరిచిపోయాను సుమా!' అన్నాడు బాధగా.

'అవును. పెదరెడ్డిగారి ఒక్క కొడుకువు కదూ. మాబోటివాళ్ళను మరిచిపోవటము తప్పుగాదులే' నవ్వుతూ అన్నది.

"అయితే నేను గర్వపోతు నంటావు."

'నే ననలేదు. అన్నీ నీవే అనుకొంటావు.'

'మరి?'

'మరీ — మన సంగతి తెలిసిందేగా?' చిన్నగా నవ్వింది.

'ఊరికే నవ్వకు. నీ నవ్వు పిచ్చెత్తిస్తుంది.'

'పోయి ఆ మడుగులో దూకు. తగ్గిపోతుంది. చప్పగా.' కిలకిలలాడింది గంగ.

'ఏ మడుగులో?' తులిపిగా చూచాడు.

'అబ్బో! పర్వాలేదు. పెదయి పెద్ద చదువులు చదువుతున్నావుగ మరీ. ఆ ముక్కు చూడు. కోటేరుమాదిరి యెంత బాగుందో.' పకపకలాడింది.

'అదేను గంగా! నిన్ను చూచిన తర్వాత ఆ ముక్కుపట్టుకలాగేవాళ్ళకు దూరముగ ఉండాల్సి వస్తుందే అనుకొంటున్నాను.'

గంగ ముఖము క్షణములో వివర్ణమయింది. తల వాల్చేసింది. పచ్చికమీద రాలిన కన్నీటి బిందువులు చూచిన కృష్ణారెడ్డి ఆశ్చర్యపోయాడు. ముందుకు వంగి గంగ చుబుకము పట్టి పైకెత్తాడు. గంగ కనురెప్పలు మెల్లిగా మూతలు పడ్డాయి. మరి రెండు బిందువులు కొలకులనుండి మృదువైన చెక్కిళ్ళమీదుగా జారాయి. 'దేనికి గంగా! ఏడుస్తున్నావు?' అన్నాడు. తటాలున కొంగుతో తుడుచుకొంటూ 'ఎవరేడ్చేది? నే నేడవటం లేదే!' అంటూ తెచ్చిపెట్టుకొని నవ్వింది.

'తప్పించుకో జూస్తున్నావా గంగా! నిజము చెప్పు. నీవు దేనికేడ్చావో?' గంగ చేతిలోని వడిసెల తీసికొంటూ అన్నాడు.

'పిట్ట వాలిందంటే చేను పాడవుతుంది.' లేచి వెళ్ళబోయింది గంగ. వడిసెల కొనలు పట్టుకొని విసరి లాగాడు. పోయి గంగ నడుముకు తగులుకొన్న వడిసెల గంగను కృష్ణారెడ్డి ఒడిలో ఉంచింది. 'చెప్పు గంగా! లేకపోతే విడువను' అంటూ వడిసెల బిగించి పట్టుకొన్నాడు.

'చెప్పటానికి యేమీ లేదు. విడువు. గతి తప్పిందంటే నాశనానికి దారి తీస్తుంది... పరోక్షపూజే మిగిలింది...అంతకు మించి నాకేమీ లేదు...మనసు బాధ పడటముతప్ప యేమీ ఉండదు. నన్ను వదులు. నీ కాళ్లు పట్టుకొంటాను. నోసట రాతి అసమానము కృష్ణా!' అంటూ అతని ముఖములోకి చూచి పెగిలివస్తున్న దుఃఖాన్ని మ్రింగబోయి వెక్కిళ్లు పెట్టసాగింది చిన్నిపాపలాగ.

'గంగా! నా కర్థము కావటము లేదు. సరిగా చెప్పు, ఆ చెప్పేది' అన్న అతని మాటలకు ఆశ్చర్యపోయి అతని ముఖంలోకి చూచింది. అందులో యేమి కనిపించిందో కాని 'భలే అమాయకుడివి. చిన్నిపాపవి' అంటూ నవ్వేసింది.

'నవ్వు కొద్దసేపు, యేడుపు కొద్దసేపు, ఏమిటిది? ఆ యేడ్చేదేదో సరిగా యేడవరాదూ?' చిరుకోపాన్ని చూపాడు.

'దాటిపోతే మళ్ళీ ఇలాంటి సమయము రాదేమో. మీ హృదయంమీద ముఖం పెట్టి యేడ్చుకొంటాను. అట్లన్నా కొంత తృప్తి ఉంటుంది. నాలు గేండ్ల తపస్సు ఫలితము' అంటూ అతన్ని కౌగిలించుకొని వెక్కిళ్ళు పెట్టసాగింది. ఆశ్చర్యము, కోపము, చివరకు విసుగు కూడ కలిగిన కృష్ణారెడ్డి 'ఛత్ ఫో! ముండఘటానివి. నీతో పలకను' అంటూ మరో ప్రక్కకు తిరిగి కూర్చొన్నాడు. అర్థము కాని గంగ ప్రవర్తన అతని మెదడులో తలా తోకాలేని ఆలోచనలు రేపింది. 'గంగా!' అంటూ తిరిగిచూచి ఆశ్చర్యపోయాడు. గంగ అక్కడ లేదు. మంచెదగ్గర కొట్టముదగ్గర కూడ చూచాడు. అక్కడా కనిపించలేదు. గంగనుగూర్చి ఆలోచిస్తూనే తండ్రితో ఇంటికి నడిచాడు. బీళ్ళలో నడిచేప్పుడు రెండు మూడు ముళ్లుకూడ త్రొక్కాడు.

* * *

కృష్ణారెడ్డి బి. ఏ. పరీక్షలు వ్రాసి పాసయ్యాడు. పై చదువులకెళ్ళటము ఆ సంవత్సరానికి ఆపుకొన్నాడు. అతనికి మనసేమీ బాగుంటము లేదు. గంటలతరబడి గంగను గూర్చి ఆలోచిస్తూ కూర్చునేవాడు. అతని దృష్టిలో గంగ పీఠము వేసింది. గంగకొఱకు ఆరాటపడుతున్న అతని హృదయము ఆమెను అర్థము చేసుకోసాగింది. గంగను పూర్తిగ అవగాహన చేసుకొనేసరికి సంవత్సరముమీద కొన్ని నెలలుగూడ గడిచిపోయాయి. ఐదు సంవత్సరాలు గంగ తనను రేయింబవళ్ళు పూజిస్తున్నదని తోచేసరికి ఉలికిపడ్డాడు.



చిత్రకారుడు — ఎస్. రఘురామాం వ్రి
(విల్లివాక్కం)

అది నిజమా? నిజమయితే సాధ్యమా? వర్గభేదాలు - అంతస్తులూ అతని యెదుట ఆకలిగొన్న క్రూరాటవీమృగాలుగా ప్రత్యక్షమయ్యాయి. గజగజలాడింది అతని హృదయము. సంఘం, కులం, అంతస్తులూ అంతమర్యేను. అసలు ఆత్మబంధువు తండ్రి సమ్మతిస్తాడా?...తాను గంగను చేరదీసి స్థానమివ్వలేడా? గంగప్రేమ గంగపాలేనా? దాని పవిత్రతకు తనలో స్థానములేదా? తానందుకు తగడా?...నాన్నను బ్రతిమాలుకొంటేనో? దేనికయినా సమ్మతేకాని, కుల ధర్మాల విషయములో చచ్చినా పంగు విడువడు. ఆయన ఉన్నతికి సోపానములయిన వాటివల్లే అంత పెద్ద 'పెదరెడ్డిగారు' అనిపించుకొన్నాడు ఆ చుట్టుపట్ల. ఆయనకు వాటిని వదలి సంఘాన్ని యెదురొక్కగలశక్తి

లేదు. మరి లోకరీతి? ఉంది. కాని, ఆత్మ బంధువులతోటే అణగారిపోతుంది. అట్లని అహోరాత్రం ఆరాధన చేస్తున్న గంగయెడ నిరాదరణ చూపటమా? వీలులేదు. తాను గంగకు దూరము కాలేదు. తమ ప్రేమకు శాశన ముండకూడదు... తన చెల్లాయి పెండ్లి పాతికరోజు లుంది. చెల్లాయికి యింటి పనుల్లో సాయపడటానికిగా గంగను తీసుకురా పంపాడు తన తండ్రి. గంగ సాయంత్రానికి వస్తుంది. తనను చూస్తుందా? చూచినా గౌరవిస్తుందా? తప్పక గౌరవిస్తుంది. దాని ప్రేమ అలాంటిది. అది నిర్మలము. చిఱుత వయసులోనే సౌధము నిర్మించుకొని అందులో ఉంది. అది స్థిరము. గంగ నాది. క్షమించు గంగా! నిన్నర్థము చేసుకోలేకపోయాను. మనము బహిరంగంగా కాకపోయినా అంతరంగంగా దంపతులము - ఇలా ప్రేమభావపూరితమై గాఢముగ ఆలోచిస్తున్న కృష్ణారెడ్డి తలనొప్పి అనిపించి 'అబ్బా!' అంటూ వత్తిగిలి పడుకున్నాడు.

* * *

కృష్ణారెడ్డి కండ్లు తెరిచేప్పటికి గది మసక వెలుతురుతో ఉంది. దాహ మేసింది. ఎవరూ లేరు. లేవ ప్రయత్నించాడు. సాధ్యం కాలేదు. ఒళ్ళంతా బెండువారిన ట్లనిపించింది. కండ్లు మూసికొని మరోప్రక్కకు ఒత్తిగిలబోయాడు. తల క్రింద యేదో మెత్తగా కదిలినట్లయింది. కండ్లు తెరిచి చూచాడు. వంగి తన ముఖంలోకి చూస్తున్న గంగ కనిపించింది. తన తల మృదువైన గంగ అంకసీమపై నున్నట్లు గమనించాడు. బలహీనముగ చిఱునవ్వు నవ్వాడు:

'ఇప్పుడే కునుకు పట్టింది. పాడు నిద్ర' ! నిదురను నిందించింది గంగ.

'దాహం గంగా!' అన్నాడు. ఆ ప్రక్కనే బల్లమీదఉన్న పాలగ్లాసులో మందు కలుపుతున్న గంగతో. 'దాహం గంగా!' అన్నాడు. 'అందుకే యిది!' అంటూ అతన్ని కొంచెము పైకి ఒత్తిగిలించి తలను తన వక్షాని కానించుకుని గ్లాసును నోటి కందించింది. గుటగుట త్రాగేసి 'గంగా! ఎప్పుడు వచ్చావు?' అన్నాడు.

'బాగా ప్రొద్దూకిన తర్వాత వచ్చాను. జ్వరములో పూర్తిగ స్మృతి దప్పిఉన్నావు. బస్తీనుండి డాక్టర్ను రప్పించారు. మందిచ్చి పోయాడు. చిన్నమ్మగారు పూర్తిగ యింటి పనుల్లో సతమత మవుతూంది. అందుకని నీ పరిచర్యకు నన్ను నియమించారు. చాల ప్రొద్దుపోయింది. పడుకో' అంటూ లేచి వెళ్ళి చాప పఱచుకొని పడుకొంది.

'గంగా! యిలారా!'

గంగ వెళ్ళి మంచంప్రక్క నిలబడింది.

'కూర్చో!'

'దేనికి? పురాణం మొదలు పెట్టటానికా? పడుకో ప్రొద్దుపోయింది. మేలుకోటం బాగు కాదు.'

ప్రేమకు తిత్తిపోట్లు

'కూర్చోమంటుంటే!'

గంగ ప్రక్కనే కూర్చుని, యేమన్నట్లు చూచింది.

'గంగా! ఆరోజు...' అతని మాట పూర్తి కాకముందే నోటికి చేయి అడ్డము పెట్టి 'అదంతా నీకు జబ్బు నయమయ్యాక మాట్లాడుకొందాము. కండ్లు మూసుకు పడుకో' అన్నది గంగ.

'ఆ చాపమీ దెలా పడుకొంటావు?'

'నా ఒళ్ళు కందిపోదులే.'

'నా ఒళ్ళు కందిపోతుంది. కనుక, నా ప్రక్క పడుకో!' అంటూ పేలగా నవ్వాడు.

'నవ్వను సత్తువ లేదుగాని సరసమాడుతున్నావే! నోరుమూసుక పడుకో!' అంటూ చాపను మంచము దగ్గరగా లాగి పడుకుంది. దిండూ దుప్పటీవచ్చి అతని ముఖానపడ్డాయి.

'తిరిగి విసిరావా, నడుము విరుగతంతాను.'

'లేవగలిగితేగా. ఇప్పుడు తంతానికి' అంటూ దిండూ దుప్పటీ కలిపి వుబికివున్న వక్షానికి అదుముకుంటూ వెల్లకిలాపడుకొని మంచంమీంచి వంగిచూస్తున్న కృష్ణారెడ్డి ముఖంలోకి చూస్తుండిపోయింది.

'లేవలేకపోతే, యిలాగే దొర్లి మీద పడతాను' అంటూ గడ్డం పట్టెమీద ఆనించి గంగముఖంలోకి చూస్తుండిపోయాడు. గంగ కృష్ణారెడ్డి ముక్కు పట్టుకలాగి కిలకిలలాడింది.

* * *

కృష్ణారెడ్డి తలను తొడమీద వుంచుకొని ముంగురులు సరిచేస్తూ అతని ముఖంలోకి చూచింది గంగ. పూర్తిగా పీక్కుపోయి వుంది. కండ్లు గుంటలుపడ్డాయి. మూడు రోజులనుండీ అలాగే స్పృహదప్పిపడి వున్నాడు. డాక్టరు ప్రతిపూటా వచ్చి చూచి పోతున్నాడు. జబ్బు తిరుగుముఖం పట్టలేదు. రోజు రోజుకూ అధికమవుతూంది. అంతక్రితమే అక్కడనుండి నిరాశతో లేచి పోతున్న లక్ష్మి 'గంగా! అన్నయ్య నిజముగ బ్రతుకుతాడా? డాక్టరు మీ నాన్నతో అంటుండిన మాటలు విన్నాను' అంటూ కంటతడి పెట్టటము మనసులో మెదలేసరికి గంగ ఉలికిపడింది. 'లేదు. నా కృష్ణయ్య తప్పక బ్రతుకుతాడు' అంటూ అతని నుదిటికి చెంప ఆనించింది. అది మాడిపోతుందేమో ననిపించింది. చెమ్మగా తోచింది. హడలిపోతూ తలెత్తి ముఖములోకి చూస్తూ కూర్చుంది. ఆ వేడికి గంగ అంకసీమ ఉడికిపోతూంది. చెమటతో తడిసిపోసాగింది. చీరంతా ముద్దయిపోయింది ఐదు నిమిషాల్లో. అతని ముఖంమీది చెమట కొంగుతో తుడుస్తూ వీవనతో విసురసాగింది. ఆమె మనస్సు శంకించసాగింది. ఇంతేనా? తనకృష్ణ తనకు దక్కడా? రేయింబవళ్ళు తపసించి, కృష్ణ కోఱకు దేన్నయినా భరించ నిర్ణయించుకొందే తను. తనను కృష్ణకే అర్పించుకొందే. కృష్ణ తనకు కాకుండ పోతాడా?... పోడు. తనకృష్ణ తనను విడిపోడు... కృష్ణా! ఐదేండ్లు తపసించానే నీకోఱకు. పరలోకంలోగూడ నీకు సుఖం దక్కదు, నన్ను విడిపోయావంటే... కృష్ణా! నా శరీరపు ప్రత్యణువునా నీవున్నావు. పోవద్దు. నన్ను విడిపోవద్దు. ఇదిగో కృష్ణా! నన్ను నీకర్పించుకొంటున్నాను. గంగ చెంపను అతని పెదాలకానించి వుండిపోయింది. గంగ కన్నీరు చెక్కిలిమీదుగా జారి అతని పెదాలు తడిపింది. చెంపక్రింద పెదవులు కదిలాయి. గంగ హృదయపుష్పము విప్పారింది. తలెత్తి చూచింది.

'గంగా! నేను నీ కోఱకే గంగా! కాదనకు గంగా!' అన్న పలవరింత లాతని పెదాల నుండి మెల్లగా వెలువడ్డాయి. గంగ కన్నీటి బిందువులు అతని నుదిటిమీద పడి కంఠము మీదకు జారిపోయినయ్. 'నేనే కృష్ణా! ఇక్కడే వున్నాను. అలాగే కృష్ణా! నేను నీదాన్నే! కండ్లు తెరువు.' కృష్ణారెడ్డి తలను మెల్లగా వూపుతున్న గంగస్వరము బొంగురుపోయింది. ముఖము అతని ముఖానికి ఆనీ ఆననట్లుంచింది. అతని కనురెప్పలు మెల్లిగా విడివడ్డాయి. చూపులు పరస్పరము మెలివేసికొన్నాయి. చేతులు పైకెత్తబోయి విఫలము కావటము గమనించింది గంగ. వాటి నెత్తి తన మెడకు చుట్టుకొంది. ఉన్న శక్తికొలది గంగతలను లాక్కున్నాడు. నాలుగుపెదాలు కలసి నాలుగు మాటలాడుకొంటూ చలించాయి. గంగ ముక్కుపుడక ధగధగలాడింది.

* * *

అర్ధరేయి దాటింది. లక్ష్మి పెండ్లి యింక వారము రోజులే ఉంది. పగటి శ్రమ చేత

ఒకడు:- ఈ ఊళ్ళో అనాథాశ్రమం స్థాపించాము. దానికేమైనా ఇప్పించండి.

ధనవంతుడు:- నా దగ్గర ముగ్గురు అనాథ బాలికలు ఉన్నారు. వాళ్ళను తీసుకు వెళ్ళండి.

కనపర్లపూడి హనుమంతరావు
(కావలి)

అందరూ ఆదమరచి నిద్రపోతున్నారు. గాలికి చెట్ల ఆకులుకూడ కదలనంతగా బిగుసుకపోయింది. కృష్ణారెడ్డికి మెలకువ వచ్చింది. ఉడక పెడుతూంది. లేవబోయి కాళ్ళమీద యేదో మెత్తగా వుండటమువలన కాళ్లు కదలించక మెల్లగా లేచికూర్చొన్నాడు. మంచము ప్రక్క క్రింద కూర్చొని తన కాళ్ళొత్తుతుండిన గంగ అలాగే వెనుకకొరిగి నిదురపోతూంది. గవాక్షము ద్వార ప్రసరిస్తున్న వెన్నెల్లో గంగ ముఖము చిరు చెమటతో మిలమిలలాడుతూ పసిడికాంతు లీనుతూంది. అలాగే తన్మయత్వముతో చూస్తూ వంగి పెదాలు గంగ ముఖానికి చేర్చబోయేసరికి గంగ ఉలికిపడి కండ్లు తెరిచింది.

'దొంగతనము చేస్తున్నావా? దొంగ బాబాయీ!' అంది చిన్నగా నవ్వుతూ.

'చత్. నోరు ముయ్! అంతా లేచిపోతావు' అంటూ లేచాడు.

'ఎక్కడికి?'

'ఇక్కడ ఉడక పెడుతుంది. మేడ మీదకు.'

'వద్దు. మంచు కురుస్తుంది. గాలి కూడ మంచిది కాదు. ఆరోగ్యమింకా కుదుటపడక పోయె.'

'ఇది జూన్ నెలోయ్! నేను మేడమీదే గదిలో పడుకొంటాను.'

'పద బాబూ! నీ మొండి నీదే. నా కర్మ. మళ్ళీ యేదన్నా దిగితే నేనున్నానుగ పట్టుక ఊగులాడటానికి' అంటూ అతని వెనకనే నడిచింది మేడమీదకు. దీపము వెలిగించి, పక్క సరిచేస్తున్న గంగ అవయవాల కదలికలు కృష్ణారెడ్డికి గిలిగింతలు పెట్టాయి. వెనుకగా వెళ్ళి పట్టుకొన్నాడు.

'వదులు. ఏమిటి పిచ్చి?'

'నీలోంచి వచ్చి నాలో చేరిన పిచ్చి. తప్పించుకోదలిచేవా? నలిపేస్తాను' అంటూ పడకమీద కూర్చున్నాడు.

'గంగా! నీ కింత అందమెక్కడిది? ఎందుకది?'

'ఇలా నన్ను నాశనము చేయటానికి నన్నావరించిన శత్రువు' అంటూ గవాక్షము ద్వార మబ్బులమాటు కెళ్తున్న చంద్రబింబాన్ని చూస్తూవుండిపోయింది అతనిఒడిలో. కృష్ణారెడ్డి గంగను పొదివి పట్టుకొని ముఖంలోకి చూస్తూ కూర్చున్నాడు. గంగ పెదవు కుదులువడసాగింది. దాని కనుగుణంగా ముఖ కళలు మారసాగాయి. అవి తీవ్రమైన భయంకరరూపం దాల్చాయి. గంగ ముఖం చిరు చెమటలు పొందింది. వాటి ధాటికి తట్టుకోలేక 'ఏమిటాలోచిస్తున్నావు గంగా!' అన్నాడు. తటాలున తిరిగి అతని ముఖంలోకి నిశితంగా చూస్తూ 'అదే. నీ ముఖంలోని మూర్ఖతాపూరిత అమాయక రేఖల్ని గూర్చి' అన్నది.

'సరిగా చెప్పు గంగా!'

'సరిగానే చెబుతాను. విను. నేను పుట్టింది నీకోసం. నేను బ్రతికుండగ నావలన నీమనసు బాధపడకూడదు... నావలన నీకు తలవంపులు రాకూడదు... జన్మజన్మాలకు మనము విడిపోకూడదు...... నన్ను నీ యిష్టము వచ్చినట్లు చేసుకో యీరాత్రినుండి' అంటూ ముఖము రెండు చేతులతో కప్పుకొంది. అది బాధో లేక సిగ్గో? ముఖంమీంచి చేతులు తప్పించబోయి విఫలుడయ్యాడు. రెండు మూడు సన్నని శబ్దాలు వెలువడాయి ఆ చేతులమాటునుండి. అవి దుఃఖజనితమో? సంతోష జనితమో? అర్థము కాలేదు.

'ఇలాగయితే నే వెళ్లిపోతాను' అనేశాడు తటాలున.

'దేనికనేం?' ముఖంమీది చేతులు తీసివేసికొంది ఆ మాటలంటూ. కృష్ణారెడ్డి నోరు తెలుచుకపోయింది. గంగ కండ్లను మిలమిల మెరిసే నీటి ధారలు క్రమ్ముకొన్నాయి. ముఖము ప్రత్యేక కళాపూరితమై ఉంది. అది బాధాపూరితమో, ఆనందనిలయమో? అర్థము గాక 'నీవు నాకర్థము కావటములేదు గంగా!' అన్నాడు.

'అట్లయితే నా జన్మ తరించింది' అంటూ ముఖాన్ని అతని వక్షానికానించి రుద్దుకోసాగింది.

'ఎన్నాళ్ళకు నాది నాకు లభ్యమయింది!' అంటూగంగను అదిమిపట్టుకొని పడకమీదకు వాలుతూ అందిస్తున్న పెదాలను అందుకొన్నాడు. ఆ సమయాన వాటికేమనిపించిందో కాని, మేడప్రక్కనే వేపచెట్టుమీదున్న జంటపిట్టలు కిలకిలలాడాయి!

*   *   *

అర్థరాత్రి దాటింది. అంతా నిద్రపోతున్నారు. మేడమూల గదిలోని మసక వెలుతురులో జంటజీవులు ఒకదానిమీదొకటి వాలిపోయి మూగగా ఆలోచిస్తున్నాయి.

'కృష్ణా! సరిగ్గా, వరసగా పదుమూరోజులుసుమా!'

'అయితే?'

'రేపు నీవు గొప్పగా పై చదువుల కని మద్రాసుపట్నం వెళతావు... నే ... నేను తూరికే... నిర్జీవంగా... ఆ రోజు... ఆ రోజు వచ్చేవరకు కాలం గడపటానికి దిన్నెపాళెం పోతాను.' జీరపోయింది గంగ మృదు మధురస్వరము.

'నీవనేది నా కర్థము కావటము లేదు గంగా!'

'కాకూడదులే' అనుకొంది గంగ మనసులో తృప్తిగా. 'అర్థము కావటాని కేముంది? ఇది ఆ... ఆఖరు రాత్రి...' అంటూ అతన్ని పెనవేసికొని మెలికలువడి బాధగా మూలిగింది. అతడామెను వీలయినంతగా చేతుల్లో ... కాదు!! హృదయములోతుల్లో ఇముడ్చుకొంటూ ఓదార్చాడు.

*   *   *

కృష్ణారెడ్డి ఏప్రిల్ మాసారంభంలో మద్రాసునుండి తిరిగివచ్చాడు. తండ్రిముఖాన విచారరేఖల్ని గమనించాడు. అన్నం తినే



చిత్రకారిణి—సి. సుమిత్ర (బందరు)

ప్పుడు 'లక్ష్మీ! నాన్న విచారంగావున్నాడు కారణం తెలుసా?' అన్నాడు.

'అన్నా! గంగ యేమి చేసిందో తెలుసా' అన్న లక్ష్మి మాటలకు ఉలికిపడాడు. ఆతురత నణచుకొంటూ ప్రశ్నార్థకంగా చూశాడు.

'ఎవడో పాడువెధవతో సంబంధం పెట్టుకొని గర్భిణి అయింది. నాలుగు నెలలు గడిచాక నాల్లెలుకు చెప్పింది. అది తండ్రికి చెప్పింది. దాని జీవానికి యేదుప్పు కుంటూ యేదో జబ్బనే నెపముతో మద్రాసు తీసుకెళ్లాడు. కాన్పయిన తరువాత బిడ్డను నమ్మకమయిన పెంపుడులో వుంచి, దాన్ని యింటికి తీసుకువచ్చాడు మూడు రోజుల క్రితం. వచ్చిన ఉదయమే దాని శవము మంచినీటి బావిలో తేలింది. నీటికి వెళ్ళి కాలు జారి పడిందని పుకారు పుట్టించారు. అసలు విషయము మన రెండు కుటుంబాలకు తప్ప యెవరికీ తెలియదు. ఎంతగా అడిగినా, అది ఆ వెధవ యెవరయిందీ చెప్పలేదన్నయ్యా! గంగ యింత పాడుముండ అనుకోలేదన్నయ్యా!' అంటూ దొడ్లోకెళ్ళింది లక్ష్మి.

కృష్ణారెడ్డికి దూలము విరిగి నెత్తిన పడ్డట్లయింది. తలను శూలాలతో పొడుస్తున్నట్లు మెదడును పురుగులు తొలుస్తున్నట్లు బాధపడసాగాడు. రెండు అర్థరాత్రులందు గంగ అనిన మాటలు అతని మెదడును ప్రదీప్తవింపజేయసాగినవి. లేచి వెళ్ళి పడకమీద పడ్డాడు. 'గంగా! మూడు దినాలు వరుసగా నా ఆశయము వినిపించావే! అదంతా అడు

పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మరియు ఫేస్ పౌడరు వాడి అందాల భరిణగా కనపడండి

మొదట, తేలికైన మరియు మంచువలె నున్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమును రాసుకోండి. అది మీ సున్నితమైన ముఖ చర్మమునకు రక్షణనిచ్చి దానిని మృదువుగా, మనోహరముగా ఉండేలా ఉంచుతుంది. జిడ్డులేని యీ క్రీము ముఖముమీద చిన్నచిన్న కళంకములను కనపడకుండా ఉంచుతుంది మరియు పౌడరును అంటుకొని ఉండేలా చేస్తుంది!

తరువాత, మెత్తని పాండ్స్ ఫేస్ పౌడరును తేలికగా పైపైన అద్దుకోండి. అది మీ ముఖముయొక్క రంగులో కలిసిపోతుంది మరియు దానికి శోభను చేకూరుస్తుంది!

ప్రతి సారి పైవిధముగా చేస్తే మీరు గంటలతరబడి అందముగా కనబడతారు!

ప్రపంచమంతటా
సౌందర్యవతులు
వీటినే ఎన్నుకొంటారు



చీస్‌బ్రొ-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ. లో సంస్థాపించబడినది)

ప్రేమకు కత్తిపోట్లు

గుండె పెట్టె—నా ఆనందము, పరువు ప్రతిష్ఠలు అనేవాటికి నీ ఆత్మనే...బలి యిచ్చావా?' అంటూ పిడికిలి కొరుక్కున్నాడు. దిండును తలమీద పెట్టి అదుముకొన్నాడు. దానికింద వింత శబ్దాలు ఒకదాని తర్వాత ఒకటిగా బయటికొచ్చి గాలిలో కలిసిపోసాగాయి.

* * *

మరుసటిరోజు పెద్దరెడ్డిగారు పెండ్లి విషయాన్ని గూర్చి చెప్పబోతుంటే నిర్జీవంగా తలూపసాగాడు కృష్ణారెడ్డి. అతని మనసు ఈ లోకానికే దూరముగా వుంది. అతని చూపులు ఎక్కడో శూన్యంలో దేనికోరకో వెదుకుతున్నాయి.

మరొక దినము గడిచిపోయింది. కృష్ణారెడ్డి కొరకు ఎదురుచూస్తున్న తండ్రికి కృష్ణారెడ్డి ఆ మధ్యాహ్నము స్టేషన్లో ప్యాసింజరు బండి ఎక్కుతుంటే చూచినట్లు ఎవరో ఒకాయన చెప్పాడు.

* * *

ఎనిమిదేండ్ల తర్వాత, యీనాటి సంధ్యా సమయాన, మేడతిప్పమీద తండ్రీ, దిన్నెకయ్యాల సమీపంలోని యిసుకతిన్నెమీద కొడుకూ—ఇద్దరూ విషాదాన్ని అనుభవిస్తున్నారు. ఆ తండ్రి విషాదము అందివచ్చిన కొడుకు అంతులేకపోవటమువలన కలిగినది. మరి ఆ కొడుకుదో? ప్రేమపునీత—అనురాగ వల్లరి—ప్రియబాంధవి—ఉన్నతాశియ యెడబాటువలన కలిగినది.

సూర్య భగవానుడు సంధ్యాదేవితో సహా చరమపర్వతం చరియలలోనికి దిగిపోయాడు. ఆ తండ్రి మేడతిప్పమీదనుండి యింటి ముఖం పట్టాడు.

కృష్ణారెడ్డికి అల్లంతదూరాన చిక్కని ముస్తాబుల్లో గట్టుమీద నిలబడి నీటిపడియలోకి చూస్తున్న పిల్లవాడు కనిపించాడు. రమ్మని సైగ చేస్తూ యెదురు నడిచాడు. చెంగు చెంగున గెంతుతూ వచ్చి నిలబడిన పిల్లవాణ్ని చూచి దిగ్భ్రమ చెందాడు. గంగ కళ్లెదుట ప్రత్యక్షమయింది. కండ్లు నీటిపొరలు పట్టాయి. పెదాలు వణికాయి.

'నీపేరేమిటి? బాబూ!'

'గంగులు.'

కృష్ణారెడ్డి ఉలికిపడ్డాడు. వెన్నుపూస ఘట్ మన్నట్లయింది. మనసు సలిగిపోయింది. 'గంగా!' అంటూ కౌగలించుకొన్నాడు. బిత్తరపోయి చూస్తున్న పిల్లవాడితో 'బాబూ! నీవుపోయి మా నాన్న చనిపోయాడని చెప్పు. చెబుతావుకదూ?' అంటూ తన చిటికెనవ్రేలికున్న ఉంగరము తీసి పిల్లవాడి నడిమివ్రేలుకు తొడిగాడు. వెటకారంగా వదులయి కనిపించింది. తీసి జేబులో వేశాడు.

'మా నాన్న అంటే, మీ నాన్నా? మా నాన్నా?'

కృష్ణారెడ్డికి చెంప చరచినట్లయింది. 'మీ నాన్నే బాబూ!' జీరబోయిన స్వరముతో అన్నాడు.

'నాకు నాన్నగాని, అమ్మగానిలేరు. ఎప్పుడో చచ్చిపోయారు.'

కృష్ణారెడ్డి దుమ్ముపట్టి చినిగిపోయివున్న పంచెకొంగును ముఖానికి పట్టించుకొన్నాడు. ఎండలకాలపు పంకభూమివలె అతని హృదయము పగుళ్ళువారి చీలికలవుతూ వుంది.

'ఏడుస్తావెందుకు? అట్లాగే మానాన్న చనిపోయాడని చెప్పి ఉంగరము చూపిస్తాలే, పిన్నికీ, తాతకు కూడ' అంటూ పెరిగిపోయివున్న అతని గడ్డము పట్టుక వూపాడు. కౌగలించుకోబోయేసరికి తప్పుకొని పరిగెత్తిపోయాడు. కనిపించినంతదనుక చూస్తూ నిలబడ్డాడు కృష్ణారెడ్డి. అతని పెదాలు ప్రాణంపోతున్న తెల్లని పేడపురుగులవలె కదలినవి. ఒకసారి దిన్నెపాళెంవేపు చూచాడు. రెండుకన్నీటి బిందువులు యిసుకలో రాలి యింకిపోయాయి. కొద్దిదూరములో చారలు గట్టి తెల్లగావున్న సమాధివేపుగా తీరుదప్పుతున్న అడుగులు వేస్తూ నడిచాడు.

* * *

అర్ధరాత్రవుతుంది. తలుపు తట్టినట్లనిపించి పెద్దరెడ్డిగారు లేచి వచ్చి తలుపు తెరిచాడు. "ఏమి? పెద్దన్నా! ఇంత రాత్రప్పుడు వచ్చావు?' అన్నాడు.

'చిన్నరెడ్డిగారు...'

'ఏడీ? ఎక్కడ?' అంటూ బయటకు దూకాడు పెద్దరెడ్డిగారు.

'ఇంక మనకు లేడు. గంగసమాధిమీద ప్రాణాలు వదిలాడు' అంటున్న పెద్దగముడు దుఃఖాన్ని అణచివేసుకొంటూ పెదాలు బిగబట్టాడు. అలాగే చూస్తున్న పెద్దరెడ్డిగారు 'పెద్దన్నా! నా మనమడు గంగారెడ్డిని తెల్లవారేలోపల యిక్కడకు తీసుకురా!' అంటూ అక్కడేకూలబడ్డాడు. ఆకాశంలో—నల్లని నలుపులో—మిలమిలలాడే తారలను చూస్తున్న అతని నోటినుండి కొన్ని వాక్యాలు వెలువడ్డాయి. 'నిర్మల ప్రేమికుల హృదయాలు పసిపాపలు—బాధ అనేదాని పరిమాణశక్తులు యెంతయినా కావచ్చు. దానిని బయటపెట్టలేక ఆ హృదయాలు లోపలే కుమిలిపోతూంటాయి—శక్తివంతములయినా, అన్ని ఆవకతవకలకు నిలయములైన సంఘం, మతం, కులం, ధనం, అధికారం, గౌరవం, హోదా—వీటన్నిటికీ అతీతమైనది ప్రేమ ... కానీ—ఒక్కొకసారి యివన్నీ... ప్రేమకు కత్తిపోట్లు.' ★

వెన్నెలనీడ

భమిడిపాటి రామగోపాలం



ఉన్న నాలుగు సెకండుక్లాసు కంపార్టుమెంట్లలోనూ రెండు హోల్డాల్లా ఉన్నాయని నమ్మలేరు. ఒకదాంట్లో ఎవరో మిలిటరీ ఆఫీసర్లు ఉన్నారని ఎక్కలేదు. నాలుగో దాంట్లో ఎవరో ముగ్గురు నలుగురున్నా శ్యామల అందులోనే ఎక్కింది. "రండీ! ఇంకాలస్యంచేస్తే ఈ ఉన్న చోటుకూడా ఉండదు!" అంటూ భర్తను హెచ్చరించింది.

చంకలో పిల్ల, చేతిలో సంచీ, వెనకాలతప్పటడుగులు వేస్తున్న అబ్బాయి, నెత్తిమీది సామానుతో పోర్టరూ—వెంకటేశ్వర్లు సంసార భారం యథావిధిగా రైల్వేప్లాటుఫారం మీదకూడా మోస్తూ వస్తున్నాడు.

"ద్వారపూడిలోనూ, రాజమండ్రిలోనూ దిగేవాళ్ళుంటారండి. సామాను సర్దించండి" అని హడావుడిగా పైబెర్తులూ కిందబెర్తులూ కళ్ళతో వెతికేసింది శ్యామల.

ప్లాటుఫారం వేపుది కాక అవతలివేపున్న బెర్తులో కార్నర్ సీట్లో, ఒకాయన పేపరు చదువుకొంటూ కూర్చున్నారు. మిగతా బెర్తంతా ఖాళీగానే ఉంది. పై బెర్తులో అతనిదే గాబోలు, బెడ్ పరిచి ఉంది. బెడ్ తలాపిన ఫ్లాస్కూ, ప్లాస్టిక్ బ్యాగూ, అందులో పళ్ళూ పుస్తకాలూ ఉన్నవి.

మధ్యబెర్తు ప్లాటుఫారంవేపు తిప్పి ఉంది; ఖాళీగానే ఉంది.

"పాపని అక్కడ పడుకోబెడదాం" అని చేతిసంచిలో సగానికి కట్ చేసి కుట్టి ఉంచిన బెడ్‌షీటుతీసి కిటికీ పక్కనే పరిచింది శ్యామల. వెంకటేశ్వర్లు చంకలో పిల్లను అక్కడ పడుకోబెట్టాడు.

పోర్టరు సామాను దించి వెళ్ళాడు.

రెండవ బహుమతి పొందిన కథ

ఏనాడో ఏ కారణంచేతనో చేతికి అందకుండా పోయిన ఫలం అది. అయ్యో, ఆనాడది లభించి ఉంటే ఎంత బాగుండును? అని పిస్తుంది ఎవరికి అయినా—ఎప్పటికి అయినా. అదే గడ్డు సమస్య అయి విషమ పరిణామానికి దారితీస్తుందని ఎవరు అనుకొంటారు?

“మా బెర్తు ఇటు వేపు తిప్పొచ్చునేమో చూడండి” అంది శ్యామల.

వెంకటేశ్వర్లు మధ్య బెర్తును ఇటు వేపు తిప్పటానికి ప్రయత్నించాడు. అది లొంగటం లేదు. శ్యామల బాబును పక్కకు పట్టుకొని నిలబడ్డది. ఎంతసేపటికీ అతను బెర్తును వంచ లేకపోగా సాయంచేదామని పైట వెంగు దోపుకుని ముందుకు వొచ్చింది.

కార్నర్ సీట్లో ఉన్నాయన “వెయిట్ ప్లీజ్. లెట్మీ హెల్ప్ యూ. డోంట్ ట్రబుల్ యువర్ లేడీ-” అంటూ లేచాడు. అతను సాయంచేయగా బెర్తు లొంగింది.

“అమ్మయ్య!” అంది శ్యామల. “వీట్లో విజన్నా ఆయిలు వెయ్యరు గాబోలు ఖర్మ ఇటూ కదలవు, అటూ కదలవు!”

“థ్యాంక్యూ వెరీమచ్,” అన్నాడు వెంకటేశ్వర్లు.

అప్పటికప్పుడే శ్యామల కొడుకు కిటికీ పక్కకు చేరి అవతల తలపెట్టి అటూ ఇటూ చూదామని ప్రయత్నిస్తున్నాడు. కిటికీ కమ్మీల్లో వాడి తల ఇమడక అవస్థపడు తున్నాడు.

“ఒరే నువ్విటు దిగిరా!” అని శ్యామల వాణ్ణి రెక్కట్టుకుని దించింది. వాడు ఏడుపు లంకించుకున్నాడు. చివరికి వెంకటేశ్వర్లు వాణ్ణి తీసుకొని మెల్లిగా చోటుచేసి కిటికీ పక్కను కూచోపెట్టాడు. “పాపని ఇక్కణ్ణించి తీసి అక్కడ పడుకోబెడితే మాకు సరిపోతుందీ జాగా” అంటూ కూచున్నాడు.

కార్నర్ సీట్లో ఆయనా శ్యామలా వొకర్నొకరు పరీక్షగా చూసు కొంటున్నారు.

ఒకసారి ఆయనవేపూ ఒకసారి శ్యామల వేపూ చూసి మళ్ళీ అటు తిరిగాడు వెంకటేశ్వర్లు.

“ఎక్కడికి కెడుతున్నారండీ, మీరూ?” అని అడిగాడు.

“మీ?—ఒంగోల్—” అన్నాడతను ఎటో చూస్తూ.

శ్యామల పిల్లను ఆ బెర్తుమీంచి ఈ బెర్తు మీదికి మార్చింది; దాన్ని ఎడంచేత్తో జోకొడుతూ అతని వేపు ఇంకా చూస్తూనే ఉంది.

ఒక నిమిషం గడిచేలోగా ఎవరూ మాటాడలేదు. వెంకటేశ్వర్లుకుమాత్రం చాలా ఇబ్బందిగానే ఉంది. వాళ్ళిద్దరూ చూసు కోడం సామాన్యంగా లేదు.

ఆ కార్నర్ సీట్లో ఆయన శ్యామలకు బంధువో ఏదో అయివుండాలి. జ్ఞాపకం తెచ్చుకోలేకపోతోందని తెలుస్తూనే ఉంది. తనేమీ సాయంచెయ్యలేకా భరించలేకా ఉన్నాడు. కర్తవ్యతా విమూఢుడై అతను వారిద్దరికేసీ చూస్తూ ఉండిపోయినాడు.

“మీ దేవూరండీ?” అంది శ్యామల హఠాత్తుగా.

“తుని. మీదో?”

“కాకినాడ. మీరు కాకినాట్లో చదివారా? మా అన్నయ్యకోసం వస్తోండేవారా? మిమ్మల్నెక్కడో చూశాను!”

“నన్ను చెప్పమంటారా?—ఎక్స్‌క్యూజ్ మీ—”

అట్లా అని అతను సగంలో ఆగిపోయి నాడు.

“చెప్పండీ—ఎక్కడో ఎప్పుడో చూసుం టారు. అసలు చిన్నప్పటి ఫ్రెండ్సుని వొకో సమయంలో గుర్తుపట్టలేం. నాకట్లా చాలా సార్లైంది” అంటున్నాడు వెంకటేశ్వర్లు.



మరిచిపోటం లేన్వాలాటిదని తెలిసినా ఆ స్థితి తప్పించాలని అతని ప్రయత్నం.

"సారీ—నా కెట్లా చెప్పాలో తెలీటం లేదండీ—ఇఫ్ యూ డోంట్ మైండ్, మీ వజ్ వన్ ఆఫ్ ది బ్రైడ్స్ ఐ సా" అని అతను సిగ్గుపడ్డాడు.

"నేనే నంటే అనుకున్నాను. లేకపోతే అంత తొందరగా ఎట్లా మరిచిపోతాం?" అన్నాడు వెంకటేశ్వర్లు, ఏమీ తోచక, పరిస్థితిని అదుపులోకి తేలేక.

"ఇప్పుడేం చేస్తున్నారండీ?" అనడిగింది శ్యామల, మెరిసే కళ్ళతో.

ఆరేళ్ళక్రిందట—అతను తనను చూడాని కొచ్చినప్పుడు—తను పదిహేడేళ్ళ పడుచు. స్కూలు ఫైనలు పాసయింది. ఇంటరూ, డిగ్రీ కోర్సూ చదువుదామని తన ఉద్దేశ్యం. పెళ్ళి చేసి అత్తారింటికి పంపుదామని మిగతా వాళ్ళందరి ఉద్దేశ్యం. మెజారిటీ నిర్ణయం నెగ్గింది.

అప్పటి కీయనకు ఇరవై రెండేళ్లుంటాయేమో. సంపెంగ వాసన పూసుకొచ్చిన వెన్నెల్లాంటి మత్తు సౌందర్యం అతనిది. గుండ్రని మొహంమీద నొక్కెందుకని వెనక్కి పారిపోయిన క్రాఫింగూ, ముందుకొచ్చేసిన ముక్కూ మధ్యలో తెత్తో గడ్డం, పేరుకు తగినట్టుగా "మనోహరం"గా ఉన్నాడని తను అనుకోడం చూడ్డం తనకింకా జ్ఞాపకం వస్తున్నాయి. "చూపుల కొచ్చిన మొగ కుంకని అట్లా చూస్తేం డేమయి పోతాడూ!" అని మేనమామ దెప్పిపొడుస్తే నలుగుర్లోనూ చెప్పరాని సిగ్గేసింది.

ఎంత చదువయితే ఉండనీ గాని ఆ స్థితిలేని వాడి కివ్వను—అంటూ అమ్మమ్మ నాన్నకు చెప్పింది. ఎం. ఏ. ప్యాసయినన్ని తాలూకా కచేరీ గుమాస్తాపనికి సిద్ధమై పోతున్నారని నాన్న అభిప్రాయపడ్డాడు. నాకింకా కట్నం అక్కర్లేదన్నారని వాళ్లు అందరికీ హీనంగా కనబడ్డారు. "డిప్టీ కలెక్టరు కొడుకయితే మాత్రం! అయినా రికెగ్గు. ఏమిటో పోనిస్తూ! ఇంతకూ పిల్లకి ఏముంటవయస్సు మారిపోయిందని! ఇంకో సమంధం రాకపోదులే—' అన్నాడు మామయ్య.

కృష్ణాజిల్లా గన్నవరం తన అత్తవారిది. వెంకటేశ్వర్లు వాటాకు వాళ్ళ నాన్నగారి కోగానికి పదెకరాలు అదీ ఇదీ కలిసివచ్చింది. బియ్యే ప్యాసయి, సర్వీసు కమిషన్లో సెలక్టయి, అక్కడా అక్కడా చేసి బెజవాడ సబ్ కలెక్టరు ఆఫీసులో గుమాస్తాగా ఉంటున్నాడిప్పుడు. తనను పెండ్లాడిన ముహూర్త బలమో, తన అదృష్టమో అన్నారు; చకచకా రెవెన్యూ టెస్టులూ, ఎకవుంట్సూ అవీ ప్యాసయి యూ.డీ. సీ. అయినాడు. రెండు చేతులా సంపాదిస్తాడు.

తన పుట్టింటారికైనా—ఏమాట కామాటే చెప్పుకోవాలి—మంచి సంబంధమే చూశారు.

వెన్నెల నీడ

వాళ్ళు కోవాలనుకున్నవన్నీ వెంకటేశ్వర్లులో వున్నాయి. పైగా సరసుడూ, సహృదయుడున్నూ. వ్యవహారదక్షులయిన కొందరు గుమాస్తాలు పార్టీలో అలవాటు పడిపోయి గృహ జీవితంలోనున్నూ చాతుర్యం ప్రదర్శించి తన పర భేదం మరిచిపోతారు. వెంకటేశ్వర్లు అట్లాటివాడు కాడు. అతనికి సాఫ్ట్ కార్నరు వుంది.

చూసిన వాళ్ళందర్నీ పెళ్లి చేసుకోలేం కదా. ఒక మనిషి ఒక మనిషినే పెళ్లాడచ్చు. మిగతా వాళ్ళందరూ అరగంట పరిచయంతో అనంతంగా చీలిపోతారు. ఎప్పుడో, ఎక్కడో వుంటూ "ఫలానా వారబ్బాయి లేదూ, ఆ రోజు మనమ్మాయిని చూట్టానికొచ్చాడే, అతనికి పెళ్ళయిందమ్మాయ్—" అని వింటాం. అలాంటి ఒక్కొక్క కబురు మనకు సంబంధించిన ఒక్కొక్క వార్తలాగా వినపడుతుంది. అదే అతన్ని గురించి వచ్చే ఆఖరి వార్త కాబోలు. అంతేమరి; పెళ్ళి కాని అమ్మాయిలకూ అబ్బాయిలకూ పెళ్లే గదా అంతం!

శ్యామల హృదయం ఆనందంతో గంతులు వేసింది. అతణ్ణి చూడగానే ఎవరో ఆత్మీయుణ్ణి చూచినట్లయింది. అతను సిగ్గు పడుతున్నాడని ఆమె గమనించలేదు. అతనిమీద తను చూపిస్తున్న ఆపేక్ష, అతను కనుపించాక తను కనబర్చిన సంతోషం, సామాన్యమైన భర్తకు అసూయ నిస్తాయని తెలిసిన ఆమె లోకజ్ఞానం తాత్కాలికంగా మూగపోయింది.

"ఇప్పుడేం చేస్తున్నారు మీరు?" అనడిగింది శ్యామల మళ్ళీ.

"ఒంగోల్లో సబ్ కలెక్టరుగా ఉంటున్నానండీ—"

అదిరిపడ్డారు వెంకటేశ్వర్లూ శ్యామలా. రైలుకు ఇంజను అప్పుడే అతికినట్లయింది.

* * *

బెజవాడ స్టేషన్లో సామానంతా దించి నిద్ర పోతున్న అబ్బాయిని ఎత్తుకుని శ్యామలను లేపాడు వెంకటేశ్వర్లు. "అప్పుడేవొచ్చేసిందా బెజవాడ?" అంటూ బద్ధకంగా ఒళ్లు విరిచి లేచింది శ్యామల. జారిపోయిన పైట సరిగా కప్పుకొంటూ అప్రయత్నంగా కార్నర్ సీట్లోకి చూసింది.

అతను లేడు.

"ఆయనేరీ?" అంది శ్యామల.

"భోజనానికి పోయాడు. బండాగి పది నిమిషాలు కావస్తూంది. పద."

"అయ్యో, వెళ్లొస్తాననైనా చెప్పలేదండీ—"

"పద పద. చోటుకోసం వాళ్ళవస పడుతున్నారు. చెబుతూంటే నీక్కాదూ?"

"అబ్బ! వొస్తున్నానండీ!" అని విసుక్కుని పిల్లను తీసింది శ్యామల, లేస్తూ.

ఇంటికి రిక్షా మాట్లాడుకొని కూచున్నారు ఇద్దరూ. శ్యామల మనస్సు పీకుతోంది. 'అతను' ఎంత కాకపోయినా ఏదో కావలసిన వాడనే భావాన్ని చంపుకోలేక పోతోంది. 'సఖ్యం సాప్తపదీనమ్' అని అన్నారు. దాదాపు నూటయాభై మైళ్ళు కలిసి ప్రయాణం చేసి దిగేటప్పుడు "వస్తానుండీ" అనైనా చెప్పకుండా ఎవరి మట్టుకు వాళ్లు వెళ్లి పోవటం బండిలోనూ అంతకుముందూ జరిగిన దానికి చాలా విరుద్ధంగా వుంది. అతన్ని తొందరగా పెళ్లి చేసుకోమనీ పెళ్లికి తనను మరిచిపోకుండా పిలవమనీ మరోసారి చెప్పాలనుకుంది. అతని హోదా తనకు అడ్డదు. లోకానికి అతను సబ్ కలెక్టరు కావచ్చు. కాని తనకు మిత్రసమానుడు. కలుసుకోటం కష్టమైన మిత్రుల్ని కలుసుకున్నప్పుడు కలిగిన ఆనందం కంటే, విడిపోయేటప్పుడు వచ్చే వుత్కంఠా, అది తెలియకుండా చూసే ఉత్సాహం, చాలా అనుభవనీయాలు. రైలు స్టేషనుకు వెళ్లి దిగబెట్టి రైలు కదిలేటప్పుడు "ఉంటాను, ఉత్తరాలు రాస్తూవుండేం?" అనడానికి మనస్సులో ఆత్మీయత పేరుకుపోయి ఇంచుమించు అందరికీ హాయిగా వుంటుంది. రైలు వెళ్లాక కాళ్లలోకి వచ్చే బరువు అప్పుడేమాత్రం స్ఫురించదు.

పాడునిద్ర—ఎప్పుడు పట్టిందో—

అదృష్టవంతు డతను. వాళ్ల నాయనమ్మ తను చచ్చిపోయేలోగా అతని పెళ్లి కావాలని పట్టు పట్టిందట. రెండు మూడు సంబం

గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్ రోజూ బోలెడు లేటుగా వస్తుంది. ఒకరోజున ఎందుచేతో అది సరిగ్గా టైముకు వచ్చింది. ప్రయాణీకు లంతా బ్రహ్మానంద భరితులై ఒక పూలదండ తీసుకెళ్ళి గార్డుమెడలో వేశారు. గార్డు:— "నేనీ గౌరవానికెంత మాత్రమూ తగనండీ. ఎందుచేతనంటే, ఈ రైలు నిన్న రావలసినదండీ."

కనమర్లపూడి హనుమంతరావు
(కొవలి)

ధాలు చూసి ఏ మాటా తేల్చుకోలేని సమయంలోనే ఆవిడ పోయిందిట. ఢిల్లీ వెళ్లి ఐ. ఎ. యస్. ప్యాసయి సబ్ కలెక్టరు అయినాడు. ఇంక రెండు మూడేళ్ళలో జిల్లా కలెక్టరూ అవుతాడట.

తనవాళ్ళు తనకు పదిహేడు వెళ్లి పద్దెనిమిది రాగానే ఏదో కొంప మునిగిపోయినట్టు సంబంధం చూసి పెళ్లి చేసి తనను పంపించేశారు. తన భర్త ఇంకా రెండు మూడేళ్లలో ఏమీ కాడు.

"అతనూ అందరూ ఐ. ఎ. యస్. కి కట్టకేమండీ ?"

వెంకటేశ్వర్లు ఉలిక్కిపడ్డాడు. ఆమె ఇంతసేపూ "అతన్ని" గురించే ఆలోచిస్తోందని స్ఫురించిందతనికి. పరాయివాళ్ళ విషయం శ్యామల ఇంతదూరం పట్టించుకోవడం అతను తొలిసారిగా చూచి ఆశ్చర్యపడ్డాడు. కాని అతనామెను ఎప్పుడూ నిరుత్సాహపరచలేదు. భార్యాభర్తలు ఒకర్నొకరు నిరుత్సాహ పరచుకొని విషయాలు తుంపేస్తే వాళ్ళ అనుబంధాలు చెడిపోతాయని అతని నమ్మకం.

"కట్టొచ్చు. వొడ్డూ పొడుగూ కాళ్ళూ చేతులూ బరువూ ఏవో కొలతలు వుంటాయి. కొన్నాళ్ళకిందట వంశమూ సంప్రదాయం కూడా పట్టుదలగా గమనించేవాళ్లు, పరిపాలనా దక్షత కోసం" అన్నాడతను చల్లగా.

"ఎం. ఏ. పాసవ్వాలా ?"

"లేదు. బి. ఏ. చాలు."

అతను అప్పటికే ఎం. ఏ. అయినాడు. వాళ్ళ నాన్నగారు డిప్టీకలెక్టరు చేసి రిటైరయినాడు. ఒడ్డూ పొడుగూ మనిషిని చూడగానే ఇతగాడు పెద్ద ఉద్యోగంకోసం పుట్టాడనిపిస్తాడు. బ్రిటీషువాళ్లు మెచ్చుకునే స్ఫురద్రూపం, తెల్లటి దలవసుడ్డలూ. వున్న అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకుని చిన్నతనంలోనే కలెక్టరుహోదా పొందాడు. అతను అప్పట్లో కట్నం కావాలనలేదు. కావాలనాలే గాని ఇప్పుడు ముప్ఫయివేలో నలభయివేలో ఇస్తారు. బంగారపుబొమ్మలాటి పిల్లను చేసుకుంటాడు. ఆ అదృష్టవంతురాలు ఎవరో!

తనే అయివుండవలసింది; తనవాళ్లు తెలివిగా ఆలోచిస్తే. ఇంటి చుట్టూ జవాన్లూ, విశాలమైన అడేళ్ళ బంగళా, పలుకుబడి; పెద్దజీతం, మంచికారూ, గవర్నమెంటు జీపూ ఇవన్నీ తనవి అవవలసింది. ఆ స్త్రీ,ఆ స్త్రీ అంటారు గాని అధికారం ఉన్నవాళ్ళను ఆ నీపరులూ గౌరవిస్తారుగా!-ఇప్పుడు తను? ఆ సబ్ కలెక్టరు ఆఫీసులోనే ఒక గుమాస్తా భార్య!

"బంగళాలోనే వుంచేస్తారా, అతన్ని ట్రాన్స్ఫర్ చేస్తూ వుంటారండీ ?"

"ఎందుకు చెయ్యరు? ఏణ్ణర్ధం తిరిగేసరికి మళ్లీ ఎక్కడికో-"

"బెజవాడా వెయ్యొచ్చా?"

"ఆ! బెజవాడేం, ఆంధ్రాలో ఎక్కడన్నా వెయ్యొచ్చు; వొకసారి ఆంధ్రకి ఎలాట్ చేశారు గనక !"

ఏమిటో-మేరేజెస్ ఆర్ మేడిన్ హెవెన్; అంటారు. తన వివాహం భూమిమీదే జరిగుంటుంది. "ఇంతకీ ఘటనుండాలి, మా అమ్మమ్మ చెప్పినట్టు" అని తను అంటే, "ఎవరమ్మమ్మ నడిగినా అంతేకన్నా ఏం చెప్తారు ?" అన్నాడతను; వెన్నెల ఒలకబోసినట్లు నవ్వి. పల్చటి తెల్లటి అందం అతనిది. వెన్నెలే అతను; అతనే వెన్నెల.

"ఛీ-ఏమిటి నాకీ పాడాలోచనలు!" అనుకుంది శ్యామల. పెళ్లియినతరవాత ఈ అయిదారేళ్ళలోనూ తనవాళ్లు తన పెళ్లివిషయంలో ఏదో పొరపాటు చేశారని అనుకోడం ఇదే మొదటిసారి. అనుకున్నందుకు విచారించినా అందులో ఉందనిపించే నిజం అనిపిస్తూనే ఉంది.

రిక్షా ఆగగానే శ్యామల వాస్తవ ప్రపంచంలో పడ్డది.

"నేను కేరియరు పట్టించుకొస్తా గానీ నువ్వింటికెళ్లి స్నానానికి వేణ్ణీళ్ళు సిద్ధం చేసి పెట్టు. ఇవుగో తాళంచెవులు" అని వెంకటేశ్వర్లు హోటలుదగ్గర దిగాడు.

"తొందరగా వొచ్చెయ్యండేం!"

* * *

ఇంటికి వెళ్ళి పిల్లలిద్దర్నీ మంచంమీద పడుకోబెట్టి బాయిలరు అంటించి రెండు గదులూ ఊడ్చింది శ్యామల. పదినిమిషాల్లో నీళ్ళు కాగాయి. భర్త రాలేదు. తొరతొరగా రెండుబకెట్లకు నీళ్ళు తోలుపుకొని ఒంటిమీద పోసుకుంది. చీర మార్చుకుని తలా ముఖం సవరించుకుని హాల్లోకొచ్చింది. ఇంతలో వీధితలుపు చప్పుడైంది. "వస్తున్నా!" అని తలుపు తీసింది.

"సబ్ కలెక్టరు గారి జవాన్నండి."

"ఊఁ. ఏం?"

"అయ్యగార్ని పొద్దున్నే హెడ్డుమాస్తా గారితో కల్సి రమ్మన్నారండి."

"ఏం వేళాపాళా లేదూ? మేం వొచ్చామని అప్పుడే ఎట్లా కనుక్కున్నారు మీ దొరగారు? ఏమన్నా అంజనం వేశారా?-ఇంకా ఆయన ఇంటికన్నా రాలేదే! ఏమిటీ పంతి?-పో, పో!" అని కసురుకుంది శ్యామల.

"ఎందం దమ్మగారూ అట్లా కేకలేస్తారు? హెడ్డుమాస్టా గారు ఎదటింట్లోనే కదండి వుంటం! వారితో చెప్పి, పాటే మాట్లాడ్తా వుంటే ఎళ్ళిరమ్మన్నారు.మళ్లీ పొందుకుంటారేమోనని చెప్పొచ్చా. వారొతో చెప్పండమ్మా-" అని గుమ్మం దిగి చరచరా వెళ్లాడు జవాను.

శ్యామల తలుపుదగ్గరే నిలబడిపోయింది బిత్తరపడి. తను ఎందుకన్నదో ఆమాటలు,


వారి జీవితాలలో
నూతన కాంతులను విరజిమ్మును
దీపావళి శుభసమయం అదొక పర్వదినం అందాలను చిందించే బారులు తీర్చిన జ్యోతులు తోరణాలుగా ఇంటింట శోభాయమానంగా ప్రజ్వలిస్తున్నాయి. ఆ పర్వదినంనాడు ఆనందంతో వారి హృదయాలు తేలికపడి ఉల్లాసంతో, చిరునవ్వుల చిందులతో వారి ముఖాలు ఉజ్జ్వలితమగును.
వారి చిరునవ్వులలో కన్పించే ఆ సంతోషము, సంతృప్తి వారి భావి భద్రతలోనే పరిపూర్ణతను పొందుతాయి. మీకు, మీరు ప్రేమాభిమానాలతో చూచుకునే మీ ఆశ్రితులకు భావి భద్రతను చేకూర్చడానికి జీవిత భీమా కంటె మరొక మంచి మార్గమేముంది?
జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు
ASP/LIC-SP 8

వెన్నెల నీడ

వాడెట్లా జవాబు చెప్పాడో అంతా మామూలుగా ఉంది.

"ఏమిటే, ఎవరదీ, లే!" అంటూ వెంకటేశ్వర్లు వచ్చాడు. అతనికి దారి చెయ్యటానికి శ్యామల లోనికి నడిచింది.

"ఏముందీ? ఆఫీసు జవానుట. తెల్లారే వరకే గమ్మన్నారట. యింతేగా వుద్యోగం!"

వెంకటేశ్వర్లు వెనకాలే వొచ్చినహోటలు కుర్రాడు కేరియరు అక్కడే ఉంచబోయాడు. ఇట్లా ఇట్లా అని వాణ్ణి లోపలికి తీసుకెళ్ళింది శ్యామల.

వెంకటేశ్వర్లు ఆలోచిస్తూ బట్టలు విప్పుకుంటున్నాడు. కేరియరు లోపునపెట్టిన కుర్రాడు తిరిగొచ్చి హాల్లో నుంచున్నాడు. శ్యామల తువాలు, పంచె తీసుకునివచ్చింది.

"కేరియరుకి పొద్దుట రా అబ్బాయి, మనిమనిషి వొస్తుందో, రాదో తెలీదు" అన్నాడు వెంకటేశ్వర్లు. "సరేనయ్యా" అని వాడు వెళ్ళాడు.

వాచీ తీసి ఇస్తూ వెంకటేశ్వర్లు "తొమ్మిదీ యిరవై అయిందే! నీళ్ళు కాగాయా?" అన్నాడు. శ్యామల చేతుల్లోంచి తువాలు, పంచె తీసుకొని బాయిలరుదగ్గిరకెళ్ళాడు.

భర్త తనకేసి చూడలేదు. తను అన్న మాటకు ఏమన్నా అనుకుంటున్నారేమోనని శ్యామల బాధపడింది.

వెంటనే వెళ్ళి "నే తోల్లిస్తా లేవండు—" అంది.

"అక్కర్లేదు లే... నువ్వు స్నానం చెయ్యవూ?"

"పోసుకున్నా. లేవండి నే తోల్లిస్తా."

"వెళ్ళి డాబామీద పక్కలువెయ్" అని వెంకటేశ్వర్లు రెండుబకెట్లూ బాయిలరు దగ్గరకు తెచ్చాడు.

అతని అభిప్రాయం గ్రహించి శ్యామల వెళ్ళింది.

నిజానికి అర్ధరాత్రప్పుడు రమ్మనడం, ఆదివారాలూ సెలవులూ వర్కు చెయ్యవలసి రావడం, మర్నాడు ఉదయానికే ప్రత్యేకం రావలసుంటే తొలిరాత్రి పదిపదకొండు గంటలవరకూ కబుర్లు చెయ్యడం, ఇలాంటివి వెంకటేశ్వర్లుకు కొత్త కాదు. ఎంత విసుక్కునేది, శ్యామల! వాళ్ళకు పెళ్ళాలూ పిల్లలూ ఉండరా, అనేది. ఒకసారి తాలూకాలో వర్కు చేస్తున్నప్పుడు డఫేదారుతో అన్న ఈ మాట తాసీల్దారువరకు వెళ్ళింది. భార్య అన్న మాటకు అతని బాధ్యత ఏమీ లేదు. కాని ఆమాటను తాసీల్దారు జోకుగా మార్చేవరకూ వెంకటేశ్వర్లు ఇబ్బందిపడ్డాడు. జమాబందీల్లో రాత్రిళ్ళు రాకపోవడమూ జరిగేది—ఇంత విసుగు శ్యామల ఏనాడూ చూపించలేదు. "ఇంతేగా వుద్యోగం!" అని ఉద్యోగంపైన నిరసన లేదు. డ్యూటీలో ఎగుడుదిగుడులు ఉద్యోగానికి చెందవు; ఆఫీసర్లుగా వచ్చే వ్యక్తుల్లో మంచిచెడ్డలు ఆ ఉద్యోగాలకు చెందనట్లు.

"ఇంతేగా ఉద్యోగం" అన్న భావం ఇంకో ఉద్యోగి ఉద్యోగంతో సరిపోల్చుకున్నప్పుడు కలగొచ్చు.

కాని ఈ మాట శ్యామల తొందరపడి ప్రయాణపు బడలికో చికాకో ప్రోత్సహించగా అన్న మాటేగాని లోతాలోచించి అందులో అర్థం తనకు తగలాలని అన్న మాట కాదని వెంకటేశ్వర్లు ఉద్దేశం. రైల్లో అటువంటి పెద్ద ఆయన ఉద్యోగం పెద్దది అన్న విషయం దృష్టిలో పెట్టుకొని శ్యామల ఈమాట అన్నదేమో అనుకోడానికి అతనికి ప్రాణం ఒప్పలేదు. ఆ విధంగా ఒక తరంగంవస్తే గట్టిగా తోసివేశాడు.

ఏమైనాసరే ఈవిషయం అతనేమీ ప్రసంగించ దలచలేదు. తనలో ఏమైనా అసంతృప్తి రగిలితే శ్యామలే ఆ విషయం దాచుకోకుండా తెలియజేస్తుందని అతనికి తెలుసు.

కాని అట్లా ఆమెను పరీక్షకు పెట్టటమూ అతని లక్ష్యం కాదు. ఆమెను పరీక్షకు పెట్టి విషయం తెలుసుకోటం తనకూ, ఆమెకూ మధ్యవున్న అనుబంధాన్ని కలుషితం చేస్తుందని అతని భావం. దానిమీదే అతను ఇంతవరకూ నిలబడి వున్నాడు.

స్నానం భోజనం అయి డాబామీదకు చేరేసరికి పదిగంటలు కావస్తూంది. ఎక్క చతుర్దశి వెన్నెల విశ్వానికి తెల్లబట్ట కప్పినట్టుంది. తెల్లటి దుప్పట్లమీద తెల్లచీర కట్టుకున్న శ్యామలమీద ఆ వెన్నెలపడి ఆరిపోతాయేమోనని భయపడే అనుభవాల కోరికల్ని వెంకటేశ్వర్లులో రెచ్చగొట్టున్నది. నిశ్శబ్దమయిన ప్రకృతిని సూచిస్తూన్నట్టు శ్యామల మౌనంగా వుంది.

"ఏం, అల్లావున్నావ్?"

"ఎలా వున్నాను?"

"అలిసిపోయినట్టుంటేనూ?"

"నేనేం అలిసిపోలేదు. చక్కగా నిద్దర పోయా రైల్లో."

కాని ఆమె మనస్సు స్వాధీనంలోకి తిరిగి రాలేదు. వెన్నెల చూస్తేనే "అతను" జ్ఞాపకం వస్తున్నాడు. తెల్లటి దుప్పటీమీద కనబడని కిరణాలు ప్రసరిస్తున్న చందమామను చూస్తే ఊహలో అతనే మెదుల్తున్నాడు. "అతను వెన్నెల్లా ఉన్నాడు" అన్నది తన భావం. అది ఇవాళ్టిది కాదు; ఆనాటిది. విధి తనను అతన్నుంచి విడదీసి ఈనాడు వెన్నెల్లో ఈ తెల్లని అనుభవం రూపం చూపించి వెక్కిరిస్తూంది. అలిసిపోయి, పాతబడిపోయి, సౌభాగ్యాన్నీ ఫలితాన్నీ మొహం మొత్తించేసిన ఈ

వెన్నెల నీడ

అనుభవం నేడేమో కొత్తగా ఉంది. ఆ సమయంలో వివేకం, జ్ఞానం, ధర్మాధర్మజిజ్ఞాస— వీటిన్నిటినీ ఆమెనుంచి వేరుచేసి 'బాడ్ సెల్ఫ్' విజృంభించింది. భర్త పరాయివాడై తను భర్త సమక్షంలో ఏకాంతంగా ఉంటున్నది. ఊహా చిత్రమైన మార్గాలుపట్టి తననుముద్దులో ముంచి ఎక్కడికో తీసుకుపోతున్నది. లక్ష్యమూ మార్గమూ లేని ఆ ఊహ వెంట నీరసంగా నిశ్శబ్దంగా పోతూ ఉన్నది. లేదను కొని లేనిది సృష్టించుకొని బదిగ బంధమురా ఉంది. ఆ ఊహాలోంచి వాస్తవానికి వచ్చే టప్పటికి పవిత్రమైన సుఖశిఖరం జారిపోయింది.

అతి గోప్యమైన ద్రోహం అది. దానికి తట్టుకోడానికి ఎంత అనుభవమూ చాలదు.

* * *

"నా కక్కడ బాగా లేదండీ-" అంటూ శ్యామల లేచింది.

కట్టు సవరించుకొని పాపను ఎత్తుకుంది.

"నిద్ర లేస్తోందా ?"

"ఏమోనండీ - కిందకి పోతానూ ?"

"నేనూ రానా ?"

"మీ ఇష్టం."

"ఇక్కడ బాగానే వుందే; మంచుకూడా పడేట్టు లేదు."

"......బాబుని తీసుకుపోనా ?"

"ఒద్దులే ఉంచు."

తొందరగా మెట్లు దిగివచ్చింది. పాపను ఉయ్యాల మంచంమీద పడుకోబెట్టి టేబుల్ ఫ్యాను కాళ్ళవేపున స్టూల్ మీద ఉంచింది. పక్కనే మంచం వాల్చుకుని ఒట్టిదుప్పటి వేసుకుని దీపం ఆర్పి పడుకుంది.

నిద్ర రావటం లేదు, ఎంత ప్రయత్నించినా. జాగ్రదవస్థలో ఉన్నంతసేపూ ఆలోచన తప్పదు. సుప్తిలోనూ సుషుప్తిలోనూ శూన్యాన్ని సాధించటం, మస్తిష్కాన్ని ఖాళీగా ఉంచటం ఒకదానికంటె ఒకటి కష్టం. మొదటిదానికి పైన్నుంచి సహాయం లభిస్తుంది. రెండోదానికి భౌతిక సహాయం లేదు. ఆధ్యాత్మిక చింతన, ధ్యానం చేస్తే వీలవుతుంది. వాటిని అలవర్చుకోడానికి కొంత పారిశుద్ధ్యం, పరిపూర్ణతా అవసరం. అవి మొదలయ్యేచోటుకు శ్యామల ఇంకా చేరలేదు.

ఈరోజు ఎంతఅన్యాయం జరిగిపోయింది! అతన్ని చూపించి విధి తనను పరీక్షించి పరిహసించింది. పరీక్షలో తను నెగ్గలేక చెయ్యకూడని పాపం చేసేసింది. తనలో ప్రవహిస్తున్న రక్తానికి ఆత్మకూ చుట్టరికం లేదు. పైకగుపించని ఈ బాధ తను ఎట్లా భరించడం? భర్త కాదు గదా, ఆత్మకూడా ఈ బాధను పంచుకోదు. తనకు తనే చేసుకున్న ఈ ద్రోహానికి ప్రాయశ్చిత్తంగా తననుంచి తనే దూరంగా పారిపోవాలి. ఎక్కడికి? ఎక్కడికి పోయినా ఈ బాధ తనను వెంటాడుతూనే ఉంటుంది. ఎవరో ఎర్రగా మండుతున్న కొరివితో తనను కాలుస్తున్నారు. శరీరం పాప చింతనాగ్నిలో దగ్ధమై వ్రణాలవుతోంది.

చీకట్లో ఫ్యాను రొదలో వేయి కంఠాలు తనవేపు తిరిగి ఏమేమో అరుస్తున్నట్టుంది. కళ్ళు మూసుకున్నా కనబడే ఆ భీకర దుష్ట స్వరూపం తన ప్రతిబింబమే నని ఊహించుకొని చెప్పరాని ఆవేదన అనుభవించింది శ్యామల. మనిషికి ఒంటరితనంకంటె శత్రువూ శిక్షా ఏమున్నాయి?

ఆరేళ్ళుగా భర్తతో కాపురం చేస్తూ అతనే తనై తనే అతనై గాటుతప్పని బండిలాగా సరళంగా సంతోషంగా జీవితయానం సాగిస్తున్న తనను ఈరోజు అతను కనబడి తలక్రిందుగా నుంచోబెట్టాడు. సామర్లకోటలో మైయిలు ఎక్కేవరకూ ఉత్సాహంగా ఉన్న తనను ఈ గొడవ ఊహించడానికయినా అవసరం లేని తనను ఇందులో దింపి నిద్పిస్తున్నాడు. క్రూరుడతను!

పాపం అతనుమటుకు ఏం చేశాడు? అమర్యాదగా గాని అపసవ్యంగా గాని ప్రవర్తించలేదు. తనే అతన్ని గుచ్చి గుచ్చి మీరేవూరు, ఇప్పుడేం చేస్తున్నారు, అని అడిగింది. అతను సాధ్యమైనంత సిగ్గుపడి ఎలా చెప్పనండీ అంటూనే తనకర్థం కాదనుకొని గాబోలు ఇంగ్లీషులో చెప్పాడు. అతన్ని పరకాయించి చూసి ఫలానా అని తెలిసి ఊరుకోక పదే పదే పృచ్ఛించడంలో తనకు తెలియకుండా తనపైన స్వారిచేసే ఒక ఆధిక్య భావావేశం ఉంది. పెళ్ళి చూపులకు వచ్చిన తరవాతకూడా వాళ్ళకు ఆస్తిపాస్తులు లేవని తిరస్కరించి ఆనాడు వాళ్ళని తనవాళ్ళు అవమానించారు. ఈనాడు నీ వెవరు, నేనెవరో తెలుసుగా, నాకు పెళ్ళయిందిలే; ఇడుగో నా భర్త; నా పిల్లలు మాశావా అని చెప్పబోవడం - ప్రదర్శన - అతన్ని అవమానించడమే. నాడూ, నేడూ క్షణికమైన ఆధిక్యాన్ని పురస్కరించుకుని నిజమయిన విలువను అవమానించిన దోషంతనదీ- తనే దోషి.

అయినా ఇంత శిక్ష తగదు. చిరకాల సముపార్జితమైన పావిత్ర్యం ఉద్రేకజనకమైన ఒక్క దోషంతో దగ్ధమైపోయి ప్రత్యక్షదైవం ఎదుటా ఆత్మ ఎదుటా విచారణపొందవలసి రావడం అన్యాయం.

తను చేసిన తప్పయినా సామాన్యమైనదిగా కనుపించదు; ఆత్మసాక్షిగా, భర్తసమక్షంలో అతని పరంగా ఆలోచించి భర్తను స్వల్పానికి తూలనాడింది; భర్తలో అతన్ని ఊహించుకొని మానసిక వ్యభిచారం—ఛీ!

“భగవంతుడా!” అని ఒక కేక పెట్టింది శ్యామల. కాని అది ఆమెకూ వినిపించలేదు. గాద్గద్యంతో ఆమె కంఠం మూసుకుపోయింది.

* * *

‘లెగవం డమ్మగోరూ!’ అంటూ పని మనిషి లేపేవరకూ శ్యామలకు తెలివే రాలేదు. రేడియోమీద ఉన్న అలారమ్ టైంపీసు చూచింది; “దానికి కీ యిస్తేగా

వెన్నెల నీడ

తిరగటానికి!” అనుకుంటూ. అది ఎనిమిదిం పావు చూపిస్తోంది. రేడియో ఆన్ చేసి సరి దిద్దుదామని కీ ఇవ్వబోయింది. గడియారం తిరుగుతూనే ఉంది. ఈ పూట లేచి కీ ఇచ్చారేమోలే అనుకుంది.

“ఎంత నిద్దర బొయ్యావమ్మా!” అంది పని మనిషి.

“అబ్బ! ఏమి టే నీ సొద!”

“సొదేం దం డమ్మగోరూ! అయ్యగోరు ఆఫీసు కెల్లిపోయ్యారుగా! సందు మొగల నే నగుపిచ్చి దణ్ణమెడితే యింటి కెల్లమంటిరి.

తముగా లెగిసేవున్నా రనుకుంటుండా!" అని చదివింది పనిమనిషి.

శ్యామలకు పూర్తిగా తెలివొచ్చింది. అయితే టైము ఎనిమిదింపావు అయిందన్న మాట. వంక పెట్టేళ్లు విషయం ఆమెకు తోచలేదు. పిడుగులు పడుతున్నా సరే డ్యూటీకి ఎగనామం పెట్టడు. రాత్రి కబురొచ్చిందో లేదో పొద్దుటే లేచి వెళ్ళాడన్నమాట.

"సరే నీళ్ళుతోడు బాయిలర్లోకి" అంటూ గదిలోకి వెళ్ళి టూత్ బ్రష్ తెచ్చుకుంది శ్యామల.

"బాయిలర్లో నీళ్లు కాగుతుండా యమ్మగోరూ!"

"సరే కుంపటి వలిగించు. డాబామీద చిన్నయ్యగారింకా పండుకున్నాడు గాబోలే తీసుకురా!—"

ఏమీ లేదు. చిన్నయ్యగారు లేచి వాళ్ళ నాన్నగారితో కాఫీ తాగేసి పెరట్లోకి వెళ్ళి ఆడుకుంటున్నాడు. కుంపటి పక్కన కాఫీ గిన్నెలూ కుంపటిమీద సన్నగా కాగుతున్న పాలూ. అనుమానించి మేకున ఉన్న ఫ్లాస్కు చూస్తే బరువుగా ఉంది.

శ్యామల సిగ్గుతో చచ్చిపోయింది. రాత్రి ఆ దిక్కుమాలిన ఆత్మ పరిశీలన తప్పించుకోడానికి పిల్లేని దైంది. అందులో ఎప్పుడు నిద్దరపట్టేసిందో. ఆయన పాపం తెల్లవారు జామున చాలా తొందరగా లేచుండాలి. పాలు పిండే మనిషి బర్రెను తీసుకుని అయిదు కొట్టకముందే వచ్చేస్తుంది. అప్పుడనగా లేచి ఈ పనులన్నీ చక్కబెట్టి ఎనిమిది ప్రాంతంలో ఆఫీసుకు వెళ్ళాడన్నమాట. ఇవన్నీ చూసి పనిమనిషి నవ్వుతోంది కూడాను. ఛీ; మొద్దు నిద్దరా నేనూను! ఎంతపనైంది! అనుకుంది.

పిల్లలిద్దరికీ నీళ్ళుపోసి తను పోసుకుని వంట పూర్తిచేసేసరికి పదిన్నర దాటింది. వేడి వేడన్నం పిల్లలిద్దరికీ పెట్టేసి ఇవతలికి తీసుకొచ్చింది. వీధి తలుపు చప్పుడైంది.

అఫీసు జవాను.

"అయ్యగారు తొందరపనుండి బందరెళ్ళారండి. రాగవయ్యగారి దగ్గిరుచ్చుకున్నారండి యిరవై రూపాయలు. తమర్నడిగి వారికియ్యమన్నారండి. ఇదిగో చీటి."

సరిగా మెదడులో ఇమడలేదు శ్యామలకి.

"బందరెళ్ళారూ?"

"ఔనండి."

"ఎందుకూ?"

"ఏదో అర్జంటు పనిటండి. దొరగారు బంగళాకి పిలిపిచ్చుకుని జీపులో ఎక్కించుకు పొయ్యారండి. కలెక్టరుగారి మీటింగుంటండి."

"భోజనమో?"

"ఇంక భోజన మేంటండి; ఎవరూ దిన్లా. అమీన అయ్యగారు డబ్బులెచ్చుకోలేదని యిదవుతావుంటే రాగవయ్యగారిల్లు దగ్గరగదాని నే బోయి దెచ్చిచ్చా."

చీటి చూసింది శ్యామల. ఇంట్లో కెళ్లి డబ్బు తెచ్చియిచ్చింది.

"రాత్రి కొచ్చేస్తారుగా!"

"ఎట్ట దెలుసుద్దండీ? ఎళ్లటం మనిష్టం గాకపాయె. రాటం మనిష్టమా?" అని వాడు వెళ్ళిపోయాడు.

దిగాలుపడి కూచుంది శ్యామల.

అర్జంటుపనులు వస్తూనే ఉంటాయి. ఇంటికి వచ్చి చెప్పి వెళ్ళకూడదా? చేతిలో డబ్బు లేకపోయినా ఇంటికి రావాలని బుద్ధి పుట్టలేదు. రాఘవయ్యకు కబురుచేసి - తిండీ తిప్పలూ లేక కట్టుబట్టలో అప్పుచేసి వెళ్ళిపోవాలా? ఇది ఎప్పటి డ్యూటీ కాదు. ఇందులో ఏదో ఉంది. తన మాటా ప్రవర్తనా గురించి తనను శిక్షిస్తున్నాడా భర్త?

కబురు తెచ్చిన జవాను! వాడి మాటలు! కొంచెం తిన్నగా ఏడవకూడదూ వాడైనా? వాడి కంఠా తెలుసల్లే ఉంది!

ఆలోచనలో ఆశ్వాసల్లో శ్యామల అలాగే గంటలు గడిపేసింది. మధ్య మధ్య పిల్లల ఆట, నిద్రపోవడాలు, కిటికీ రెక్కల చప్పుళ్ళు, పోష్టుమన్ కేక - ఇలాటివి స్వల్పంగా కదిల్చినా ఆలోచనలనుంచి తప్పించుకోలేకపోయింది.

సాయంకాలం హెడ్మాస్టా శంకరంగారు ఇంటికి వస్తాడు గదా; ఆయన్నడిగితే వివరం తెలుస్తుందనీ, అప లాయనతో కలిసి భర్త వచ్చేస్తాడనీ కొంత ఆశ. అతనికోసం చూడగా చూడగా చివరికి రాత్రి ఎనిమిదిన్నరకు వచ్చాడు. రిక్షా వాళ్ళింటిదగ్గర ఆగగానే గబగబా వెళ్ళింది శ్యామల.

"ఏమమ్మాయీ ఇట్లా వొచ్చావూ? రా, కూర్చో!" అంటూ లోనికి వెళ్ళాడాయన.

హెడ్మాస్టారి గారి భార్య వచ్చి "శ్యామలా యేమిటే, వోహోహో-రామ్మా రా. ఏమిటి విశేషాలు? చెల్లెలు పెళ్లి విశేషాలు చెప్పు ముందుగా!" అంటూ పలకరించింది.

శ్యామలకు ఇబ్బందిగా ఉంది.

కోటూ పాగా తీసేసి శంకరంగారు ఇవతలికొచ్చాడు. "ఏమమ్మాయీ, పొద్దుపోయొచ్చావూ? మీ ఆయన రాలేదట్టుందే బందర్నించి?" అన్నాడు.

"మరేనండీ— సాయంకాలాని కొస్తానని కబురు పెట్టలేదు మీకు తెలుసేమోనని—


"తెలిసే దేముంది? వెళ్లిన వాళ్ళంతా వొచ్చేశారుగా!"

"అందరూ వొచ్చేశారాండీ?"

"ఆ, అంతా వొచ్చేశారు! రేపు శనివారం లోపుగా బిజినెస్ రిటర్న్సు పంపాలి. ప్రతీవాడి సీట్లోనూ వర్కు హెవీగా వుంది. ఇవాళ కలెక్టరు కాన్ఫరెన్సు. క్యాంపు క్లర్కుకి జ్వరమైతేనూ మీ ఆయనకి స్టెనో తెలుసుగదాని సబ్కలెక్టరు వెంబడేసుకు పొయ్యాడు. వాళ్లంతా సాయంకాలానికే వొచ్చేశారు. మరి యీన ఎవరన్నా ఫ్రెండ్సుతోవుండి బస్సులోగాని వస్తాడేమో!"

* * *

ఆమర్నాడు సాయంకాలం హెడ్మా



చిత్రకారుడు—ప. [illegible]

మాస్తా శంకరంగారు వచ్చాడు.

"అమ్మాయీ!" అని పిల్చాడు.

శ్యామల గదిలోంచి హాల్లోకి వచ్చింది. కొంగుపట్టుకొని అబ్బాయి వచ్చాడు. వాడి చేతుల్లో పిప్పరమెంట్ల ప్యాకెట్టు ఒకటి పెట్టాడు శంకరంగారు.

"అదేమిటండీ—" అని వారించింది శ్యామల.

వెన్నెల నీడ

"అబ్బే ఏం లేదమ్మా—పసిపిల్లల దగ్గరికి ఉత్తచేతుల్తో రాకూడదని—"

శ్యామల మొహం పొంగి కళ్లు బరువుగా ఉన్నవి.

"ఏమమ్మాయీ అట్లా వున్నావు? ఇన్నాళ్లూ రాలేదుగా వెంకటేశ్వర్లు? ఎటు పోయ్యాడు?"

"వారి పని పూర్తిగా లేదేమోనండి బందర్లో!"

"వారి పనీ నా పనీ అనేక్కడుందమ్మా—ఇదంతా సబ్కలెక్టరు పనీ గవర్నమెంటు

కనీ—అయినా నాకు తెలియని పనేముందతనికి బందర్లో మట్టుకు?—లేదు! ఇంకా ఏదో వుంది!—అయితే అమ్మాయి, ఒక్కటడుగుతాను. ఏమనుకోకుండా చెబుతావూ"?

శ్యామల పరిస్థితి అయోమయంగా ఉంది.

"నా అనుమానం ఏమిటంటే—ఏమన్నా పోట్లాడి వెళ్ళాడా అని! పెళ్ళికి గదా వెళ్ళారు! అక్కడ లాంఛనాలూ వాటి విషయంలో లేదా యింకో నాలుగురోజులక్కడుంచటం విషయంలో ఏదన్నా మాటా మాటా అనుకున్నారేమో ఒకవేళ—చూడమ్మాయీ ఇది ఎలాంటి టైమంటే, బిజినెస్సు రిటర్న్సు టైము. అందరూ కష్టపడి పనిచెయ్యాలి. రెండు రోజులు ఆబ్సెంటయినాడంటే అతనికెంత నష్టం!—అసలే పదిరోజులు సెలవు వాడేశాడు—పనిక్కి ఎప్పుడూ ఎగనాం పెట్టడే అతను; నువ్వు చూస్తే ఇట్లా వుంటివి—అతనేమో తొందరపడే మనిషి కాదు—ఇట్లా ఎందుకు చేశాడో మరి? నాతో చెప్పమ్మా ఏదన్నా వుంటే—మీ ఫాదర్లాంటి వాణ్ణి!"

శ్యామల మాటాడలేదు. రాతిబొమ్మలాగా నించుంది. దుఃఖం పొంగి వస్తూంది.

"సరేలే, నే వెళ్ళొస్తా. ఇప్పుడో ఇహనో వస్తాడనే అనుకుందాం. రాగానే కాస్త నాకు కనబడమని చెప్పు—"

వెళ్ళాడు.


ఈ సారి శ్యామలకు దుఃఖం ఆగలేదు. ఏడ్చేసి అలిసిపోయిందామె. ఏదీ మామూలుగా జరగటం లేదు మూడు రోజులూ మూడు యుగాలైనై. ఇది ఇంకా ఇలా దేనికి దారి తీస్తుందో!—పోట్లాడుకున్నారని అనుకుంటున్నారన్నమాట. ఇది అక్షరాలా హెడ్గుమాస్తాగారి ఇంటిలో పల్కించి వచ్చిన బులెటెన్. సందేహం లేదు. అయితేనేం; ఇది ఆఫీసులో ప్రాకటానికి ఎంతో సేపు పట్టదు. శంకరంగారు ఏం చెప్పదల్చుకున్నా గుమాస్తాలందరూ చుట్టూ చేరుతారట.

గుమాస్తాలందరిమధ్యా ఈ విషయం చెప్పడమూ, వాళ్లు నవ్వుకొని వాళ్ళ ఇళ్లల్లో, ఆ ఇల్లాళ్లు పక్క, ఎదురు ఇళ్లల్లో, వాడల్లో చెప్పడమూ, తమకు జరగని గృహకల్లోలం గాథగా రూపొందడం ఊహించుకుంది శ్యామల. ఆమె హృదయం కల్లోలమైంది. ఊహ భయంకర మార్గాలు పట్టింది.

విధి తనను ఎందుకిలా పరిహసిస్తూంది?

తొమ్మిదైంది. భోజనంమీద అపేక్ష కలగలేదు. వంటింట్లో అన్నీ చక్కబెట్టుకొని పడ్దామని లేచింది. తలుపు చప్పుడైంది. ఉలిక్కిపడింది శ్యామల.

తలుపు తెరుచుకొని వెంకటేశ్వర్లు లోనికి వచ్చాడు. బుట్టతో మామిడిపళ్లు కాబోలు తీసుకొని రిక్షా అబ్బాయి వెనకాలే వచ్చాడు.



"నాన్నా అమ్మవస్తోంది తమ్మణ్ణెత్తుకో."
చిత్రకారుడు—జె. రామమోహన్ (గుంటూరుజిల్లా)

రిక్షా అబ్బికి డబ్బులిచ్చి పంపేశాడు వెంకటేశ్వర్లు.

"సారీ శ్యామలా! చెప్పకుండా వెళ్లానూ!" అంటూ వెంకటేశ్వర్లు గదిలోకి వెళ్ళాడు.

శ్యామల ఎక్కడున్నదక్కడే నిలబడి పోయింది.

వెంకటేశ్వర్లు రెండు నిమిషాల్లో ఇవతలికొచ్చాడు; బట్టలు మార్చుకుని.

"కాళ్ళు కడుక్కోండి."

"ఏమిటి, భోజనమా? ఆఁ నాఁ. దార్లోనే ఆగి హోటల్లో తినొచ్చాను; మళ్ళీ యింత రాత్రిప్పుడు నువ్వేమవస్థ పడతావనీ—"

శ్యామల మళ్లీ అదిరి పడ్డది.

"నన్నెందుకలా అన్యాయం చేస్తున్నారూ?" అని అడిగింది. అణచుకోలేని భావాలను తెలియజేయటానికి ప్రారంభించిన ఈ వాక్యం బరువుగా ముక్క ముక్కలుగా వచ్చింది. ఆమెకు ఏడుపు ఆగలేదు.

"ఛాఛా, ఏడుస్తావేం!" అన్నాడు వెంకటేశ్వర్లు దగ్గరసావచ్చి.

"నాకు తెలుసు. నాకేం చెప్పకండి. నేను తప్పుచేస్తే నన్ను దండించండి. కాని యిలాగా?" అని కన్నీళ్లలోంచి గాద్గద్యంలోంచి అన్నది.

వెంకటేశ్వర్లు నీరయిపోయినాడు. దుఃఖించటానికి శ్యామలకెంత అనుభవం లేదో ఓదార్చటానికి అతనికి అంతకంటే అనుభవం లేదు.

"లేదు శ్యామలా—నువ్వేం తప్పు చెయ్యలేదు—ఛీ ఛీ తప్పు కాదూ, ఏమిటా మాటలు? నేను చెప్పకుండా వెళ్లినందుకేగా! పాపం మూడు రోజులూ పూట పూటా వొండుకుని చూశావు కాబోలేం—సారీ శ్యామలా. మనం కాకినాడెళ్ళే ముందు అమ్మ నూతిదగ్గర కాలు జారి పడిందని లెటరొచ్చిందిగా! చూదామని మా వూరెళ్లాను. కాకినాణ్ణుంచి వొచ్చేప్పుడే దిగుదామంటే మన సొప్పలేదు. సరిగ్గా పంథొమ్మిదికి డ్యూటీలో ఉండాలని సబ్కలెక్టరు ముందుగా చెప్పాడు. బందర్లో కాన్ఫరెన్సు అయినాక ఈ రెండు రోజుల్లో పబ్లిక్ హాలీడేస్ కదాని అడిగితే పోయి రమ్మన్నాడు. అబ్బ! ఎట్లా అయిపోయినావు—ఏమిటీ కళ్లు! ఎంతసేపట్నుంచీ ఏడుస్తున్నావ్?"

శ్యామల శరీరమే ఆర్ద్రమైపోయింది. భర్తకేసి ఒక్కసారి నిమీలిత దృష్టి సారించి కాళ్ళదగ్గర చతికిల బడ్డది. రెండు కాళ్ళనూ పెనవేసుకుని "నన్ను క్షమించండి. మీ మనస్సు కష్టపెట్టాను. తప్పు చేశాను, పాపిష్ఠి దాన్ని—" అన్నది ఆ కాళ్ళమీద తల ఆనించి.

అక్కడికి విడుదలైన నిట్టూర్పులో భూభారం అంతా ఉంది. పాపానలంలో మసీ పంకిలమైన హృదయం పశ్చాత్తాపపు తరణిలో ప్రక్షాళిత మైనట్లు శ్యామల తేలిక పడింది.

"ఏ తప్పూ లేదు—లేలే అన్నం తిందువు గాని—" అన్నాడు వెంకటేశ్వర్లు ఆమెను లేవదీస్తూ.

★

చలమయ్య సంసారం

'స్వాక్షా'

గడియారం రెండు చేతులా కాలచక్రాన్ని తిప్పుతోంది. సాయంత్రం నాలుగయింది. తొందరగా తిరిగి వస్తాడనుకున్న దాసు రాలేదు. కాలాతీతం అయింది. కాలం మనుషులూ కలిసి కావలసినంత ప్రపంచాన్ని సృష్టిస్తారు. లేకపోతే, నిక్షేపంలాంటి బట్టల వ్యాపారంలో ఏవో చాలక నా దాసు కమీషను వ్యాపారానికి తల తగిలించాడు. 'ఎందుకొచ్చిన పుర్రాకులివన్నీ, ఇవతల వ్యాపారం గగ్గోలు చేసుకోడానిగ్గాని' అని చలమయ్య, వెంట్రుకలు పలచబడ్డ తల గీరుకుంటూ తఖ్తీయామీద చతికలబడ్డాడు.

క్షణం ఆగి, విసుగ్గా బట్టలు సర్దుతున్న కోటయ్యను, 'ఒరేయ్ దాసు వస్తున్నాడేమో చూడు' అన్నాడు. ఇంతలో దాసు రానే వచ్చాడు, అలసట దులుపుకుంటూ. 'తాఖత్ ముల్లుగాడితో నా కమీషను వ్యాపారం, వాడో ఖండాలం. చెరిచి ప్రబలికే బడుద్ధాయి, వాడి...' చలమయ్య మాట పూర్తికాకుండానే దాసు—'దుగ్గిరాల పసుపులో ఈ కొత్త అయిదొందలు మనవాటాకొచ్చాయి' అని వజ్రాలొలికే మాటలు అందించాడు. చలమయ్య గుండెల్లో సంతోషం పెదాల వరకూ పొంగుతూంటే, ప్రక్కవాటుగా ముఖం తిప్పి వాలిపోతున్న మీసం ఆప్యాయంగా తిప్పుకుంటూ దాసు 'చలాకీ'ని శ్లాఘించుకున్నాడు లోలోపల. సొరుగులో దాచిన ఉత్తరం జ్ఞాపకం రావడంతో మనసు చురచురలాడింది.

'ప్రకాశం ఉత్తరం వ్రాశాడు చూచావా...' చలమయ్య, చిత్తాల్లో మునిగిపోయిన దాసు మీదికి ఉత్తరం గిరవాటేశాడు. దాసు ఒక్క గుక్కలో చదివి 'సరే' అని ఊరుకున్నాడు. చలమయ్య ప్రకాశం మీద ఒక దండకం చదివి, అంతటి అప్రాచ్యుడు తనకు కొడుకు కావడం తలవంపులుగా ఉన్నదని విసుక్కున్నాడు కాస్సేపు. 'బొంబాయి వెళ్ళి ఉద్ధరిస్తున్నట్టు మూడొందలు పంపమంటాడు...' గింజుకున్నాడు పళ్ళుగిట్టకరిచి కోపంగా. 'ఒరేయ్ దాసూ, నీ బోడి సలహామీదే వాణ్ణి సిల్కుబట్టల వేటానికి పంపాను. వాడు చేసే నిర్వాకానికి మళ్ళీ మూడొందలట......అక్కడా సినిమా పిచ్చిలో పడ్డాడేమో...'

'ఊరికి నే ఉంటే ఎలాగా కొట్టులో కూచోడానికి నామోషీ. మరి బయటవ్యాపారమన్నా అబ్బుద్దని...'

'నువు చెప్పేది సరేలే. వాణ్ణిదివరకు మద్రాసు పంపితే మలబారు సరుకుమీదవ్యాపారం సులువుగా సాగుద్దని, వాడేం చేశాడు చివరికి...?'

'దాని కేంచేస్తాం, కనీసం జేబురుమాళ్ళలోనన్నా ఖరాఖండీ అయిన లాభం మిగులుద్ది...'



—'కన్సొలేషన్' బహుమతి పొందిన కథ—

జీవితం రాచబాటగా సాగుతున్నప్పుడు వెనుకటి అనుబంధాలు భారమై చివరికి త్రెంచుకోవలసి వస్తుంది. తిరిగి జీవితం గతుకులలో బడి అంధకారం అలము కొన్నప్పుడు ఆ పాత అనుబంధమే ఏడుగడగా భాసిస్తుంది-చిత్రమే మరి!

'వాడి కా తెలివేది, సినిమాషోకుల్లో పడ్డవాడికి, చివరికేమయింది, డబ్బంతా నాశనం. రోడ్డ మీద తిరిగిచస్తుంటే ఇంటికి తెప్పించుకోక తప్పలేదు'—కొడుకును తలుచుకున్న కొద్దీ కోపం పిచ్చిగా తలతిప్పుతోంది.

చలమయ్య బట్టలమూట భుజాన వేసుకుని చెప్పులు అరిగేలా ఇల్లిల్లూ, వాడవాడా తిరిగి వ్యాపారం చేశాడు. కాసు సంపాదించడం ఎంతకష్టమో తన భుజం పడ్డబాధ చెబుతోంది. చివరికి పెద్దబజారులో బట్టలఅంగడి తెరచి చిన్న బట్టల వ్యాపారస్తుడయ్యాడు. ఇల్లు కట్టాడు. ఇంటివాడయ్యాడు. నలభైఏళ్లు దాటి వయస్సు ఏభైదగ్గరగా పరుగెత్తుతున్నా, తనవయస్సు ముప్పై ఏళ్లలో నిలిచిపోయిందనుకుంటాడు. ఈలోగా సర్వసుఖాలతో తులతూగే ప్రపంచాన్ని అనుభవించగలిగాడు. కాని వ్యాపార మొక ఎత్తుగా పెంచుతూనే వచ్చాడు గనక నే ఎక్కడా జారిపడకుండా నిలబడగలిగాడు. నిజానికి తన కొడుకక్కంటే పెద్ద పాపాల్లాంటి సుఖాలే అనుభవించాడు. కాని, ఇరవై ఏళ్ళునిండిన కొడుకు సుఖాలు, జల్సాలకూ తగిలి అందులోనే అంటుకుపోయిన అశోకుడే, చవటదద్దమ్మ అని నోరు చప్పరించి, తన ఘనత నెమరు వేసుకుంటున్నాడు కళ్ళద్దాలు సవరించుకుంటూ-

అయిదూ ఎనిమిదిగంటల్లో గిరాకీ మరీఎక్కువగా ఉంటుంది. చురుగ్గా అప్ప



కాలం సాగుతున్నాయి. ఒక్కొక్క కొడుకు కోసరం నానా అగచాట్లూ పడి వ్యాపారం వృద్ధిలోకి తేవాలని, పెడదారులు తొక్కుతున్న కొడుకు నొకదారికి తేవాలనీ అనుకుంటున్న ఆలోచనలన్నీ వృథా అవుతున్నాయని విచారించాడు. మూలుగుతున్న ఖాళీ కొట్టులో చలమయ్య చురుకుతనం తగ్గించింది. ఆలోచనలు పిచ్చిగా గుడ్లగూబల్లా కూచుని చూస్తున్నాయి తలలో. దాసు అన్నీ చక్కబెట్టుకుంటున్నాడు. చలమయ్య డబ్బా గల్లా పెట్టెలో చేరేసుకుంటూ ముసిముసిగా జోగిపోతున్న కుర్రాళ్ళను అజమాయిస్తున్నాడు. దీపాలు వెలిగాయి. అరచేతులు చూచుకుని లక్ష్మీదేవిని కటాక్షించమని కోరుకున్నాడు మనస్సులో— ఇంతలో,—

'దాసం చలమయ్య మావా.' రెండు చేతులూ వంపుగా ఎత్తి రోడ్డుమీదనుంచే నమస్కారం చేశాడు భద్రం. చలమయ్య పక్కనే కూచుని ప్రారంభించాడు మెల్లిగా.

'ఏం గిరాకీలో ఉన్నావనుకుంటా...'

'మీ కొట్టుకు సమపోలీయా మాది, చిల్లరకొట్టు.'

'అయితే ఏం. చిల్లర శ్రీ మహాలక్ష్మి, నీకేం మావా.'

'పోగుకోవయ్యా భద్రం, కోమటి బిడ్డ ననిపించుకున్నావు ఎంతైనా......మాదేం ఉందిలే, అల్లుడా...' గట్టిగా నవ్వి భద్రం భుజంనిండ నిమిరాడు చలమయ్య.

దసరా ఉత్సవాలు చెయ్యాల్సిన రోజులు దగ్గరకొస్తున్నాయి. ఆంధ్రదేశంలో ఉత్సవ నిర్వహణలో ఆ ఊరిది ప్రత్యేకత కావడం చేత, ముఖ్యంగా నిర్వహించగలిగే వణిక్ప్రముఖులు ఒక పెద్ద బాధ్యతగా తీసుకుంటారు. అంతవరకూ ఏ సంవత్సరమూ చలాకీగా నిర్వహించే చలమయ్యను కదిలించడానికి భద్రం వచ్చాడు. చలమయ్య చిన్నరకం కోమటైనా, ఉత్సవ నిర్వహణలో అతని ఉత్సాహం వేరు. సంబరమంతా అతనిదే. అతడు పూనుకోందే ముఖ్యంగా ఒక్క మేజువాణీ నాయకురాలూ ముందుకు వచ్చేది కాదు. ముఖ్యమైన మేళాల్లో ఒక్కటి తక్కువయినా ఉత్సవానికి లోటే మరి! దసరా అందానికి వెలితే మరి! చలమయ్య కండదూ చలవే. సాము గరడీలు, తాషామర్ఫాలు, బ్యాండుమేళాలు, ఉత్సవ విగ్రహాలు, భజనదాసులు, బొమ్మల మేళాలు, డోలూ సన్నాయిలూ వరసగా నిలబెట్టి, ముఖ్యముఖ్య మేజువాణీ కట్టించేవాడు. ప్రతి వాహనం ముందూ ఏ మేళం ఎక్కడుండాలనే పురమాయింపులో చలమయ్యదే పైచేయి. పురోకళ్ళది చప్పె తనమే. పిఠాపురం పారిజాతం, పెద్దాపురం పంకజాక్షి, కాకినాడ కమలాక్షి, రాజోలు గన్నెంగి, అమలాపురం అమ్మణ్ణి, రాజమండ్రి రంగ, మాదుగుల మాణిక్యం,

చలమయ్య సంసారం

సాలూరు సామ్రాజ్యం, టెక్కలి తంగమణి, మైసూరు మోహనాంగి, దక్షిణాది నాంచారి వగైరా వగైరా ఎన్నో మేళాలు అన్నీ ఆరోజుకు దించి చలమయ్య గ్యాసులైట్ల మధ్య రంజుగా ఆడించేవాడు. మేజువాణీలు పోయాయి. ఉత్సవాలు కొడికట్టాయన్నారు. కనీసం ఉత్సవ విగ్రహాలనైనా అందంగా ఊరేగించగలిగిన హుందా ఒక్క చలమయ్యకే ఉండడంవల్ల భద్రం ఎంతగానో బ్రతిమాలాడు, మరోగంటలో ఉత్సవం తాలూకు నిర్వహణకు జరగాల్సిన చర్చల్లో పాల్గొనమని. అందుకు ఒప్పించి మరీ వెళ్ళాడు.

ఉత్సవసంఘం ఎదురు చూస్తుంటుందని లేచాడు. దుకాణం మూసేసి దాసును ఇంటికి వెళ్ళమని చెప్పి, చలమయ్య బయలుదేరాడు. దారంతా ఆలోచనలు పుట్టలో పాముల్లా పడగెత్తి ఆడుతున్నాయి. కాలం వక్రిస్తూ వెనక్కు నడుస్తోందని వ్యథ. 'నెమళ్ళ రోజులు...' అని మూలుక్కానాడు. వర్షపు తుంపర్లకు గొడుగొగ్గి చలికి ఒగ్గిపోతున్న శరీరాన్ని నిగ్గదీసుకుంటూ నడుస్తున్నాడు. రేగిన ఆలోచనలు తనవెంట తలలో నడుస్తూన్నాయి, చీకట్లో, తెరవెనక చీకటిలా అంతా.—

అలివేలుతో కాపురం చేసినన్నాళ్ళూ పైలాపచ్చీసుగా, పదహారణాల స్వేచ్ఛతో హాయిగా గడిచిపోయింది. ఊళ్ళో ఒక నాటకం కంపెనీ పోషించి, చిన్న కళాపోషకుడయ్యాడు. ఎందరితో తనకు పరిచయమున్నా తన మాటలవ్యాపారంలో పరిచయమయిన మాణిక్యం బీబీనాంచారమ్మలా, అలివేలుతో సమంగా హక్కులు పంచుకుంది. అలివేలు

> గారడీవాడు:— అయ్యా! మీరంతా ఆశ్చర్యపడేటట్లు నేనిప్పుడు మండుతున్న నిప్పులు, మేకులు, రాళ్ళు, గాజు పెంకులు మింగుతాను. ధర్మప్రభువులంతా తలోకాని అర్ధణా ధర్మంచేస్తే ఇన్ని గంజినీళ్ళు కాచుకొని త్రాగుతాను.
>
> ప్రేక్షకులలో ఒకడు:— ఓరి నీ ఆకలికూలా! అన్ని వస్తువులు మింగినా, నీ కింకా ఆకలితగ్గదన్న మాట!
>
> —కనమర్లపూడి హనుమంతరావు
> (కావలి)

అచ్చం రుక్మిణీదేవిగానే ప్రవర్తిస్తూ 'పతివ్రత' అనిపించుకుంది. అలివేలు పాతివ్రత్యంమీద చలమయ్య మాణిక్యంమీద మక్కువ చెల్లించుకుంటూ వచ్చారు. మాణిక్యం ప్రపంచం తాచి యివ్వగల సంసారానికి హక్కు మొదటే పంచుకున్నా, ఆ భాగ్యానికి నోచుకోలేని చలమయ్య పక్కకులం మలుపులోనే ఆగిపోయి, ప్రాప్తించిన సగంలో సగంసంసారంతో తృప్తి చెందింది. సంఘం విసిరిన బూతుగాళ్ళను గుండెల్లోనే దాచుకుంది నిబ్బరంగా. అలివేలును ఇలవేల్పుగానే వుంచి తానుమాత్రం గడప అవతల గడిపింది. చలమయ్య కళ్ళచలువ చాలనే తృప్తిలో ఆగిపోయింది. తనకేం లోటని అనుకుంది. అనుకోకుండా అలివేలు కళ్ళుమూసింది. మాణిక్యానికి రోజులు మారాయన్నారు అంతా. కాని చలమయ్యహృదయసింహాసనంమీద తనకు వస్తుందనుకున్న హక్కు జారిపోయింది. అందరూ పట్టుపట్టడంవల్ల, తనలో కొంత జిగీష ఉడ్వడంవల్ల చలమయ్య కాంతాన్ని రెండో పెళ్ళి చేసుకున్నాడు. మాణిక్యంలో అంతవరకూ వేచిఉన్న స్వార్థం లావాలా ఉడికి చిమ్మింది. అనవలసిన నాలుగుమాటలూ ముఖాన అనేసింది, చలమయ్యమీద అక్కసు కొద్దీ. తన బ్రతుకు తాను బ్రతకడానికి సిద్ధమయింది. పళ్ళవ్యాపారం చేస్తూ పొట్టపోసుకుంటోంది.


చిన్న పళ్ళదుకాణం. మధ్య గుడ్డిదీపం రెపరెపలాడుతూంది. మాణిక్యం బేరాలు సాగిస్తూంది. చలమయ్యనాళ్ళు పలుసారయ్యాయి. చలమయ్య ఆలోచనలకు వయస్సు మళ్ళింది. ఇంట్లో కాంతం దోరవయస్సు తనకో ఆలంబనగా, ఆనందంగా ఉంది. మాణిక్యం అక్కసుకొద్దీ తనను నాలుగు మాటలు అన్నదికాని తనమీద మమకారం పోయినట్టులేదేం, అనే ప్రశ్న నిలిచిపోయింది. అయిదేళ్ళనుండి ఎటూ మొటిగా తిరుగుతున్నా, రోడ్డుకడ్డంగా ఎక్కడ పరామర్శకు దించుతుందోనని తనను తాను దాచుకోవాలనిపించింది. గొడుగు కొంచెం ఓరగా పెట్టి, 'ఏమి ఆడాళ్ళో...' అని ప్రాణం నిట్టూర్చినట్టు నడిచాడు. ఉత్సవసంఘంలో కబుర్లయేటప్పటికి బాగా పొద్దుపోయింది. ఇంటిముఖంపట్టాడు.

ఇంట్లో గుడ్డిగా దీపాలు వెలుగుతున్నాయి. పిల్లి కుష్టాగా పాలుత్రాగి నోరు చప్పరిస్తూ ఎదురయింది. వంటగదివైపు వెళ్ళాడు. అంతా చెల్లాచెదురయింది. పక్కతలుపు తెరచుకుని దొడ్డివైపుకు నడిచాడు. కాంతం వరండా స్తంభానికి చార్లబడి దాసుతో కబుర్లు చెప్తున్నది ఖులాసాగా! ఒళ్ళంతా విద్యుత్ వృశ్చికక్కరించినట్టయింది. కళ్ళు తిరిగాయి. దాసును నిలువునా చీరెయ్యాలని అనుకున్నాడు. పదేళ్ళ కుర్రాడప్పుడు, గతిలేనివాణ్ణి కొట్టులో కొలువుకు పెట్టుకుని, ఇంట్లో తను పెంచి పెద్దవాణ్ణి చేసిన దాసు, తన ఇంటి వాసాలు లెక్కపెడతాడని అను

తెలుగు పుస్తక ప్రియులకు

గొప్పవార్త

ప్రణాళికలో చేరగానే మీ



ఇకమీద గడువులేదు!

'ఇంటింటా స్వంత గ్రంథాలయం' ప్రణాళికలో ఇప్పుడుకూడ చేరవచ్చు!

అందుబాటైన ధరలకేకాదు! కనీ వినీ యెరుగని పెక్కు పొదుపులతోపాటు మంచి పుస్తకాలతో ఒక మంచి గ్రంథాలయం మీకూ, మీ ఇంటిల్లిపాదికీ సమకూర్చగల సువర్ణావకాశం ఇదిగో!

ఎ.పి.బి.డి. వారి ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళికలో చేరి, రోజుకు మూడంటే మూడణాలుకూడ పడని పెట్టుబడితో ముచ్చటైన ఒక గ్రంథాలయం నిర్మించుకోవడానికి మీరు ఇప్పుడే ఆరంభించవచ్చు. కావ్యాలు, కవితలు, కథలు, నవలలు, నాటకాలు, నాటికలు, జీవిత చరిత్రలు, సాహసయాత్రలు, వేదాంతం, విజ్ఞానం, రాజకీయాలు, బాల సాహిత్యం, స్త్రీ సారస్వతం మొదలైన వివిధ విషయాలపై పోతన, శ్రీనాథుడు, పింగళి సూరన, నార్ల, బుచ్చిబాబు, మునిమాణిక్యం, తమిడిపాటి, చలం, భరద్వాజ, విశ్వనాథ, రామమూర్తి, గోరాశాస్త్రి, ఆరుద్ర, మాలతీ చందూర్, శ్రీదేవి, వివేకానందాదేవి మొదలైన ప్రాచీన ఆధునాతన రచయితల అనేక గ్రంథాలు మీ ఎన్నికకు సిద్ధంగా ఉన్నాయి. ఇంతే కాదు. కనీ వినీ ఎరుగని ఇంకా ఎన్నో సదుపాయాలు మీకు తలవని తలంపుగా లభిస్తాయి. ప్రణాళికలో చేరి చేరడంతోనే ఇవి ఆరంభమవుతాయి.

ప్రణాళిక విధానం

ఇందుకు పుస్తక ప్రియులైన మీరు చేయవలసిందల్లా నెలకు రూ. 5 వంతున 18 నెలల పాటు మొత్తంమీద రూ. 90 కట్టాలి. ఇందుకు ప్రతిగా దేశంలోని 60 మంది ప్రముఖ ప్రచురణకర్తలు ప్రచురించిన వేలాది పుస్తకాల మా క్యాటలాగునుండి మీకు నచ్చిన, మీ యింతట మీరుగా కోరే రూ. 100 ల పుస్తకాలు క్రమతేకుండా మీకు వస్తాయి. ఒక్క ఇందుమూలంగానే మీకు అసలు ధరపైన రూ. 10 అదా అవుతాయి. ఇవిమాత్రమే అనుకొంటారేమో, ఇంకా ఎన్నో లాభాలుకూడ ఉన్నాయి.

పుస్తకాలూ, ఇతర సదుపాయాలకు విలువకడితే మొత్తంమీద ప్రతి చందాదారుకూ రూ. 127 ప్రతిఫలం ముడుతుంది. చందాదారు కట్టేదేమో అసలు రూ. 90 లే. కాగా ఒక్కొక్కరికీ రూ. 37 అదా అన్నమాట! ఇది సామాన్యంగా నమ్మడం కష్టం. కాని, మాటకి ముమ్మాటికీ నిజమని నమ్మండి.

మీకు పైసా నష్టముండదు

ప్రణాళిక లాభాలు అన్ని సదుపాయాలూ అక్షరాలా పొందాలంటే చందా మొత్తం రూ. 90లూ పూర్తిగా కట్టితీరాలి. ఒకవేళ ఏ కారణంచేతనైనా మీరు మధ్యలోనే మానివేయదలిస్తే నిరభ్యంతరంగా ఎప్పుడైనా మానివేయవచ్చు. అయినా మీరు కట్టిన మొత్తంలో ఒక్క పైసాకూడ మీరు నష్టపోరని నమ్మండి. మీరు కట్టిన మొత్తం విలువకు సరిపోయే పుస్తకాలు మీకు తప్పక వస్తాయి.

పుస్తకాలు ఎప్పుడెప్పుడు వస్తాయి?

ప్రణాళికలో చేరిందే తడవుగా (1) మొదటి మూడు ఉచిత పుస్తకాలూ (2) పెద్ద క్యాటలాగూ (3) 'పుస్తక ప్రపంచం' కాలూకు ఆ నెల సంచికా మీకు వస్తాయి.

చేరిన తర్వాత 6 నెలలు పూర్తికాగానే మొదటి విడత రూ. 30 ల పుస్తకాలూ, మరి రెండు ఉచిత పుస్తకాలూ వస్తాయి. మరి 6 నెలలకు తర్వాత మరొక రూ. 30 ల పుస్తకాలూ, ఇంకా రెండు ఉచిత పుస్తకాలూ వస్తాయి. 18 నెలలూ ముగియంగానే మిగిలిన రూ. 40 పుస్తకాలూ, తక్కిన రెండు ఉచిత పుస్తకాలూ మీకు వస్తాయి.

ఉచిత పుస్తకాలు! చందాకట్టే 18 నెల...
మీయంతట మీరుగా ఎంచుకొనే 9 పుస్తకాలు మీక...
తొమ్మిదింటిలోనూ మూడు పుస్తకాలు ప్రణాళికలో ...
ఆరు గ్రంథాలనుండి మీకు నచ్చిన మూడు పుస్తకా...

1. నిమజ్జనం — ఇటాలియన్ భాషనుకూడ ఎక్కిన అద్భుత నవల.
3. ... పేరుకు ... మొత్తం ...
2. సిద్ధార్థ — ఆత్మ వికాసానికి దారిచూపే అనుపమ నవల.
4. అదుగో ... అతి సా...

ప్యాకింగు రవాణా ఖర్చులు ఉచితం!
రూపాయల పుస్తకాలకూని ప్యాకింగు రవాణా ఖర్చ...
మీకు సదిలంగా లభిస్తాయి. అన్నిఖర్చులూ ఎ. పి. ...

మంచి మాసపత్రిక గూడ ఉచితం!
ప్రపంచం' మాసపత్రిక ఈ 18 నెలలూ మీకు ...
గ్రంథసమీక్షలూ, పుస్తక ప్రపంచానికి సంబంధించి...
లభ్యమయ్యే మరెన్నో విశేషాలూ అందులో ఉంటాయి.

ఫస్టు పుస్తకంలాంటి పెద్ద క్యాటలాగు...
ఒక పుస్తకంలాగా తయారైన ఒక బ్రహ్మాండమైన ...




మహాశయులారా!

వినోదానికీ, ఉల్లాసానికీ, విజ్ఞా...
కాకుండా మీమీ వృత్తిలో మీరు ముందుకు ...
దానికికూడ మీకు అక్కరకువచ్చే యు...
పుస్తకాలను పొందడానికి ఇదిగో మీకు సం...
అవకాశం. వెంటనే ప్రణాళికలో చేరండి. ...
కావలసిన విషయాలపై మీకు కావలసిన పు...
అన్నిటినీ ఏరికోరి తెప్పించుకొని మీ...
వట్టిన చక్కని గ్రంథాలయం సమకూ...
ఇంటిల్లిపాదీ చదివి ఆనందించండి.

నాణ్యంలో మీకు హామీముద్ర • తెలుగు పుస్తక ప్రచురణలో 36 ఏండ్ల పండి...

వచ్చే ఉచితసదుపాయాలు!



ప్రణాళికలో చేరగానే మీకు మూడు ఉచిత పుస్తకాలు వెంటనే వస్తాయి. అంతేకాదు నాలుగు దఫాలుగా 18 నాణెమైన పుస్తకాలనుండి అన్నీ ఉచితంగా వస్తాయి. అందులోనూ విశేషమేమిటంటే ఆ మొదటి మూడు పుస్తకాలనూ ప్రణాళికలో చేరంగానే మీకు లభిస్తాయి. ఇప్పుడు చేరండి – రేపటికల్లా ఈ పుస్తకాలు మీకు వస్తాయి.

...జ్ఞానికి కట్టుకథలు — 5. పాశ్చాత్యుల వృద్ధికి యమలు
...కథలకోసం విజానికి పెత్త — మామిడిపూడి వెంకటరంగయ్యగారి
...కథలు. — తద్రూప చిత్రణం.

...విజ్ఞానము మానవుడు — 6. పౌరుడు – రాజ్యాంగము
...వ్యలకు కూడ విజ్ఞానంతో — ప్రతి పౌరుడూ తెలిసికోవలసిన
...అపూర్వరచన — విషయాల సంపుటి.

...ఉచిత పుస్తకాలకుగాని, మాకు ఉచితంగా రావలసిన సంచి ...లో మీకు దయాపైసా ఖర్చుకూడ కలుగదు. మీ పుస్తకాలన్నీ ...వి. పి. డి. యే వ్యయంగా భరిస్తుంది.

...ంతేకాదు, పుస్తక ప్రియులకు ఎంతో హాయిగొలిపే "పుస్తక ...తంగా వస్తూ వుంటుంది. కథలూ, కలాపాలూ, ...మంచి వ్యాసాలూ "పుస్తకప్రపంచం" పాఠకులకు మాత్రమే

...కూడ ఉచితం! వెయ్యింటికి దాటిన పుస్తకాల భోగట్టాలతో ...జాగకూడ మీకు ఉచితంగా వస్తుంది.

ఇప్పుడైనా చేరండి!

గడువు నియమమే లేదు!

చందా కట్టే విధానం ఇదిగో!

ప్రణాళికలో చేరడానికి మీరు చేయవలసిందల్లా ఇదీ—

1. ప్రక్కన పేర్కొన్న ఆరు పుస్తకాలనుండి మీ మొదటి మూడు ఉచిత పుస్తకాలూ ఎన్నుకోండి.
2. దిగువ ఇచ్చిన కూపనులో మీరు కోరుకొన్న పుస్తకాలకు టిక్కు పెట్టి కూపనునింపి పంపండి. చిరునామా వగైరాలు విశదంగా వ్రాయడం మరవకండి.
3. పిమ్మట ఆ కూపను కత్తిరించి, దానిని రూ. 6లు మనియార్డరుతోపాటు (పోస్టల్ ఆర్డరు మాత్రం పట్టుకుందును) ఈ క్రింది చిరునామాకు పంపండి.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు,
రాష్ట్రపతి రోడ్డు, సికిందరాబాదు.

4. అటుపిమ్మట ప్రతినెలా రూ. 6 లు చొప్పున రూ. 24 లు మొత్తం పూర్తి అయ్యేవరకూ వరసగా కడుతూ వుండాలి.

తెలుగు పుస్తక ప్రియులు అప్పుడే వేలాదిమంది చేరారు. ప్రణాళికవల్ల బ్రహ్మాండ సంతోషమూ, తక్కువ ఖర్చుతో గొప్ప పుస్తకాలు వెతుక్కుంటూ ఇంటికి వస్తున్నందుకు ఆనందమూ వెల్లడిస్తూ వందలకు వందలమంది ఎడతెరపిలేకుండా మాకు ఉత్తరాలు వ్రాశారు, టెలిఫోను చేశారు, నరాసరివచ్చి ఖుద్దున చెప్పారు. అఖండమైన ఈ ఆదరణచూచి, అనేకుల పెద్ద పుస్తకప్రియుల అస్థను అరికట్టకూడదని, చందాదారులుగా చేరడానికి పెట్టియుండిన గడువును అమాంతంగా ఎత్తివేశాము. ఇకముందు కాలనియమమే లేదు. ఎప్పుడైనా మీరులో చేరవచ్చు. ఎప్పుడో ఎందుకు? ఇప్పుడే చేరండి.

సులభానికి'సులభం! చౌకకు చౌక!

కాబట్టి నేడే ముందుపడండి



మహిళామణులారా!

మీ విశ్రాంతి వేళలను ఒక్క చక్కని పుస్తకాలు మాత్రమే సమకూర్చగలిగిన వినోద ఉల్లాసాలతోనూ, ప్రబోధాలతోనూ హాయిగాగడుపండి. మీకు హాయినిచ్చే పుస్తకాలూ, మీ పిల్లలకు హాయిగొలిపే పుస్తకాలూ ఎ. పి. బి. డి. వారివద్ద పోలెడున్నాయి. అవి ఉపయోగించుకొని మీరూ, మీ చిన్నారిపిల్లలూ ఆనందించండి. ఇప్పుడే ప్రణాళికలో చేరండి. మంచిపని చేశామని తర్వాత మీరూ, వారూకూడ తప్పక సంతోషిస్తారు.

అప్పుడే 8121 ఉచిత పుస్తకాలు మా చందాదార్లకు చేరాయి

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు,
రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు.

మహాశయులారా,

మీ 'ఇంటింటా స్వంత గ్రంథాలయం' ప్రణాళికకు నన్నొక చందాదారుగా చేర్చుకొన గోరుతున్నాను. మొదటి నెలచందా రూ. 6 ఇదిగో మనియార్డరుగా/నేరుగా కడుతున్నాను. మీ నిబంధనలన్నీ చదివాను. బాగా తెలుసుకున్నాను. వాటికి బద్ధుడనై ఉంటాను. తొలి ఉచిత పుస్తకాలుగా ఈ క్రింద (✓) గుర్తించిన నంబర్ల పుస్తకాలు పంపగోరుచున్నాను.

1 ☐ 2 ☐ 3 ☐ 4 ☐ 5 ☐ 6 ☐

ఇట్లు, మీ విశ్వాసపాత్రులు,

పేరు ....

చిరునామా ....

ఊరు .... తేది ....

...అనుభవంగల యం. శేషాచలం కంపెనీ నిర్వహణ

లేదు. అనుకోని ఆవేశంతో, ఒళ్లు తెలియని బాధతో వాలుగు కొట్టాడు. కాంతాన్ని తన నోటికొచ్చినవన్నీ తిట్టాడు. ఇల్లంతా పెచ్చురేగింది. ఆ రాత్రి గడవలేదు. కంటిమీద కునుకు రాలేదు. జీవితంలో తన ఇచ్ఛ తిరోగమనానికి తిరగడం ఇదే మొదలనుకున్నాడు. 'ఛీ, ఏమి ఆడాళ్ళు' అని గింజుకుంది ప్రాణం. పాడకళ్ళతో మంచం మీద వాలిన చలమయ్యకు మరి నిద్రలేదు. ఆకలిలేదు. నిస్సత్తువగా జీవితం జారిపోతున్నట్టు దేహం వాలిపోతోంది. మూలుగుతోంది మంచంమీద, మండుతున్న ఆవేశం నివురుగప్పిన నిప్పులా.

అంతుపట్టని రౌద్రంతో కళ్లు చింతనిప్పులయ్యాయి. కోపంతెచ్చిన పిచ్చిసత్తువతో రివ్వున లేచాడు. కాంతాన్ని నరికి పాతరవేద్దామనుకున్నాడు. ప్రతి గదీ వెదికాడు. చివరికి చిందరవందరగా పడివున్న వంటగదిలోకి నడిచాడు. గడప తగిలి ఆవేశంగా గదిలోకి తూలాడు. చేయి కత్తిపీట ప్రక్కనే పడింది. క్షణంలో చేతికి కాటువేసేదే. కాని ఏది కాంతం! పిచ్చివాళ్ళా అరిచాడు. తూలుతూ తిరిగి మంచంమీదికి వాలాడు. ఉదయమే వచ్చిన కోటయ్యను అడిగాడు 'దాసు ఏడిరా?' అని. వాడు తెలీదన్నట్టు ముఖం పెట్టాడు. పిచ్చికోపంతో వాణ్ణి అవతలికి తరిమాడు. జీవచ్ఛవంలా మంచంమీద వాలిపోయాడు, బల్లిలా.

వర్షం కురిసి వెలిసింది. మేఘాలుకప్పిన సంధ్యచీకటిమధ్య విప్పారుతున్న తెలిమెఱపులు చురుక్కున వెలుగులొలికిస్తున్నాయి, ఆరిపేస్తున్నాయి, ఉరుముల మధ్య. చెరగు ముఖంమీదుగా కప్పుకుని వడిగా నడిచివస్తున్న అలికిడి వినిపించింది.

చలమయ్య సంసారం

కిటికీనుండి కనిపిస్తూంది. వచ్చేవ్యక్తి మాణిక్యమని గుర్తుపట్టడానికి ఎంతోసేపు పట్టలేదు. చలమయ్యను ముఖం దాచుకోవాలనే వ్యథ బాధపెట్టింది. మాణిక్యం చరచరా లోపలికంటావచ్చి తన ప్రక్కనే కూర్చుంది. రిక్తబడి చూస్తున్న కళ్ళల్లోకి నవ్వింది మాణిక్యం. చలమయ్య రెండుకళ్ళూ దించుకుపోయాయి. హృదయం బావురుమని ఏదో వ్యథ చెప్పుకోవాలని ఆక్రోశించింది.

'ఏం జరంగాని వచ్చిందా......?' అని మాణిక్యం చలమయ్యఒళ్ళు తాకింది. చలమయ్య ప్రాణం లేచి నిలుచున్నట్టయింది. రెండుచేతులా మాణిక్యంచేతులు పట్టుకున్నాడు. నీరసంగా మాణిక్యం చేతికి అంటుకుపోయాయి. ఏమీ లేదన్నట్టు తల తాటించాడు.

'రోగం లేదు రట్టూ లేదన్న మనిషికి దిగులెందుకంట, ఊత్తుతి మానేదలేనట్టు కోక సావుకొరా...' అని గట్టిగాఅరిచింది. లేవనెత్తింది. చంటిపిల్లాళ్ళా రెండు కప్పలేసి కూర్చున్నాడు. ఆరోజు మాణిక్యం చేతిమీదుగా ఎంగిలిపడ్డాడు చలమయ్య.

వానవెలిసిన సాయంత్రం. ఇంద్రధనుస్సు వెలిగిన సంధ్య. ప్రకృతి లాస్యం అందంగా ఉన్నది. అయినా చలమయ్యగుండెల్లోమంట 'దాసు కనిపించాడా...'అని అడుగుతోంది.

'కుర్రాళ్లతో ఎందుకు పోనిద్దూ, కమీషనే పారం జేసుకుంటున్నాడట పాపం...' అని కథ తెలిసిన కథకురాలుగా చలమయ్య ఆలోచనలు అదుపులో పెట్టింది. ఆలోచనలు చిరదా వేసుకున్నట్టు స్తబ్ధుడయ్యాడు, మాణిక్యం జాణతనంలో చిక్కుకుని ఉక్కిరి బిక్కిరయ్యాడు. తూగిపోతున్న దేహం మంచం మీద వాల్చాడు. తనకిక ఆప్తులెవరూ అని బావురుమంది వీగి అలిసి ఓడిపోయిన హృదయం.

అయిదేళ్లనుండీ తప్పించుకు తిరగాలనుకున్న సంబంధం ఒక్క క్షణంలో మెఱుపులా అతుక్కున్నట్లయింది. ఎప్పుడూ తన దగ్గరే మాణిక్యం లేకపోతే గుండె పగిలిపోతుందేమోననిపించింది. అలా అని మాణిక్యంతో అన్నాడుకూడ దిగులుపడ్డముఖంతో.

'నేనేం చచ్చిపోయా ననుకున్నావా... బొత్తిగా...' అని ఊరడిస్తూ లాలించింది మాణిక్యం.

'నువ్వుకూడ లేకపోతే నేనెలా బ్రతగ్గలననుకున్నావ్' అంది చలమయ్య ఒంటి ప్రాణం, ఏదో జిజ్ఞాసతో.

మాణిక్యంహృదయం కంపించి స్పందించినవీణ మ్రోగినట్లయింది. అహల్యశాపం విడిన రామస్పర్శలా ఒక జన్మ మోక్షం మెత్తనట్టనిపించింది. నిట్టూర్చింది! ఇరవై ఏళ్ళక్రితం కొళ్ళరి గేటట్టు, భుజం మంచేటట్టు కష్టపడుతూన్న చలమయ్య జ్ఞాపకం వచ్చాడు. తాను పెద్దదైతే, తనను చిన్నతనం చేశాడే అని రగిలి ఉక్రోషించిన మనస్సు చలమయ్యమీద పడి, జాలితో ద్రవించిపోయింది. అతడి ఆవేదనా, ఆకృతీ కబళించింది. దుఃఖం పొర్లుతూంటే 'బొట్టు బొత్తిగా చిన్నదయిందే...' అని వెనకటిరోజుల్లో తాను ఉంచుకునే బొట్టు ప్రమాణాన్ని గుర్తుకు తెచ్చిన మాటలు పెదాల్లోనుండి చిగునవ్వు ఒలకబోసింది.

★



కావలసినవి రెండు అరసున్నాలు మాత్రమే

(మొదటి బహుమతి రు. 10 లు)

అవి మేము ఇంటర్మీడియేటు చదివే రోజులు. మా తెలుగు లెక్చరరుగారు వ్యాకరణములో చాల దిట్ట. ఆయన కాంపోజిషన్ కరెక్టుచేస్తే మేము ఊహించనన్ని వ్యాకరణం తప్పులుపట్టేవారు. ముఖ్యముగా మా లెక్చరరుగారు అరసున్నాలుకూడా ఉంచమని చెప్పేవారు. అది మాకు చేతకానిపని. అందుకు మా స్నేహితుడు 'బలరాం' నుంచి ఉపాయము ఆలోచించాడు. కాంపోజిషన్ పూర్తిగా వ్రాసిన తర్వాత క్రింద కొన్ని అరసున్నాలు చుట్టి, ఇందులో మీకు కావలసినన్ని, కావలసిన చోట్లంతా ఉంచుకోమని లెక్చరరుగారిని ఉద్దేశించి వ్రాసినాడు. మా కాంపోజిషన్ బుక్కులు కరెక్టుచేసి ఇచ్చిన తర్వాత మా స్నేహితుని పుస్తకము చూసి నిర్ఘాంతపోయినాము. అందులో 'నాకు కావలసినవి రెండు అరసున్నాలు మాత్రమే' అని వ్రాసి ఆ రెండు అరసున్నాలు కలిపి సున్న '౦' మార్కులు ఇచ్చాడు మా లెక్చరరుగారు.

—పి. వి. ఎన్. చెట్టి (అనంతపురం)

* * *

'మైసూరు భారత రాజధాని కావాలి'

(రెండవ బహుమతి రు. 5 లు)

నేను గదిలో అడుగుపెట్టేసరికి మా ఏడు ఏళ్ళ అబ్బాయి నరసింహం దేవుడిపటం దగ్గర నిల్చొని "ఓ భగవంతుడా మైసూరును భారత దేశపు రాజధానిని చేసేయి. ఓ భగవంతుడా మైసూరును భారత రాజధానిని చేస్తే నీకు కొబ్బరికాయ కొడతా"నని ప్రార్థిస్తున్నాడు. నేను వాడిదగ్గరకు వెళ్ళి మధ్యలో ఆపి "ఏమిరా నీకు మైసూరు అంటే అన్ని ఊళ్ళకన్నా ఎక్కువ ప్రేమ ఏమిటి? ఏకంగా మైసూరును భారతదేశము రాజధానిని చేసేయమని ప్రార్థిస్తున్నావు" అనేసరికి వాడు "అది కాదు నేను పరీక్షలో భారతదేశపు రాజధాని మైసూర్ అని రాశాను. అది తప్పు. అందునుంచి భగవంతుని ప్రార్థిస్తున్నాను. భగవంతుడు భారతదేశపు రాజధానిని మైసూరుగా చేసేస్తే నేను పరీక్ష పాసయిపోతా"నని అన్నాడు.

—టి. లక్ష్మి (గోండియా)

....పీనే కా పానీ?

(రెండవ బహుమతి రు. 5 లు)

నాకు తీరిక సమయాల్లో అలా హాస్పిటలుకు పోయి రావడం అలవాటు. అప్పుడప్పుడు నేను హాస్పిటలుకెళ్ళినా స్నేహితులు అంటే మెడికల్ స్టూడెంట్సును పరామర్శించి బాతాఖాని వేసి వచ్చేవాడిని. ఒక రోజు మామూలుగా నీట్‌గా ముస్తాబై అలా హాస్పిటలుకెళ్ళాను. డాక్టర్లుగా పూర్తిగా కాకున్నా 3వ సంవత్సరము వచ్చేసరికి "స్టెత్" పట్టుకొని ఆసుపత్రికెళితే డాక్టర్లంత గౌరవము లభిస్తుంది. అందులోనూ అందరూ చక్కగా తెల్లబట్టలు వేసుకోవడం వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులు మమ్మల్ని డాక్టర్లుగానే పరిగణిస్తారు.

ఆరోజు మామూలుగా హాస్పిటలులో వెళ్తూంటే ఒక సాహెబు పరుగెత్తుకుంటూ, వగరుస్తూ వచ్చాడు. పాపం సమయానికి అతగాడికి ఎక్కిళ్ళుకూడా పుట్టాయి. నా దగ్గరకు వస్తూనే "డాక్టర్ సాబ్ పీనేకా పానీ కహా హై?" అని అడిగాడు. త్రాగడానికి నీళ్ళు కాబోలనుకొని బయట నున్న కొళాయిని చూపించాను. అతడు తెల్లబోయి "పీనే కా పానీ నై సాబ్, డాక్టరు...... డాక్టర్ పీనాకాపానీ!" అని చెప్పాడు. అప్పుడు తెలిసింది నాకు అతడడుగుతున్నది మా ఊరిలో సుప్రసిద్ధుడైన డా॥ పినాకపాణిని గురించి అని. ఆమాట గుర్తుకు రాగానే నేను ఫక్కున నవ్వకుండా ఉండలేకపోయినాను. నా చుట్టూ వున్న మిగిలిన మెడికల్ స్టూడెంట్సు నా నవ్వుతో శ్రుతి గలిపారు.

టి. వెంకటసుబ్బారావు (కర్నూలు)

* * *

'ఉమాధవుడు'

(రెండవ బహుమతి రు. 5 లు)

అవి మేము 'ప్రీ యూనివర్శిటీ' చదివే రోజులు. మా కళాశాలలోనే ఆంధ్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ సమావేశాలు జరిగాయి. పలువురు పండితులు సమావేశాల్లో పాల్గొన్నారు. వారి అన్న, పానాది సౌకర్యాలు సమకూర్చుటకై మమ్మల్ని స్వచ్ఛంద సేవకులుగా నియోగించారు. ఆ సమావేశపు రోజుల్లోనే శివరాత్రి వచ్చింది. ఆ రోజు ఉదయం సారస్వత ఉపన్యాసాల అనంతరము పండితులు, మా కాలేజీ తెలుగు ఉపన్యాసకులు ఆ సమావేశ నిర్వాహకులు అయిన (కీ. శే.) శ్రీ గాదిరాజు వెంకటరమణయ్యగారింటికి ఉపహారాలకై వెంచేశారు. ఆ రోజు ఉపవాసదివసం అవటంవల్ల పలువురు ఫలహారాలనుమాత్రం స్వీకరించారు. మైసూరు విశ్వవిద్యాలయ ఉపన్యాసకులు శ్రీ రామయ్యగారు-శ్రీ జమ్మలమడక మాధవరామశర్మగారు కూడా ఉపహారముల నారగించుట చూచి ఛలోక్తిగా "ఏమండీ మీరు 'మాధవులే!' శివరాత్రినాడు మీరు ఉపవాసం ఎందుకు చేయాలి"" అని ప్రశ్నించారు. వెంటనే శ్రీ మాధవరామశర్మగారు నే "నుమాధవుడను" అన్నారు. అక్కడున్న మేమంతా వారి వాక్చమత్కృతికి ఆశ్చర్యం చెందకుండా ఉండలేకపోయాం.

యాండ్రాటిశివం,
టి. సి. రఘురామ్
(అనంతపురం).

* * *

తగిన శాస్తి

(రెండవ బహుమతి రు. 5 లు)

మా యింటిపక్కనే కిరాణా దుకాణము. ఒకటి ఉండేది. ఆ దుకాణానికి రోజూ ఒక ఆవిడ వచ్చి అరణా సామానుకొని గంటలతరబడి బాతాఖానీ వేసుకొని పక్కనే డొక్కులలోఉన్న పప్పులను మెల్లిమెల్లిగా నోట్లో వేసుకొనేది. ఇలా తినేయడము జరుగుతూంటే దుకాణదారుడు ఎంతకని ఊరుకోగలడు! ఆమెకు తగిన శాస్తిచెయ్యాలని తలచి ఒకరోజు ఒక డొక్కులో రెండు సోలల పప్పు కొలిచి పేసిఉంచాడు. ఇంతలో ఆమె ఏదో కొనడానికివచ్చి యధాప్రకారం రోజులాగే ఆరోజు కూడా బాతాఖానిలో పడి డొక్కులోఉన్న సెనగలనుకూడ తినడము ప్రారంభించింది. కొంతసేపటికి వెడతానయ్యా అని నాలుగుఅడుగులు వేసిందోలేదో 'అమ్మా, ఇంకా నాకు రెండు అణాలు వస్తయి' అన్నాడు దుకాణదారుడు.

"ఏమి? అణాదేగా నేను తీసుకున్నది? ఇందాకా అణా ఇచ్చాగా" అన్నదామె.

"లేదమ్మా, ఈ డొక్కులో రెండుసోలల పప్పుకు ఒక్కసోలనే ఉన్నాయి" అన్నాడు అతను. ఆమెకు తెలుసుకొని సిగ్గేసింది. వెంటనే ఒక బేడ కాసు అతనికి సమర్పించి మరి దుకాణమునకు రావడమే కాక మాట్లాడడముకూడా మాని వేసింది.

—ఎన్. ఎమ్. బాబు (ధర్మవరం)

దీపావళి: నాడు నేడు

ప్రణమ్య మూర్ధ్నా పునరేవ దైత్యః
నిపాతయామాస జలం కరాగ్రే,
దాస్యే తదాత్మాన మనన్త ధామ్నే
త్రివిక్రమా యామితవిక్రమాయ.
ప్రగృహ్య తేనోపరి సంప్రదత్తం
ప్రాహ్లాది సూనో రథ చక్రపాణి,
జగాద దాస్యం జగ దంతరాత్మా
పాతాళమూలం ప్రవివేశ భూయః. (కూర్మపురాణం.)

సహస్రాబ్దాల విశ్వాసాలు, ఆచారాలు, ప్రకృతిలో జరిగే మార్పులు, పండితులు చేసే కూర్పులూ మొదలయిన వన్నీ ఏకమై పండుగగా పరిణమిస్తుంది. అలాటి వాటిలో ఒకటి దీపావళి పండుగ.

దీపావళికి టపాకాయలకు సంబంధ మేమిటా అని ఆశ్చర్యం కలుగుతుంది. టపాకాయలవల్ల ఏటా ఎందరో అకాలమృత్యువువాత పడుతున్నారు. అయినా, ఈ ఆచారం అంతరించ దేమి?

నరకాసురుని వధ ఈ నాడే జరిగింది. ఆ యుద్ధానికి ఉపలక్షణం ఈ టపాకాయల ప్రేలుడు—అంటారు కొందరు. దీపావళికీ నరకాసురునికీ దూరం డెబ్భై యోజనాలు అంటారు మరికొందరు.

రాముడు లంకనుంచి తిరిగి వచ్చి అయోధ్యలో ప్రవేశించింది ఈ నాడేనని ఉత్తరాదిభయ్యా లంటారు. చూచిచూచి అమావాస్యనాడే రాముడు అయోధ్యలో అడుగుపెట్టాడా అని ఆక్షేపిస్తారు ఇతరులు.

ఈ విషయా లన్నింటిని ఈ వ్యాసం క్షుణ్ణంగా చర్చించి దీపావళి ఆంతర్యం కరతలామలకం చేస్తుంది.

—సంపాదకుడు.

దీపావళి మిగుల ముచ్చట గొల్పే పండుగ; ఆబాలవృద్ధం ఆనందతన్మయులను చేసే పండుగ; సేతు శీతనగపర్యంతం జనప్రియమైన పండుగ.

ఇది ఆంధ్రదేశంలోను, దక్షిణ భారతంలోను మూన్నాళ్ల పండుగ-ఆశ్వయుజబహుళ చతుర్దశి, అమావాస్య, కార్తీకశుద్ధపాడ్యమి ఈ మూన్నాళ్లలో మొదటిది నరకచతుర్దశి, రెండవది దీపావళి అమావాస్య, మూడవది బలిపాడ్యమి. ఉత్తరభారతంలో దీనిని ఐదు నాళ్లు చేస్తారు. ఆశ్వీజ బహుళ త్రయోదశి మొదలు కార్తీక శుద్ధవిదియవరకును. త్రయోదశిని ధనత్రయోదశి-ధన్ తేరస్-లేక యమత్రయోదశి అని అంటారు. కార్తీకశుద్ధ విదియను, భాతృ ద్వితీయ, లేక యమద్వితీయ అంటారు.

ఈపండుగ జరుపుకొనే విధానం వ్రతగ్రంథాలలో ఇలా ఉంది: త్రయోదశినాటి రాత్రి అపమృత్యువు నివారణార్థం నూనెతో దీపాలు వెలిగించాలి. వాటిని పూజించి ఇంటికి ఎదుట, వెలుపలిభాగంలోను ఉంచాలి. దీనిని యమదీప మంటారు. ఇది యముని అనుగ్రహం సంపాదించడంకోసం పెట్టే దీపం. చతుర్దశినాటిరాత్రి తృతీయయామానంతరం నరకభయ నివారణార్థం అభ్యంగమంగళ స్నానంచేయాలి. సాధారణంగా ఆశ్వయుజ శుద్ధపూర్ణిమనాడు అశ్వినీనక్షత్రం రావాలి. అలావస్తే ఆశ్వయుజచతుర్దశినాటికి స్వాతీ నక్షత్రం వస్తుంది. ఒక్కొక్క సమయంలో స్వాతీనక్షత్రం వెనుకముందులుగా వస్తుంది. చతుర్దశి, అమావాస్య, పాడ్యమి-ఈ మూడు తిథులలో ఏరోజు స్వాతీనక్షత్రం వస్తుం దో ఆరోజు అభ్యంగస్నానం చేయాలి. ఇది సకలైశ్వర్యదాయకం. ఈ చతుర్దశి నాడు నూనెలో లక్ష్మి, నీటిలో గంగ, అధివసిస్తారు. కనుక చతుర్దశి నాడు ఉదయాత్పూర్వమే, చంద్రోదయ సమయంలో తలంటుకోవాలి. ఉత్తరేణు, సొర, తగిరిస ఆకులను తలమీద త్రిప్పుకొని పారేయాలి. తర్వాత యమతర్పణం ఆచరించి, నరకుని కోసం నాలుగువత్తులతో దీపదానం చేయాలి. ఆరోజు భోజనానికి మినపాకుకూరఉండాలి, సాయంకాలం దేవాలయాలలోను, మఠాలలోను దీపాలు వెలిగించాలి. మూడవరోజు అమావాస్య. ఆదినం ప్రత్యూషంలోనే లేచి అభ్యంగం చేయాలి. పంచత్వక్కులను-మర్రి, మామిడి, అత్తి, జువ్వి, నేరేడుచెట్ల పట్టలను నీటిలో నానబెట్టి, ఆ నీటితో స్నానం చేయాలి. అది శుభదాయకం. ప్రదోష కాలంలో దీపదానం చేసి, ఉల్కలను (కొరువులను) త్రిప్పాలి. అనంతరం అలక్ష్మీనిరాసా

ర్థం లక్ష్మీపూజచేయాలి. దేవాలయాలలోను, చతుష్పథాలలోను, శ్మశానాలలోను, నదులలోను, కొండలమీద, చెట్లకింద, పశువుల కొట్టాలలోను, ఇండ్ల ముంగిళ్ళలోను దీపవృక్షాలు వెలిగించాలి. కర్రలతో చెట్టువలె కట్టి వానిమీద దీపాలుంచాలి. వాటినే దీపవృక్షా లంటారు. కొన్ని దేవాలయాలలో ఇత్తడి మొదలయిన లోహాలతో చేసిన దీపవృక్షా లుంటాయి. ఆకులతో దొన్నెలు కుట్టి వాటిలో దీపాలుంచి, నదులలో, చెరువులలో, కొలనులలో, నూతులలో తేలవిడువాలి. ఇతరస్థలాలలో వరసగా దీపాలుంచాలి. నూతనవస్త్రాలు ధరించాలి. అన్నార్తులకు ఇష్టమృష్టాన్నదానం చేయాలి. పగలు భుజించక రాత్రిభోజనం చేయాలి. అర్ధరాత్రి ఊరిలో ఉండే స్త్రీలు చేటలు, తప్పెట్లు వాయిస్తూ, సంబరంలో పెద్దమ్మను ఇండ్లనుండి తరిమి వేయాలి. తర్వాత ఇంటిభవంతిలో ముగ్గులు తీర్చి, బలిచక్రవర్తిని స్థాపించి పూజించాలి. పాడ్యమినాడు బలిచక్రవర్తి ఉత్సవం చేయాలి. బలిపాడ్యమినాడు ఉదయం జూదం ఆడాలి. ఆనాడు జూదంలో గెలిచేవారికి సంవత్సరమంతా గెలుపే. తర్వాత గోవర్ధనపూజ చేయాలి. గోవులను అలంకరించి యథేచ్ఛగా వదలిపెట్టాలి. విదియనాడు యమద్వితీయ, లేక భ్రాతృద్వితీయ. ఆరోజు తనయింట్లో భోజనం చేయరాదు. చెల్లెలియింట్లోనో, చెల్లెలు లేకపోతే చెల్లెలువంటి వారియింట్లోనో భోజనం చేయాలి. యమునాదేవి ఈనాడే తనసోదరుడైన యమునికి విందుచేసింది


వ్రతగ్రంథాలలో ఇలా ఉన్నా, ఈపండుగ పెక్కు గాథలతో ముడిపడివుంది. వాటిలో ముఖ్యమైనవి ఇవి :

1. నరకాసురవధ, 2. బలిచక్రవర్తి రాజ్యదానం, 3. శ్రీరాముడు రావణవధానంతరం భరతునితో సమావేశం కావడం, 4. విక్రమార్క చక్రవర్తి పట్టాభిషేకం.

1. నరకాసురగాథ భారతదేశమంతటా ప్రచారంలో ఉన్నది. ఈకథ భాగవత, హరివంశాలల్లో విపులంగా ఉంది. అందరికీ తెలిసినదే గనుక ఇక్కడ ప్రత్యేకంగ చెప్పనక్కరలేదు.

2. బలిచక్రవర్తి రాజ్యదానకథ భాగవతంలోను, ఇతర పురాణాలలోన్నూ ఉంది. విష్ణువు వామనావతారమెత్తి బలిని అణచినకథ అందరూ ఎరిగినదే.

3. శ్రీరామచంద్రుడు రావణవధానంతరం లంకనుంచి అయోధ్యకు మరలివచ్చిందీ, అతనికి పట్టాభిషేకమైందీ ఈనాడే అని కొందరంటారు. రాముడు భరతునితో ఈనాడు కలిసిన దానికి ఉపలక్షణంగా 'భరత్ మిలాప్.' అనే పండుగ ఉత్తర భారతంలోను, మన రాజధాని హైదరాబాద్ నగరం



మా ఇంట దీపావళి

చిత్రకారుడు—వీరిశెట్టి అచ్యుతరావు (పుల్లేటికుర్రు)

లోను నేటికీ జరుపబడుతుంది. ఈ విశ్వాసంవల్లనే రాజులు విజయదశమినాడు సీమోల్లంఘనంచేసి, శత్రువులపై దాడివెడలి, విజయంతో దీపావళి అమావాస్యనాడు మరలి రావాలనే సంప్రదాయం ఏర్పడింది.

4. విక్రమార్క చక్రవర్తి కార్తికశుద్ధ పాడ్యమినాడు పట్టం కట్టుకొన్నందున ఈ ఉత్సవం దానిస్మృత్యర్థం చేయబడుతున్నదని కొందరివాదం. విక్రమార్కుడు క్రీస్తుకు 57 సంవత్సరాలకు ముందు ఉజ్జయిని రాజధానిగ ఆర్యావర్తం పాలించిన మహారాజు. మహాపరాక్రమవంతుడైన ఈ రాజు అతిమానుషమైన కార్యాలు చేశాడని పెక్కుగాథ లున్నాయి. విక్రమశకం ఇతని పేరుతో ప్రచారంలోకి వచ్చిందే. ఇతడు ఆంధ్ర చక్రవర్తిఅయిన శాలివాహనునితో పోరి ఓడిపోయాడని, అప్పటినుంచి దక్షిణాపథంలో శాలివాహనశకం ప్రచారంలోవుందని పెద్దలు అంటారు.

ఈ నాలుగు కథలలోను బలిచక్రవర్తి కథ తప్ప మరేదీ వ్రతగ్రంథాలలోగాని, ధర్మశాస్త్ర గ్రంథాలలోగాని కనిపించదు. బలిచక్రవర్తి గాథ అన్నిటా విశదీకరించబడింది. నేడు చాలా ప్రచారంలో వున్న, టపాకాయల కాల్పులే ప్రధానమైన నరకాసుర గాథ ఊసే కనిపించదు. ధర్మసింధుకారుడు : "ఆశ్వీన కృష్ణ చతుర్దశ్యాం చంద్రోదయ వ్యాపిన్యాం నరకభీరుభిస్తైలతైలే సాభ్యంనగ

దీపావళి: నాడు నేడు

స్నానం కార్యం. అభ్యంగన స్నానోత్తరం తిలకాది కృత్వా కార్తిక స్నానం కార్యం ...కార్తిక స్నానోత్తరం యమతర్పణం కార్యం." అని ప్రారంభించి, యమద్వితీయవరకు చేయవలసిన విధులలో

"బలి రాజ్ఞో ద్వారపాలో
భవాద్య భవ ప్రభో!
నిజ వాక్యార్థ నార్థాయ
స గోవర్ధన గోపతే."

అని బలి పూజతో ముగించాడు. సూర్యుడు తులారాశిలో ఉన్నప్పుడు కృష్ణపక్ష చతుర్దశి అమావాస్యల ప్రదోష సమయంలో కాగడాలు చేతపట్టుకుని పితరులకు దారిచూపాలనీ అన్నాడు. యమద్వితీయనాడు చిత్రగుప్త యమదూత సహితుడైన యముణ్ని పూజించాలని ఇతర స్మృతికారులును తెలిపారు.

"కార్తికస్యాసితే పక్షే
త్రయోదశ్యాం నిశాముఖే,
యమదీపం బహిర్దద్యా
దపమృత్యు ర్వినశ్యతి."
కార్తికే కృష్ణపక్షేతు
చతుర్దశ్యా మినోదయే,
అవశ్యమేవ కర్తవ్యం
స్నానం నరకభీరుభిః."

అని భవిష్యోత్తర పురాణం స్పష్టంగా చెబుతున్నది.

"అమావాస్యా చతుర్దశ్యోః
ప్రదోషే దీపదానతః,
యమమార్గాధికారేభ్యో
ముచ్యతే కార్తికే నరః."

అని బ్రాహ్మవచనం. "దీపోత్సవ చతుర్దశ్యాం కార్యంతు యమతర్పణం" దీపోత్సవ చతుర్దశినాడు యమతర్పణము చేయవలెను. అని మదన పారిజాతము, స్మృతి కౌస్తుభము మున్నగు ధర్మశాస్త్రగ్రంథాలలోనూ ఉంది.

హేమాద్రి దీనిని కౌముదీ మహోత్సవమన్నాడు. నరక చతుర్దశినాడు యమునికి

"యమాయ ధర్మరాజాయ
మృత్యవే చాంతకాయ చ,
వైవస్వతాయ కాలాయ
సర్వభూత క్షయాయ చ.
....
నరకాయ ప్రదాతవ్యో
దీపః సంపూజ్య దేవతాః."

అని యమునికి తర్పణం చేసి, దీపదానం చేయాలన్నాడు. వ్రత చూడామణిలో వామన, భవిష్యోత్తర పురాణాలలోని వాక్యాలు ఇలా తెలుపబడ్డాయి: ఆశ్వయుజ బహుళ త్రయోదశి, చతుర్దశి, అమావాస్యలలో విష్ణువు క్రమంగా మూడడుగులతో భువనత్రయం ఆక్రమించాడు. తర్వాత సంతుష్టుడై "నీ మనసులోని మేలైన వరం అడుగు" అని బలి చక్రవర్తిని కోరాడు. ఆ మాటలు విని బలి చక్రవర్తి "నా సర్వస్వం నీకిచ్చాను. నాకు, నాకోసం కోరదగిం దేమీ లేదు. లోకం కోసం ఒక్క వరమడుగుతున్నాను. సమర్థుడవైతే ఇమ్ము. నేను దానమిచ్చినభూమిని మూడు దినాలు మూడు పాదాలతో వామనుడనే ఛద్మ రూపంతో ఆక్రమించావు గనుక ఈ మూడు దినాలు బలిరాజ్యం అగుగాక! నా రాజ్యంలో దీపదానం చేసే వారింట్లో నీ పతి లక్ష్మి శాశ్వతంగా ఉండుగాక! నా రాజ్యంలో ఎవరియింట్లో చీకటి వుంటుందో, జ్యేష్ఠాదేవి ఎల్లకాలం వారింట్లో వుండనీ! చతుర్దశినాడు నరకునికోసం దీపం దానం చేసేవాని పితృగణం నరకంనుంచి స్వర్గానికి పోతుంది."

నారద పురాణంలో "చతుర్దశినాడు బలి రాజ్యమేర్పడాలని సూచించాలి. పూర్వం హరి వామన రూపంతో అతిథిగా బలివద్దకు వెళ్ళి అతలిని యాచించి, ఈ భూమిని మూడహోరాత్రాలలో ఇంద్రునికి అప్పగించి, బలిని పాతాళవాసిగా చేశాడు. కనుక ఈ మూడు దినాలు మహోత్సవం చేయాలి. మునీశ్వరులారా, మహారాత్రి మొదలయినది. కనుక ఆ వుత్సవం చేయాలి...ఈ వ్రతంవల్ల నరకంలోని ప్రేతలు గూడ తనుదారిని చూచుకుంటాయి." అని ఉంది.

ధర్మశాస్త్ర వ్రతగ్రంథాలలోను, పురాణాలలోను నరకాసురవధ దీపావళి పండుగకు కారణమని ప్రమాణాలేవీ లేనందున — నరకాసురవధ కథకు దీనికీ సంబంధం లేదనే నమ్మవచ్చు. ఈ వ్రతగ్రంథాలలోని నరక శబ్దానికి నరకం అనడానికి మారు, నరకాసురుడు అని అన్వయించి తర్వాతివారు పురాణకథతో జోడించి వుంటారు. నరకుడు పాలించిన అనాదిజాతులకు ఆవాసమైన అస్సాం నరకునివధతో ఆర్యజాతికి వశమయివుంటుందని, తగుపలక్షణంగా దీపావళితో ఈ కథ జోడించబడిందని ఒక పండితుడన్నాడు.

విక్రమార్క సింహాసనాధిరోహణకాలం దీపావళినాడు జరిగి వుండవచ్చు. దానికి ప్రమాణంగా ఆనాటినుంచే విక్రమశకం ఆరంభమౌతున్నది గనుక దానిని గురించి వాదమేమీలేదు. ఇంతకూ అది చారిత్రక విషయమేకాని, వ్రతవిధులకు సంబంధించింది కాదు.

ఇక రామాయణ సంబంధం. రామ పట్టాభిషేకం కాని, భరతసమాగమం (భరత్ మిలాప్) కాని ఈనాడు జరిగినట్టు ప్రమాణ మేదీ లేదు. రామాయణంలో రావణ వధానంతరం రామచంద్రుడు

"పూర్ణే చతుర్దశే వర్షే
పంచమ్యాం లక్ష్మణాగ్రజః
భారద్వాజాశ్రమం ప్రాప్య
వవందే నియతో మునిం."

(యుద్ధ-స. 124 శ్లో 1.) పంచమినాడు అయోధ్యా నగరం చేరినట్టు గలదు. ఈ శ్లోకానికి గోవింద రాజీయ వ్యాఖ్యలో ఇలా వివరణ వుంది: "పూర్ణ ఇతి. పూర్ణే చైత్ర శుద్ధ పంచమ్యా మయోధ్యాతో నిర్గమనం. తగా

బెర్నార్డ్‌షా ఎవ్వరికీ ఆటోగ్రాఫ్‌లు ఇచ్చేవాడు కాదు. ఆ ప్రఖ్యాత రచయిత ఆటోగ్రాఫ్ కోసం ఎంతమంది ప్రయత్నించినా విఫలమయ్యేవారు. ఓరోజు బెర్నార్డ్‌షాకు ఎవరో ఉత్తరం వ్రాశారు. ఆ ఉత్తరంలో "...షాగారూ, నాకో చిన్న చక్కని పందిపిల్ల ఉంది. దానికి బెర్నార్డ్‌షా అని నా అభిమాన రచయితైన మీ పేరు పెట్టాను. మీ కేమీ అభ్యంతరం లేదనుకుంటాను..." అని ఉన్నది.

ఆ ఉత్తరం చదివి షా మండిపడ్డాడు. అలాంటి అవకతవక పన్లేమీ చెయ్యొకంటూ తిడుతూ ఉత్తరం వ్రాశాడు. వెంటనే జవాబు వచ్చింది ఆ ఆసామి దగ్గరనుండి. "నా దగ్గర పందిపిల్లా లేదూ, దానికి మీ పేరూ పెట్టలేదు. కేవలం మీ ఆటోగ్రాఫ్ కోసం అల్లా వ్రాశాను... అభివందనములు" అని ఉందా ఉత్తరంలో.

—ఎమ్. వి. ఎస్. రావు
(భువనేశ్వర్)

రథ్యా చతుర్దశే వర్షే పూర్ణే సతి పంచమ్యాం చైత్రశుద్ధపంచమ్యాం. తథాహి. చైత్రశుద్ధ పంచమ్యాం నిర్గమః. తద్రాత్ర్యాం తమసా తీరే నివాసః. షష్ఠ్యాం శృంగి బేర పురే సప్తమ్యాం వనస్పతి మూలే. అష్ట మ్యాం భారద్వాజాశ్రమే...ఏవమా శ్రమ మండల వాసేన సహ సార్ధమాసేషు దశ సంవత్సరేషు గతేషు, అవశిష్ట కాలే పంచవటీ వాసే, తత్ర త్రయోదశ వర్షేషు గతేషు, తత శ్చతుర్దశేవర్షే చైత్ర మాసే సీతాపహరణం. వైశాఖే సుగ్రీవదర్శనం. ఆషాఢే. వాలివధః. ఆశ్వయుజే సైన్యోద్యోగః. ఫాల్గునే ప్రాయోపవేశః. ఫాల్గునశుద్ధచతుర్దశ్యాంలంకాదాహః. ఫాల్గునామావాస్యాయాం రావణవధః. చైత్రశుద్ధ ప్రతిపది రావణ సంస్కారాది. ద్వితీయాయాం విభీషణాభిషేకః, సీతాప్రాప్తి దేవతాప్రస్తావానిచ. తృతీయాయాం లంకాతో నిర్గమనం. చతుర్థ్యాం కిష్కింధాయాం వాసః. పంచమ్యాం భారద్వాజాశ్రమే వాసః."

శ్రీరాముడు పదునాలుగేండ్లు వనవాసం పూర్తయినపిదప చైత్రశుద్ధ పంచమినాడు అయోధ్య చేరాడు. చైత్రశుద్ధ పంచమినాడు అయోధ్యనుండి అరణ్యానికి బయలుదేరి, ఆనాటిరాత్రి తమసానదీతీరంలో నివసించి, షష్ఠినాడు శృంగిబేరపురంలో విడిసి, సప్తమినాడు వటవృక్షం క్రింద విశ్రమించి, అష్టమినాడు భారద్వాజాశ్రమంలో సత్కారం పొందాడు...ఇలా వనవాసంలో పదిసంవత్సరాలఅర నెలగడచిపోగా, తర్వాత పదమూడో సంవత్సరం వరకు పంచవటిలో నివసించాడు. పద్నాలుగో ఏట చైత్రమాసంలో సీతాపహరణం జరిగింది. వైశాఖమాసంలో సుగ్రీవదర్శనం. ఆషాఢమాసంలో వాలివధ. ఆశ్వయుజమాసంలో సేనల సమీకరణం. ఫాల్గుణమాసంలో ప్రాయోపవేశం, ఫాల్గున శుద్ధ చతుర్దశినాడు లంకా దహనం. ఫాల్గునామావాస్యనాడు రావణ వధ. చైత్ర శుద్ధ పాడ్యమిని రావణ దహన సంస్కారాగులు. ద్వితీయనాడు విభీషణ పట్టాభిషేకం, సీతాప్రాప్తి, దేవతా ప్రస్తావాగులు. తదియనాడు లంకనుంచి ప్రయాణం, చతుర్థినాడు కిష్కింధకు రాక. పంచమినాడు భరద్వాజాశ్రమంలో నివాసం.

భరద్వాజముని రాముణ్ణి చూచి, "రేపు నీవు అయోధ్యకు వెళ్ళవచ్చు. నేడు నా ఆతిథ్యం స్వీకరించు"

"అహ్న మప్యత్ర తే భద్ర
వరం శస్త్రభృతాం వర,
అర్ఘ్యం ప్రతిగృహాణేదం
అయోధ్యాం శ్వో గమిష్యసి."

(యుద్ధ 124-17) అని కోరుతాడు. దీనిని బట్టి రాముడు షష్ఠినాడు అయోధ్యకు చేరాడనడం స్పష్టం. తర్వాత అయోధ్యస్థితిగతులు తెలుసుకొనడానికి రాముడు హనుమంతుని అయోధ్యకు పంపుతాడు. భరతుడు హనుమంతుని సముచితంగా సత్కరిస్తాడు. అప్పుడు హనుమంతుడు "రామచంద్రుడు నేడు భరద్వాజముని సన్నిధిలో నున్నాడు. రేపు పుష్యనక్షత్రం. కనుక రేపు నీవు రాముణ్ణి చూడవచ్చు"అని భరతునితో అంటాడు.


"తాం గంగాం పున రాసాద్య
వసంతం మునిసన్నిధౌ,
అవిఘ్నం పుష్యయోగేన
శ్వో రామం ద్రష్టు మర్హసి"

(యుద్ధ 126-54) "తతస్సప్తమ్యుదయానంతరం పుష్యనక్షత్రే గురువాసరే అభిజిద్వేళాయాం శ్రీరామపట్టాభిషేకః"— సప్తమినాడు రామపట్టాభిషేకం— అని 'రామాయణసారసంగ్రహ' కారులు వేంకటాచార్యులు తెలిపారు.

ఈ ప్రమాణాలనుబట్టి ఆశ్వయుజంలో వచ్చే దీపావళితో చైత్రశుద్ధ సప్తమినాడు జరిగిన రామపట్టాభిషేకానికి గాని, భరత సమాగమానికి గాని సంబంధ మేమీ లేదనడం స్పష్టమైంది.

ఈ చర్చవలన తేలిన దేమంటే, త్రయోదశినాడు యమదీపం పెట్టాలని, చతుర్దశినాడు నరకక్షయార్థం స్నాన మాచరించి యమతర్పణం చేసి, దీపదానం చేసి, ప్రదోష సమయంలో పితృగణాలకు దారిచూపడానికి కొరువులు తిప్పాలనడం, అమావాస్యనాడు తర్పణాగులు చేయాలనడం, పాడ్యమినాడు మార్గపాలీ బంధనం (దారిచూపడానికి పాలిమేరలో గడబొమ్మలు కట్టడం), ద్వితీయనాడు మగల యమపూజ కావించాలనడం, బలిచక్రవర్తి కథతో సంబంధ ముండడం చూడగా, ఈ పండుగ పితరులకు నరకవిముక్తి చేయడానికే ఏర్పడినట్లు తోస్తున్నది.

ఉత్తరాయణం మేషంనుంచి, దక్షిణాయనం తులనుంచి ఒకప్పుడు ప్రారంభమయ్యేవని వరాహమిహిరుడు బృహత్సంహితలో తెలిపాడు. దేవతలకు తులాసంక్రమణంనుంచి రాత్రి ప్రారంభమాతుంది. (దినప్రవృత్తిర్గురుతా మజాదౌ తులాధరాదౌ చనిశా ప్రవృత్తిః) "మహారాత్రిస్సముత్పన్నా చతుర్దశ్యాంమునీశ్వరాః" అనే వాక్యంవల్ల ఆరునెలలుదీర్ఘరాత్రి ప్రారంభమయ్యేనని ప్రాచీనులు భావపడినట్లు స్పష్టమాతున్నది. ఈ ఆరు నెలల రాత్రిలో పితరులు సద్గతి పొందడానికి దీపావళినాడేకాక కార్తికమాసమంతా దీపాలు పెట్టడం ఆచారమైంది. తమిళులు కార్తికపౌర్ణమినాడు దీపాలు పెట్టడానికి కారణమూ ఇదే. ఉల్కలను తిప్పడానికి మారే ఉప్పుపొట్లాలు, గోగువత్తులు తిప్పడం టపాకాయలూ ప్రేల్చడమున్నూ.



చిత్రకారుడు — వైరమ్ (పల్లివాక్కం)

మనకు ముస్లిములతో సన్నిహితత్వం ఏర్పడిన తర్వాత తుపాకి మందు వంటి ఆగ్నేయుధాల వాడకం హెచ్చింది. క్రమంగా ఉల్కలు, గోగువత్తులు, ఉప్పు పొట్లాలు మొదలయిన పాత ఆచారాలను టపాకాయలు తోసివేస్తున్నవి.


బలిచక్రవర్తిని విష్ణువు మూడు పాదాలతో

పాతాళానికి అణగద్రొక్కాడుగదా! ఈ విష్ణు వెవడు! సూర్యుడే. ఇతనిపాదాలు ఉదయ మధ్యాహ్నాస్తమయాలేనని తిలక్ గారు తెలిపారు. ఈ పాదాలలో రెండు మాత్రం కనిపిస్తాయని, మూడోది కనిపించదని ఋగ్వేదంలో (1-155-5) వర్ణితమైందని వారు తెలిపారు. విష్ణువు బలిని పాతా

దీపావళి: నాడు నేడు

ళానికి అణగద్రొక్కి అతనికి ద్వారపాలకుడుగా వున్నాడని కదా కథలో వుంది. అంటే, సూర్యుడు క్షితిజం క్రిందికి మునిగిపోయి దీర్ఘరాత్రి ఏర్పడింది. గనుక మరల బలిరాజ్యం కావాలని సూచించడం-అంటే మరల సూర్యుడు ఉదయించి తమకు అనుకూలపడాలని కోరడం.


అయితే, నరకాసురవధ గాథ ఇంత ప్రచారం పొందడం ఎందుకు? దీనికి కారణం ఒక్కటి కనిపిస్తున్నది-అది జ్యోతిశ్శాస్త్ర సంబంధమైంది. నరకాసురవధ చతుర్దశినాడు



మేను మెరిసే చర్మసౌందర్యం వేలుమెదిపితే మీకు కలుగదా!

ఎండ, గాలి, దుమ్ము మూలాన మెరయు చుండే మీ చర్మ సౌందర్యం ఎందుకు చెడిపోవాలి? హిమాలయా బుకే స్నో మీ చర్మానికి సహజంగా మెరయుచుండే సౌందర్యాన్ని కలిగించుతుంది. మీరు హిమాలయా బుకే స్నో రాసుకొనుటకు అలవాటు పడితే, అది ఆర్పుకు పోయి, వాడిలిన చర్మానికి మళ్లీ చెమ్మను గలిగించి, క్రొత్త జీవం పోస్తుంది! హిమాలయా బుకే స్నో, మీ ముఖమును మొటిమలు, ముడతలు లేకుండా వుంచుతుంది కూడా! మీ చర్మమును అతి సౌందర్యంగాను యౌవనవంతంగాను వుండునట్లు బహుశ్రద్ధగా పోషించు కొనుటకు ఉపయుక్తమైనది ...

హిమాలయా బుకే స్నో!



HBS.19-X52 TL లండన్‌లోని ఇరాస్‌మిక్ తరపున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్‌చేత భారత దేశంలో తయారు చేయబడినది

జరిగిందికదా! అది ఆ నాటి ఆకాశవీధిని ఏర్పడే గ్రహస్థితి. తులారాశి తూర్పు క్షితిజాన ఉదయిస్తుండగా, పడమటి క్షితిజం మీద మేషరాశి అస్తమిస్తూ ఉంటుంది. ఈ మేషరాశి భౌమునిరాశి. నరకుడూ భూమి కుమారుడు, భౌముడు మేషం స్వభావతః సాధువే అయినా, మూర్ఖతకు మూర్తి. నరకుడూ అట్టివాడే. కనుక అతని పరిపాలన అంధకార బంధురమైంది. అంటే ఆ దినాల్లో మేషరాశి సూర్యాస్తమయ సమయంలో ఉదయిస్తుందన్నమాట. మరల అది అస్తమించేవరకు చీకటే. మేషరాశి అస్తమించేవేళకు తులారాశి తూర్పుదిక్కున క్షితిజంమీదికి వస్తుంది. స్వాతి నక్షత్రానికి వాయువు దేవత. దానిని అధిష్ఠించి నరకుని మీదికి యుద్ధానికి బయలుదేరిన కృష్ణుడు సూర్యుడు. సత్యభామ చంద్రుడు. నరకుడు పడిపోగానే, ఆకాశం అంచులమీద దీన ఛాయలతో వున్న కన్యారాశి (నరకుడు బందెలో పెట్టిన కన్యలగుంపు) బందెనుంచి విడివడి తమను విడిపించిన సూర్యుని తమ నాయకునిగా చేసుకొంది. ఈ అంతరిక్ష గ్రహనక్షత్ర సన్నివేశాన్నే పురాణకథతో జోడించి ప్రచారం చేసినట్టు కనిపిస్తుంది.

దీపావళి కౌముదీమహోత్సవమనే పేర జరిపేవారని ఇదివరకే అన్నాను. ఈ కౌముదీ మహోత్సవం ముద్రారాక్షసనాటకంలో ఉల్లేఖించబడింది. దీపావళికి కూతురిని, అల్లుణ్ణి పిలిపించడం కొన్ని ప్రాంతాలలోని ఆచారం. ఈ ఆచారం అతి ప్రాచీనమైనదనే నాగానంద నాటకంలోని ఉల్లేఖాన్ని బట్టి తెలుస్తున్నది. విశ్వావసుమహారాజు తన కూతురు మలయవతికీ, అల్లునికీ దీపప్రతిపదుత్సవం (కార్తీక శుక్ల పాడ్యమి) నాడు ఉత్సవానురూపమైన బహుమతి ఇవ్వడానికి ఏర్పాట్లు చేయవలసిందని, తన పుత్రునివద్దకు ప్రతీహారిని పంపుతాడు. "ప్రతీహారి! ఆదిష్టోస్మి మహారాజ విశ్వావసునా, యథా సునంద గచ్ఛ మిత్రావసుం బ్రూహి. అస్మిన్ దీపప్రతిపదుత్సవే మలయవత్యా జామాతుశ్చ ఉత్సవానురూపం యత్కించిత్ప్రదీయతే. తదాగత్య నిరూప్యతామితి". (చతుర్థాంకం-విష్కంభం.)

మహావీరుడు దీపావళి అమావాస్యనాడు నిర్వాణం పొందాడని, ఆనాడు దేవతలుఆయనను పూజించి పావానగరమంతటా దీపాలు వెలిగించారని, అప్పటినుంచి దీపావళిపండుగ ఏర్పాటయిందని జైన హరివంశంలో వుంది.

బౌద్ధులలోను దీపోత్సవం జరిపే సంప్రదాయం వుంది. లక్షదీపోత్సవం, దీపదానం చేసినట్లు పెక్కు జాతకకథలూ ఉన్నాయి.

మనదేశానికి 11 వ శతాబ్దంలో వచ్చిన అరబ్ యాత్రికుడు అల్-బెరూనీ మన దేశంలో దీపావళిపండుగ జరుపుకొనే పద్ధతిని గ్రంథస్థం చేశారు. "కార్తీకమాస ప్రారంభంలో దీపావళిపండుగ చేసుకుంటారు. ప్రజలు ఉదయమే స్నానాదులు ముగించి, అలంకరించుకొని, అల్పాహారం చేసి, తాంబూలచర్వణం చేస్తున్నారు. తర్వాత దేవాలయాలకువెళ్లి వచ్చి, వినోదాలతో గడుపుతున్నారు. ఈ సమయంలో బలిరాజు శాసనం ఏర్పడుతుందని ప్రజల విశ్వాసం."

ఆంధ్రదేశానికి స్వర్ణయుగమనదగిన విజయనగర సార్వభౌముల పాలనలో దీపావళి వైభవోపేతంగా జరుపుకొనేవారు. ఈ వివరాలన్నీ "ఆకాశభైరవకల్పం" అనే గ్రంథంలో తెలుపబడ్డాయి. దానిని సంక్షేపంగా చెబుతాను.

"వదత్సు పంచవాద్యేషు
బాహ్యకక్ష్యాంతరే తతః,
క్వణత్కంకణయా వధ్వా
దరవల్లదుగోజయా
అభ్యక్తః స్నాపితో మల్లైః
కైశ్చిత్కోష్ణవారిణా."

ఆశ్వయుజ బహుళచతుర్దశినాడు వేకువజామున రాజు మేల్కొని కాల్యకృత్యాలు తీర్చి, మొగసాలలో పంచ మంగళవాద్యాలు మోగుతుండగా, సుందరాంగులు గాజులు గలగలలతో, స్తనతటం అల్లలనాడుతూ తలంటగా తలఅంటించుకొని, మల్లులు నలుగుపెట్టి, ఒళ్లు పట్టి కోష్ణవారిధారలు పోయగా మంగళస్నానంచేసి, అలంకరించుకొని కొలువుతీర్చి, నృత్యగీతాలతో వినోదించి, అందరికి బహుమతులిచ్చి, ఇష్టులతో మృష్టాన్న మారగించాలి. రాత్రి టపాకాయలు పేల్చాలి.

ప్రాచీనకాలంలో వివిధదేశాలలో ప్రత్యేకోత్సవాలలో దీపాలు వెలిగించే ఆచారం ఉన్నట్టు దేశచరిత్రలు చెబుతున్నాయి. ఈజిప్టు, సయాందేశాలలో సూర్యదేవత జన్మదినానికి ఉపలక్షకంగా, డిసెంబరు 25 వ తేదీన దీపాలు వెలిగించేవారు. దీపదానం కూడా చేసేవారు. నేటికీ ఈ ఆచారం క్రైస్తవుల్లో వుంది.

ఈజిప్టులో దక్షిణాయనం డిసెంబర్ లో ఆరంభమయ్యేదని విశ్వసించేవారు. ఓసిరిస్ మరణానికి చిహ్నంగా ఇంటింటా దీపమాలికలు వేలాడగట్టేవారు. పిదప మరణించిన వారిపట్ల గౌరవం ప్రదర్శించడానికి నవంబర్ మూడోవారంలో ఈ దీపోత్సవం జరిపే ఆచారం ఏర్పడింది. మరణించినవారి ఆత్మ తనపాత యింటికి తిరిగి వస్తుందనీ వారు నమ్మేవారు. కనుక నే

...నుంచి యింటివరకు దీపమాలికలు వెలిగించేవారు.

చైనాలో రెండుమార్లు దీపోత్సవం జరిపే ఆచారం వుంది. మొదటిది ఫిబ్రవరి నెల ప్రారంభంలోను, రెండవది సెప్టెంబర్ నెల మధ్యను. రెండవ దీపోత్సవం పితరులసంస్మరణ నిమిత్తం జరుపబడుతుంది.

అమెరికాలోను దీపావళి వంటి ఉత్సవం

దీపావళి: నాడు-నేడు


జరుపుతారు. దీనిని హాలోవీన్ పండుగ అంటారు. ఇది క్రీస్తుకు ముందునుంచే కెల్ట్ జాతి వారిలో వున్న ఆచారం. తర్వాత ఆంగ్లేయ క్రైస్తవులూ అనుసరించారు. నూతన సంవత్సర చిహ్నంగాను, మరణించినవారి ఆత్మల శాంత్యర్థమూ ఇది నవంబర్ 1వ తేదీన జరుపబడుతుంది.

ఈ ఏతావతాగా, విదేశాల ఆచార వ్యవహారాలు పరిశీలించినా మన దీపావళి పితౄల పండుగే నవడం స్పష్టం.

—రామచంద్ర

బాలల చిత్రలేఖనంపోటీ

ప్రత్యేక బహుమతి పొందిన చిత్రం



చిత్రకారుడు—జి. వి. ఆర్. రాజా (ఢిల్లీ)

ఈ ఏడాది ఆంధ్రసచిత్రవారపత్రిక దీపావళి ప్రత్యేకసంచికలో బాలబాలికలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా చిత్రలేఖనం పోటీ నిర్వహించాము. సుమారు 300 మంది ఈ పోటీలో పాల్గొని మా ప్రయత్నం విజయవంతంగా కొనసాగడానికి తోడ్పడినారు. వారందరికీ మా అభివందనములు సమర్పిస్తున్నాము.

పోటీకి వచ్చిన చిత్రాలలో జి. వి. ఆర్. రాజా (7 ఏళ్లు-ఢిల్లీ) పంపినది ఉత్తమమైనదిగా నిర్ణయించి, ఈ సంచిక వెలువడేతేదిని ప్రత్యేకబహుమతి పంపుతున్నాము.

పిడపర్తి వెంకటసూర్యసుబ్రహ్మణ్య కామేశ్వరరావు (8 ఏళ్లు-సికిందరాబాదు); అల్లిక మీనాబాబు (14 ఏళ్లు-వాల్తేరు); లక్కరాజు రాజశేఖర్ (14 ఏళ్లు-హైదరాబాదు); వై. భ్రమరకుమారి (అంకాపేట); కాడూరి దుర్గాప్రసాద్ (తాడేపల్లిగూడెం) పంపిన చిత్రాలకుకూడా బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

బహుమతులు పొందినవారిలో అల్లిక మీనాబాబు, లక్కరాజు రాజశేఖర్ ఆంధ్రసచిత్రవారపత్రిక బాలసంఘం సభ్యులు కావడం మాకు ఎంతో సంతోషకరమైన విషయం. బహుమతులు పొందినవారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ వారి ఉజ్జ్వలమైన అభివృద్ధిని కాంక్షిస్తున్నాము.

—సంపాదకుడు.




తాడూరి దుర్గాప్రసాద్ (తాడేపల్లిగూడెం)




"కాంతి-కిరణాలు"


కె. భ్రమరకుమారి (అంబాజీపేట)




అల్లిక మీనాబాబు (పాత్రేరు)



పిడపర్తి వెంకటసూర్య సుబ్రహ్మణ్య కామేశ్వరరావు (సికింద్రాబాదు)



లక్కరాజు రాజశేఖర్ (హైదరాబాదు)



(గతవారం తరువాయి)

'మరి మంచిరోజు చూడాలిగా' అన్నాడు దీనంగా మహారాజు. 'సరే. నువ్వు మంచిరాజు ఇవాళ చూసి ఏంలాభం? రేపు ఆ పదారేళ్లూ నిండి ఓ మంచిరోజు చూస్తే నీ కొట్టువిరిగి నేతిలో పడుతుంది. ఆ పిశాచి ఎలుకై కుడితిలో పడుతుంది. అప్పటికి ఈ కథ మాంఛి పాకాన పడుతుంది'. అంది సునంద.

మహారాజు విశ్వసేన, మహారాణి ధరణి ఉభయులూ చిట్టిపాపని విడువలేక విడువలేక కడుపులో పెట్టుకోమని చేతుల్లో పెట్టారు సునందకు.

ప్రేమలా నిర్మలంగా ఉన్న రెండు కన్నీటి బొట్లు జోటజోట జాలాయి ధరణి చెక్కుటద్దాల మించి. విశ్వసేన కన్నులలో తళుక్కుమంది ఆప్రేమ.

పాపని, అందాల పూపని తీసుకుని ఒకనాడు ఉషఃకాలంలో పయనమైనారు మానవులై దేవతలు. వాళ్లు అలా అలానడచి నడచి ధరణికోట చేరారు. ధరణికోట ఉత్తరాన గల కాకులు దూరని కారడవిలో ఒక పర్ణ కుటీరం నిర్మించుకుని ముగ్గురమ్మలు పాపతో ప్రవేశించారు.

ఉమకు ఏటి కేడాదీ ఉయ్యాలలో పడుకుని నింగి వైపుచూస్తూ, తొట్టెకుకట్టిన పూలముగ్గల రంగులు పరికిస్తూ గడచిపోయింది. రెండో ఏడు ఉమకు ఉయ్యాలలోంచి కిందికి దిగాలనే ఆశ పుట్టించింది. మూడో ఏటపారాడినడకకు సాములు చేసింది ఉమ. నాలుగో ఏట ముద్దు ముద్దు పలుకులతో గారాం మారాం చేస్తూ అమ్మలతో ఆడుకుంది. అయిదో

బెజవాడ సదానందం

ఏట అ ఆ లు మొదలుపెట్టి అరకపలకలవరకు వచ్చింది. ఆరో ఏట కమ్మని కథలూ కబుర్లూ వింటూ కులాసాగా గడపింది. ఎనిమిదో ఏడువచ్చి ఎక్కడిదో ఇంతసిగ్గు తెచ్చి పూసిపోయింది ఉమాబాల బుగ్గకి. తొమ్మిదో ఏట ఆ పనికి ఈ పనికి అమ్మలకు సాయపడింది. పదోఏట ఉట్టిమీది చట్టిదించి అమ్మలకు



అందించే పాటి పొడుగు అయింది. పదకొండో ఏట ఒంటరిగా అమ్మలు వినకుండా కమ్మగా పాటలు పాడుకునేది ఉమ. పన్నెండేళ్లూ వచ్చి వన్నెలు తెచ్చి వంటికి, వన్నెల తెచ్చి నవ్వుకి పూసి మెల్లిగా మరో ఏడు సాయం తెచ్చుకున్నాయి. పదమూడో ఏడు పెళ్లి ఈడు అనే నేస్తాన్ని తోడు తీసుకువచ్చి పరిచయం చేసింది ఉమాకన్య ఊహాలకు. పద్నాలుగేళ్ల ఉమాకన్య వాలుజడ వాలుచూపు వయ్యారినడకచూసి సెలయేటి జాలు, మలయానిలం, మయూరబాల వాటి పోకడలు సరిదిద్దుకున్నాయి. పదిహేనేళ్ల ఉమ ఊహాలతో ఎక్కడెక్కడికో తేలిపోతూ, వనాల్లో తిరుగుతూ ఉండేది. ఆవేళ ఏకోయిల 'కో' యన్నా 'ఓ'యని పలికి నాలిక కరచుకునేది. అమ్మలు పిలచారనుకునేది. ఆ పదహారేళ్లూ నిండి పదహారో ఏడు వచ్చే పుట్టినరోజు అంతకుముందు పుట్టినరోజులల్లోనే వచ్చింది అందాల ఉమకి. కాని ముగ్గురమ్మలకి అది ముప్పులా వచ్చింది. గుండెల్లో ఉప్పెన గాలి రచ్చింది.

ఆరోజు ఉదయానే బాలభానుడు అరుణకిరణాలతో లోకాన్ని మేల్కొల్పుతున్నాడు. రకరకాల శుక పికాలు కిరుపికురు భాషలతో, ఉసురుసు రంటూ గాలులు



ఉషారైన రుసరుసతో ఉషను ఉషార్ చేస్తున్నాయి. ఉష లేచింది. కస్తూరి నూనె అంటుకుని తలకు పోశారు అమ్మలు. సరికొత్త బట్టలు కట్టబెట్టారు. అగరుధూపం వేసి వాలుజడ వేశారు. పదహారో పుట్టిన రోజు పెళ్లికూతుర్ని చేశారు.

ఆ పెళ్లికూతురు సరిగమపద మంటూ పూలసంచీ చేతబట్టి హోషుగా ఖేషుగా పూలుకోయటానికి బయలుదేరింది. అడవి అడవంతా పూతావితో నిండిన తీయని గాలులతో, విరబూసిన విరిబాలలతో వసందుగా ఉంది. ఆ అందాలన్నీ మనస్సుకు సోకి సోకి మత్తెక్కిపోయింది. గమ్మత్తు గమ్మత్తు ఊహలతో కమ్మకమ్మగా పాటలు పాడుతూ తేలియాడుతూ అడవంతా తిరుగుతూ కుటీరం విడచి చాలా దూరం పోయింది. అక్కడ ఎన్నెన్నో రకాల పూలు పకపకా నవ్వుతున్నాయి. గుబాళించి నవ్వే గులాబీ పూలంటే ఉషకు బలే యిష్టం. అప్పటికే సంచినిండి పోయింది. 'బలే బలేగా ఉంది ఈ వనం' అని బిగ్గరగా అనుకుంది.

'కాదు' ఏదో మగకంఠం ముక్తసరిగా వినిపించింది. తటాల్న వెనక్కి తిరిగి చూసింది ఉష. ఎవరో యువకుడు! వాడిచూపులవాడు, సూరేడుకే ఈడు, తనకు సరిజోడు. అందాలను తోడుకున్న, ఆనందం చిందుతున్న, మకరందం కురుస్తున్న, వలపు వలలు పన్నుతున్న, తలపులలో ముంచుతున్న, మునుగుతున్న ఆ సుందరుడెవరు? అనుకుంది ఉష. అడిగాయి ఆ మొకళ్లు.

ఆమె రెండడుగులు తొట్రుపాటుతో నడిచింది. యువకుడు గుర్రం దిగి 'భలేగా ఉన్నది వనం కాదు సుందరీ—నీ యవ్వనం' అన్నాడు.

పాలేరు పంట - పాలారు మంట

దేవి

ఆకసమునంటే కొబ్బరి తోటలతోను మేఘాలను ముద్దులాడే సరివి చెట్లతోను పచ్చపచ్చగా ఉంటుంది పాలేరుగట్టు. పాలేటి పడమటి గట్టులో ముకుందరాయని పేట గలదు. ఆ పేటలోనే రత్నాల వ్యాపారియగు కోటయ్య గలడు. కోటయ్య చాలా గుణవంతుడని ప్రతీతి. అతనివద్ద విలువకట్టడానికి వీలుకానన్ని కొనడానికి కావలసినన్ని వజ్రాలు, పచ్చలు, మరకతములున్నాయని అంటుండేవారు. కోటయ్యకు గంగయ్య అను కుమారుడు కూడా గలడు. గంగయ్య కూడా చాలా గుణవంతుడు. ఈ ఇద్దరు ఎంత గుణవంతులో ఆ ఇంటి ఇల్లాలంత దుర్మార్గురాలు. ఆమె పేరు చండిక. దయాధర్మాలుంటాయని పొరబడివచ్చిన బిచ్చగాండ్రు బ్రతికి బయటపడుట అరుదుగా ఉండేది. ఆపేటలో ఏ నోట విన్నా చండిక పిసినిగొట్టుతనం తెలిసిపోతుండేది.

కోటయ్య కుమారునకు నూనూగుమీసాలు వచ్చాయి. పెండ్లి చేయాలనుకొన్నాడు కోటయ్య. పదహారు మూరల పట్టుపంచె తలపాగాచుట్టి పిడికెడెత్తు కిర్రుచెప్పులు కాళ్ళకు తొడిగి కంచి నేతపంచెకట్టు కట్టి మైసూరు దర్బారు నల్లకోటు వేసికొని సరిగెసెల్లా వల్లెవాటు వేసికొని శుభశకునంచూచుకొని వధువుకోసం బయలుదేరాడు. వధువుగల ఊరు ఎంతో దూరం లేదు. పొలిమేర కావలిగట్టున ఉన్న నందనూరు.

నందనూరు వర్తకుడు సుందరయ్య కలిమిలేకపోయినా కులమున్నవాడు. చేసేది ఉప్పు వ్యాపారమయినా సహృదయమున్నవాడు. సుందరయ్య భార్య ముత్యాలమ్మ కాళ్ళకు నీళ్ళిచ్చి పంచనున్న మంచము వాల్చి కూచోబెట్టి ముంతెడు పానకము తెచ్చి ముందు పెట్టింది. కోటయ్య పానకము సేవించుచుండగా సుందరయ్య కొట్టునుండి వచ్చాడు. చెరువంత అరటాకు లేకపోయినా చేరెడంత మోదుగాకులోనే పంచభక్ష్యపరమాన్నములు లేకపోయినా కలిగిన కలినో గంజినో ఆప్యాయంగా పెట్టి ఆదరించారా దంపతులు.

కోటయ్య భోజనముచేసి విడియము నములుతూ కాబోయే కోడలిని చూశాడు. పేరుకు తగ్గట్టే ఉన్నది రత్నం. కాషిరంగు దావనితో పగడాలరంగు పావడా కట్టుకున్నది. తలలో తట్టెడు తంగేడు పూవులు పెట్టుకొని ముసిముసినవ్వు నవ్వుతూ ముందువచ్చి నిలుచున్నది. కోటయ్య చూశాడు. కోడలుగా ఉండదగ్గదే అనుకున్నాడు. అప్పుడే ప్రక్కఊరినుండి పురోహితుని రావించి పంచాంగం విప్పమని ముహూర్తలగ్నం నిశ్చయంచేసి ఓలి క్రింద ఒక వెయ్యివరహాలు ఇస్తామని స్త్రీధనం క్రింద నాలుగు పూవులు, కుంకుమభరిణె, దువ్వెన ఇచ్చినా సంతోషమేనని చెప్పి వెళ్లాడు. కలిగినవారింటి సంబంధమని సుందరయ్య ఉన్నదంతా ఖర్చుబెట్టి ఘనంగా పెండ్లి చేశాడు.

సుందరయ్య కూతురిని అత్తగారింటికి పంపాడు. రత్నం ఏనాడైతే ఇంట్లో అడుగుపెట్టిందో ఆ నాటి నుండి చండిక నోటివాగుడు శ్రుతి మించిపోయింది. కోడలు కూర్చున్నా తప్పే నిలుచున్నా తప్పే. పలికినా తప్పే, బదులాడకున్నా చిక్కే. కోడి కూసినప్పటినుండి అర్ధరాత్రివరకు ఆకోడలిని రాచి రంపాన బెడుతుండేది.

'అయ్యో 'పాపం! నిండుమనిషి

ఉషాకన్య కథ

ఉష ఉలిక్కి పడింది. ఒక్క బిగిని ఒక్కమాట అనేసింది. "భలేగా ఉన్నది ఈ వనమూ కాదు. యవ్వనమూ కాదు ఎదటి వారికవనం" "హాబ్బో అయితే ఎదుట నున్నవాడేగా పెళ్ళికొడుకు" అన్నాడు యువకుడు.

చికపికమంటూ గేలిచేస్తూ నవ్వుకున్నాయి తురాయి చెట్లమీద బుల్ బుల్ పిట్టలు. అధిక ప్రసంగం అంటూ రెండుకళ్లూ ఎర్రగులాబులు కుమ్మరించగా లేడిలా పరుగెత్తి పాదరసంలా పారిపోయింది ఉష.

ఆ వచ్చిన అందగాడు తన పంచకళ్యాణి మీద ఎక్కి ఆమెను అనుసరించాడు.

(ఇంకా ఉంది.)

గదా పనిపాటలెలా చేస్తుందే పాపిష్టి దానా! పనిమనిషిని పెట్టకుండా' మని కోటయ్య అంటే "ఏమి టేమిటి?" అక్కడ పుట్టినింటిలో అందలమెక్కి తిరిగిందా! ఇక్కడేం అడవికి పంపలేదుగా కట్టెలు కొట్ట డానికి అంటూ విరుచుకుపడేది చండిక. కొడుకు బెల్లముకొట్టిన రాయిలాగామౌనముగా ఉండేవాడు.

ఓనాడు రత్నం మాణిక్యం లాంటి బిడ్డను కన్నది. చిదిమితే పాలుగారే చిన్నిబుగ్గలు, చిన్నికండ్లు, సంపంగిమొగ్గంత ముక్కు, దోస పండులాంటి శరీరము. రెండుజాముల ప్రొద్దయినది. చండిక రత్నం దగ్గ రకు వచ్చి "ఆహాహా, ఏం వైభవ మొచ్చిందే ఎంత బాలింతైనా గడప దాటకుండ పడకవేయమంటుందేం! లేచి ఆ నీళ్లు తోడవే ముచ్చిలీ!" అన్నది. "అత్తా అత్తా అలా అంటే యేలా! పచ్చిఒళ్లు బాలింత నాయె నీళ్లు చేదలేనమ్మా" అంటూ రత్నం చెప్పగానే నీవు చేదకుంటే నీ తాత చేస్తాడటే ఈ పనులన్నీ" అని ఈడ్చి కడప కావలనెట్టి "వెళ్లు నా ముఖం చూడకు. కానుపుకైనా కన్నవారింటికి వెళుతావనుకుంటే గాదెలోదూరిన పందికొక్కులాగ అత్తిగారింటి నుండి అడుగు కదప వంటావే రాక్షసీ" అన్నది.

రత్నం ఏడుస్తూ తడియారని పసి కందు నెత్తుకొని పచ్చి ఒంటితో భగ్గు మనే మండుటెండలో పుట్టింటికి పయనమయింది. ఏరు వెడల్పు అర మైలున్నా ఎక్కడా ఒక్క నీరు చుక్క లేదు. ఎండమావులు కని పిస్తున్నాయి. ఇసుకలో అడుగు పెట్టిందో లేదో నిప్పులమీద నిలు చున్నట్లు బాధపడింది. నాలుగడు గులు వేసేలోగా నవనాడులు కాగి పోయాయి. ఉన్న సత్తువ చూచి మరో పదిగజాలు పరుగెత్తింది. ఎండ భగభగ లాడుతుంటే గాలిమంటలను వీచుచున్నది. ఉన్నట్లుండి చిన్న సుడిగాలి కూడా లేచింది. ఆ స్థితిలో ఆమె బాధను వర్ణించడం ఎవరి తరము. పెనము మీది పువ్వులాగా మాడిపోతుంది. ఎలాగో సగం దూరము నడచిపోయింది.

ఆ గట్టు మీదనే నందనూరు. గట్టు చేరకుంటే తల్లి చల్లని ఒడిని తల పింపజేసే గానుగచెట్ల నీడలున్నాయి. అంతవరకూ వెళ్లడం ఎట్లా? అక్క డికే ఆమెశక్తి క్షీణించి అడుగు ముందు పడలేదు. వెనుక వేయడం సాధ్యం కాదు. అలాగే నిలబడితే ప్రాణం పోతుంది. తడియారిన గొంతుతో తూలి పడిపోయింది. ప్రాణం పోతున్నట్లు భ్రమించి ఆ సమయంలో తానేమి చేస్తున్నది తనకే తెలియకపోయింది. తనచేతుల్లో మాత్రం చల్లని పదార్థమున్నది. ఆ పదార్థాన్ని ఇసుకమీదపెట్టి దానిపై నిలుచున్నది. ప్రాణం కుదుటపడింది. కెవ్వుమనే యేడ్పు వినవచ్చింది. తెలివి వచ్చింది. క్రిందికి చూచింది. తన పాదాల క్రింద ఉన్న దేమిటి? తను కన్నబిడ్డ - బంగారు మొలక. నవ మాసాలు మోసి పెంచిన రతనాల పంట. అమ్మో! అంటూ ఒక్కటే కేకవేసి తూలి బోరగిలాపడింది రత్నమ్మ.

ఆ పిలుపు, ఆ ఆర్తనాదం ఆ లోకంలోని కామధేనువు విన్నది. వెంటనే వర్షం కురిపించింది. అది వర్షం కాదు. అమృతం. పాలు. పాలతో నిండిపోయిందా యేరు. పాలతో తడిసిపోయాడు ఆ పాప. అమృతంలో మునిగిపోయింది రత్నం. ఆ తల్లీ కొడుకు లిద్దరు చల్లగా ఆవలిగట్టుకు చేరుకున్నారు. ఇటు తిరిగి చూచారు. భగ్గుభగ్గున

దీపావళి బావ!

దీపావళీనాడు
దిగినాడు మా బావ
పండక్కి ఏమేమొ
పట్టకుని కొత్తగా!
అందరము ఎదురెళ్లి
అందాల బావనూ
పిలిచి కూర్చొబెట్టి
పలుకరించాము!
అక్కయ్య, బావనూ
పక్కనించీ చూచి
ఎందుకో మరి మోము
దించివేసింది!
మరునాడు స్నానాల
తరువాత అందరము
జిల్లీలు, తూటాలు
కొల్లలుగ కాల్చాము!
బావగారికి రెండు
బహుమ తీయగబోవ
గదిలోకి పరుగెత్తి
గడియేసుకున్నారు!!
పిల్లలందరు అంత
గొల్లుమని నవ్వారు
బావ భయమును చూచి
'బలెబలే' అన్నారు!!
ఇంతలో నాన్నొచ్చి
అందరిని తిట్టారు
బావగారిని పిలిచి
బట్టలను పెట్టారు!
కొత్త అల్లుడు వచ్చి
కొత్త బట్టలు కట్ట
మురిసిపోయెను అమ్మ
మురిసిపోయెను నాన్న!!
అందరము ఆనాడు
ఆనంద దీపికలు
వెలిగించి మాయిల్లు
వెలుగొంద జేశాము!

— శ్రీనివాస కాశ్యప

మండిపోతున్నది ముకుందరాయని పేట. ఎంత గొప్పనగరమది. ఆన వాలు లేకుండా పోయింది. పేరు మాత్రం నిలిచింది.

పాలేరు పంట

ఆ ఏరు ఆ నాటినుండియే పాలేరు లేక పాలారు అని పిలువబడు చున్నది. పాలారు నిండితే పంట రాల్తుంది. పాలారు ఎండితే మంట లేస్తుంది అని అంటారు ఇప్పుడు కూడా మన పెద్దలు. ★



హరి వంశము

మధురా పర్వము 4

భక్తిచ్ఛేదాను లిప్తాంగౌ
నీల పీతాంబరౌ తు తౌ
ధనుశ్శాలాం తతో యాతౌ
చిత్ర మాల్యోపశోభితౌ॥
ఆమోఘం తద్ధనూ రత్నం
తాభ్యాం పృష్టైస్తు రక్షిభిః అఖ్యాతే సహసా కృష్ణో
గృహీత్వా పూరయద్ధనుః॥
తతః పూరయతా తేన భజ్యమానం బలాద్ధనుః
చకార సుమహచ్ఛబ్దం మధురాయేన పూరితా॥

- విష్ణుపురాణం.

రామకృష్ణుల గమ్యస్థానమేమో అంధకునకు సరిగా అర్థం కాలేదు. వారు మధురానగర వీధులలో క్రుమ్మరుతున్నారు గాని, ఎచ్చోటికి పోవాలని క్రుమ్మరుతున్నారో తెలియడంలేదు. వారు కదిలినంత మేర నాగరికులు నానోపాయనతాంబూల ప్రసగ్గంధాదులతో ఆ అన్నదమ్ములను అర్చిస్తున్నారు. అంధకుడు అనుకున్నాడు: "రాజులకు జరుగని మర్యాద లివి. వీరికి జరుగుతున్నాయి. ఇది భగవంతుని ఊరేగింపువలె వున్నది." అనుకొని అంధకుడు వీధులను, వీధులను అంటివున్న మేడవులను తిలకించాడు. వీధులలో స్త్రీలు, మేడవుల వలభిదేశాలలో నిలబడివున్న స్త్రీలు ఆ అన్నదమ్ములను దర్శించినంతమాత్రంచేత ఆత్మలలో స్వర్గశోభను పొందుతున్నట్లు కన్పిస్తున్నారు. విస్రస్త వస్త్రాలు, విస్రస్త కబరీబంధాలు, విస్రస్త వలయాలు అయి లేఖ్యమూర్తులను పోలి కన్పిస్తున్నారు. ఈ అన్నదమ్ములను చూడగా లోకం ఇంతటి మోహాన్ని చెందుతున్నదే! ఇదే అద్భుతము అనుకున్నాడు అంధకుడు.

అనుకున్నంతలో ఆ అన్నదమ్ములలో నవాంబుదశరీరుడైనవాడు, శ్రీకృష్ణుడు తన దిక్కే వస్తూవుండటం అంధకుని గమనికకు వచ్చింది. "ఎందుకు?" అనుకున్నాడు అంధకుడు. శ్రీకృష్ణుడు అంధకుణ్ణి దరిసి, వినయం ఉట్టిపడగా ఇట్లా అన్నాడు: "యాదవ వృద్ధు! మధురేశ్వరుని ధనుశ్శాల యెక్కడ?"

"ఇన్ని అద్భుతములు చేసినవాడవు నీవు తెలుసుకోనలేవా?" అన్నాడు అంధకుడు

"అంధక! ఆ గౌరవం నీకు ఇద్దామనుకున్నాను" అన్నాడు కృష్ణుడు. అని గలున నవ్వినాడు.

అంధకునకు నవ్వు వచ్చినది. నవ్వినాడు.

"ప్రభు! ఆ కన్పిస్తున్న మందిరములు మధురేశ్వరునివి. ఆ లోపల ధనుశ్శాల వున్నది" అన్నాడు.

"యాదవ వృద్ధు! నీవు మాకు దారిచూపించు."

"అంతికన్నానా!" అన్నాడు అంధకుడు.

అంధకుడు ముందుగా రామకృష్ణులు తోడిదారకులతో ధనుశ్శాలాభిముఖులై నడిచారు. అంతవరకు వారివెంటనంటివచ్చిన జనం అక్కడ ఆగిపోయినారు. ఈ కుఱ్ఱలు పరమప్రాకృతులు. రాజ మందిరద్వారం ఇతరులకు ప్రవేశించరానిది. ఇప్పుడు వీరి ఈ చేతతో ఏదో జరుగుతుంది. జనం భయపడ్డారు. అంధకుడు రామకృష్ణులు వెంటరా ముందుకు నడిచినాడు. ఎదురుగా మధురేశ్వరుని మందిరద్వారం కన్పిస్తున్నది. నానాదేశ నరపాలకులు అర్పించిన ఉపాయన సహస్రములచేత క్రందుకొని వుంది. ఆ రాజులు ఏనుగులను ఉపాయనం ఇచ్చారు. మేలి గుఱ్ఱములను ఉపాయనం ఇచ్చారు. రథములు ఉపాయనంగా ఇచ్చారు. సుందర వస్తువులను ఉపాయనం ఇచ్చారు. ఈ ఉపాయనములు అజస్రములై, విస్తారములై, మధురేశ్వరుని మందిరద్వారాలకు ఉదారమైన శోభను చేకూరుస్తున్నాయి. ఇప్పుడు ఆ ద్వారాన్ని చేరడం ఎట్లా? అంధకునికి అర్థంకాలేదు. అతడు రామకృష్ణుల వంక చూచినాడు. "తాత! మాకు మార్గం అవబోధమైంది. మేము లోపల ప్రవేశించగలము" అన్నాడు కృష్ణుడు. అంధకుడు ఆశ్చర్య పడినాడు.

ఇప్పుడు వారిలో ఇంతవరకు వున్న పొంగు కన్పించడంలేదు. అది విచిత్రంగా మాయమైపోయింది. ఆ పొంగుతో కూడిన కడంక, బింకం, చేష్టితం, అన్నీ ఎక్కడో దాచిపెట్టినట్లు అయిపోయినాయి. అన్నదమ్ములు ఇప్పుడు గుప్త చేష్టా ప్రారంభులైనారు. గూఢ చేష్టనులైనారు. అంధకుడు వారిదిక్కు చేతులెత్తి నమస్కారం చేసినాడు. వారు కంసుని మందిరద్వారం ప్రవేశించినారు. ధనుశ్శాలను దరిసారు. వారిలో ఇప్పుడు ఎల్లవిధాలుగా గొల్లతనం తెల్లమయి తోస్తున్నది. ధనుశ్శాలలో వివిధదేశాగత నరేంద్రబృందము కంసధనస్సును అర్చిస్తున్నారు. ఆధనుశ్శాల కింకరలకురక్షితమై ఒప్పుతోంది. కాంచనమహామణినిర్మితమై ప్రకాశిస్తోంది. రామకృష్ణులు ఆ ఆయుధాగారాన్ని చూచి విస్మితులైనట్లు నటించారు. బాలులైనట్లు పరితర్షాలు పోయినారు. జానపదులనుపోలి విస్రంభం ప్రదర్శించారు. హిమవన్నగసంభూతములు, మదోత్కటములు అయిన సింహములనుపోలి ఆ యోగభూషితమైన కంసధనస్సును తిలకించారు. ఆ ధనస్సును చూడగా శ్రీకృష్ణదేవునిలో విచిత్రమైన కదలిక కల్గింది. విచిత్రమైన పొంగు పొడచూపింది. ఆయుధాగారికులను చూచి ఆయన ఇట్లా అన్నాడు:

'భో! భో! కంసధనుష్పాలకులార! ఈ ధనస్సును గూర్చి మేము చాలా విన్నాము. దాని సంగతి ఏమో చూడాలని మాకు వున్నది. కొంచెం చూడనిస్తారా?"

ఆయుధాగారికులకు నవ్వువచ్చింది. ఈ జానపదుడేమి! ఈ వాంఛయేమి! "రా! నాయనా! రా! చూద్దువుగాని! ఇదిగో ధనస్సు! అయన్ను, ఆ తెల్లనాయనను గూడా రమ్మను! చూస్తున్నారుగా ధనస్సు! ఎట్లావుంది. స్తంభసన్నిభంగా వుంది. తక్షకాహి దేహదండాన్ని పోలివుంది. అవునా! అదేమిటయ్యా! అప్పుడే భయపడు

హరిత శివశరణ

హరివంశం

తున్నట్లు వున్నారు! చూడండి! చూడండి! మథురేశ్వరుని మహా ధనస్సును” అంటూ వారికి ఆ ధనస్సును చూపించారు.

ఆ ధనస్సును అర్చిస్తున్న రాజులంతా ఆ కుబ్జావాండ్ర దిక్కు చూచారు. వారికిగూడా నవ్వువచ్చింది. వీరెవరో మందలనుండి వచ్చిన గొల్లలు. మథురేశ్వరుని పనులకొరకై వుంటారు. రాజు ధనుర్యజ్ఞం తలపెటినాడు గనుక చూడవచ్చివుంటారు. అయినా వీరికి ఈ ధనుర్దర్శన కౌంతుకమేమిటి? అనుకున్నారు. అనుకొని నవ్వుకున్నారు.

“అయ్యా! ఈ ధనస్సును దేవతలు, దానవులుగూడా ఎక్కుపెట్టలేరని విన్నాము. ఆశ్చర్యభూతమని విన్నాము. అందువల్ల దాని విధం ఏమిటో చూద్దామని వచ్చాము. ఏదో జానపదులముగదా! కౌతుకం హెచ్చి వచ్చాము, మన్నరించకండి” అంటూ శ్రీకృష్ణుడు ఆ ధనస్సును చేతోపట్టుకొని కదిపినాడు. అక్కడి జనులకందరకు అది ఆశ్చర్యమైపోయింది. ఆ ధనస్సు అతని చేతిలో జీలగబెండును బోలి కదిలింది. వారు అట్లా కళ్ళు అప్పగించి చూస్తూ వుండగా అతడు దానిని పైకి ఎత్తాడు. నారి కూర్చాడు. పూర్ణముష్టిగా పిడిపట్టు పట్టుకొన్నాడు. నారి మ్రోయించాడు. అంతలో ఏమిచేసినాడో, ఆ విల్లు రెండుగా, ఘోరంగా, ఘోరనినదంగా విరిగిపోయింది. ఇంద్రుడు తన వజ్రాయుధంతో పర్వతముల రెక్కలను విరిగినప్పుడు అంతటి ఘోర నినదం ఉద్బుద్ధం కాలేదు.

అక్కడివారికి ఏది ఏమి జరుగుతున్నదో తెలియలేదు. ఈ కుబ్జావాడేమిటి? ఈ జానపదుడేమిటి? ఎడమచేతితో ఆ ధనస్సును అవలీలగా ఎత్తడమేమిటి? నిమిషమాత్రంలో దానిని సుసజ్జం చేయడమేమిటి? అంతా చూస్తూవుండగా, ఘోరమైన ధనస్సును మదద్విపం ఇక్షుదండాన్ని అవలీలగా విరిచినట్లు, ఉగ్రక్రముడై, రెండుగా విరిచివేయడం ఏమిటి? ఆ ధనస్సు విరుగగా కలిగిన ధ్వనివలన వారిచెవులు బధిరితములైపోయినాయి. శరీరం స్తంభీభావం భజించింది. నేత్రాలు అనిమిషాలైపోయినాయి. వారిలో చేష్ట అన్నది ఎక్కడా కన్పించడంలేదు. మనస్సు ఆ అద్భుతంచేత ఆక్రమించుకోబడి, సంకల్ప వికల్పరహితం అయిపోయింది. వారు కదలలేక పోయినారు. నోట మాటలు రాకపోయినారు. ధనుర్భంగ నినాదం రోదసిని ఆక్రమించి మథురనగరం అంతటా ప్రళయ మేఘ గర్జనుపోలి విన్పించింది. వాయునిర్ఘోషానుకారియై మథురేశ్వరుని అంతఃపురం అంతటా వ్యాపించింది. కంసుడు ఆ ధ్వనిని విని త్రాసం చెందాడు.

ఆయుధాగారంలో రాజులకు, ఆయుధాగారికులకు తిరిగి ఒడలు తెలిసేవేళకు రామకృష్ణులు అక్కడలేరు. త్వరిత విక్రములై అక్కడనుంచి నిష్క్రమించారు. మహావేగంతో శకటస్థానందిక్కు ప్రయాణించారు.

ఆయుధాగారం ఇవతల అందరకు అప్రతిభుడై ఆ అన్నదమ్ములను, సవల్ల వసుమారులను చూచాడు.

కృష్ణుడు అంధకుణ్ణి సంబోధించి ఇట్లా అన్నాడు. “అంధక! యాదవవృద్ధ! తాత! నీవుపోయి కంసునితో చెప్పు.” ★



19-10-60 బుధవారం మొదలు
25-10-60 మంగళవారం వరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

మీతో కూడా ఉంటున్న మనుష్యులే మిమ్ములను రెచ్చగొడుతూ వుంటారు. అనేక సందర్భాలలో చూచి చూడనట్లు ఉండటం అవసరం. ధనాదాయం బాగుంటుంది. మాట నేర్పుతో మీ పనులను నెరవేర్చుకోగలుగుతారు. వృత్తివ్యాపారాలలో ఇంతకుముందు బాధిస్తున్న అసంతృప్తి తొలగిపోతుంది. అనుకూలవార్తలు తెలుస్తవి. గుండెలకు సంబంధించిన అవయవాలలో బాధలు కనుపిస్తవి. వారం రెండవభాగంలో మిత్రులవద్దనుంచి కష్టవార్తలు తెలుస్తవి. విలువగల వస్తువులు కొంటారు. అయితే సంతోషము, సంతృప్తి లభించవు. తరచు త్రిప్పటతో కూడిన పనులు పైన పెట్టుకోవలసివస్తుంది. 23, 24 లలో కార్యభారము, బంధువిరోధము, ప్రయాణసూచనలు.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

అంతరంగికంగా కొన్నిరకాల సమస్యలు బాధిస్తున్నా, పోటీదారిలో అధిక్యతను నిలబెట్టుకొంటారు. వ్యవహార విషయాలలో రాజీమార్గాన్ని అనుసరించి ప్రయోజనాన్ని సాధించుకోగలుగుతారు. బంధువుల రాకపోకలు అధికం. విలాసవినోద సంబంధమైన ఖర్చులు పెరుగుతవి. తలవనితలంపుగా కలహ ప్రసంగాలు రాగల అవకాశాలున్నవి. కుటుంబంలోనివారి అనారోగ్యంవల్లను, అభిప్రాయభేదాలవల్లను అశాంతి తోస్తుంది. ముఖ్యమైనపనులయందు అశ్రద్ధ, మతిమరుపు. వీటివల్ల వృధాఖర్చులు పెరుగుతవి. ఏదో విధంగా ఆయా సమయాలలో పనులుమాత్రం జరుగుతూ ఉంటవి. 19, 20 తేదులలో శుభకార్యాలు, ఇష్టవస్తుప్రాప్తి.

మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ప్రతిపనిలోను మీ శ్రద్ధ, ఓర్పు అవసరం. గౌరవం పెరుగుతుంది. మీక్రింద పనిచేసే మనుష్యులు మీ అజాగ్రత్తకోసం ఎదురు చూస్తూ ఉంటారు. కుటుంబంలో విలాసవిశేషాలతో నెమ్మదిగా ఉంటుంది. పిల్లల మూలంగా ఆనందం లభిస్తుంది. ఆదాయం మీరు అనుకున్నట్లు పెరగదు. కాని, పోటీవారిలో మెప్పు పొందగలుగుతారు. దూరమందున్న స్నేహితులకు సహాయం చేస్తారు. అధికారులవద్దనుంచి ఆందోళనకరమైన

> **గ్రహస్థితి**
>
> మిధునంలో అంగారకుడు, సింహంలో రాహువు, తులలో సూర్యుడు, తులా వృశ్చికాలలో బుధుడు, వృశ్చికంలో శుక్రుడు, ధనుస్సులో గురు శనులు, కుంభంలో కేతువు, కన్య తులా వృశ్చిక ధనుస్సులలో చంద్రుడు.

వార్తలు వస్తవి. అయితే అంతవల్ల చిక్కులు మాత్రం ఉండవు. శుభకార్య ప్రయత్నాలకు అనుకూలమైన సమయం. ఇంతకుముందు మిమ్ములను చులకనగా చూచినవారు ఈ సమయంలో గౌరవించి సహాయం చేయగలరు. 23, 24 లలో శ్రమ అధికం, వస్తునష్టం.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా పుష్యమి, ఆశ్లేష)

లోగడ ఇతరులకు మీరు చెప్పినమాటకు విలువ కనుపిస్తుంది. ధర్మకార్యాలు అనుకూలిస్తవి. ఇతరుల వ్యవహారాలలో జోక్యం తగ్గించుకోవటం అవసరం. స్వంతవిషయాలలో మీబుద్ధిబలంతో ముందుకు పోగలుగుతారు. ఈసమయంలో కొంతవరకు స్నేహితుల సహాయం లభిస్తుంది. సంఘంలో మీ పలుకుబడిని వినియోగించి ఉపయోగకరమైనపనులు చేయగలుగుతారు. అల్పుల మాటలను లెక్కపెట్టుకోవద్దు. పడమరదిక్కునుంచి ధనలాభము, అనుకూలవార్తలు వస్తవి. వాహనంలో జంతువులవల్లగాని, యంత్రములవల్లగాని బాధ కలుగవచ్చు. జాగ్రత్తగా ఉండండి. కుటుంబంలో సాధారణమైన అసౌఖ్యాలు కనుపిస్తూ ఉంటవి. 21, 22లలో అశ్రద్ధవల్ల దండుగఖర్చులు, బంధువిరోధం.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ముఖ్యంగా వృత్తివ్యాపారాదులలో ప్రశాంతమైన సమయం. చురుకుగా పనులు చేయగలుగుతారు. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం సమయంలో లభిస్తుంది. మీ స్నేహితులు తమలోతాము కలహించుకుని మీమీద విరుచుకుపడే పరిస్థితి వస్తుంది. కోర్టు కచేరీలలో ధైర్యంతో విజయం సాధించగలుగుతారు. ప్రయాణాలు కొంతవరకు అనుకూలంగా జరుగుతవి. విలువగల వస్తువులు కొంటారు. వారం రెండవభాగంలో నౌకరుతో కలహాలు రాగలవు. తొందరపడి ప్రతిజ్ఞలు, పందెములు మొదలయినవాటికి దిగవద్దు. కుటుంబంలో ఖర్చులు పెరిగినా సుఖము, సంతోషము లభిస్తవి. శుభవార్తలు అందటం ఆలస్యం అవుతుంది. 19, 20 లలో ఆత్మీయుల కష్టవార్తలు, వృధాఖర్చు, మానసిక ఆందోళన.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా)

మనస్సు ఒకచోట, మనిషి మరొకచోట. తరచుగా కలహాలు వస్తూ ఉంటవి. మొత్తం మీద మీ వాగ్దానాలను చెల్లించుకొనగలుగుతారు. వృత్తిలో మీధర్మాన్ని నిర్వర్తించుకుంటారు. కాని, మిమ్ములను చిక్కుపెట్టటానికి ప్రయత్నాలు జరుగుతవి. ఇతరులవల్ల జరిగినలోపాలు మీ మీదకు రాతగినసమయం. మీ ఓర్పు, న్యాయస్వభావము మిమ్ములను కాపాడుతవి. సాధ్యమైనంతవరకు అప్పులు చేయవద్దు. ముఖప్రీతిమాటలను నమ్మి భారం పైన పెట్టుకోవద్దు. మొత్తముమీద ఈవారం అంతా శ్రమ, పోటీలు అధికంగా వుంటవి. 23, 24 లలో పెద్దవారి సహాయము, మన్నన లభిస్తవి. ప్రయాణ సూచనలు.

రాశిఫలాలు

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

మానసికంగాను, శారీరకంగా కూడా శ్రమకరమైన సమయం. పెద్దమనుష్యుల మాదిరి కనుపిస్తూ మీ వల్ల పని గడుపుకుని దాటిపోయే మనుష్యులు అధికం. సాధ్యమైనంతవరకు ముందే నిష్కర్షగా మాట్లాడటం మంచిది. ఉత్సాహం తగ్గటంవల్ల ముఖ్యమైన పనులు నిలుపుకోవలసి వస్తుంది. బంధువులవద్దనుంచి అనుకూలవార్తలు తెలుస్తవి. వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొనవలసివస్తుంది. సంఘంలో పేరుప్రతిష్ఠలు, అధికారము పెరుగుతవి. కుటుంబంలో అనుకూల వాతావరణం కనిపిస్తుంది. అధికారులతో కలహప్రసంగాలు వస్తవి. మీరు శ్రమచేసి సాధించిన ఫలితాన్ని వదులుకోవలసి వస్తుంది. 24, 25 లలో నూతన కార్యక్రమాలు, శుభవార్తలు, వృత్తిలో అనుకూలమైన మార్పులు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

క్రమంగా మీ హోదా, ధనాదాయము పెరగగల సమయం. మనుష్యప్రయత్నానికి తోడు దైవబలంకూడా కలసివస్తుంది. ఇంతకుముందు విశేషంగా సంబంధమున్నటువంటివారితో విరోధంవస్తుంది. మీ వృత్తి ఉద్యోగాలలో చిక్కులు ఎంతమాత్రం ఉండవు. ముందుముందు లాభించగల పనుల నిమిత్తం ధనవ్యయం చేయవలసి వస్తుంది. ఆకస్మికంగా లభించే మిత్రులు బాగా సహాయం చేస్తారు. ప్రయాణాలు సకాలంలో జరుగుతవి. కుటుంబ విషయాలలో చాలా మృదువుగా వ్యవహరించటం మంచిది. తొందరపడి ఎవ్వరి మనస్సును నొప్పించరాదు. గాలివార్తల నమ్మవద్దు. 19, 20 లలో పుణ్యకార్యాలు, వినోదాలకై ఖర్చులు. చికాకు అధికం.

* * *

ధనస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ ప్రథమ పాదం)

చిన్న చిన్న పనులు అడ్డం వస్తూ ఉండటంవల్ల ముఖ్యమైనపనులను సకాలంలో నిర్వహించలేక పోతారు. బంధుమిత్రుల మాటను త్రోసివేయవలసిన అవసరం కలుగుతుంది. అనేక సంవత్సరాలలో మీ అభిప్రాయం నిమిత్తం ఎదురుచూచే వారుంటారు. కాని, అందువల్ల మనశ్శాంతికి భంగం కలుగుతుంది. మీ వ్యవహారాలలో ఇంతకుముందు లేని క్రొత్త సమస్యలు ఆరంభం అవుతవి. రొమ్ము, శిరస్సు వీటికి సంబంధించిన భాగాలలో బాధ కనుపిస్తుంది. ముఖ్యంగా సుబ్రహ్మణ్య స్తోత్ర పారాయణం చేసుకొనటంవల్ల మనోబలం, కార్యసిద్ధి, అధికారులవల్ల అనుకూలత ఉంటవి. 23, 24, 25 తేదులలో మానసిక ఆందోళన, సంచారము, కష్టవార్తలు తెలియుట.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

భగవంతుని దయవల్ల మీ ఆందోళన తగ్గిపోతుంది. వ్యవహారరంగంలో అనుకూలమైన సమయం. పడమర, ఉత్తర దిక్కుల మంచి శుభవార్తలు, ధనలాభము ఉంటవి. కుటుంబంలో ఉత్సాహము, సుఖము లభిస్తవి. ఈ సమయంలో జరిగే ఖర్చులవల్ల అసంతృప్తికి అవకాశములేదు. ధన సంబంధమైన లావాదేవీలలో చిక్కు వచ్చేటట్లు తోస్తుంది. కాని, సమయానికి అనుకూల మార్గంలో పరిష్కారం అవుతవి. విశేషం పెట్టుబడి పెట్టవలసిన అవసరం కలుగవచ్చు. వృత్తి వ్యాపారాలలో ఇంతకుముందు ఉన్నటువంటి మాంద్యం తొలగిపోతుంది. చురుకుగా పనులు జరుగుతవి. వారాంతంలో అధికారులతో పరిచయంలభిస్తుంది. ఖర్చులు ఎక్కువ. 21, 22 లలో క్రొత్తవారి స్నేహం, కుటుంబంలోనివారికి అనారోగ్యం.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఇతరులకు సలహాచెప్పేపని అధికంగా ఉంటుంది. కార్యరంగంలో శ్రమలేకుండా ఫలితం పొందేమార్గం తెలుసుకోగలుగుతారు. కాని ఉద్రేకాన్ని తగ్గించుకొనటం అవసరం. స్నేహితులకు వ్రాసే ఉత్తరాలలో పొరపాటు రాకుండా చూచుకోనండి. పిల్లల ఆరోగ్యం బాగుండదు. వృత్తిలో మీమాట చక్కగా చెలామణీ చేసుకొనగలుగుతారు. అలంకార, విలాసవస్తువుల నిమిత్తం ధనవ్యయం చేస్తారు. ఇతరులను గురించి దూషిస్తూ, మిమ్ములను స్తోత్రం చేసుకుంటూ అనుసరించుకుని తిరిగేవారిని కనిపెట్టి ఉండటం అవసరం. మీ ముఖ్య కార్యక్రమాలలో ఇతరులు జోక్యం కలిగించుకోకుండా చూడండి. 23, 24 లలో గౌరవప్రాప్తి, శత్రువులతో అనుకూలత, ఆకస్మిక ధనలాభం.

మీనం:

(పూర్వాభాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ప్రస్తుతం మీరు అనుకునేదీ, ఎదురుచూచేదీ తప్ప మిగతా పనులు సకాలంలో చక్కగా జరుగుతవి. ఫలితంమాత్రం బాగుంటుంది. ఆశపెట్టుకుని చేద్దామనుకున్న పనులలో ఆటంకాలు వస్తూఉంటవి. బంధుమిత్రులు మీ సహాయం నిమిత్తం ఎదురుచూస్తారు. ప్రయాణాలు అనుకూలంగా జరుగుతవి. కుటుంబంలో అనుకూల వాతావరణం కనుపిస్తుంది. ఇతరుల పనులలో మీ బాధ్యత పెరుగుతుంది. మిమ్ములనుగురించిన అపవాదులు ప్రచారం అవుతున్నట్లు తెలుస్తుంది. వ్యవహారరంగంలో మీ మాటకు విలువ లభిస్తుంది. ఆదాయం మామూలుగా ఉంటుంది. 20, 21 లలో సందేహాలు అధికం, శుభవార్తలు.

— దైవజ్ఞపాతూరి శ్రీరామమూర్తి

ఈ వారపు ధరలు

బంగారు ధర వారం రెండవభాగంలో పెరుగుతుంది (కొద్దిగా) వెండిధర గత వారంలోవలె ఉంటుంది.

పసుపుకు గిరాకీ వస్తుంది. చింతపండుకుకూడా కొద్దిగా పెరిగే అవకాశాలున్నవి.


నూవులనూనె ధర తగ్గుదల ఆరంభిస్తుంది. వేరుశెనగ పప్పునూనె ధరలు నిలకడగా ఉంటవి. ప్రత్తినూలు ధరలు వారం మొదటిభాగంలో కొద్దిగా తగ్గినట్లు కనుపించి మరల పెరుగుతవి.

కందులకు కొద్ది గిరాకీ వసుంది. ముందుముందు బాగా పెరిగే అవకాశాలున్నవి. గోధుమల ధర మామూలుగా ఉంటుంది.

ఉపాధ్యాయుడు - ఓరేయి వాసూ, నేను ఆ బల్లమీద రెండు గుడ్లు, బల్ల క్రింద రెండు పెట్టాననుకో. మొత్తం ఎన్నిరా?

వాసు : నేను కోళ్ళు గ్రుడ్లు పెట్టడం ఎరుగుదును కాని మనుషులు పెట్టడం చూడలేదండి.

— జి. విశ్వేశ్వరనాయుడు (కావలి)



భగవానుని శిలువవేయడం దర్శించారు బెన్-హర్ ప్రభృతులు

బెన్-హర్

జీవితంలో ఎన్నడూ ఒకరికి ఎగ్గుతలపెట్టక పోయినా ఎనలేని ఇడుములకు గురి అయిన అభాగ్యులు అదృష్టవిహీనులు బెన్-హార్ ప్రభృతులు.

కుష్ఠురోగుల లోయవిడిచి ప్రస్థానం సాగించినవారు కడకు జెరూసలెమ్‌నగరం పొలిమేర చేరుకొన్నారు.

శిలువవేసే శిక్షకు పాత్రులైన అభాగ్యులను, ఆ వింత తిలకించడానికి వారిని వెన్నంటి వచ్చే అసంఖ్యాక జనసమూహాన్నీ చూచి వారు వా...

మరణదండన అనుభవించబోయే అభాగ్యులు తాము అధిష్ఠించవలసిన శిలువలను తామే వధ్యస్థానానికి మోసుకొని వెళ్లాలని శాసనం కాబోలు.

ఆ ఖైదీలలో ఉన్నాడొక మహానీయుడు. బరువైన శిలువను మోయలేక మోయలేక వంగి భారంగా ఒకొక్క అడుగే ముందుకు వేస్తున్నాడు అతడు. యుగయుగాల భారమే వహిస్తున్నాడు అతడు. అతని తలమీద ముళ్ళకంప బలంగా గ్రుచ్చినారు కిరాతకులైన పాలకులు. సంతతధారగా అతని తలమీద నుంచి కారుతున్న రక్తంతో అతని అడుగులు మడుగులు కట్టుతున్నవి.

అసంఖ్యాకులైన జనులు విషాదం మూర్తీభవించినట్లుగా ఉన్న ఆ నిస్సహాయుని చూచి అవహేళన చేస్తున్నారు. ఉన్మత్తంగా కేకలువేసి కోలాహలం చేస్తున్నారు.

తాము ఏమిచేస్తున్నది తమకే తెలియని ఆ



జనులలో ఒకడు ఆ మహనీయమూర్తిని పరివేష్టించి ఉన్న రోమన్ రక్షకభటులను త్రోసుకొని అతని సమీపించినాడు. అతని ముఖంమీద ఉమిసినాడు.

అతిక్రూరంగా పశుప్రవృత్తికి సహజమైన విధంగా ఆ అభాగ్యుని హింసించి వినోదించడంలో నిమగ్నమై ఉన్నది అశేష జనానీకం. కనుకనే తమకు సమీపంగా కుష్ఠురోగులు ఉన్నారని గుర్తించలేకపోయినారు వారిలో ఒక్కరూ.

ఆకస్మికంగా ఎస్తర్ గొంతు చీల్చుకొని బయలువెడలినది ఒక కేక.

"నేను చెప్పిన మహనీయుడు అతడే... అతడే నాజరెత్ వాసి! మతాచార్యుడు. ఇక్కడివారందరూ ఆ మహాత్ముని హింసిస్తున్నారు..." అని అరచినదామె.

దానితో బెన్-హర్ దృష్టి మరణదండనకు పాత్రుడై చిత్రహింసకు గురి అవుతున్న ఆ వ్యక్తిమీదికి మరలినది. క్షణమాత్రం ఆ విశాలమైన ముఖం అతనికి దృగ్గోచరమైనది. అలౌకికమైన సౌందర్యం ఆముఖంలో గూడుకట్టుకొని ఉన్నది. ప్రపంచంలోని బాధ అంతా తనదిగా చేసుకొని మానవకోటికి సౌఖ్యం చేకూర్చాలనే తపన ప్రస్ఫుటంగా ప్రతిఫలిస్తున్నదా ముఖంలో. అనంతమైన వేదన, నిరవధికమైన కారుణ్యం తొణికిసలాడుతూ జ్యోతుల్లా వెలుగొందుతున్నవి అతని కన్నులు.

పురాస్మృతి

గాలీ బానిసగా శేషించిన జీవితం గడపవలసిన శిక్ష అనుభవించే నిమిత్తం ఖైదీగా తిరియస్‌కు వెళ్లుతున్న దారిలో దప్పికతో తపిస్తూ, మృత్యుదేవత కరాళదంష్ట్రిలలో చిక్కుపడడానికి సంసిద్ధంగా ఉన్న సమయంలో తనకు నీరుఇచ్చి దప్పిక తీర్చి ప్రాణదానంచేసిన ఆ మహాత్ముని గుర్తించినాడు బెన్-హర్.

అదే సమయంలో శిలువభారం వహించలేక నిస్సత్తువగా ఆ ఖైదీ తూలి క్రిందపడడం గమనించాడు బెన్-హర్. సహించలేకపోయినాడు అతడు.

చేతులలో ఉన్న తిర్జాను జనసమూహానికి దూరంగా నేలమీద పరుండబెట్టినాడు అతడు. రాజపథానికి సమీపంగా ఉన్న ఊటబావి దగ్గరికిపరుగెత్తినాడు. త్వరితంగా ఒక పాత్రనిండుగా నీరు చేదినాడు. దానిని చేతబట్టుకొని, ఆ ఖైదీచుట్టూ మూగిఉన్న వారందరిని త్రోసుకొంటూ అతని చేరబోయినాడు.

నేలకూలిన ఖైదీ తిరిగి లేచి నిలబడడానికి సహాయంగా మరల ఆ భారాన్ని వహించడానికి వీలుగా శిలువను పైకి ఎత్తుతున్నారు రోమన్ సైనికులు.

సైనికుల మధ్యనుంచి సందుచేసుకొని ఆ ఖైదీ వద్దకు వెళ్ళినాడు బెన్-హర్. అతనికి సమీపంగా మోకరించినాడు. తన చేతిలోని పాత్ర ఆ ఖైదీ నోటికి అందజేయడానికి ప్రయత్నించినాడు.


అంతలో ఒక సైనికుడు కోపంగా అరుస్తూ ఆ పాత్ర బెన్-హర్ చేతుల్లోనుంచి క్రిందపడిపోయేలా ఒక్క దెబ్బ కొట్టినాడు. పాత్ర పడి నీరు మట్టికలిసినది.

ఆ ఖైదీ తల పైకి ఎత్తి లిప్తమాత్రం బెన్-హర్ కళ్ళలోనికి సూటిగా చూచినాడు. బెన్-హర్ అందచేయడానికి ప్రయత్నించిన సహాయానికి కృతజ్ఞత తెలియబరచినాడు

జరిగిన కథ

క్రీస్తు ఉద్భవించిన తరువాత రెండు దశాబ్దాలకు...రోమన్ సామ్రాజ్యంలో చేరిన జెరూసలెమ్‌లో ఆంటోనియో దుర్గం సైన్యాధిపతి మెస్సాలా, జూడా ప్రజలను అణచి ఉంచడంలో బెన్-హర్ సహాయం అర్థించాడు. నిరాకరిస్తూ స్వాతంత్ర్యం దత్తం చేయమని కోరినాడు బెన్-హర్. బెన్-హర్ చెల్లెలు తిర్జా పొరపాటుకు శిక్షగా రోమన్ సైనికులు బెన్-హర్‌ను, మిరియమ్ తిర్జాలను నిర్బంధంలో ఉంచారు. బెన్-హర్‌కు శిక్ష విధించి గాలీ బానిసగా తిరియస్‌కు పంపారు. రోమన్ నౌకలకు మాసిడోనియన్ నౌకలకు జరిగిన యుద్ధంలో ఏరియస్ ప్రాణం కాపాడినాడు బెన్-హర్. ఏరియస్ అతనిని దత్తంచేసుకొన్నాడు. తరువాత జెరూసలెమ్‌చేరి, మెస్సాలాను కలుసుకొని, తల్లిని చెల్లెలిని విడుదల చేయమని కోరినాడు బెన్-హర్. వారు మృతిచెందారన్నాడు మెస్సాలా. షేక్ ఇల్డరీమ్ తరఫున మెస్సాలాతో రథాలపోటీలో పాల్గొన్నాడు బెన్-హర్. మెస్సాలా ఓటమి చెందినాడు. మరణిస్తూ, మిరియమ్, తిర్జాలు జీవించే ఉన్నారని, కుష్ఠరోగుల లోయలో ఉన్నారని బెన్-హర్‌కు తెలియజేశాడు.

జెరూసలెమ్ నగరం పొలిమేరలో ఒకానొక ఖైదీ శిలువను మోయలేక అడుగులు తడబడుతూ వెళ్ళడం చూచినారు బెన్-హర్ ప్రభృతులు.





కూలిన ఖైదీకి నీరు అందించాడు బెన్-హర్.

మూకగా అయినా సుస్పష్టంగా ఆ ఖైదీ ఆన చూపులో.

అంతే. రోమన్ సైనికులు మరల కొరడాలకు పని చెప్పినారు. బెన్-హర్‌ను అక్కడినుంచి దూరంగా తరిమివేసినారు.

ఖైదీలు, కాపలా ఉన్న సైనికులు, వింత తిలకిస్తున్న జనులు తిరిగి వధ్యస్థానానికి నడక సాగించారు.

మోపైన దెబ్బలు తిన్నాడు బెన్-హర్. రొప్పుతున్నాడు. అతని మనసు అల్లకల్లోలంగా ఉన్నది. ఆలోచనలకు స్థిరత్వం లేకుండా పోయినది.

బెన్-హర్ వెనుకకు తిరిగి తిర్జాను క్రింద పరుండబెట్టిన ప్రదేశం చేరుకొన్నాడు. తిర్జాను చేతుల్లోనికి తీసుకొని ఎత్తుకొన్నాడు. తల్లి మిరియమ్‌ను, ఎస్తర్‌ను వెంటబెట్టుకొని ప్రజా సమూహాన్ని అనుసరించాడు.

నరరూప రాక్షసులు అతిక్రూరంగా ఆ మహనీయుని శిలువ వేయడం తిలకించినారు వారు.

బెన్-హర్

మహాప్రస్థానసమయంలో శిలువ మీద ఉన్న ఆ తండ్రి "తండ్రీ, వీరిని మన్నించు; తాము చేసేది ఏమిటో వీరికి తెలియదు" అని పరమాత్ముని ప్రార్థించడమూ విన్నారు వారు.

అదే సమయంలో అక్కడికి చేరినారు అలెగ్జాండ్రియా వాస్తవ్యుడు గ్రీకు అయిన బాల్తజార్, సైమానడీజ్.

మూడు దశాబ్దాలుగా బాల్తజార్ ఏకాగ్రంగా సాగిస్తున్న అన్వేషణ అంతమైనది. అతని లక్ష్యం నెరవేరినది. భగవత్ సాక్షాత్కారం లభించినది. అతని జన్మ ధన్యమైనది.

భగవానునిపట్ల జరుగుతున్న అపచారాన్ని సహించలేకపోయినాడు అతడు. చూడనూ లేకపోయినాడు.

మోకరించినాడు బాల్తజార్.

"బెన్-హర్, స్వయంగా భగవంతుడే కనుక జోక్యం చేసుకోనకపోతే, అందునా వెంటనే జోక్యం చేసుకొని ఈ హింసాకాండ అరికట్టకపోతే, ఇశ్రేల్ నశిస్తుంది. మనకూ ఇంక మోక్షం లేదు" అన్నాడు అతడు.

"ఇకముందు మనం ఈ మహాత్ముని క్రీస్తు భగవానుడుగా సంస్మరించుకొందాము" అన్నాడు సైమానడీజ్.

భగవానుడు అవతారం చాలించిన క్షణంలోనే బాల్తజార్ ఇహలోకం విడిచినాడు.

నిరసన

క్రమంగా లోకాన్ని అంధకారం ఆవరించినది. ఝంఝామారుతం వీచినది ఆ ప్రదేశంలో.

బెన్-హర్ తనవారిని సురక్షితమైన ప్రదేశానికి తీసుకొని వెళ్ళాడు.

ప్రచండమైన గాలికి అల్లల్లాడిపోతూ ఉన్న చెట్లవంక చూస్తూ ఉండిపోయినాడు

ఆతడు. అయినా అతని కన్నులు దేనినీ చూడటంలేదు.

మానవకోటిని ఆవహించి మానవత్వాన్నే అంతంచేసిన క్రౌర్యంమీద, అన్యాయ్యం మీద, అసహనంమీద, ఆఖరికి ప్రతీకారం మీద కూడా అతనిలో అనంతమైన నిరసన భావం పెల్లుబికినది. దహించుకొనిపోయినది అతని మనసు.

విముక్తి

తుఫాను అణగిపోయినది. మరల క్రమంగా లోకంలో వెలుగు నిండినది.

తిర్జా ఆకస్మికంగా లేచి కూర్చున్నది. వణకిపోతూ ఉన్నదామె. చేయిచాచి తల్లి ముఖం తడిమి చూచినది తిర్జా.

"చూడండి! చూడండి!" వణకిపోయే కంఠంతో బిగ్గరగా అరచినది తిర్జా.

"జ్యూడా!" ఆవేశంతో పిచ్చికేక వేసినది ఎస్తర్. ఇంకా ఏమేమో చెప్పాలని ప్రయత్నించినది ఆమె కాని ఆమెగొంతు పెగల లేదు.

బెన్-హర్ గుండె మహావేగంగా కొట్టుకొనసాగినది. పట్టరాని ఆవేశంతో ముంగుకు ఒక్క అడుగు వేశాడు అతడు.

బెన్ హర్ తల్లి మిరియామ్ ముఖం స్వచ్ఛంగా ఉన్నది. తిర్జా గాత్రం కూడా స్వచ్ఛంగా కనుపిస్తున్నది. తిర్జాలో తిరిగి యౌవనం తొణికిసలాడుతున్నది. దుర్భరమైన యాతననుంచి కుష్ఠువ్యాధినుంచి క్షణమాత్రంలో విముక్తి చెందిన ఆ ఇరువురూ ఆనంద పారవశ్యంతో ఒండొరులను కౌగలించుకొన్నారు.

బెన్-హర్ గొంతు పెగలలేదు. మాటలకు అతీతమైన ఆనందంతో అతని హృదయం ఉప్పొంగి పోయినది.

కాని కరుణాస్వరూపుడైన భగవానుని వాత్సల్యానికి అవధిలేదని, పరమాత్ముని కరుణాపారమితి మానవకోటి ఊహకు అతీతమైనదని మాత్రం అతని మనసు అర్థంచేసుకొన్నది.

బెన్-హర్, ఎస్తర్‌ను వివాహం చేసుకొన్నాడు. కొలది సంవత్సరాలు ఆనందంగా గడిపినాడు. పిల్లలు కలిగినారు. అతని సంపద విశేషంగా వృద్ధిచెందినది.

క్రీస్తు భగవానుని బోధనలకు అనుగుణంగా జీవితయాత్ర సాగిస్తూ, అసహనద్వేషాలకు గురిఅయి ప్రాణాలు కోల్పోయిన అభాగ్యులు అసంఖ్యాకులు.

ఉపాధ్యాయుడు — ఒరేయి గోపీ, పక్షి తాను పెట్టిన గుడ్ల మీదఎందుకుకూర్చుంటుందిరా?

గోపీ —దానిదగ్గర కుర్చీ లేదు కాబట్టి!

—ఉమరేజా (మచ్చ బొల్లారం)


అట్టివారి అవశేషాలకు సముచితమైన సమాధులు ఏర్పాటుచేయడానికి శేషించిన జీవితకాలం అనంతమైన సంపద వినియోగించడానికి కంకణం కట్టుకొన్నాడు బెన్-హర్.

ఈ పవిత్ర కార్య నిర్వహణంలో అతనికి తోడునీడగా నిల్చినది అతనిఅర్ధాంగి ఎస్తర్.


—తూలికా భూషణ్

(అయిపోయింది)

(ఎమ్. జి. ఎమ్. సౌజన్యంతో)



అలెగ్జాండ్రియావాసి గ్రీకు బాల్తజార్ కలిసినాడు జెరూసలెమ్‌లో బెన్-హర్‌ను.



సంగ్రహ ఆంధ్రవిజ్ఞానకోశం రెండవ సంపుటాన్ని కేంద్ర విద్యాశాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఇటీవల హైదరాబాదులో ఆవిష్కరించారు.

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

పండగలు అటుంచి ప్రధాని లేకపోతే రాజధానిలో సెలవులే!

ఢిల్లీలో ఇది సెలవుల వారం (సెప్టెంబరు ఆఖరివారం). "దుర్గాపూజ"ను పురస్కరించుకొని ఈ వారంలో కేంద్ర ప్రభుత్వోద్యోగులకు రెండురోజుల పండుగ సెలవులు, ఒకరోజు ఐచ్ఛిక సెలవు లభించాయి.

వేతన నిర్ణయ సంఘం సిఫార్సుల అమలుకు పూర్వం, దుర్గాపూజ సందర్భంలో ఉద్యోగులకు మూడురోజులు సెలవు ఇచ్చేవారు. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సెలవుదినాల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉన్నా, ఈ సంఘం వెనుక ఉన్న సెలవులలో కొన్నింటిని తగ్గించి, రెండు "ఐచ్ఛిక సెలవులు" మంజూరు చేసింది.

అదీకాక, ప్రధానమంత్రి రాజధానీనగరం విడిచి వెళ్ళినప్పుడల్లా, న్యూఢిల్లీలో సెలవు దినంగానే ఉంటుంది. వారు ముందు వారంలో విదేశాలకు వెళ్ళారు.

ఒకవంక అస్సామీలు, బెంగాలీలు స్వల్ప విషయాలపై కీచులాడుకుంటూ ఉంటే, హిందీ సామ్రాజ్యవాదులు కేంద్రంలో తమ ప్రాబల్యాన్ని నిల్పుకునేందుకు జాగ్రత్త పడుతున్నారు. దక్షిణాదివారిని ఓదార్చడానికి ప్రధానమంత్రి అడపాదడపా చేసే ప్రసంగాలు వీరిని అట్టే బాధించటంలేదు. "హిందీ అధికారభాష" కావాలని పుష్కరం క్రితం ఓటు చేసినవారు, ఆపని చేయుటంలో వివేకాన్ని ప్రదర్శించినా, కొన్ని ప్రాథమిక సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది.

పార్లమెంటులో అధిక సంఖ్యాకులుగా ఉండే హిందీభాషావర్గంనుంచే ప్రధానమంత్రి ఎన్నికవుతారు. ఈ వర్గంవారు దేశం ఐకమత్యాన్ని నిల్పుకోదలిస్తే, ప్రధానమంత్రి దక్షిణాదివారి సంపూర్ణవిశ్వాసాన్ని చూరగొన్నవ్యక్తి అయి ఉండాలి. కాని ఇది ఏమంత ముఖ్యమైన విషయం కాకపోవచ్చు. నిజానికి హిందీ భాషావర్గంవారు దేశాన్ని పరిపాలించాలనుకుంటే, కనీసం ప్రస్తుతంలో వారికి ఏవిధమైన ఆటంకం లేదు. ఇది మొదటి సత్యం.

ఇప్పుడిక వాస్తవిక పరిస్థితిని పరిశీలిద్దాం. పండిత నెహ్రూ రెండు ఎన్నికలలో పోటీ చేయవలసి వచ్చింది. ఆయనకు అపారమైన ప్రతిష్ఠ, పలుకుబడి ఉన్నా, పోటీ లేకుండా ఎన్నిక కాలేదు. ఆయన అనుసరిస్తున్న విదేశీ విధానమో, ఆర్థికవిధానమువల్ల జరిగిందికాదు ఈ పోటీ. గోవధను నిషేధించటంపట్ల ప్రాతికూల్యమే దీనికి కారణం. శ్రీ నెహ్రూ, గోవును దానికర్మానికి దానిని విడిచిపెట్టారు. ఇప్పుడాయన గోవధ నిషేధాన్ని వ్యతిరేకించటంలేదు. దాదాపు దేశమంతటా, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో గోవధ నిషేధం అమలులో ఉన్నది.

అధికారంనుంచి తప్పుకోవాలని శ్రీ నెహ్రూ ఇంకా అనుకోటంలేదు. 1961

లో జరుగనున్న ఎన్నికలలో ఆయన పోటీ చేయవచ్చు. హిందీభాషావర్గం ప్రాంతంలోని నియోజకవర్గంనుంచి ఆయన ఎన్నిక అవుతారు. అందువల్ల శ్రీ నెహ్రూ ప్రభుత్వం, హిందీ సామ్రాజ్యవాదుల మెప్పును పొందేందుకు శాయశక్తులా పాటుపడుతోందంటే ఆశ్చర్య పడవలసిం దేమీలేదు.


* * *

ప్రభుత్వానికి చాలా రికార్డు ఉన్నది. వివిధ పత్రాలను హిందీభాషలోకి అనువదించడానికి కేంద్రప్రభుత్వం 10 వేలమంది ఉద్యోగులను నియమించింది. పారిభాషిక పదాల విషయమై సాగించిన పోరాటంలో హిందీ భాషేతరవర్గంవారు పరాజితులయ్యారు. హిందీభాషావర్గంవారు తమ తీర్మానాన్ని నెగ్గించుకున్నారు. దీనికి విరుద్ధంగా ప్రధానమంత్రి చేసే ప్రసంగాలు బురఖా మాత్రమే. శాసనంగా చెల్లుబాటయ్యేది తీర్మానమేననీ, బురఖా కాదనీ ప్రపంచజ్ఞానం ఉన్న ప్రతివారికి తెలుసు. ఈలోగా రాజ్యసభలో శ్రీ చౌహాన్, లోక్‌సభలో ఆయన సహచరుడు ఒకరు, కేంద్రప్రభుత్వం హిందీని అధికారభాషగా అమలుచేయ్యాలని ఒత్తిడి చేస్తున్నారు. వారివెనుక పలుకుబడిగల మంత్రులున్నారు. నిజానికి రాష్ట్రపతి హిందీభాషావర్గంవారి అగ్రనాయకుడు. గోవధ నిషేధం విషయంలోవలెనే ఇక్కడ కూడా ప్రధానమంత్రి అనుసరించే విధానానికి కొన్ని పరిధులు ఉన్నాయి. హిందీభాషా సమస్య ప్రాతిపదికపై ఈమారు ఎన్నికలు జరిగినట్లయితే ఆయన తలవంచవలసి వస్తుందేమో.

కేంద్రంలో హిందీని ప్రవేశపెట్టాలని ఏప్రిల్ 27-వ తేదీన రాష్ట్రపతి జారీచేసిన ఉత్తరువు ఆదేశిస్తోంది. ఈ ఆదేశాన్ని పురస్కరించుకునే విజ్ఞానశాస్త్ర, సాంకేతిక పారిభాషికపదాల నిర్ణయానికి ఒకస్థాయీ సంఘాన్ని ఏర్పాటుచేయటం జరిగింది.

* * *

మనదేశంలో పరిస్థితులు ఇలాఉండగా వేరొకవంక నార్వేలో ఇంగ్లీషు భాషా బోధనకు ఒక విశిష్టమైన పద్ధతిని గతవారంలోనే ప్రవేశపెట్టారు. రైలుబండ్లలో బోధన సదుపాయాలు కలిగించటమే ఈ కొత్తపద్ధతి లక్ష్యం. నార్వే విద్యార్థుల వయోజన విద్యా బోధనసంస్థ దీనిని రూపొందించింది. ఉదయం గం. 6-40 కి ఐడ్స్‌వోల్ నుంచి ఓస్లోకు బయలుదేరివెళ్లే బండిలో ఇంగ్లీషు భాషాబోధన ఏర్పాటుచేశారు. ఓస్లోలో పనిచేసే కార్మికులు ప్రయాణకాలంలో తమ కాలాన్ని వృథాచేసుకోకుండా, ఈసదుపాయాలను వినియోగించుకుంటున్నారు. ఉపాధ్యాయుడు స్వయంగా బ్లాక్‌బోర్డు, సీమసున్నం ముక్కలు తెచ్చుకుంటాడు. విద్యార్థులకోసం రైల్వే అధికారులు ఒక ప్రత్యేక రైలుపెట్టెను ఏర్పాటుచేశారు. ఈపద్ధతి



చిత్రకారుడు—జె. రాముడు (మద్రాసు)

విజయవంతంగా కొనసాగితే మిగతా రైలు మార్గాలలో కూడా దీనిని ప్రవేశపెట్టవచ్చు.

నార్వే ఒక స్వతంత్రదేశమనీ, దానికీ ఒక భాష ఉన్నదనీ మనకు ఇంతకుమునుపు తెలియకపోవచ్చు. వెనుక ఒక డేనిష్ రాకుమారుడు ఆంగ్లవనితను వివాహం చేసుకున్నాడు. నార్వేకు అలాంటి అనుబంధం కూడా ఏమీలేదు. అయినప్పటికీ, ఈ నాడు —అంటే 1960 లో-అక్కడ ఇంగ్లీషు బోధనకు తరగతులు ఏర్పాటయ్యాయి.

అంతేకాక, ఇంగ్లీషు భాషను నేర్చుకొనడానికి జపాన్, రష్యా, చైనాదేశాలలో కూడా ప్రజలు గట్టిగా ప్రయత్నిస్తున్నారంటే మనకు విచిత్రంగా కనిపించవచ్చు.


ఇక మనదేశం సంగతి. ఇంగ్లీషు భాషను ధ్వంసం చేయడానికి ఇదివరకే అష్టమైన ప్రయత్నాలు జరిగాయి. వివిధ రాష్ట్రాల మంత్రులు సమావేశమైనప్పుడు, ఐక్యరాజ్య సమితి ఫక్కీలో దుబాషీల ద్వారా తమ ప్రసంగాలను అనువదింపజేసుకోవలసిన సమయం అట్టే దూరంలో లేదనిపిస్తోంది. హిందీ భాషావర్గం వారి పుణ్యమా అని భారతదేశం ఐక్యరాజ్యసమితి స్వరూపం ధరించబోతోంది.

* * *

డా॥ పి. ఎస్. దేశ్‌ముఖ్ మళ్లీ తమ సొంత డబ్బా వాయించుకోటం ప్రారంభించారు. వెనుక శ్రీ ఎ. పి. జైన్ ఆయన నోరు నొక్కేశారు. శ్రీ ఎస్. కె. పాటిల్ మాత్రం డా॥ దేశ్‌ముఖ్ ప్రచారోద్యమాన్ని పట్టించుకోటం లేదు.

ఇటీవల కొన్ని వారాల క్రితమే డా॥ దేశ్‌ముఖ్ ఆకలిని పారద్రోలటానికొక ఉద్యమం ప్రారంభించారు. గాంధీ జయంతి సందర్భంలో "వన్యమృగ సంరక్షణ" వారోత్సవం జరిపారు. ఒకవంక ఈయన ఈ ఉత్సవం జరుపుతుండగానే వేరొక వంక రాష్ట్ర ప్రభుత్వాలు మద్యనిషేధంవల్ల తమకు కలిగిన నష్టాన్ని పూడ్చుకునేందుకు క్రమబద్ధంగా అడవులను నరికించివేస్తున్నాయి.

డా॥ దేశ్‌ముఖ్‌కు ఉత్సవాలపైన ఉన్న శ్రద్ధ, అడవులపైన లేదు. వ్యవసాయ శాఖ సహాయమంత్రిగా, అడవుల స్థితిగతులను గూర్చి తెలుసుకోవలసిన బాధ్యత ఆయన మీద ఉన్నది. ★



అక్టోబరు
13న
విడుదల
MAV PICTURES
ఎం.ఏ.వి. పిక్చర్స్‌వారి
మాంగల్యం
రచన
ఆచార్య ఆత్రేయ
దర్శకుడు
B.S.నారాయణ
రాజశ్రీ విడుదల
BHARATH STUDIO



ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి 'మాబాబు'లో నాగేశ్వరరావు, ఎం. ఎన్. రాజం.

వార్తాభరణం



తమిళంలో విజయవంతమై ప్రజాదరణ పొందిన "భాగపిరివినై", "పడిక్కాద మేదై" చిత్రాలు తెలుగులో నిర్మించడానికి శ్రీ సారథి స్టూడియోస్ (హైదరాబాద్) వారు చేసిన సన్నాహాలు పూర్తి అయినాయి. నటులు ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, ప్రభృతులు షూటింగులలో పాల్గొని వచ్చారు.

*　　*　　*

"పార్థివన్ కనవు" (తమిళం) చిత్రం తెలుగులోకి నరసరాజు అండ్ కంపెనీవారు అనువదిస్తున్నారు. వైజయంతీమాల, జెమినీ గణేశన్ ప్రముఖ పాత్రధారులు.

*　　*　　*

విక్రమ్ ప్రొడక్షన్స్‌వారు శరవేగంతో నిర్మిస్తున్న సాంఘికచిత్రం (పేరు పెట్టలేదు) విక్రమ్ స్టూడియోస్‌లో ముస్తాబు చేసుకుంటున్నది. నవ(యువ) నటుడు రమణమూర్తి, జమున ప్రధానపాత్ర ధారులు.

శ్రీ రంగా ప్రొడక్షన్సువారు 'విధివిలాసం' పేరిట ఒకచిత్రం నిర్మిస్తున్నారు. ఇతివృత్తం సాంఘికం. దర్శకుడు యువకుడు శ్రీ నందనరావు. జమున, జగ్గయ్య - నాయికా నాయకులు. చిత్రం విడుదలకు తయారయింది.

*　　*　　*

అంజలీ పిక్చర్సువారి (ఋ) ఋణానుబంధం చకచకా పూర్తి అవుతూంది. నాగేశ్వరరావు, అంజలి, రేలంగి, గిరిజ, హరనాథ్, మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రం నిర్మాత, సంగీత దర్శకుడు శ్రీ ఆది నారాయణరావు. దర్శకుడు వేదాంతం రాఘవయ్య.

*　　*　　*

ఎం. ఎ. వి. పిక్చర్స్‌వారి "మాంగల్యం" తయారయింది. అక్టోబరు 13 న విడుదల అయినది. కాంతారావు, రామకృష్ణ, దేవిక, రాజశ్రీ, నటించారు. సంగీతం కె. వి. మహాదేవన్, దర్శకుడు సత్యం.

చిత్ర భారతం

"చెల్లమ్మా! చెల్లమ్మా! నామాట వినమ్మా. తలుపు తియ్యమ్మా" అని అంటూ తలుపుతట్టాడు అతడు. అతని కంఠస్వరంలో నిస్పృహ, విసుగు స్ఫుటంగా కనిపించాయి. కొస్తంత దిగులు, విచారంకూడా మిళితమయ్యాయి. తలుపు తెరుచుకోలేదు. లోపలఉన్న చెల్లమ్మ బయటకు రాలేదు. అతడు తన ప్రక్కఉన్న ఒక ముగుదవైపు చూచి "నీవైనా చెప్పమ్మా వింటుందేమో!" అని దీనంగా అడిగాడు. "అలాగే బాబుగారు" ఆమె గద్గదకంఠంతో సమాధానం చెప్పింది ఇంతలో "కట్, కట్" అని అంటున్న డైరెక్టరుగారి మాటలు వినిపించాయి. ఆ దృశ్యం అంతటితో పూర్తి అయింది. మరి కొన్ని నిమిషాలకు రెండవ దృశ్యం చిత్రీకరణ ప్రారంభమైంది.

ఆమె తలుపుదగ్గరగా నిల్చునిఉన్నది. "యాక్షన్" అని డైరెక్టరుగారి ఉత్తరువు జారీ అయింది. కెమెరా ఆమెకు దగ్గరగా వచ్చి ఆగింది. తన మృదువైన చేతితో మెల్లగా తలుపుతట్టుతూ "తలుపు తీయండమ్మా! నామాట వినండమ్మా. ఈ పెళ్ళికి ఒప్పుకోకండమ్మా. మీకే కనుక నా అంత చెల్లెలు ఉంటే మీరు ఈ పెళ్ళికి ఒప్పుకునేవారేనా" అని పొంగివచ్చే దుఃఖాన్ని ప్రయత్నంమీద ఆపుకుని, అనునయంగా అంటుంది ఆమె. మనస్సులోఉన్న బాధ, ఆందోళన ఆమె ముఖకవళికలలోను, నిలుచున్న తీరులోను ప్రతిఫలించాయి. ఆభరణాల ఆడంబరం ఏమీలేకుండా మనిషి మామూలుగాఉన్నది. ఆ ఇల్లు మహాసౌధం కాకపోయినా చూడముచ్చటగా ఉన్నది.

అతడు రేలంగి, ఆమె గిరిజ. ఈ దృశ్యాలు రెండు శుభోదయా ప్రొడక్షన్స్‌వారు ఓం ప్రథమంగా తీస్తున్న చిత్రంలోనివి. పేరు ఇంకా పెట్టలేదు. ఇతివృత్తం సాంఘికం. శ్రీ గోపీనాథ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అంజలి, రామారావు, రేలంగి, గిరిజ, కె. వి. ఎస్. శర్మ ప్రభృతులు నటిస్తున్నారు. స్టూడియో పారమౌంట్.

★

సితారా పథంలో

సంగమ ఘుమఘుమలతో సరికొత్త జానపద చిత్రాలు

అసహజమైన అందానికీ, కలి ఆ అందం గించే ఆనందానికీ, ఆ ఆనందం కురిపించే అర్థానికీ జానపదుల కట్టుకథల్లో కట్టుకు పోయినంత చోటు దొరుకుతుందని సినిమా వవుల అభిప్రాయం. ఆ అభిప్రాయం మార్చు కోవలసిన అవసరం మూకీనుంచి టాకీవరకు ఈ నాటివరకూ ఎక్కడా ఎవరికీ కలగలేదని తెలిసిన పి. వి. వి. యస్. యమ్. ప్రొడక్షన్సువారు, దర్శకుడు జంపన భట్టి విక్రమార్క చిరకాలం నిర్మించి ఇటీవ విడుదల చేశారు. పత్రికలవారికి ఈ చిత్రం అక్టోబరు 8 వ తేదీన ప్లాజాలో ప్రదర్శించారు.

చలనచిత్ర నిర్మాణం కళ అనే రోజులు వెనకపడి పరిశ్రమ అనే రోజులు ముందుకు వచ్చిన ఈ రోజుల్లో 'నయ్యి వంకరడొంకలయినా తిప్ప కథని కంచికి చేర్పించు'అనేది ఒక బాక్సాఫీసూత్రం. జానపదం నిర్మించి, ఆటలు పాటలు, ట్రిక్కులు కదంతొక్కించి కైపెక్కించే సన్నివేశాలు కల్పించి జనం మీద విసిస్తే ఆ జనం అంతా ధనం గా మారి మన నాళ్ళయిపోతారనేది అనుభవం.

భట్టి విక్రమార్క

విక్రమార్కుడి మార్కు కథలు వినోదం కోసం కాదు. అవి పుట్టింది విజ్ఞానంకోసం. వాటిలో వేడీ, వెలుగు రెండూ ఉన్నాయి. దేశభాష లన్నిటిలోను వర్ధిల్లిన కథాసాహితికి శోభ చేకూర్చినవి కట్టుకథలు. ఈ కట్టుకథల్లో రసపట్టుఅయిన కథావస్తువులు కస్తూరి ఘుమాయిస్తూ వుంటాయి.

అవి నాటకాలాడినా, తెరకు అనువదించినా నటనకు కావలసినంతచోటు దొరుకుతుంది. నాటకీయతనిండిన ఈ నాటక కథలన్నీ ఏదో సందేశం కడుపులో పెట్టుకున్నవే. వీటిని చలనచిత్రాలుగా రూపొందించదలచిన వ్యాపారకుశలులు ఆ సందేశం అదృశ్యంకాని రీతిని అంటే విజ్ఞానం మింగివేసే వినోదం పుట్టించకుండా చిత్రీకరిస్తే ఉభయతారకంగా ఉంటుంది.

భట్టి,విక్రమార్కుడు అనే రాజకుమార సోదరులు చేసిన ప్రతిజ్ఞలు, దేశాటనాలు, యుద్ధాలు, తంత్రాలు, సాధించిన విజయాలు ఈ చిత్రంలో వారికి నచ్చిన పద్ధతిగా చెప్పారు.


విక్రమార్కుడుగా ఎన్. టి. రామారావు, మాంత్రికుడుగా ఎస్.వి.రంగారావు, అంజలి చక్కగా నటించారు. రేలంగి గిరిజల హాస్యం అందుకు తోడుగా ఉంది.

కాగా పొట్టేళ్ళ యుద్ధం, క్రౌంచపము చిరుతపులి పోరాటం కథానాయకి సాహసకృత్యాలు, భేతాళుని ఘనకార్యాలు, బాగునా, యి. క్లయిమాక్సులు మరీపాడుగై కథ బరువైపోయింది.


చిత్రంలో గల ఆకర్షణల్లో అయస్కాంతం సంగీతం. సంగీత రచయిత పెండ్యాల నాగేశ్వరరావు కట్టిన బాణీలు అలరింపులై అందంగా వున్నాయి. చందమామ పాట చల్లగా వెన్నెలలా ఉంది. మాంత్రికుడి మందిరంలో జావళీ, కుచలకుమారి నృత్యగీతం, ముఖ్యంగా చెప్పుకోదగినవి.

వా చింతకాయ పచ్చడి లేని తెలుగు కొంపలూ, మాంత్రికుడు లేని జానపద కథలూ ఎక్కడా కనిపించవు. ఆ పాత (ముసుర) చింతకాయ పచ్చడిమీద, ఈ జానపద కథలమీద మక్కువ నానాటికీ ఎక్కువ అవుతూంది తెలుగు'వాళ్ళ'కి కేవలం వాళ్ళనే కాక (తెలుగు) 'వీళ్ళ'ని కూడా రంజింపచేసే ఉభయజనమనోభిరామం 'ఘుం' పచి త్రీకరించిన భట్టి విక్రమార్క.

బాక్సాఫీసూత్రాలన్నీ బట్టీ పెట్టి కళాసేవగాంటి కల్లమాటలు కట్టిపెట్టి ఫక్తు 'జనంకోసం మనం — మనం కోసం ధనం' కాబట్టి అంగుకోం పట్టుపట్టి భట్టి విక్రమార్క (రస) పట్టుదలగా జనరంజకంగా నిర్మించారు. ★



డి. బి. యన్. 'పెండ్లిపిలుపు'లో కన్నాంబ, రామారావు, గిరిజ.



త్వరలో
వస్తూంది!
అగ్రశ్రేణి కళాకారులతో
కనులపండుగగా, వీనులవిందుగ
తయారవుతున్న కమనీయ చిత్రం
లలిత కళానికేతన్
సమర్పణ
భక్త జయదేవ
రచన సముద్రాల
సంగీతం రాజేశ్వరరావు
కళ గోఖలే
ఛాయ వెంకట్
దర్శకత్వం పి.వి.రామారావు
పర్యవేక్షణ రామకృష్ణ
నిర్మాతలు కె నారాయణరావు & జి.పరంధామరెడ్డి
FLOOD LIGHT

సినీ శిఖరాలు



"దీపావళి"! ఈ నాలుగు అక్షరాలలోని అర్థం ఏదైనా, ఆ నాలుగు అక్షరాల పదాన్ని విన్నా, కన్నా నామనస్సు తీయనితలంపులతో, ఆనందంతో తృప్తితో నిండి పోతుంది. 1957సంవత్సరపు నాటిదీపావళియే దీనికి కారణం. మాఇంట్లో ఎన్నో దీపావళులు చేసుకున్నాం. కానీ యీ దీపావళిని నేను మరచిపోలేను. అవును. నాజీవితపు బాటనే మార్చేసిన శుభ దినం. ఆ దీపావళినాడు నేను మొట్టమొదటిసారిగా హీరోయిన్‌గానటించినచిత్రం'మురంగాళి' విడుదల అయి విజయవంతం కాకుండా ఉండివుంటే ఈనాడు వేలకొలది ఆంధ్ర, తమిళ అభిమానుల అభినందనల్ని అందుకునే అదృష్టం నాకు కలిగేది కాదేమో! కారణం ఆ చిత్రంలో హీరోయిన్‌గా నటించబో తున్నానని తెలిసినప్పుడు నేను ఒకనిర్ణయం చేసుకొన్నాను. ఈ చిత్రం విజయవంతం అయితేనే వేరేచిత్రంలో నటించాలి. లేకపోతేమా నాన్నగారి కోరికప్రకారం పైచదువు చదవాలి అని. మా నాన్నగారికి నేను సినిమాలో నటించటం ఏమాత్రం ఇష్టంలేదు అందులో సేలంవెళ్ళడానికి అసలే ఇష్టపడలేదు. కాని బ్రహ్మరాత తప్పదుగా! ఆచిత్రం విజయం కావటమే కాదు. ఉత్తమ చిత్రంగా సర్టిఫికేటును కూడా అందుకుంది.

ఇవన్నీ నానిర్ణయాన్ని మార్చడమే కాదు.నటిగా,సినిమాతారగా గొప్ప పేరు ప్రతిష్టలు సంపాదించితీరాలనే పట్టుదలకూడా నాలో ఏర్పడింది. అప్పటుదలే ఈనాడు వేలకొలదిఅభిమానుల అభిమానాన్ని సంపాదించిపెట్టింది.

దీనికంతకూ కారణమయిన ఆచిత్రంలో నటించడానికి నేను పడ్డ అవస్థలు అనుకుంటూంటే ఏదో తమాషాగా వుంది. అవన్నీ గుర్తుకొస్తున్నాయి.

ఆచిత్రంలో నేను మొట్టమొదట వాంప్ వేషానికి బుక్ చేయబడ్డాను. హీరోయిన్ పద్మిని. కాని ఆవిడ రష్యాకెళ్ళడం చేత నాలుగు నెలలవరకూ షూటింగు జరగడానికి వీల్లేనిపరిస్థితిఏర్పడింది.అంతకుముందు ప్రారంభించిన చిత్రం సంపూర్ణ రామాయణం కూడా సగంలో ఆపి వేయబడింది. ఇప్పుడు ఈ పిక్చరయినా మొదలుపెట్టకపోతే చిత్ర నిర్మాణం దెబ్బతింటుందని, ఎలాగయినా మొదలుపెట్టాలని ప్రయత్నాలు మొదలు పెటారు. పద్మినికిబదులు వేరేనటికోసం వెతుకుతున్నప్పుడు ఎం. ఎ. వి. నిర్మాత ఎం. ఎ. వేణుగారు నేను నటించిన 'వరుడు కావాలి' చిత్రం చూడటం జరిగింది. ఆమరుసటిరోజు మా ఇంటికి కబురొచ్చింది. వాంప్ వేషం కాదని హీరోయిన్‌గా నటించబోతున్నానని. కాని నాకుమాత్రం కొత్త భయమేసింది. నేను హీరోయిన్‌గా నటించగలనా అని. అంతశక్తి నాలో ఉందా అనిపించింది. కానీ వాళ్ళతో ఏమీ చెప్పలేదు. హీరోయిన్ అనగానే నాలో ఎక్కడలేని నీరసం వచ్చింది. మొట్టమొదటిసారిగా కెమెరాముందు నిలబడ్డప్పుడు కూడా నేను అంత భయపడలేదు. సేలం వెళ్ళాం. షూటింగు మొదలుపెటారు. మొదటిరోజు మేకప్-టెస్ట్ తీశారు. సెట్లోకి వెళ్ళేసరికి గుండెల్లో దడ మొదలెట్టింది. స్టిల్స్‌కే ఈపరిస్థితిఅయితే రేపుప్రొద్దున్న నోరుతెరిచి సంభాషణలు చెప్పడం ఎల్లాగా అనిపించింది. నాపరిస్థితి చూసి నామీద నాకే జాలేసింది. నన్ను నేనుగా ఎందుకింత బాధపడు తున్నానా అని అనిపించింది. ఈ ఆలోచనల్లో వుండగా డైరెక్టరుగారు నన్ను అందరికీ పరిచయం చేశారు. కాని నామనస్సంతా మరుసటిరోజు జరగబోయే షూటింగు గురించే ఆలోచిస్తోంది. నాకు హోటలు కెళ్ళేసరికి జ్వరంవచ్చింది.ప్రొద్దున్నే లేవలేకపోయాను. డాక్టరు వచ్చి మందిచ్చారు. అట్లాగే షూటింగుకు వెళ్ళాను. ఇంతకూ నాఅదృష్టం కొద్దీ ఆకాల్ షీట్సులో వేరే ఆర్టిస్టు లెవరూ లేరు. అయినా నాదడ తగ్గలేదు. డైరెక్టరుగారు సీను వివరించారు. ఒకవేళ అలా అర్థం కాదేమోనని కొంతమంది నటీమణులను

సావిత్రి

ఉదాహరణగా చెప్పారు. అలా చేయాలి అని ఉత్సాహపరిచారు. ఇవన్నీ ఏం పని చేయలేదు. పైగా ఆయన ఉదాహరణ ఉపయోగపడకపోగా నేను చేయగలిగింది కూడా చేయలేకపోయాను. ఆ మరుసటిరోజు ఒక పాటను చిత్రీకరించాలి. ప్రియుని తలచుకొని పాడటం. అసలే గొడవగా ఉంటే ఎం. ఎ. వి. లో ఎవరో కొత్త ఆర్టిస్టు నటిస్తూందట చూడాలని సేలంలోని పెద్దలంతా వందమందికి తగ్గకుండా వచ్చేశారు. ఇహ నా పరిస్థితి మీరే ఊహించుకోవచ్చు. నేను ఒకవైపు డాన్సు చేస్తున్నా నా దృష్టి మాత్రం వచ్చినవాళ్ల మీదే వుంది. ఎవరైనా నవ్వుతున్నారా; ఎగతాళి చేస్తున్నారా. అని చూడటానికే సరిపోయింది. ఇక డైరక్టరుగారు మొహంలో ఇంకొంత మొహబత్ కనిపించాలమ్మా అని అంటూన్నారు. సరే, నాలోని భయాన్ని దాచుకోలేక నేను అవస్థపడుతూంటె మధ్య డైరక్టరుగారొకరు. నాకు ఇంటికెళ్లిపోదామనిపించింది. అదీ చెప్పడానికి కూడా భయమే. ఆఖరికి ఎలాగో ఆ సెట్సు వర్కు ముగిసింది. రష్ చూపారు. ఎం. ఎ. వి రష్ చూసి నన్నేమీ అనలేదు. డైరెక్టరుగారికి మాత్రం ఏదో చెప్పారు.

తమిళ దేశంలో ప్రమీల అని అనడం చాలా అరుదు. పైగా తమిళంలో రెండు అక్షరాలు కలిపి పలికే శబ్దం తక్కువ. గనుక నన్ను అందరూ పరిమళం, పెరిమళ అని ఏవేవో అనేవారే గాని, నన్ను ప్రమీల అని తమిళంలో ఒక్కరు కూడా ఇంతవరకు పిలవలేరు. పైగా అది చెప్పడానికి కష్టపడే వాళ్లు. వాళ్లకి నా పేరు వెంటనే గుర్తొచ్చేది కాదు.

నేను ఒకరోజు ఏదో తమిళ పత్రికలో తిరగేస్తుంటే నా బొమ్మ కనిపించింది. కాని వెంటనే తెల్లబోయాను. చిత్రంక్రింద పేరు నాది కాదు ప్రమీల అని లేదు. "దేవిక" అని వ్రాసిఉంది. నాకు ఒకప్రక్క విచారం, రెండోప్రక్క పత్రికవారిమీద చెప్పలేనంత కోపం వచ్చింది. మరి నా బొమ్మవేసి ఎవరి పేరో వేయడమెందుకు?

నాకు అర్థం అయింది. దేవిక హీరోయిన్‌గా నటిస్తోంది. నా వేషం మారింది అని.

నాకు ఉక్రోషం వచ్చింది. మా అమ్మ నన్ను సముదాయించి పర్వాలేదులే. ఏ వేషమయితే ఏం. ఆ వేషాన్ని బాగాచేయి. మంచి పేరు తెచ్చుకో అన్నారు. 10 గంటలకు స్టుడియోనుంచి పిలుపువొచ్చింది. వెళ్లాం.

ఆఫీసురూంలో కూర్చోబెట్టారు. ఎం. ఎ. వి. గారు వచ్చారు. ఆయనకు మనస్ఫూర్తిగా బదులు చేయలేకపోయాను. ముళ్లమీద కూర్చున్నట్టు సోఫాలో తలవంచుకు కూర్చున్నా. నా కళ్లముందు ఓ పత్రిక ఉంచబడింది. అందులో నేను చూసిన స్టిల్లే దానికి అదే పేరు "దేవిక" ఉంది. దాన్ని చూడగానే నాకు ఏదోలా అయిపోయింది.

ఆయన మా అమ్మగారితో అంటున్నారు. "ఈ పేరు మీ అమ్మాయికి బావుంది కదూ. మీరేమీ ఆలోచించకండి జాతకాన్ని చూసే పేరు పెట్టాం. చూస్తుండండి మీ అమ్మాయి అదృష్టం ఎంత గొప్పగా ఉంటుందో" ఒక్కసారిగా నన్ను ఎవరో కదిపినట్టు అయింది. తలెత్తి ఆయన్ను చూశాను. నా కళ్లలో నీళ్లు తిరిగాయి.



ఇహ అవుట్‌డోర్ షూటింగ్ వచ్చింది. యుగళగీతం అది. ఎలా అంటే సైకిలుమీద హీరోయిన్‌ను ఎక్కించుకొని హీరోగారు షికారు బయలుదేరుతారు.

సైకిలుమీద ఎక్కడానికి చచ్చేనంత భయం. నా చిన్నతనంలో మా యింట్లో ఎక్కడికైనా బయటకు వెళ్ళాలంటే ఒక పెద్ద గొడవ. నేను ఏ బండిలో ఎక్కినా కాస్త జోరుగా పోతే గోల చేసేదాన్ని. బండి జోరుగా పోతే నా కడుపులో ఎవరో చేయి పెట్టి కెలికినట్టు వుండేది. పైకి ఎగిరి పోతున్నట్టు అనిపించేది. ఆ జబ్బు పెద్దదాన్నయింతరువాత కూడా నన్నొదల్లేదు. సైకిల్లో వెనుక సీట్‌లో కూర్చోవడం అసలే అనుకోని విషయం.

ఈ షూటింగుకు ముందు నాతో ఏం చెప్పారంటే నాలుగురోజులు అలవాటు చేయిస్తాం అని. కాని ఉన్నట్టుండి షూటింగు అన్నారు.

ఇహ అవుట్‌డోర్ ఎక్కడంటారేమో నడిరోడ్డుమీద. అవుట్‌డోర్ అంటేనే జనం గుమిగూడుతారు. ఇహ రోడ్డుమీద అంటే చెప్పాలా. మూలిగే నక్కమీద తాటికాయ పడినట్టు. మొదటిది నాలోని భయం. రెండోది సైకిల్ మీద భయపడకుండా ఎలా కూర్చోవాలా అని. మూడోది అవుట్‌డోర్‌లో ప్రేమఘట్టంలో నటించడం నాకు ఇదే మొదటిసారి. అన్నీ సిద్ధం చేసి రిహార్సలు చేయాలి అన్నారు. అమ్మబాబోయ్. నేను సైకిల్ మీద ఎక్కను అని మొండికేశాను. ఎంతో ధైర్యం చెప్పి బలవంతంగా సైకిలు మీద ఎక్కించారు. అంతే సైకిలు ఒక గజం దూరం కూడా వెళ్లిందో లేదో నేను సైకిల్ పోతున్నదను భయంతో చక్రంలోకి కాలుదూర్చాను అంతే క్రింద దూకులో నిల్చింది. సైకిల్ మీద లేను. క్రింద దూకుతున్నప్పుడు దెబ్బ తగులుతుందేమో అనే భయంకంటే సైకిల్ మీద కూర్చోవడానికి భయం వేసింది. నా గుండెకాయమాయం అయిపోయినట్టు అనిపించింది. నాకడుపులో ఏదో గొడవ గొడవగా ఉంది. మళ్లీ ఎలాగో నన్ను ఒప్పించి ఆ షాట్స్ అన్నీ తీశారు. క్రింద పడిపోవటంలో కాలు బెణికి వారం రోజులుదాకా షూటింగుకు వెళ్లలేకపోయాను. ఈ పాటే ఆ పిక్చర్లో ప్రజాదరణ పొందింది. నన్ను ఎక్కడ చూసినా ఈ పాట పాడేవారు. ఆ పిక్చరు విడుదల అయిన తరువాత ఇప్పటికి నేనెప్పుడైన అవుట్‌డోర్ షూటింగ్ కోసం అరవ ఊళ్ల ప్రక్క వెడితే కార్లో వెళుతున్నప్పుడు సైకిల్ మీద డబుల్స్‌లో పల్లెటూరి హీరో హీరోయిన్లు కనిపిస్తారు. ఆ వూళ్లలో అది ఫాషన్‌గా కూడా తయారయింది.

సినిమా తారాపథంలోకి నా ఆశయ శిఖరాలపైకి ఆరోహించాలనే కొండంత ఆశ, తగిన పట్టుదల నాలో ఉన్నా నాలో పేరుకుపోయిన భయం, బిడియం, ఈ రెండూ నన్ను అడుగు సాగనిచ్చేవి కావు. వెలుగు చీకటులకు దీపావళి నాడు జరిగే సంఘర్షణ నా ఆశలకు భయాలకు జరిగింది. ఇంకా జరుగుతున్నది.

నటిగా నా జీవితం వెలుగునీడల బాటని ఇంతవరకు సాగింది. తొలినాటి అనుభవాలు ఎన్నటికీ మరపురానివి. మరువరానివి. కళాలక్ష్మి కాపురంవుండే సినీసోపాన గోపురం ఎక్కాలని నా చిన్ననాటికోరిక. ఆ కోరిక నాలో లేకపోతే ఈ సాధనే వుండేది కాదు. జయాపజయాలు చవిచూస్తూ ముందుకు సాగేదాన్ని కాదు.

నా జీవితంలో భయం అమావాస్య. కాని అందులోనే ఆశాజ్యోతులు వెలిగించుకుంటున్నాను. నా ఆశలే నా దీపాలు. నా సాధనే నా దీపావళి. నా విజయం నా పండుగ. ★



దీపావళి సినీవాళి

రేలంగి వెంకట్రామయ్య

అన్ని పండగలూ అందంగానే వుంటాయి. ఆ సంగతి నేను చెప్పక్కర్లేదు. కాని మళ్ళీ చెప్పొచ్చేదేమిటి?

దీపావళి పండగమాత్రం మాంఛి చలాకీగా వుంటుంది. చమక్ గా చురుక్ గా వుంటుంది. చమత్కారంగా భలే 'విట్టీ'గా వుంటుంది.

నే నింత బుల్లోడుగా వున్నప్పణ్ణించీ దీపావళంటే తెలుసు. బాగా తెలుసు. చిన్నప్పుడు సీమరపాకాయ్ రాప్‌మంటే రార్మని కేర్‌మని బావురు మనేవాణ్ణి. గుండెల్లో రండోళ్లు మోగేవి. చమటలు పట్టేవి. అంతా నా వంక చూసి నవ్వేవాళ్లు.

అదేం ఖర్మోగాని ఇప్పటికీ అంతా నావంక చూసి నవ్వేవాళ్ళే. అసలింతమంది నవ్వేవాళ్లుండ మట్టే నేనూ ఉంటున్నాను. అదిపటిస్ బ్రాకెట్సు.

టపాకాయ్‌లు

ఇన్ని పండగల్లో సయ్యా - ఒక్కటి ఇంత హుషార గా ఉండదు. జోర గా బేజార్ గా వుండదు. ఏవో ఇన్ని అప్పచ్చులో బావచ్చులో మస్తుగా తిని మత్తుగా కొత్తబట్టలు కట్టుకుని కూర్చోటంతప్ప వేరే పండగలకి వెలగబెట్టేదేమీ ఉండదు:

దీపావళి అలాగా? అలావచ్చిపోతుందా అలాగ్గా? చచ్చు అసలు దీనిముందు అన్ని పండగలు దండగలే. అయితే ఓటి. దండగ దీనికే ఎక్కువనుకోండి. ఎంచేతంటే (చేతంటే అంటే చేత్తో అనటం అనికాదని అనుకోమని మన మనవి! హాస్యనటులుకూడా అనేది నోటితోనే) దండగఅంటె డబ్బు తగలెట్టడం. మరి ఈ పండక్కేగా ఆ పనిచేసేది! పదిరూపాయల నోటు పట్టుకుని దాన్ని మతాబాలు, చిచ్చుబుడ్లు, సిసింద్రీలు, సీమటపాకాయలు, ఆటంబాంబులు కింద పావుగంటలో మార్చి రెండురోజులు ఎండబెట్టి అయిదునిముషాల్లో తగలబెట్టడం. మోజుతో మోతగా తగలపెట్టడం మరి ఈపండక్కేగా. మరిదంతా దండక్కేగా అంటే అంటారుగాని ఇది తగలబెట్టడం కాదు-వెలగబెట్టడం. ఎటుచూసినా వేడి, వెలుగు. అదే దీపావళి. అమావాస్యలోనూ, జీవితమనే అమావాస్యలోనూ కావలసింది. (షరా: ఈ రెండో దానికి హాస్యనటుడు అనే టపాకాయ్ కూడా చాలా అవసరం.)

ప్రతి పండక్కీ మన్లో మనమే ఆనందించుకోవాలి. మనింట్లో మనమే పిండివంటలు చేసుకుతినాలి. కొత్తబట్టలూ అంతే. ఎవరికివారికే పండగలూ దండగలూను. కాని దీపావళి నలుగురికీ కలసి పండుగ—కన్నుల పండుగ — కాసుల దండుగ — కాంతులు నిండగా!!!

దివాలి సినీవాలి

నేను సినీవాలి

ఫరవాలేదు నాకూ కవి(పి)త్వం వొచ్చు.

ఇదీ దీపావళి అంటే దివాలీ-అమావాస్య అనగా సినీవాలి. హిందీ సంస్కృతం అవసరంకదా (బ్రతికుండగా ప్రభుత్వంతోనూ, ఈ తరో త్తరా చావలోకానికిపోతేను ఇటు హిందీ అటు సంస్కృతం చానా అవసరం ఒక్కరవ్వ తెలుగువిడచి సాము చేస్తాను. నేను సినీవాలి. వాలికి నానారా లున్నయ్యని వెనకంటికిమాగురువుగారు చెప్పేవోరు. ఆ నానార్థాల్లో ఒకటి మనకు సగోత్రీకం. అందుకే సినీలోకంలో నన్నే వాలి అంటారు. తెలుగులో తికోని తిప్పి చదూకుంటే (నేనెదురూగా లేనప్పుడు) నాకు దానికీ భేదం లేదంటారు మీరే. హాస్యాన్ని కోతిశాస్త్రులనే ప్రబుద్ధులు (వితిన్ బ్రాకెట్సు) ఇంకా వున్నారుగదండీ. అందుకే తికోని తిప్పి నామీద ప్రయోగిస్తారు.

రాం, రబేల్

మరి ఆరోండోమాలుంద చూడండీ. దాని తోక తెగ్గోయ్యి- దాన్ని తెలుగులో దీపావళి అంటారు. ఈ తెరకుమారులు (అంటే ఉత్తరాదివాళ్లు) దాన్ని దివాలీ అంటారు. వాళ్లు దీపావళికే వాలం (తోక) తగిలించి వాలి (తికో)ని చేశారు. ఆవేళ చిన్నా పెద్దా వాళ్లూవీళ్లు అంతాకలిసి కొంపలు కిష్కింధ కింద మార్చేస్తారు. సాయంకాలానికి లంకా దహనం నాటకమాడినంతపని చేసేస్తారు. దీపావళి పండగ "కిష్కింధకాండలా" వుంటుంది. అన్నిపండగల్లా పెద్దమనిషి తరహాగా, మర్యాదగావచ్చి కొత్తబట్టలు కట్టబెట్టి చక్కాపోదు. ఓపదిరోజులు ముందు నుంచే "రాం-శోం-త బేల్-ఢం—ఢన్ జాయ్" మంటూ నిప్పురవ్వలు దూస్తూ చెవులు బగలగొడుతూ పిల్లల్నీ, ఆడపిల్లల్నీ (కొందరు పెళ్ళయినవాళ్లని (మన్లోమాట)కూడా) గాభ్రాపెట్టి కాపురమనిపిస్తుంది. నిప్పులు తొక్కిన సదరు మాసగా త్రీకులకుమల్లేఅంటే డొంకతిరక్కుండా వుంటే కోతులు అన్న మాట దటీస్ వున్నమాటే చిందులు తొక్కుతుంది. ఇది చాలామంది పెద్దవాళ్లకు నచ్చదు. డబ్బును తగలెట్టడం 'ఛచ్ఛా' అనుకుని వుంకో ణాటపాసులు గొనుగోవాలని కొడుకో - మన బాడో గొణుగుతే 'గేంయ్'మని సీమరపాకాయల్లా పేల్తారు. దిగాలుపడి ఎగా దిగా డబ్బు దగాదుంపెతెగా-సెగా పొగా చిఛ్ఛియ్యిదేం వేలం వెర్రి'అని తిట్టిపోసుకుంటారు. పట్టుగా పొగాకు దట్టించి గట్టిగా చుట్టించి నట్టింట ముట్టించి చుట్టల్ తగలబెట్టడంమాత్రం దగా కాదు - సెగా లేదు పొగారాదు గామోసు. అదేం ప్రవ్వోత్తికాదు పాడుకాదు. వాక్ మని డోకు - హబ్బ - కళ్ళు తిరిగేవికారం పొడుచుట్ట టపాకాయ్ మజా చుటపాకాయ్ కేం తెల్సు (కాశీ కేమి తెల్సు నైకోయానాలి పిస్సు) ఊరికే అన్నారా? అహాఁ అన్నారంట?

నా చిన్నతనంలో (చాలా బుద్ధిమంతుణ్ణిలెండి) అంధా నన్ను మంచోడనేవోళ్లు. బుద్ధుడు కన్న నన్నో ఆకు ఎక్కువ చదివించేవాళ్లు. అంటే నాకో అక్షరం ఎక్కువ తగిలించారు. సాక్షాత్తూ బుద్ధుడుకన్న కూడా 'ప్రబుద్ధుడూ' అనేవాళ్లు.

టెక్నికలర్ టాకీ

పై శేలంగిరీశం లెక్చరంతా కసాబుసా మసా ఏవిటోయ్ అంటే—సిని-మా భాష మాని మీ భాషలో...

దీపావళి టెక్నికలర్ సినిమా. పంచరంగుల వాలుగాను సినిమాలో చమక్ గావుంటుంది. అందమైన హీరోయినిలాగా వుంటుంది. పువ్వొత్తులు కాలుస్తుంటే అందమైన ఆడపిల్లలు తియ్యగా విశాలంగా నవ్వుతున్నట్టుంటుంది. ఇవి పువ్వొత్తులా నవ్వొత్తులా అనిపిస్తుంది. (ఆఫ్‌కోర్సు ఆ పువ్వొత్తుల పొగకి ఇస్సూ వాకిస్సూ గంధకంకంపు. అయినా దోమలూ మొదలైన విషకీటకాలు (నల్లులు కూడా, ఛస్తయ్యని నేను కనిపెట్టాను).

మరోపాయింటు. అన్నిపండగలూ మూకీలు - అవి చాలా పాతకాలంవి. అప్పటికి నేను తెరపాటుపలేదు. అంటే తెరమీద పడలేదు. చప్పుడులేకుండా చప్పిడిగాఉండే పండుగలు తతిమ్మావి. చప్పుడుపండుగ దీపావళి. టాకీ పండగ దీపావళి. ఒక్కమాటలో టెక్నికలర్ టాకీ' దీపావళి.

నేనూ బియ్యేలూ

కిందటి దీపావళిరోజుల్లో నేను బెజవాడ వెడుతున్నాను. మధ్యలో కొందరుస్టూడెంట్సు నేనున్న పెట్టెలోకి(కాళీవుంది!) ఎక్కారు. అయ్యలంతా బియ్యేలు. నమస్తేమన్నారు. మన్నాను. ఏదో ఆమాటా యీమాటావచ్చి 'యూహూ మీరు సినిమాల్లో నటించకూడదండీ' అన్నారు.

'ఏంంంంం' అన్నాను నీరసంగా.

'మీరు పనికిరారండీ' అన్నారు.

'ఎంచాత' అన్నాను.

'మీనటన లేహాచాలు. హాస్యానికి మీరు పరిహారు. మేం రంగంలో దిగాలి. మేం నటించాలి' అన్నారు.

ఓ అయిదు నిమిషాలు నేనేం మాట్లాడకుండానే పారిపోయినయ్.

ఆరోనిముషంలో "ఖోడదు" అన్నాను.

"నాయన్లారా! మీరు నటించకోడదు. నటించలేరు. మీ వల్ల కాదు. అయినా అది నటనకాగు" అని నచ్చచెప్పాను. వాళ్లకు నచ్చలేదు. చచ్చుగా చచ్చేస్ట్ పాసిబుల్ గా వుంది మీ(రో)వాదన అన్నారు.

వాదనలో నాకు నమ్మకం. కళ్లనీళ్లు లేకుండా కేవలం డైలాగులు, అర్గుమెంట్లు చెప్పడం వాదన. అవిమాని ఊహులకన్నీళ్లు కార్చెయడం రోదన. బాలానాం రోదనం బలం. పెద్దానాం వాదనం బలం; అందుకని వాదించాను. "నాయన్లారా నేను పనికిరాకుండాపోయేది స్టూడియోపనికి- రాకుండాపోయినప్పుడే. హనుమంతుడు మార్కు పిచ్చి వేషాలు కాదు హాస్యం. షేక్స్పియర్ నాటకంలో 'క్లౌన్' చేసేదీ, సర్కస్ బఫూన్లు చేసేది కానే కాదు హాస్యం. దానికి కావలసింది ఊరికే వళ్ళు హూనం చేసుకోడం కాదు. దానికి ఎమోషన్ (మియర్ మోషన్ లాభంలేదు.) పెర్సనాలిటీ, సెంసెన్సు (ఎహం వీటికి తెలుగు మీరే చెప్పుకోవాలి) కావాలి. అప్పుడే వాడు సినీ'వాలి.'

తెలుగు హాస్యం

మీదారిలో మీది ముందడుగు, నా దారిలో నాది. ఓయ్యేలు చదివారుగానీ-ఏం లాభం మా మేనలుడు నాడు - సరిగ్గా ఇంతోంటాడు. అయిదడుగులు. 'లెట్టస్సు నాన్‌తో చెప్పి ఫస్టు గోటూ మాంటో(డ్రా), అండ్ దెన్ను రిటర్ను.. ఇదింగ్లీషా తెలుగా! 'పందిర్మిందా చొప్పకట్టా భైస్ దూడాక్కి డాల్ దేవ్' భాష పిసుకేగి పోతోంది. మనం బియ్యేలం. బి. ఎ. అంటే "బొత్తిగా, అన్యాయం."

ముందు ఇంట గెలవండి తరవాత రచ్చ. మీ చదువు మీరు సార్థకం చేసుకోండి. ఎహనైనా కామ్‌రాజ్ నాడార్‌ను సహారా ఎడారికి ప్రైంమినిష్టర్ చేయకండి.

తెలుగు హాస్యం హాస్యరీతులన్నిటిలోకీ అందమైంది. మన హాస్యం సూచనామాత్రంగా ఉండి చక్కలిగింతలు పెడుతుంది. అంతేకాని మూతులూ ముక్కులూ ఆడించి మోటుగా వికారంగా ఉండదు. ఉంటే అది తెలుగుహాస్యం కాదు. వికారం కాదు మన హాస్యం చమత్కారం. అది ప్రదర్శించడానికి ప్రతిభ కావాలి. అది లేకపోతే మనిషి వాలి. దివాలి. కానీ సినీవాలి కాదు.

మన తెలుగురంగంలో హాస్యం ఏనాడూ దెబ్బతినలేదు. నాజూగ్గా ఎంతో చక్కగా వర్ధిల్లుతూంది హాస్యం, హాస్యకళాలక్ష్మి సేవలో ఈ దీపావళి దీపాలతోరణాలన్నీ నాకు గర్వకారణాలుగా ఉన్నాయి. దివాలీ సినీవాలి (దీపావళి అమావాస్య) శుభసమయంలో డబ్బు ధారాళంగా తగలపెట్టే ఎపరిశెతనైన టెక్నికలర్ టాకీ వారు ప్రదర్శించమని అందరికీ నా వినతి-నా దీపావళి కోరిక. ★

తన చల్లని చూపులతో నా జీవితాశయాలను పండించిన దేవి అంటేను, నా బ్రతుకు బాటను తీర్చిదిద్దిన నా కన్నతల్లి అంటేను నాకు అపారమైన భక్తి ప్రపత్తులు, ప్రేమ ఉన్నాయి. వీరి ఆరాధనలో జీవితం ధన్యం అయిందని ఆనందిస్తాను. నా దేవి సన్నిధిలో నన్ను నేను మర్చిపోతాను.

అందుకనే అన్ని పండుగలలోను దసరా నాకు ఇష్టమైన పండుగ. ఆ పండుగ అంటే నా ఆనందం చెప్పడానికి వీలుకాదు. మా ఇలవేల్పు కాళీశ్వరీదేవిని ఆ పదిరోజులు ఆరాధించటం మా ఆచారం. పచ్చని మామిడి తోరణాలతోను, రంగురంగుల ముగ్గులతోను, రకరకాల దీపాలతోను మా ఇంటిని శోభాయమానంగా అలంకరిస్తాం. చూచేవారికి, మాకుకూడా, పెళ్ళివారి ఇల్లువలె ఉంటుంది. బ్రాహ్మణులు వేదోక్తంగా పూజలు, పునస్కారాలు చేయిస్తు ఉంటారు. కుటుంబంలో ఎవరినోట విన్నా దేవీస్తోత్రాలే వినిపిస్తూ ఉంటాయి.

ప్రతి దసరా పండుగ నా అభ్యుదయానికి మరింత దోహదం కలిగిస్తుందని నా విశ్వాసం. అసలు ఈ పండుగ ప్రత్యేకించి నా కోసమే వస్తుందా? అన్నంత ఆనందంగా ఉంటుంది నాకు. ఈనాడు నన్నింత అభివృద్ధిలోకి తీసుకొని వచ్చింది నా దేవేనని నా నమ్మకం.

దసరాను తిరుముకొని వచ్చే దీపావళి పండుగ అన్నా నాకు ఎంతో సంతోషంగా ఉంటుంది. రంగురంగుల దీపాలంకరణలతో కళకళలాడే ఇళ్ళు, వాకిళ్లు ఎవరిని మాత్రం రంజింపచేయవు? కొత్తబట్టలు కట్టుకొని, బాణాసంచా కాలుస్తూ, హుషారుగా గడుపుతాం ఆరోజంతా. ప్రతి దీపావళికూడా నా జీవితంలో వినూత్న జ్యోతులను ప్రసరింపజేస్తుందనే తీయని తలపులతో ఉల్లాసంగా ఉంటాను.

చలనచిత్ర పరిశ్రమలో నా ప్రవేశానికి మా అమ్మగారే కారకురాలు. జెమినీవారు తీస్తున్న "వీరకుమార్"లో అప్పుడామె నటిస్తున్నారు. ఆమెను చూడటానికని నేను మద్రాసు వచ్చాను. చలనచిత్రాలలో నటించాలనే ఆసక్తి నాలో ఆనాడు అజ్ఞాతంగా ఉన్నా, అప్పుడు వచ్చింది మాత్రం అందుకోసం కాదు. తీరా మద్రాసు వచ్చిన తరువాత శ్రీ కె. శివరావు నన్నొకసారి చూడటం తటస్థించింది. అప్పుడు వారు "పరమానందయ్య శిష్యులు" తీస్తున్నారు. నన్ను ఆ చిత్రంలో నటించమని అడిగారు. మా అమ్మగారు కూడా నన్ను ప్రోత్సహించారు. నాలో సహజంగా ఉన్న ఆసక్తికితోడుగా, ఈ అవకాశం, ప్రోత్సాహం లభించేసరికి, నేనూ ఒక నటిని కావాలనే అభిలాష, పట్టుదల నాలో ఏర్పడ్డాయి. నాటినుంచి నేటివరకు ఈ అభిలాష, పట్టుదల ద్విగుణీకృతం అయ్యాయి కాని తగ్గలేదు. ఆ కారణంగానే ఎన్ని ఆటంకాలు వచ్చినా, నిరుత్సాహపడకుండా నిరంతరమైన సాధన చేసి ఈనాడీ స్థితికి రాగలిగాను. నాయీ కృషి ఫలప్రదం కావడానికి నా దేవి చల్లనిచేయి లేకపోలేదని నా విశ్వాసం.

నటిగా నేను సరిహద్దులేవీ నిర్మించుకోలేదు. ఇలాంటి పాత్రలు ధరించరాదు, అలాంటివి మాత్రమే ధరించాలి, అని కట్టుబాట్లు విధించుకోలేదు. అన్నిరకాల పాత్రలు వంటించి ఒప్పించాలనేదే నా ధ్యేయం. అదే నా అభిలాషకూడాను. ఈ లక్ష్యానికే నా సాధనను అంకితం చేశాను. ఏ వేషం వేసినా బాగా నటించగలదన్న అభిప్రాయం మీకు కలుగటమే నాకు ఆనందం. నా కృషి ఎంతగా సఫలమైనదీ మీరు నాయందు చూపుతున్న ఆదరాభిమానాలే చాటుతున్నాయి. ఇందుకు నా హృదయపూర్వక కృతజ్ఞత తెల్పుతున్నాను.

దేవి జ్యోతిరూపంలో ఉంటుందని చెప్తుంటారు. దసరా పండుగలకు ఆమె శోభతో దేవిరూపంలో వెలసి, దీపావళి నాటికి జ్యోతిరూపమై వెలుస్తుందేమో. నామటుకు నాకు దీపావళి దీపాలన్నీ నా దేవి చల్లని చూపులు మధురమందహాసాలు— ఆ తల్లికి నేను సమర్పించిన పూజాపుష్పాలు.

ఇక, నటిగా నాకు పనికిరాని పాత్రఅంటూ లేదు. ఏపాత్రఅయినా సరే సమానంగా గౌరవిస్తాను. నటించాలని అభిలషిస్తాను.

నటిగా నేనెంత ఉన్నతికయినా వెళ్ళాలని ఉన్నది. అందుకు నాదేవి, నన్ను ఆశీర్వదించాలి.

ఈ ఆశీర్వచనాలు సహృదయులయిన ప్రేక్షకుల అభిమానం రూపంలో ఉంటాయని నాకు తెలుసు. ★

దేవీ పూజ



గిరిజ

రమా సుందరి

పౌరాణికాలం పోయి సాంఘికాలం వచ్చి నట్టే వచ్చి జానపదాలు పాడుకుంటూ మళ్లీ పౌరాణికలకే దారితీసిన ఇటీవలి చిత్ర చరిత్రలో ఒకరకం యమకంతో గమకంతో కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది 'రమాసుందరి'.

ఈ సినీ రమాసుందరి రమా (రమి) సుందరి కావడానికి అందరిచేత నిన్ను వర్ణింప 'త'రమా సుందరీ అనిపించుకోనడానికి చేసుకోవలసిన ముస్తాబులన్నీ చేసుకుంది. ఆట, పాట, మాట ధాటిగా నేర్చింది అయితే కొన్ని శ్రుతి అక్కడక్కడ మించింది. ఆమె పాడిన కర్ణాటక సరిగమలు వాద్యాడంబరంతో వీనులలరించినా, కొంత వీటి చేతాగకు చేదోడు వాదోడుగా దోసు తీసినా, మొత్తంమీద తెర సన్నిహిత జనప్రియం కాదగిన అంశాలు కొల్లగా ఉన్నాయి.

మణిభద్రుడు (కాంతారావు) అనే యక్షుడు త్రికరణశుద్ధిగా మిత్రవింద (గిరిజ) అనే యక్షిణిని ప్రేమిస్తాడు. ఆమెను పరిణయమాడాలనుకుంటాడు. కాని ఒకరోజున కాశీ విశ్వనాథ ఆలయంలో పూజకోసం పోయి అక్కడ తన నాట్యంతో అందచందాలు పారబోస్తున్న రమాసుందరి (కృష్ణకుమారి)ని చూసి పరవశ అయి ఆమెను అతి గాఢంగా ప్రేమించి స్నేహం చేసుకుంది. తిరిగి యక్షలోకం రాగు యక్షుడు లక్ష యక్షప్రశ్నలు తనను తనే వేసుకుని మిత్రవింద రాని కారణం ఎక్కడవుందో వెతికా లని భూలోకం సాడు. రమా మిత్రవిందల గాఢ స్నేహం తనకు ద్రోహంక్రింద మారిందని దురపిల్లి, రమ ఊహాదేహం చిత్రించుకుని రమారమి అలాటికన్యనే వెదకి పరిణయమాడాలని బయలుదేరిన యువరాజు విజయశీలు (రామకృష్ణ) నికి ఉపదేశంచేసి పాదలేపం అనుగ్రహించి ఆ రాకుమారి అంతఃపురానికి వ్యవరోపకారచింతతో 'చాద్వీకా చాంద్' రెపస్యం మిదుగా పంపి చిత్రగతిని కథ నడిపిస్తాడు. అక్కడ విజయశీలుడు తన మాయ చిత్రాన్ని వున్నుంచి వస్తాడు. ఆ చిత్రగవు చిత్రం వచ్చినట్లు వాటలుగుప్పి ప్రేమవాతం చెప్పి మాయమప్పి రాకుమారిని వలలో వేసుకుంటుంది దాంతో రాకుమారి విజయశీలుని గాఢంగా ప్రేమిస్తుంది. తమ స్నేహంలో పెళ్లే వద్దనుకున్న మిత్రవిందను మరచిపోతుంది

ఈ జరిగినదంతా పసిగట్టిన మిత్రవింద తనను ప్రేమించే మణిభద్రుణ్ణి కోపించి, తనను మరచిన రమను శపించి గట్టి పట్టుదలబట్టి రమా విజయశీలుర దాంపత్యం విడదీయాలనే కత్తి పడుతుంది.

ఆమె యీ పగ పట్టకపోతే కథ రసపట్టులో పడి, మాంత్రికులూ, మంత్రదండాలూ మాయలూ, మూకనాట్యాలూ, యుద్ధాలూ, ఎలగుబంటి పెద్దపులీ హోరాహోరీ పోరాటాలు తారాపథంలో ప్రయాణాలూ, మొదలైన సినిమా నగలు పెట్టుకునేది కాదు ఈ రమాసుందరి. కాలక్షేపానికి కావలసినవన్నీ వున్న సాంకేతిక విలువలు సంతరించుకున్న చిత్రం రమాసుందరి.

రమాసుందరిగా కృష్ణకుమారి, మిత్రవిందగా గిరిజ, కొండజాతి పిల్లగా రాజశ్రీ రాణించారు. కాంతారావు హుందాగా వుండి దర్శనీయుడుగా వున్నాడు. రామకృష్ణ, కె. వి. యస్. శర్మ, హేమలత, ఎం. వి. సుబ్బారావు (జూనియర్) కూడా నటించారు. మీనాకుమారి, బాలకృష్ణల హాస్యం అతిరాలా శ్రుతిమించింది.

ఛాయాగ్రహణం శబ్దగ్రహణం బాగుంది. సుస్వరాల దక్షిణామూర్తి సంగీతం గాయకుల కంఠాలకు, వాద్య పరికరాలకు జరిగిన పోటీ పందెంలా వుండి, స్వర రాగ లయ సంగ్రామం అనిపించింది. తోలి పాట మోహనంలో మంచి యమకంలో నడిచింది. సంగీతంలో అలనాటి బాలరాజు, కథలో మొన్నటి చంద్రహారం ఒక్కసారి తొంగి చూస్తాయి. దర్శకుడు శ్రీహున్సూర్ కృష్ణమూర్తి.

శ్రీ ఎస్. భావనారాయణ నిర్మించిన ఈ చిత్రానికి కామెరా ఎం. ఎస్. వేణు, కళ గోడ్ గాంకర్, మాటలు మద్దిపట్ల సూరి, పాటలు శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు నిర్వహించారు. ★


త్వరలో విడుదల!
రాజకపూర్ సమర్పించు
జిస్ దేశ్మే గంగా బహతీహై
సంగీతం: శంకర్_జైకిషన్
నవయుగ
R.K FILMS
NVKR

పండింట దీపావళి!

దీపావళి దేశమంతా సరదా పడే పండుగ. కన్నడ ప్రాంతంలోనూ వినోదాలు వేడుకలు జరుపుతారు. కన్నడ ప్రాంతంలో ఈ ఋతువులో మెట్ట ధాన్యాలు కొన్ని చేతికి అందివస్తాయి. అటుకులు పేలాలవంటివి త్వరగా జీర్ణమయ్యే వాటితో పిండి వంటలు చేస్తారు. వాటిలో ముఖ్యంగా కలవారులేని వారు చేసేవి రెండింటిని మాత్రం తెలుపుతున్నాను.

ఇవేమిటంటే (1) వేయించిన అటుకుల ఉండలు (2) పప్పుల చిణ్ణీ పలక.

1. వేయించిన అటుకుల ఉండలు


రెండు పళ్ళు వడ్లు నానబోసి ఆరబోయాలి. తరువాత వాటిని వేయించి అటుకులుగా దంచి బాగా చెరిగి శుభ్రపరచాలి. ఈ దంచిన అటుకులను ఇసుకలో పోసి బొరుగు బొరుగుగా అయ్యేట్టు వేయించుకోవాలి వేగినాక ఇసుక లేకుండా బాగా చెరగాలి జల్లించుకోవాలి.

2 అరసోలల వేరుశెనగ కాయలు, ½ సే. పప్పులు, ½ సే. కొబ్బెర (తురుము), 2½ పలం జీడిపప్పు, వేరు వేరుగా వేయించుకోవాలి. 3 పావుల బెల్లం ముదురు పాకం పట్టాలి. తరువాత వేయించుకున్న పదార్థములన్నింటిని (వేరుసెనగలను పప్పులుగా చేయాలి) అటుకులతో కూడా పాకములో వేసి బాగా కలపాలి. ఏడెనిమిది ఏలకాయలను పొడిచేసి వేయాలి బాగా కలిపిన పిమ్మట వేడిలో పట్టెడు పట్టెడు ప్రమాణంలో ఉండలు చేయాలి. ఇది చాలా రుచిగా ఉంటుంది. కొందరు తమాషాకోసం ఓ చిన్న సైజు గ్లాసులో ఉండలుగా చేయని పొడిని వేసి బాగా అదిమి దానిలో అగరువత్తులు పెట్టి కొత్తగా వచ్చిన దీపావళి అల్లుడి మర్యాదార్థం పక్కన పెడ్తారు.

2. పప్పుల చిణ్ణీ పలక

2 సేర్ల వేయించిన సెనగపప్పులను రాళ్ళు మట్టి పెడ్డలు లేకుండా శుభ్రపరచి ఇంట్లోనే పిండికొట్టాలి. పిండిని ఓ గ్లాసులో కొలచి పెట్టుకోవాలి. సేరు కొబ్బెర తురుము, ½ సేరు ద్రాక్ష, పావుసేరు జీడిపప్పు (ముక్కలు) పావు సారపప్పు అన్నింటిని, బాణలిలో ఓ పావు నెయ్యివేసి ఎర్రగా కాగిన తరువాత వేసి బాగా వేయించాలి. పప్పుల పిండిని గూడా కొంచెం దోరగా వేయించాలి. ఒక సేరు చక్కెరను పాత్రలో వేసి కొద్దిగా నీళ్ళుపోసి తీగ పాకం పట్టాలి. పాకం వచ్చినాక పిండిని వేసి కలపాలి. పిమ్మట నేతిలో వేయించిన ద్రాక్షు మొదలగు వాటిని ఈ పాకంలో వేయాలి. బాగా కలిపి నెయ్యి రాసిన ఒక పళ్ళెములో గుమ్మరించండి. పది నిమిషాలు అయ్యాక శుభ్రముగా నున్న అట్ట కొంతతో మైసూరుపాకును కోసినట్లు దీనిని ముక్కలుగా కోయాలి. ఇది చాలా రుచిగా ఉంటుంది.

—వి. సుచరిత.



వస్తూంది!
సుప్రసిద్ధ వీరచరిత్ర
భానుమతి · పద్మిని
రాగిణి · ఋష్యేంద్రమణి
ఎం.జి.రామచంద్రన్
కృష్ణా పిక్చర్స్ వారి
దేసింగురాజు కథ......
మాటలు·పాటలు
శ్రీశ్రీ
సంగీతం
పామర్తి
శ్రీ ఫిలిమ్స రిలీజ్
BAKTHA


చదరంగం:

సంకేతాలు; నోటింగ్ పద్ధతి

ఇటీవల నీల్ (ఫేజర్, లేవర్ తో వింబుల్డన్‌లో ఆడినఆటలోని మెళుకువలు ఇప్పుడు మనం చూసి ఆనందించలేము కాని, మాస్కోలో బాట్విన్నిక్ తో మైఖేల్ తాల్ ఆడిన ఆటలోని అందం చూసి ఆనందించగలం. అంటే టెన్నిస్ ఆటను కించపరచటం కాదు; చదరంగం ఆటలోని ప్రత్యేకతను తెలియజేయటమే అవుతుంది. అదెలా సాధ్యపడుతుందంటే ఈ ఆట ఆడేవారు వేసే ప్రతి ఎత్తు ముందుగా దానికి నిర్దేశింపబడిన కాగితం (స్కోర్ షీట్) పై వ్రాయాలి. ఆతరువాతనే బోర్డుపై జరపాలి. ఈ ఆటకు బోర్డుపై కాయలను జరపటము ఎంతముఖ్యమో, అలాజరిపే ముందు ఆవివరాల్ని వ్రాయటముకూడా అంతేముఖ్యం. దీనినే "నోటింగ్" అంటారు. దీనినిబట్టే ఆటసాగినక్రమము మొదటినుండి చివరివరకు చూడగలుగుతాం. అది ఒక రికార్డుగా తయారవుతుంది. ఆ 'నోటింగ్' చేసే పద్ధతి ఇప్పుడు తెలుసుకుందాం.

బోర్డుపైనుండే కాయల కేటూ తలకొక పేరుండి కాబట్టి, ఇంక ఆ బోర్డుకుగల 64 గళ్ళకు ఒక్కొక్కదానికి ఒక్కొక్క 'గుర్తు' పెట్టుకుంటే—ఏది ఎక్కడనుండి ఎక్కడకు జరుపబడుతుందో చెప్పవచ్చు. ఆ వివరాలను సాంకేతిక అక్షరాలలో వీలైనంత చిన్నదిగా చేసి కాగితంపై వ్రాసుకోవటమే 'నోటింగ్' చేయటం. ఈ గుర్తులు పెట్టుకోవటంలో రెండుపద్ధతులు ప్రస్తుతం అమలులోఉన్నవి. మొదటిది ఇంగ్లీషు పద్ధతి. రెండవది జర్మను పద్ధతి. ఇప్పుడు అంతర్జాతీయంగా అనుసరింపబడేది నిర్దుష్టంగా కనపడేది ఇంగ్లీషు పద్ధతి. రెండవ [illegible] ఎక్కువగా 'ప్రాబ్లెమ్స్'లో ఉప[illegible]చుకుంటూఉంటారు. ఇంగ్లీషుపద్ధతి ననుసరించి తెలుగులో చెప్పుకొందాం మనం.

సులభంగా అర్థం గావ[illegible]నికి ఒక [illegible] బోర్డును మీముందుంచుకోండి. బోర్డు ఈ విధంగా ఉండేట్లు చూచుకోండి-మీముందు ఎడమనుంచి కుడికి, మొదటివరుసలోని చివరి గడి తెల్లదై ఉండాలి. అలాఉంచి కాయలన్నీ బోర్డుపై అమర్చండి. తెలుపు ఎడమనుండి కుడికి ఇలా ఉంటుంది. మొదటిగడిలో ఏనుగు (రూక్) దానిప్రక్కన వరుసగా గుఱ్ఱము (నైట్), శకటు (బిషప్), మంత్రి (క్వీన్), రాజు (కింగ్) మళ్లీ శకటు, గుఱ్ఱం, ఏనుగు. రెండవ వరుసంతా బంట్లు (పాన్స్) ఉంటాయి. దీనికెదురుగుండా నల్లబలం ఈ విధంగానే అమర్చాలి. ఇక్కడ ఒకటి గుర్తుంచుకోండి. తెలుపు రాజు కెదురుగుండా నలుపురాజు ఉంటుంది. (భారతీయ పద్ధతిలో రాజు కెదురుగా మంత్రిఉంటుంది). అంటే తెల్లరాజు నల్లగడిలోను, నల్లరాజు తెల్లగడిలోను ఉంటాయి.



ఈ విధంగా అమర్చిన దానినిబట్టి బోర్డుపై గల గళ్ళను 'గుర్తు' పెట్టుకోవాలి. 'ఏనుగు' ఎదురుగా (నిలువుగా) ఉన్నదంతా "ఏనుగువరుస"గా ఎంచుకోవాలి. అలాగే గుఱ్ఱంవరుస, శకటువరుస, మంత్రివరుస, రాజువరుస, మళ్ళీ శకటు, గుఱ్ఱం, ఏనుగువరుసలు వస్తాయి. రెండు ఏనుగులు, రెండు గుఱ్ఱాలు, రెండు [illegible]యి కాబట్టి ఆ రెండింటిమధ్య [illegible] వాల్సి వచ్చినప్పుడు మాత్రం-మంత్రివైపు ఉన్నవాటిని 'మంత్రి ఏనుగు', 'మంత్రి గుఱ్ఱం', మంత్రి శకటు' అని, రాజువైపు ఉన్నవాటిని "రాజు ఏనుగు", 'రాజు గుఱ్ఱం', 'రాజు శకటు' అనీ వ్యవహరించాలి. ఇకపై "వరుస"లలో ఒక్కొక్కదానిలో 8 గళ్లు ఉంటాయి. వాటిని 1 నుండి 8 అని చెప్పాలి అ[illegible] మొదటి 'వరుస' క్రింద నుండి పైకి 'ఏ 1, ఏ 2, ఏ 3...ఏ 8" అని. 'ఏనుగు'ను సంక్షిప్తంగా 'ఏ' గా 'నోటింగ్'లో ఉపయోగించాలి. అలాగే అన్నిను (గు 1—గు 8, శ 1-శ 8, మ 1-మ 8, రా 1-రా 8, శ 1-శ 8, గు 1-గు 8, ఏ 1-ఏ 8) అయితే ఫలానా ఏనుగు అనో, ఫలానా గుఱ్ఱం అనో నిర్దిష్టంగా చెప్పవలసి వచ్చినప్పుడు "మ ఏ 1" లేక "రా ఏ 1" అని చెప్పాలి.


నలుపువైపు కూర్చున్నవారు కూడా సరిగా ఇదేవిధంగా అనుకోవాలి. అనగా తెలుపు "మంత్రి 8" అయిన గడి నలుపు "మంత్రి 1" అవుతుంది; తెలుపు "మ 1" అయినగడి నలుపు "మ 8" అవుతుంది. అలాగే అన్నీ.

ఇప్పుడు బోర్డుకుగల గళ్లను, బోర్డుపై కాయలను పూర్తిగా 'గుర్తు' పెట్టుకోగలిగారు. ఇక ఎత్తులు వేసేటప్పుడు ఎలా వ్రాసుకోవాలో చూడండి. మీరు తెలుపు ఆడుతూ మొదట రాజుముందున్న బంటును రెండుగళ్లు ముందుకు జరుపుదామనుకున్నారనుకోండి. అప్పుడు దాన్ని ఈ విధంగా వ్రాసుకోవాలి (1) బంటు-రాజు 4 (దీనినే సంక్షిప్తంగా "బ-రా 4" అని వ్రాసుకోవాలి). అనగా రాజు వరుసలోని బంటు అదేవరుసలో నాల్గవగడిలోకి జరుపబడినది అని. తరువాత నలుపు మంత్రివైపు శకటు ముందున్న బంటును రెండుగళ్లు ముందుకు జరపాలనుకోండి-దాన్నీ విధంగా వ్రాసుకోవాలి. "బంటు-మంత్రిశకటు 4" (సంక్షిప్తంగా బ-మ శ 4) అని. అప్పుడు (స్కోరు షీటు) వ్రాయవలసిన కాగితంపై ఈ విధంగా ఉంటుంది "(1) బ-రా 4; బ-మ శ 4" అని. రెండవఎత్తు తెలుపు రాజు గుఱ్ఱాన్ని శకటు వరుసలో మూడవ గడికి వేదామనుకుంటే (2) "గు-రా శ 3" అని వ్రాయాలి. అప్పుడు నలుపు మంత్రి ముందున్న బంటును ఒక్కగడి ముందుకు జరుపుతారు. అనగా "బ-మ 3" అని. తరువాత తెలుపు (3) బ-మ 4 జరిపినప్పుడు ఆ బంటును నలుపు తన బంటుతో చంపుదామనుకొంటే "బంటు X బంటు" అని వ్రాయాలి (బ X బ). అనగా (ఇంటు) 'X' గుర్తు మధ్యలోనుండిన మొదటిది రెండవదానిని చంపిందని చెప్పవలసివస్తుంది. తరువాత తెలుపు గుఱ్ఱంతో నల్లబంటును చంపితే "గు X బ" అని వ్రాయాలి. ఇంతవరకు వేసిన ఎత్తులను ఈ క్రిందివిధంగా కొనసాగించాలి.

(1) బ-రా 4; బ-మ శ 4.
(2) గు-రా శ 3; బ-మ 3.
(3) బ-మ 4; బ X బ.
(4) గు X బ;.......

ఇంకొక అడుగు ముందుకుపోదాం. తెలుపు బలంలో ఒక గుఱ్ఱం "రా శ 3" గడిలోఉండి, రెండవగుఱ్ఱం 'మ 3' గడిలో ఉన్నప్పుడు 'మ 3' గడిలోఉన్న గుఱ్ఱాన్ని "రా 5" గడిలోకి జరుపుదామనుకొంటే "గు-రా 5" అంటే సరిపోదు. ఎందుకంటే రెండుగుఱ్ఱాలను ఆగడికి పోయే అవకాశమున్నది. అటువంటప్పుడు "మగు - రా 5" అనిగాని లేక "గు (మ 3)-రా 5" అని గాని చెప్పాలి స్పష్టంగా. ఇక్కడ ఒక్కటేమాత్రం జ్ఞాపకముంచుకోండి. ఒకఎత్తు వ్రాసేటప్పుడు అది అన్వయించే అవకాశం ఒక్కదానికే ఉండాలి. ఆ అవకాశం ఒకదానికంటె ఎక్కువ వాటికి ఉంటే మనం అనుకున్న దానికే మాత్రమే వర్తించేటట్లు స్పష్టంగా చెప్పుకోవాలి. ఉదాహరణకు:- తెలుపు బంటు ఒకటి 'మశ 4' గడిలో ఉండి నలుపుబంట్లు

'మ 4' గడిలో ఒకటి 'మగు 4'లో ఒకటి ఉన్నవనుకోండి.



అప్పుడు తెలుపుగాని నలుపుగాని బంటును చంపదలచుకొన్నప్పుడు "బ × బ" అని వ్రాయకూడదు. స్పష్టంగా వ్రాయాలి. అనగా తెలుపు చంపవలసి వచ్చినప్పుడు "బ × మబ" అనికాని, 'బ × గుబ' అనిగాని; నలుపు చంపవలసి వచ్చినప్పుడు "గుబ × బ" అనికాని "మబ × బ" అనిగాని వ్రాయాలి సందర్భానుసారంగా.

ఎత్తును స్పష్టంగా ఉండేటట్లు వ్రాసుకోవటం ఎంత ముఖ్యమో దానిని అవకాశాన్ని బట్టి వీలైనంత సంక్షిప్తంగా చేసుకొని వ్రాయటంకూడా అంతే ముఖ్యం. ఉదాహరణకు మంత్రిని 'గుఱ్ఱం 3'కు జరుపుదామనుకుంటే మంత్రి ఉన్నస్థానంలో నుండి "గు 8" గుర్రుగల రెండు గళ్లలోకికూడా పోయే అవకాశం ఉందేమో చూచుకొని అటువంటి అవకాశం లేకపోతే "మ - గు3" అని మాత్రమే వ్రాయాలి. లేక అటువంటి అవకాశంఉంటే ప్రత్యేకించి "మ-రాగు 3" అనిగాని "మ-మగు 3" అనిగాని వ్రాయాలి. అంతేగాని రెండుచోట్లకుపోయే అవకాశం లేనప్పుడుకూడా "మ-మగు 3" అని వ్రాయకూడదు.


ఎత్తువ్రాసి దానిచివర 'ప్లస్' (+)గుర్తు పెడితే 'షా' అని అర్థం (ఉదా: మ-ఏ 4+).

చదరంగం

రాజును ఏనుగును అవి ఉన్నస్థానంలో నుంచి ఒకేసారి మార్చేఎత్తును ఇంగ్లీషులో "కాజ్లింగ్" అంటారు. ఇది రాజువైపు జరుగుతే "0-0" అని, మంత్రివైపు జరుగుతే "0-0-0" అని వ్రాయాలి. రాజువైపు 'కాజిల్' చేసినప్పుడు రాజు 'గు 1' గడికి ఏనుగు 'శ 1'కి వస్తాయి. మంత్రివైపుకు చేసినప్పుడు రాజు 'శ 1'కి ఏనుగు 'మ 1'కి వస్తాయి.

జర్మన్ పద్ధతి ప్రకారం బోర్డుపై గల గళ్లను ఈ విధంగా గుర్తు పెట్టుకోవాలి: తెలుపువైపునుండి మాత్రమే చూచుకోవాలి, ఎడమవైపునుండి కుడివైపుకు గల వరుసలను ఇంగ్లీషు పద్ధతివలె ఏనుగు, గుర్రం మొదలైనవిగా కాక 'ఏ' 'బి' 'సి' 'డి' 'ఇ' 'ఎఫ్' 'జి' 'హెచ్' వరుసలుగా చెప్పుకోవాలి. అవి "ఏ1" నుండి "ఏ8" వరకు, "బి1"నుండి"బి8", హెచ్ 1 నుండి"హెచ్ 8"వరకూ ఉంటాయి. ఇందులో నలుపుకు ప్రత్యేకత లేదు. తెలుపు నుండి గళ్ళకు ఏ గుర్తులు పెట్టుకోవాలో ఆగుర్తులనే నలుపుకూడా అనుసరించాలి. ఈ గళ్ల 'గుర్తు'లనుబట్టి 'నోటింగ్' పైపద్ధతిలో వలెనే వ్రాసుకోవాలి. ఈ పద్ధతిని ఎక్కువగా పోటీలలో ఉపయోగించటము లేదు. 'ప్రాబ్లెము'కు జవాబులు వ్రాసేటప్పుడు మాత్రం దీనిని అవలంబిస్తుంటారు.

బోర్డుపై ఉన్న ఒక 'పొజిషన్'ను (ఆట మధ్యలో) 'నోట్' చేసుకునేందుకు ఒక ప్రత్యేక పద్ధతి ఉంది. పోటీలలో ఆట వాయిదా పడ్డప్పుడు, 'ప్రాబ్లెమ్సు'లోని పొజిషన్, చెప్పేటప్పుడు ఈ పద్ధతినే అవలంబిస్తారు. ఈ పద్ధతిని 'నోట్' చేసుకొనేటప్పుడు తెలుపువైపు నుండి మాత్రమే వ్రాసుకోవాలి. పైనుండి క్రిందికి అడ్డం వరుసలలో ఎక్కడెక్కడ ఏ ఏ కాయలున్నవి ఏ ఏ గళ్ళు ఖాళీగా ఉన్నవీ చూచుకోవాలి.



మూడవపటములో ఉన్న "పొజిషన్"ను ఏ విధంగా చెప్పాలో చూడండి. దానిని బట్టి మీరే నిరయించుకొనగలుగుతారు. ఎడమ నుండి కుడికి పై వరుసనుండి ఈ విధంగా దానిని వ్రాయాలి: మొదటి లైనులో అన్ని గళ్ళు ఖాళీగా ఉన్నవి కాబట్టి '8' అని వ్రాయాలి, రెండవ వరుసలో మొదటి ఐదు గళ్ళు ఖాళీ; తరువాత తెలుపు గుర్రం, దాని తర్వాత రెండు గళ్లు ఖాళీ; కాబట్టి దానిని "5 గు 2" అని వ్రాయాలి. మూడవ వరుసలో ఏమీ లేవు కాబటి 8; నాల్గవ వరుసలో మొదటి గడి ఖాళీ; తర్వాత నల్ల గుఱ్ఱం; తర్వాత తెల్ల రాజు; తర్వాత రెండుగళ్ళు ఖాళీ, తర్వాత తెల్ల ఏనుగు, తర్వాత రెండు గళ్ళు ఖాళీ; కాబట్టి "1(గు) రా 2 ఏ 2" (ఇంగ్లీషులో పెద్ద అక్షరాలు తెలుపుకు చిన్న అక్షరాలు నలుపుకు ఉపయోగిస్తారు. తెలుగులో మనం బ్రాకెట్ ( ) నల్ల వాటికి ఉపయోగిద్దాం) అని వ్రాయాలి. ఐదవ వరుసలో మొదటి నాల్గు గళ్ళు ఖాళీ; తర్వాత నల్ల రాజు, తర్వాత ఒకగడిఖాళీ, తర్వాత తెల్లబంటు; తర్వాత ఒక గడిఖాళీ, దానిని "4 (రా) 1 బ" అని వ్రాయాలి. ఆరవ వరుసలో మొదటి ఏడుగళ్ళు ఖాళీ, తర్వాత నల్లగుఱ్ఱం కాబట్టి దానిని "7(గు)" అని వ్రాయాలి. ఆఖరి వరుసలో మొదటి మూడు గళ్లు ఖాళీ; తర్వాత తెల్ల గుఱ్ఱం తర్వాత నాలు గళ్ళు ఖాళీ;, కాబట్టి దానిని "3 గు 4" అని వ్రాయాలి. అప్పుడు మొత్తం ఈ విధంగా ఉంటుంది.

8; 5 గు 2; 8; 1 (గు) రా2 ఏ 2;
4 (రా) 1 బ 1; 7 (గు); 4 బ 3; 3 గు 4.

ఇటువంటిపొజిషన్, ఇచ్చినప్పుడు దానిని బోర్డుపై అవిధంగా పేర్చుకుని చూచుకోవచ్చు.

'నోటింగ్' తెలుసుకొన్న తర్వాత దాని ప్రాముఖ్యాన్ని ప్రత్యేకంగా వివరించనక్కరలేదు. అఖిలభారత చదరంగం సమాఖ్య (A. I. C. F.) ఇటీవల నోటింగ్ చేయలేని వారిని పోటీలలో పాల్గొననీయకూడదనే ఉద్దేశంతో తీర్మానాలను కూడ చేయ సంకల్పించింది.

—వి. విశ్వనాథశాస్త్రి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గళ్ళనుడికట్టు-23

ఆధారాలు

అడ్డము

1. కాస్త కారం తగిలిస్తే, నా మటుకు నాకు ఇంతకన్న తియ్యనిది మరొకటి కనబడదు.

3. భాసని తప్పి చరిస్తే స్వార్థానికి దాసుడన్న మాటే.

5. నిజానిజాలను పరిశీలించినప్పుడు జాగ్రత్త. లేకపోతే వలకనబడదు.

6. తలమీది పువ్వా?

* 8. కృష్ణ (శాస్త్రి) పక్షంలో కృష్ణ వస్తువు. కనబడేదే కాని కనబడనీయనిది.

10. అలా ఒంటికాలుమీద లేచిపోయి ప్రతివాణ్ణీ చెరగడంమంచిది కాదు. అందులో గోషవ వస్తుంది.

11. మావగారి దగ్గిర నృత్యం నేర్చుకున్న కోమలి! కలికాలపు విడ్డూరం కాదు.

13. హలి సతి చక్కని చుక్క.

15. తలగడ, పరుపూ గుమ్మం మీదే ఉన్నాయి.

16. అక్క అకురానిచుట్టం దుర్గుణం కనబడిపోతునే ఉంది.

17. పాగునుంటే చేదు కాని, పువ్వుతోడిగి వలిగిస్తే పండగనాడు నవ్వులొలుకుతాయి.

19. విశ్వామిత్రుడి మీద ఇంద్రుడు ప్రయోగించిన అస్త్రం.

20. ఊరిపేరు కాపు.

23. 19 అడ్డంలాంటి 19నిలువుని జహాపనా పలీము ఇందులో చేర్చుకుందామని నానా విధాలా ప్రయత్నించాడు.

24. మువ్వ గోపాలుడి పదాలలో గల్లు మనేవి ఉన్నాయి.

25. కాలం గరుత్మంతుడిలా రివ్వున ఎగిరిపోతుంది కాని ప్రయత్నిస్తే దాన్ని నిలవేసే సాధనం కనబడపోదు.

26. 30 అడ్డంలోకి రావేయని ప్రియుడు ప్రబంధం మార్కు పద్ధతిలో పిలిచే పిలుపు.


28. పతకాన్ని పట్టిచూపే అక్షర మాలికలో కొలికిపూస కొంచెం వెనక్కి జరిగింది.


30. బృందావనిలో పదపదమున కనపడు 'పదనములు'.

31. చందమామరావే,నువ్వుకూడరావే...

32. ముందు డీ అనండి తల, తల కొట్టుకుంటాయి.

22-వ గళ్ళనుడికట్టుకు జవాబులు





ఆధారాల పోటీ

గళ్ళనుడికట్టు-23లో 8 అడ్డంమాటకు, 18 నిలువు మాటకు మేము ఇచ్చిన ఆధారాలకన్న ఉత్తమమైనవి పంపినవారికి రూ 5 లు బహుమతి ఇస్తాము. ఆధారాలు మాకు చేరవలసిన ఆఖరితేది అక్టోబరు 12, 1960.

నిలువు

2. మదిరలో నున్నది యేమది మనసా!

3. బెంగాలీ 'బర్షం' పెద్దకుండలో పడింది.

4. గత శతాబ్దపు మూఢాచారాల కర్తల తోపాటుగా, రాజారామ మోహనరాయి సహగమనం చేయించిన మూఢాచారం.

5. విశున్నర ఘడియలు—

7. —అనేసరికి అంత గడుసువాడూ ఒక్కసారిగా తల్లకిందులై పోయాడు.

9. లక్ష రూకలకన్న ఎక్కువ భోగోసా ఇచ్చేలోహం.

10. సిగరట్టులో అల్లరి.

11. ఎదటివాళ్ళ కళ్ళకి అసలైన కారం కొడితే మండుతుంది కాని, రెండోరకం 'పిల్లకారం' అయితే సంతోషిస్తారు కూడా.

12. కడుపు కరకర కొలుతున్న వాళ్ళందరికీ కారణాలు ఒక్కలాగే ఉండవు.

13. రేయి కునుకు తీయాపంలో దాగిన పత్రం.

14. ఏడుకొండలవాడి నినాపంలో శ్రీప్రద పదం.

* 18. వారు జబ్బుపడ్డారు.

19. దానిమ్మసందులాంటి పిల్ల.

21. ఈ కాలం కాబట్టి ఇలా అస్తవ్యస్తంగా ఉంది.


21. చిరాకొమ్మ కెక్కిచూస్తే భయం కాదూ?

22. పన్నులు రాబడిపాలిట ఇది అంటారు బాధితులు కొందరు.

27. సరోజాలలో విజాతీయం కలిసిపోయింది.

28. అన్నిచోట్లా ఒకేమాదిరి ఉండడానికి వీలులేక, ప్రతి జీవికీ దేవుడిచ్చిన చల్లటివనం.

29. చిక్కు.



"డాక్టర్, ఇప్పుడు మీరు ప్రమాదస్థితిలో ఉన్నారు"
చిత్రకారుడు—టి. ఎస్. మూర్తి (విజయవాడ-2)

పొడి కథలు

ఏ స్టేషన్?

ఒక రైలు బండిలో ప్రయాణం చేస్తున్నారు ఇద్దరు. మొదటివాడు రెండవవానిని "వచ్చేది ఏమిటండీ" అని అడిగాడు. అతడు "స్టేషనండి" అని సమాధానం చెప్పాడు.

మొదటివాడు తిరిగి "అది సరేనండి, కాని ఏ స్టేషన్ అని అడుగుతున్నాను" అని అన్నాడు.

"రైల్వే స్టేషనండి" అన్నాడు రెండవ వాడు.

—'చిరంజీవి'
(గంగవరం)

*   *   *

కాన్పులు తక్కువ, గాయాలు ఎక్కువ

ఆస్పత్రి తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యశాఖాధికారి "ఏమండీ డాక్టరుగారూ, కాన్పుల కేసులు తక్కువ అయి కాళ్ళూ చేతులూ విరిగిన కేసులు ఎక్కువ కావడానికి కారణం ఏమిటండీ" అని ప్రశ్నించాడు.

దానికి కారణం పంచాయతి బోర్డు కల్పించిన సౌకర్యాలే నంటూ ఆ ఊరి డాక్టరు ఇలా వివరించాడు: "చాలా సంవత్సరాలుగా రోడ్లు మరమ్మతు చేయక గోతులు నిర్మించింది మా పంచాయతిబోర్డు. చీకటి రాత్రులు కూడా వీధి దీపాలు వెలిగించడం లేదు."

"నా ప్రశ్నకు ఈ సమాధానానికి సంబంధం ఏమిటి" అని జిల్లా వైద్యశాఖాధికారి ప్రశ్నించాడు.

డాక్టరు ఇలా అన్నాడు: "పై సౌకర్యాల మూలంగా ఆస్పత్రులకు కాన్పులకు వచ్చేవారు ఆస్పత్రి చేరకముందే రిక్షాలలోను బళ్ళలోను ప్రసవిస్తున్నారు. అందుచేత వాటిని ఆస్పత్రి కేసులుగా పరిగణించడానికి వీలు లేదు.

"ఇక గాయాలు తగిలిన కేసులు అధికంగా ఉండడానికి కూడా అదే కారణం."

—సత్యం రాజగు
(కొవ్వూరు)

*   *   *

ఉపాధ్యాయుడు—ఒరేయి రంగా, విశ్వమానవకళ్యాణం ఎప్పుడు సిద్ధిస్తుందిరా?

రంగ—ఎప్పటికీ సిద్ధించదండి.

ఉపా—ఎందుచేతనో చెప్పు.

రంగ — ప్రపంచప్రజలలో ఎప్పుడూ కొంతమంది పెళ్ళి కాని వారు ఉంటారు కాబట్టి.

ఎమ్. కె. నరసింహమూర్తి (పెనుకొండ)

*   *   *

తండ్రి(కొడుకుతో)—ఈరోజు లెక్కల పరీక్షలో ప్రశ్నలకు జవాబులు సరిగా వ్రాశావా?

కొడుకు-ఎనిమిది ప్రశ్నలలో ఒకటి మాత్రం తప్పు వ్రాశాను, నాన్నా.

తండ్రి—పోనీలే. తతిమ్మా ఏడూ రైటే కదా?

కొడుకు-వాటికి నేను అసలు జవాబులే వ్రాయలేదు, నాన్నా.

—ఉమరేజా (మచ్చబొల్లారం)

Printed and Published for NageswaraRao Estates Private Ltd, by S Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad



సొగసైన రూపము
"'హేజ్‌లైన్' స్నో" ప్రతి రోజూ వాడుచుండుటవల్ల మీ చర్మము అతి మృదువుగాను, అతి నునుపుగాను అత్యంత సొగసుగాను వుండును. చర్మరంధ్రములలోకి చొచ్చుకుపోయే దీని శక్తి దీనిని చర్మసౌందర్యమును గలిగించుటకు దివ్యమైనట్టిదిగా పౌడరుకు ఆధారమైనట్టిదిగా జేసినది. చోర-నిరోధక ప్యాకింగ్ అసలైన సరుకును సమకూర్చుచున్నది.
For the Skin
HAZELINE SNOW
"'HAZELINE' SNOW"
"'హేజ్‌లైన్' స్నో"
ట్రేడ్ మార్కు
బరోస్ వెల్కమ్ ఉత్పత్తి


RAJA
(REGD)
COSMETICS
SOAPS
PERFUMERY
ESSENTIAL OILS
For the Skin
RAJA
SNOW
For Beauty & Complexion
MANUFACTURERS
MANYAM & CO.
BANGALORE
HAIR OIL
RAJA
RAJA AGARBATHI
GRAMS: RAJA SNOW
PHONE: 3497 & 6612
MANYAM & CO., RAJA SNOW BUILDINGS, BANGALORE-20.
BRANCHES: MADRAS... MADURAI... BOMBAY.